08-05Pg1exHMNWJQE:Layout 1 5/8/23 1:25 AM Page 1

మహిళ
గతి వర్తమానాలపై విశ్లేషణ

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం f: fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM ,VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

8-5-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 97, పేజీలు : 10+6 వెల : 6.50

మేఘాలయ అధికారపార్టీలో పిడిఎఫ్ విలీనం 13లో

చత్తీస్‌గఢ్‌లో 2వేల కోట్ల మద్యం అవినీతి

# బిజెపి, కాంగ్రెస్ హోరాహోరీ



నేటితో ప్రచారానికి తెర

అధికారాన్ని నిలబెట్టుకోవాలని బిజెపి, ఎలాగైనా మళ్లీ అధికారంలోకి రావాలని కాంగ్రెస్ కర్ణాటక క్షేత్రంలో హోరాహోరీ పోరాడు తున్నాయి. ప్రధాని మోడీ, అమిత్‌షా, సోనియా గాంధీ సహా ఉభయులకు చెందిన అతిరథ, మహారథులందరు కర్ణాటకలోనే తిష్టవేసి తమ బల ప్రదర్శన చేస్తున్నారు. అసలు పరీక్ష ఇక రెండు రోజుల్లోనే.. ప్రచారానికి సోమవారంతో తెరపడుతోంది.

### కర్ణాటకలో పోటాపోటీగా ప్రచారం

### బెంగళూరు నగరం చుట్టేసి వచ్చిన ప్రధానిమోడీ

### డెలివరీబాయ్ వేషం కట్టి ప్రచారం నిర్వహించిన రాహుల్

### ఎన్నికల ప్రచారంలో రాహుల్ వెంట నడిచిన సోనియా

**బెంగళూరు, మే 7:** కర్ణాటక అసెంబ్లీ ఎన్ని కలకు ప్రచారగడువు సమీపిస్తున్న కొద్దీ ప్రధా న పార్టీలప్రచారం తారస్థాయికి చేరింది. భార తీయ జనతాపార్టీకే మళ్లీ అధికారం సాధించుకునే దిశగా బిజెపి ఆమూలాగ్రం తన బలం బలగాలను ఉపయోగిస్తోంది. మరోపక్క బిజెపి ప్రచార స్టార్‌గా రంగంలోకి దిగిన ప్రధానిమోడీ ఏకంగా రెండురోజుల పాటు 23 నియోజకవర్గాల్లో సుడి గాలి ర్యాలీ నిర్వహించారు. ముందురోజు 26 కిలోమీటర్లమేర 13 నియోజకవర్గాల్లో ఎన్నికల ర్యాలీ నిర్వహించిన ప్రధానిమోడీ ఆదివారంసైతం పదికిలోమీటర్లమేర మరో పదినియోజకవర్గాల్లో చుట్టివచ్చారు. అనంతరం నాలుగు బహిరంగసభల్లోకూడా ప్రసంగించారు. ఈసారి పర్యట నల్లో అభివృద్ధి అజెండాను పక్కనపెట్టి పార్టీలపై విమర్శలు పెరిగాయి. సుమారు వారంరోజులపాటు కర్ణాటకపైనే ఫోకస్‌పెట్టిన ప్రధానిమోడీ తన ప్రచారాన్ని మరింత ఉధృతంగానిర్వహించారు. ప్రచారానికి 48 గంటలముందు గడువు ముగుస్తున్నదశలో కాంగ్రెస్, బిజెపిలు రెండూకూడా పోటాపోటీగాప్రచారంనిర్వహించాయి. సోమ వారం సాయంత్రం ఐదుగంటలతోనే ప్రచారగడువు ముగుస్తుండటంతో ప్రధాన పార్టీలనేతలు తెరవెనుక ≫2

# టెన్త్ విద్యార్థిని ఆత్మహత్య

**పెండ్లిమర్రి, మే 7, ప్రభాతవార్త:** పెండ్లిమర్రి మండలం మాచనూరు గ్రామానికి చెందిన పొలతల అనూష అనే బాలిక శనివారం వచ్చిన పదో తరగతి పరీక్ష ఫలితాలలో తను ఫెయిల్ అయినందుకు మనస్తాపంతో చెంది ఆదివారం ఉదయం తన ఇంట్లోని బాత్‌రూంలో ఉరి వేసుకొని చనిపోయింది. ఈ అమ్మాయి చౌటపల్లెలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో చదువుతూ ఉంది. దుర్ఘటన జరిగిన సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడం రోజు వారి పనులకు వెళ్లి వచ్చి తల్లిదండ్రులు ఆంజనేయులు, తల్లి శాంతకుమారి కన్నీరు మున్నీరుగా విలపించారు. బాలిక ఆత్మహత్య గ్రామస్థులను కలచివేసింది. విషయం తెలుసుకున్న రెవెన్యూ అధికారి ఉదయభాస్కర్ రాజు సంఘటనా స్థలానికి వెళ్లి వారిని విచారించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## మణిపూర్ నుంచి తెలుగు

# విద్యార్థులు వెనక్కి

### ప్రత్యేక విమానాల్లో తరలింపునకు చర్యలు

### ఢిల్లీలో ఎపి విద్యార్థుల సహాయానికి కంట్రోల్ రూమ్

### విద్యార్థులను కాపాడుతామన్న మంత్రి బొత్స సత్యనారాయణ

**విజయవాడ,మే7,ప్రభాతవార్త ప్రతినిధి:** మణిపూర్‌లో భయానక పరిస్థితుల్లో ఉన్న ఏపీ విద్యార్థులను రాష్ట్రానికి రప్పించేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సహాయక చర్యలు చేపట్టాయి. అక్కడ వున్న తెలుగు విద్యార్థులను రాష్ట్రానికి రప్పించేందుకు చర్యలు తీసుకున్నారు. మణిపూర్‌లో 150మంది తెలుగు విద్యార్థులున్నట్లు ప్రభుత్వం వద్ద సమాచారం ఉందని ఏపీ విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయంలో విద్యార్థుల తల్లిదండ్రులు భయపడాల్సిన పనిలేదని తెలిపారు. మణిపూర్‌లో హింసాత్మక ఘటనలు చోటు చేసుకున్నాయి. అక్కడి హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులతో ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో హింస చెలరేగింది. గిరిజనులు, గిరజనేతరులమధ్య హింసాత్మక ఘర్షణలతో ఆ రాష్ట్రం అట్టుడుకుతొంది. ప్రార్దనా స్థలాలు, వాహనాలకు నిరసన కారులు నిప్పంటించి భారీగాఆస్తి, ప్రాణనష్టం కలిగించారు. మణిపూర్ ఎన్ఐటీ క్యాంపస్‌లో 150 వరకు ఏపీ, తెలంగాణాకు చెందిన తెలుగు విద్యార్థులు ఉన్నారు. వారిలో 70 మంది వరకు ఏపీకి చెందిన వారున్నట్లు అక్కడి విద్యార్థులు మీడియాకు సామా జిక మాధ్యమాల ద్వారా తెలిపారు. వారంతా అక్కడ దయనీయ పరిస్థితుల్లో ఉన్నారు. తమను ఆదుకోవాలని, కనీసం తాగేందుకు నీరు దొరకడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేసారు. వారి విజ్ఞప్తికి స్పందించిన ఏపీ సీఎం జగన్ ఇచ్చిన ఆదేశాలకు స్పందించి అధికార యంత్రాంగం తక్షణ సహాయక చర్యలు చేపట్టింది. ఇటు కేంద్రంతోను, మరో వైపు మణిపూర్ ప్రభుత్వం సంప్రదింపులు జరిపారు.. తెలుగు విద్యార్థులకు ప్రత్యేక విమానాల్లో ఢిల్లీ తరలించే ఏర్పాట్లు చేసారు. మణిపూర్ ఘర్షణలు జరుగుతున్న నేపథ్యంలో అక్కడ చదువుతున్న ఆంధ్రప్రదేశ్ విద్యార్థులకు సహాయం అందించేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం ఢిల్లీలోని ఏపీ భవన్‌లో కంట్రోల్‌రూం ఏర్పాటు చేసింది. మణిపూర్ ప్రభుత్వంతో సంప్రదింపులు చేస్తున్నామని, అక్కడున్న ఆంధ్రప్రదేశ్ విద్యార్థులు ఏ



ఆదివారం మీడియాతో మాట్లాడుతున్న మంత్రి బొత్స

సమాచారానికైనా కంట్రోల్ రూమ్‌లోని 011-2384016, 011-23387089 హెల్ప్‌లైన్ నెంబర్లుకు ఫోన్ చేయుచ్చునని ఏపీ భవన్ అధికారులు సూచించారు. విద్యార్థులు తల్లిదండ్రులు హెల్ప్‌లైన్ల నెంబర్లుకు ఫోన్‌చేసి తమ పిల్లల సమాచారం అందజేయ వచ్చుని పేర్కొన్నారు. మణిపూర్ అధికారులను సైతం సంప్రదించవచ్చని వెల్లడించారు. వారి ఫోన్ నెంబర్లు ఈ విధంగా ఉన్నాయి. మణిపూర్ అధికారులను సైతం సంప్రదించవచ్చని వెల్లడించారు, ఎంఎన్ మైఖేల్అకోమ్. ఐఆర్ఎస్ -839988292, రెహానుద్దీన్‌చౌదరి, జాయింట్‌సెక్రటరీ(హోంశాఖ) 9436034 077, పీటర్ సాలం, జాయింట్ సెక్రటరీ(హోంశాఖ)- 7005257 760, డాక్టర్ టీహెచ్ చరణ్‌జీత్‌సింగ్ .జాయింట్ సెక్రటరీ(హోం శాఖ) 87944 75406, డాక్టర్ మెయింగ్‌బమ్ వెటోసింగ్ డిప్యూటీ సెక్రటరీ(హోంశాఖ) 8730931414, ఎస్. రుద్రనయన్ సింగ్ డీఎస్పీ- 70855 17602 నెంబరుల్లో సంప్రదించవచ్చు నన్నారు. ప్రభుత్వం ఇప్పటికే పౌరవిమానయాన శాఖను ఒప్పించి ప్రత్యేక విమానం సర్వీసు ద్వారా మణిపూర్‌లో ఉన్న ఏపీ విద్యార్థులను రప్పించేందుకు ఏర్పాట్లు చేస్తోంది.

## అమెరికాలోని మాల్‌లో

# కాల్పులు

### పోలీస్ అధికారి సహా 8 మంది మృతి

**వాషింగ్టన్, మే 7:** అమెరికాలోని ఓ మాల్‌లో దుండగుడు జరిపిన కాల్పులకు ఓ పోలీస్ అధికారిసహా 8మంది చనిపోగా, ఏడుగురు గాయపడ్డారు. అందులో ముగ్గురి పరిస్థితి విష మంగా ఉందని స్థానిక పోలీసులు తెలిపారు. ఎదురుకాల్పుల్లో దుండగుడు కూడా హతమయ్యాడని పోలీసులు తెలిపారు. టెక్సాస్ రాష్ట్రం డల్లాస్ నగరశివారు అలెన్‌లోని ప్రీమియర్ మాల్‌లో ఈఘటన జరిగింది. దుండగుడి ఆకస్మిక చర్య అక్కడ షాపింగ్ చేస్తున్నవారిని ఉక్కిరిబిక్కిరి చేసింది.

అమెరికా కాలమానం ప్రకారం శనివారం మధ్యాహ్నం 3..36 సమయంలో ఓ వ్యక్తి మాల్ బయట కారు ఆపి కాల్పులు జరుపుతూ లోనికి ప్రవేశించాడని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు బయటకు వచ్చాయి. స్థానికుల సమాచారంతో అక్కడికి చేరుకున్న పోలీసులు దుండగుడిపై కాల్పులు జరపడంతో అతడు చనిపోయాడు. మృతుల్లో ఐదేళ్ల చిన్నారి నుంచి 61 యేళ్ల వయసువారున్నారని పోలీసులు తెలిపారు. గాయపడినవారిని స్థానిక ఆస్పత్రికి తరలించారు.

## విద్యుత్ బకాయిల

# ఫైల్స్ ఇవ్వండి

### కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖకు హైకోర్టు ఆదేశం

**హైదరాబాద్, మే 7, ప్రభాతవార్త:** తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య నడుస్తున్న వివాదంపై తెలంగాణ హైకోర్టు ధర్మాసనం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఇరు రాష్ట్రాల మధ్య ఉన్న విద్యుత్ బకాయిలకు సంబంధించిన ఫైళ్లను సమర్పించాలని కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖను ఆదేశించింది. ఏప్రాతిపదికన తెలంగాణ విద్యుత్ సంస్థలు బకాయిల సొమ్మును ఆంధ్రప్రదేశ్‌కు చెల్లించాలని ఉత్తర్వులు ఇచ్చారో వాటి వివరాలతో కూడిన ఫైళ్లను అందచేయాలని తెలిపింది. కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ సంబంధిత బకాయిల ఫైళ్లను అందచేసిన తదుపరి వాటిని పరిశీలించాకే తెలంగాణ పిటీషన్‌పై విచారణ చేస్తామని ≫2

# 'నీట్' పాట్లు! విద్యార్థులకు కనిపించిన చుక్కలు

### తనిఖీల పేరుతో నానా అవస్థలకు గురిచేసిన నిర్వాహకులు

### చెవికమ్మలు, ముక్కుపోగులను సైతం కత్తిరించిన వైనం



**విజయవాడ,మే7,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో నీట్ పరీక్షా కేంద్రాల వద్దలు ఆదివారం పలు పాట్లు పడ్డారు. అధికారులు పరీక్షా కేంద్రాల్లోకి ప్రవేశించడానికి పలు నిబంధనలను పెట్టడంతో వారు పలు ఇబ్బందులు పడ్డారు. దేశవ్యాప్తంగా499 కేంద్రాల్లో వైద్యవిద్యలో ప్రవేశానికి నీట్ పరీక్షలను ఆదివారం మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం 5.20గంటల వరకు నిర్వహించారు. ఏపీలో విశాఖ పట్టణం, విజయవాడ, తిరుపతి పరీక్షా కేంద్రాల్లోను తెలంగాణాలో హైదారాబాద్, వరంగల్, కరీంనగర్ లోని పరీక్షా కేంద్రాల్లో నీట్ పరీక్షలు జరిగాయి. పరీక్షా కేంద్రాల్లో ప్రవేశానికి వచ్చిన విద్యార్థులు ఆయా కేంద్రాల నిర్వాహకులు చుక్కలు చూపించారు. పరీక్షా కేంద్రాల వద్ద మెటల్ డిటెక్టర్లతో తనిఖీ చేసి విద్యార్థులను లోపిలికి పంపించారు.

ఎవరైనా విద్యార్థులు లోహాలతో తయారు చేసిన ఉంగరాలు, ముక్కుపుడకలు ధరించి వస్తే వాటిని తొలిగింప చేసారు. విద్యార్థినీలకు పుట్టకతో వేసి, దాదాపు శరీరంతో అత్కుపోయే స్థితిలో ఉన్న చెవికమ్మలు, ముకుపోగులు కత్తిరించిన తరువాత లోపలకు పంపించారు.

విద్యార్థుల దుస్తులు, లోదుస్తులు కుడా విప్పి తనిఖీ చేసిగాని పరీక్షా కేంద్రంలోకి అనుమతించలేదు. ఈ పరిస్థితుల పట్ల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర అభ్యంతరం తెలిపారు. నీట్ పరీక్షలకు విద్యార్థులు ఒక్క నిమిషం ఆలస్యంగా వచ్చినా అనుమతించలేదు. పరీక్షలు అత్యంత ప్రశాంత వాతావరణంలో జరిగాయి.



## గ్రామ సచివాలయాల ద్వారా

# పౌర సేవల విస్తరణ

- ప్రజల అవసరాలకు అనుగుణంగా చర్యలు
- ప్రజల అర్జీలపై తక్షణ స్పందన ఉండాలి
- నిర్దేశిత వ్యవధిలో పరిష్కరించాలి: సిఎం జగన్

**విజయవాడ, మే7,,ప్రభాతవార్తప్రతినిధి:** గ్రామ సచివాలయ వ్యవస్థద్వారా పౌర సేవలను మరింతగా విస్తరించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యచరణను అమలు చేస్తోంది. అన్ని సచివాలయాల్లో మీసేవలపై ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు. ప్రతి రోజు లబ్దిదారుల అవసరతలను గుర్తించి, సంబంధిత దరఖాస్తులను నిర్దిష్ట వ్యవధిలో పరిష్కరించాలన్నారు. గ్రామ/వార్డు సచివాలయాలు సమగ్రమైన దిశలో ప్రజలకు సేవలందించాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. ప్రభుత్వం ఆర్థిక అడ్డంకులను, ఇతర సమస్యలను అధిగమించడానికి పాలనా వ్యవస్థలో తీసుకుని వచ్చిన సంస్కరణలే కారణమన్నారు. రైతు భరోసాకేంద్రాలకు అనుసంధానంగా వాలంటీర్లను అందుబాటులోకి తీసుకుని వస్తామని తెలిపారు. గ్రామాల్లో, అర్బన్ ప్రాంత వార్డుల్లో సచివాలయ వ్యవస్థ అమలులోకి వచ్చిన తరువాత సమర్ధవంతంగా సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు తీసుకుని వెళ్తున్నామన్నారు. రేషన్ బియ్యం పంపిణీపై పర్యవేక్షణ, వివిధ రకాల పెన్షన్లు అందజేత, సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించేందుకు గ్రామ/వార్డు వాలంటరీ వ్యవస్థ వినియోగిస్తున్నామన్నారు.

మరింత మెరుగైన రీతిలో గ్రామీణ సచివాలయ వ్యవస్థను తీర్చిదిద్దాలన్నారు. రాష్ట్రంలో పాలనా వ్యవస్థలో మౌలిక మార్పులు, గ్రామ/వార్డు సచివాలయ వ్యవస్థల పనితీరు తదితరంశాలపై సీఎం జగన్ అధికారులకు పలు ఆదేశాలు జారీ చేసారు. విలేజ్, వార్డు సెక్రటేరియట్‌లలో ప్రజల రాష్ట్రం సుస్థిర సమగ్రాభివృద్ధిని సాధించేందుకు ఐక్యరాజ్య సమితి నిర్దేశించిన 17లక్ష్యాలను అందుకునే విధంగా సంక్షేమ కార్యక్రమాలు అమలు కావాలన్నారు. ఈ లక్ష్యాలను చేరకునే క్రమంలో ఐక్యరాజ్యసమితి, అనుబంధ విభాగాలు సహా ప్రపంచస్థాయి సంస్థల భాగస్వామ్యం తీసుకోవాలన్నారు. ప్రజల ముంగిటకు పరిపాలన వ్యవస్థను అందుబాటులోకి తీసుకుని వచ్చే క్రమంలో గ్రామ సచివాలయ వ్యవస్థ నిర్వహిస్తున్న పాత్ర అపూర్వమన్నారు. ఇందుకు గ్రామ వాలంటీర్లు స్వచ్ఛందంగా అందిస్తున్న సేవలకుగాను వారిని గౌరవించుకోవాల్సి వుందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ కార్యక్రమం నిర్దేశిత లక్ష్యాలను సాధించే దిశలో ముందుకు సాగాలన్నారు. ఇందుకు అనుగుణంగా గ్రామ సచివాలయాల్లో డేటా క్రోడీకరణను ఒకరికి అప్పగించాలన్నారు. గ్రామ సచివాలయాల్లో ఉండే డిజిటల్ అసిస్టెంట్‌కు ఈ బాధ్యతలను అప్పగించాలన్నారు. మండల స్థాయిలో ఉన్న ఉద్యోగి దీన్ని పర్యవేక్షించాల్సి వుంటుందన్నారు. ఇది ఉద్యోగ బాధ్యతల నిర్వహణలో కీలకమైన నిరంతర ప్రక్రియగా జరగాల్సి వుందన్నారు. రైతు భరోసా కేంద్రాల పట్ల డేటా క్రోడీకరణ అంశంపై పూర్తి దృష్టిని పెట్టాలన్నారు. రైతుభరోసా కేంద్రాల్లోచేస్తున్న ఈ- క్రాపింగ్ వంటి డేటానుకుడా పరిగణలోకి తీసుకోవాలన్నారు. ఈ-క్రాపింగ్‌పని తీరును తెలుసుకోవచ్చునన్నారు. ఆయావ్యవస్థల పాలన, పనితీరు సమర్ధవంతంగా ≫2

# వానముంపులో 'వెలిగొండ'

### సొరంగాల వద్ద నిలిచిన వర్షపు నీటిని మరికొన్ని మోటార్లు పెట్టి తోడివేయండి

### కరెంట్ మరమ్మతులు చేసి నిలిచిపోయిన సొరంగం పనులు పునరుద్ధరించండి

### వెలిగొండ ప్రాజెక్టు అధికారులను ఆదేశించిన మంత్రి ఆదిమూలపు సురేష్



ఆదివారం వెలిగొండ ప్రాజెక్టు టన్నెల్స్‌ను పరిశీలిస్తున్న మంత్రి ఆదిమూలపు

**పెద్దదోర్నాల, మే 7, ప్రభాతవార్త :** శ్రీశైలం ప్రాజెక్టు డ్యాం ఎగువ భాగంలో ఉన్న కొల్లం వాగు వద్ద ఎగువ అటవీ ప్రాంతంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో వెలిగొండ ప్రాజెక్టు సొరంగాల ద్వారా వచ్చి చేరిన వర్షపు నీటిని యంత్రాలతో తోడువేసి కరెంటు మరమ్మత్తులు చేసి నిలిచిపోయిన వెలిగొండ ప్రాజెక్టు సొరంగాలు పనులు యుద్ధప్రాతిపదికన చేపట్టాలని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ అధికారులను ఆదేశించారు. పెద్దదోర్నాల మండలం కొత్తూరు వద్ద వెలిగొండ ప్రాజెక్టు మొదటి, రెండు టన్నెల్‌ను శనివారం సందర్శించి వరద నీటిని పరిశీలించారు. వర్షపు నీరు ఇలా రావడం ఆనందం కలిగించినప్పటికి ఒక వైపున ఈ కారణాలతో నిలిచిపోయిన పనులతో ఆందోళన కలిగిస్తుందని, కేవలం వర్షపు నీరు మాత్రమే ఎక్కడో కొల్లం వాగు నుంచి సొరంగాల ద్వారా రావడం ఆనందం కలిగిస్తుంది అన్నారు. అదే శ్రీశైలం డ్యాం కు చేరుకున్న వరద నీటితో హెడ్ రెగ్యులేటర్ ద్వారా వరద నీరు వస్తే ఎంతో సంతోషం కలిగిస్తుందని ఆయన తన్మయం వ్యక్తపరిచారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు కొల్లం వాగు వద్ద నుంచి ≫2

## విలువల రాజకీయాలకు

# స్ఫూర్తి రోశయ్య

### తెనాలి విగ్రహావిష్కరణలో మంత్రి నాగార్జున



ఆదివారం తెనాలిలో రోశయ్య విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి మేరుగ తదితరులు

**తెనాలి, మే 7, ప్రభాతవార్త :** రాష్ట్ర రాజకీయాల్లో విలువలతో కూడిన రాజకీయాలకు స్ఫూర్తి కొణిజేటి రోశయ్య రాజకీయ జీవితమేనని రాష్ట్ర సాంఘీక, సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ మెరుగ నాగార్జున కొణిజేటి రోశయ్య కాంస్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా పేర్కొన్నారు. వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థాన సత్రం కమిటీ ఛైర్మన్ నూకల వెంకట వేణుగోపాలరావు పర్యవేక్షణలో కమిటీ సభ్యుల సహకారంతో ఆలయానికి ఆగ్నేయం వైపున జిలేబి కొట్ల బజారు, బోసురోడ్డు కూడలిలో ఏర్పాటు చేసిన మండపంలో అపరచాణుక్యుడు కొణిజేటి రోశయ్య నిలువెత్తు కాంస్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ప్రజాప్రతినిదులు, ఆర్యవైశ్య ప్రముఖులు సమక్షంలో ఆది ≫2

08-05Pg2exHMNWJQE:Layout 1 5/8/23 1:27 AM Page 1





ఆదివారం న్యూఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ఆందోళన జరుపుతున్న రెజ్లర్లకు మద్దతునిచ్చిన రెజ్లర్ వినేష్ ఫోగట్

# హోరా హోరీ

>>రాజకీయాలు మరుపేస్తున్నారు. ఓటు బ్యాంకును పదిలపరచుకునేందుకు తాపత్రయపడుతున్నారు. నియోజకవర్గాలవారీగా అభ్యర్థులతోపాటు బాధ్యులకు ఎన్నికల విధులు అప్పగించారు. ఏఐసిసి మాజీ అధ్యక్షుడు వాయనాడు మాజీ ఎంపి రాహుల్‌గాంధీ సైతం నియోజకవర్గాలను చుట్టేస్తున్నారు. అనివార్యకారణాలతో సుదీర్ఘకాలం పాటు ఎన్నికల ప్రచారానికి ఆరోగ్యకారణాలరీత్యా దూరంగా ఉన్న ఏఐసిసి మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ ఈసారి కర్ణాటక ఎన్నికల ప్రచారంలో రాహుల్‌తో పాటు పాల్గొన్నారు. ఆమెతోపాటు ఏఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జునఖర్గే, కెపిసిసి చీఫ్ డికెశివకుమార్, ఏఐసిసి వ్యవహారాల ఇన్‌ఛార్జి కెసివేణుగోపాల్, మాజీ సిఎం సిద్ధరామయ్యతదితర అగ్రనేతలందరూ ప్రచారంలో తోడునిలిచారు. ఓటర్లను ఆకట్టుకునేందుకు రాహుల్ డెలివరీ బాయ్ వంటివేషాలు కూడా కట్టి ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నంచేసారు. ఇక ఇతర పార్టీలవరంగా ప్రచారం జరిగినా ప్రధానపోటీ ఈరెండు పార్టీలమధ్యనే జరిగింది. ఇక మూడోపార్టీగా ఉన్న జెడిఎస్ ఈసారి ప్రచారంలో వెనుకబడిందనే చెప్పాలి. పార్టీ అధ్యక్షుడు మాజీ సిఎం కుమారస్వామి, మాజీ ప్రధాని దేవెగౌడ తదితరులతోపాటు ఇతర కీలక నేతలుప్రచారంచేస్తున్నారు. పలువురు కన్నడ నటులు కూడా ఈ రెండుపార్టీలతరపున అభ్యర్థులకోసం ప్రచారనిర్వహించారు. ఏపార్టీ అధికారంలోకి వచ్చినా తమ పార్టీ మద్దతు తప్పదని సంకీర్ణ ప్రభుత్వం ఖాయం అన్న ధీమా జెడిఎస్‌లో వ్యక్తంఅవుతోంది. ఎన్నికల సర్వేలు ఒకట్రెండు కాంగ్రెస్‌పార్టీకే ఓటర్లు అనుకూలంగా ఉన్నారని బాహటంగానే చెప్పాయి. దీనితో బిజెపి ఫోకస్ మరింతపెరిగింది. కర్ణాటకలో ప్రభుత్వంపై వ్యతిరేకత భారీ ఎత్తున ఉన్నట్లు గుర్తించింది. దీనికితోడు ఓటర్లలో నెలకొన్న నిరుద్యోగం, పేదరికం కూడా ఇప్పుడు ఓటమి పాలుచేయగలవన్న భావన వ్యక్తం కావడంతో వేలకోట్ల ప్రాజెక్టులురావంలో కుమ్మరించి ఉచితకల్పనకు పెద్దపీటవేసింది. మొత్తం 224 అసెంబ్లీస్థానాలకు ఒకేరోజు ఎన్నికల నిర్వహ సుండటం, 12వ తేదీనే ఓట్ల లెక్కింపు నిర్వహించేందుకు ఎన్నికల సంఘం నిర్ణయించడంతో ఇప్పుడు ప్రధానపార్టీలన్నీ తమ ఓటుబ్యాంకును పరిరక్షించుకునే కార్యక్రమంలోపడ్డాయి. ప్రస్తుత అసెంబ్లీలో భారతీయ జనతాపార్టీకి 119 మంది ఎమ్మెల్యేలుండగా కాంగ్రెస్‌పార్టీకి 75, జెడిఎస్‌కు 28 స్థానాలున్నాయి. ఇప్పుడు పార్టీఫిరాయింపులను దృష్టిలోవుంచుకుని ప్రధాన పార్టీలకు ఈ ఎన్నికలు అత్యంత కీలకంగా మారాయి. మెజార్టీమార్కు 113 స్థానాలు దాటి కనీసం 120 స్థానాల్లైనా దక్కించుకోవాలనే కృషిలో ఇప్పుడు పార్టీలు తహతహలాడుతున్నాయి. గతంలోజరిగిన తిరుగుబాటులతో ఏమరుపాటు కూడా ప్రభుత్వానికి ఘోరంగా విధంగా సీట్లు సాధించే లక్ష్యంతో ప్రధానపార్టీలు కృషిచేస్తున్నాయి. కర్ణాటక గ్రామీణ, పట్టణ, నగర ప్రాంతా లన్నీ కూడా ఇప్పుడు పార్టీల జెండాలతో రెపరెపలాడుతున్నాయి. మోడీ పర్యటన సందర్భంగా బెంగళూరు నగరాన్ని కాషాయ మయం చేసేసారు.



కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆదివారం కర్ణాటకలోని కమలాపూర్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న చిత్రం

# రాజకీయాలకు స్ఫూర్తి రోశయ్య

>>వారం ఉదయం శాస్త్రోక్తంగా నిర్వహించారు. పంచామృతాలతో రోశయ్య కాంస్య విగ్రహానికి ప్రత్యేక పూజలు చేసిన క్రమంలో రోశయ్య పెద్ద కుమారుడు విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం స్థానిక శాసన సభ్యులు అన్నాబత్తుని శివకుమార్, సాంఘీక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ మేరుగ నాగార్జునలు రోశయ్య కాంస్య విగ్రహానికి గజమాలను వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మేరుగ నాగార్జున మాట్లాడుతూ రాష్ట్ర రాజకీయాల్లో కొణిజేటి రోశయ్య రాజకీయ ప్రస్థానం ఆదర్శ వంతంగా కొనసాగిందన్నారు. తన నియోజకవర్గంలో ప్రాధాన్యతను సంతరించుకున్న రోశయ్య కాంస్య విగ్రహం ఏర్పాటులో తోడ్పాటు నందించిన నూకల వెంకట వేణుగోపాలరావు, నంబూరు కృష్ణమూర్తి జన్మస్థలం కూడా తన నియోజకవర్గమే కావడం తనకు ఆనందంగా ఉందన్నారు. తెనాలిలో అపరచాణుక్యుడు రాజకీయ మేధావి కొణిజేటి రోశయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ఎంతైనా ఆవసరమని ఈ ప్రాంతం నుంచి రాజకీయాల్లో రాణించాలనుకునే వారికి పార్టీలు ఏవైనా రోశయ్య రాజకీయ ప్రస్థానం స్ఫూర్తి దాయకంగా నిలుస్తుందన్నారు. ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ మాట్లాడుతూ ఆదర్శ ప్రజానాయకుడు కొణిజేటి రోశయ్య ఆశయాలను ఆర్యవైశ్య సంఘీయులు ముందుకు తీసుకువెళు తున్న తీరు ముదావహమన్నారు. ఆదర్శ ప్రాయమైన రాజకీయ జీవితం గడిపి తనకు లభించిన పదవులకు వన్నె తెచ్చిన కొణిజేటి రోశయ్య మాలాంటి వారికి ఆదర్శప్రాయులన్నారు. జెబిటి కొట్ల బజారు ఇక నుండి కొణిజేటి రోశయ్య మార్గంగా పిలవబడుతుందని ఈ మార్గానికి ముఖద్వారం ఏర్పాటు చేయడంలో కూడా తన వంతుగా పూర్తి సహకారాన్ని అందిస్తామన్నారు. స్వతం కమిటీ ఛైర్మన్ నూకల వెంకట వేణు గోపాలరావు మాట్లాడుతూ విగ్రహ ప్రతిష్ఠ చేయాలన్న తలంపు రావడంతో నంబూరు వెంకట కృష్ణమూర్తి వితరణతో విగ్రహాన్ని ఇవ్వడం జరిగిందని, మందిర నిర్మాణం తన వంతుగా చేపట్టడం జరిగిందని అన్నారు. విగ్రహ ఏర్పాటు విషయంలో జెబిటి కొట్ల బజారును కొణిజేటి రోశయ్య మార్గంగా కౌన్సిల్‌లో తీర్మానించే విషయంలో తోడ్పాటును అందించిన ఎమ్మెల్యే శివకుమార్‌కు ధన్యవాదాలు తెలిపారు. పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు రోశయ్య కాంస్య విగ్రహానికి వెంత పువ్వులుంచి నివాళులర్పించారు. అదే విధంగా టిడిపి నాయకులు మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్, కాంగ్రెస్ పార్టీ తెనాలి నియోజకవర్గ కన్వీనర్ డాక్టర్ చందు సాంబశివుడు, పట్టణ పార్టీ అధ్యక్షుడు పొన్నూరు నాగసూర్య శేఖర్, గాంధీ ఆర్యవైశ్య వ్యవస్థాపకులు వల్లూరు రామలింగాచారి, సంగిరెడ్డి, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు భాస్కరుని శ్రీనివాసరావు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు దేసు శ్రీనివాస రావు, ఉప్పల వరదరాజులు, మద్దాలి శేషాచలం, వైస్ ఛైర్మన్ మాలేపాటి హరిప్రసాద్, తదితర ఆర్యవైశ్య ప్రముఖులు పార్టీలకు అతీతంగా పాల్గొని తమ అభిమానాన్ని చాటుకున్నారు.

# ఫైల్స్ ఇవ్వండి

>>సృష్టం చేసింది. అనంతరం విచారణను జూన్ 9వ తేదీ నాటికి వాయిదా వేస్తూ చీఫ్ జస్టిస్ ఉజ్జల్ భూయాన్, జస్టిస్ తుకారాంజీతో కూడిన డివిజన్ బెంచ్ ఇటీవల ఆదేశాలు జారీ చేసింది. కాగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్విభజన చట్టం 2014 ప్రకారం తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తదుపరి విద్యుత్ వినియోగానికి సంబంధించి బకాయిల రగడ ఇరు రాష్ట్రాల మధ్య ఏర్పడింది. విద్యుత్ వినియోగించుకుందుకుగాను తమకు తెలంగాణ ప్రభుత్వం దాదాపు 7 వేల కోట్ల రూపాయల మేర బకాయిలను చెల్లించాలని కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ ఉత్తర్వులు ఇచ్చింది. విద్యుత్ ఉత్పత్తి సరఫరా నిమిత్తం చెల్లించాల్సిన బకాయిలు తాలూకా అసలు 3,441.78 కోట్ల రూపాయలు, దీన్ని చెల్లించ కుండా జాప్యం చేసినందుకుగాను సర్ చార్జి తదితర వాటికింద మరో 3,315.14 కోట్ల రూపా యలు కలిపి మొత్తం 6,756.92 కోట్ల రూపాయలను చెల్లించాలని తెలంగాణ విద్యుత్ సంస్థలకు 2022 ఆగస్టు నెలలో కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. అయితే ఈ ఉత్తర్వులపై తెలంగాణ విద్యుత్ సంస్థలు, రాష్ట్ర ప్రభుత్వం కూడా హైకోర్టును ఆశ్రయించాయి. ఈ పిటీషన్ ఇటీవల విచారణకు వచ్చింది. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ కేంద్రానికి బకాయిల వివరాలను సమర్పించాలని ఆదే శించింది.

# నేడు హైదరాబాద్‌కు ప్రియాంకగాంధీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే7:** ఏఐసిసి ప్రధాన కార్యదర్శి ప్రియాంకగాంధీ టూర్ షెడ్యూల్‌లో మార్పులు చోటు చేసుకున్నాయి. సోమవారం సాయంత్రం 3.30 గంటలకు ప్రత్యేక విమానంలో బేగంపేటకుచేరుకుంటారు. బేగంపేట నుంచి రోడ్డు మార్గాన ఎల్బీనగర్ చౌరస్తాకు చేరుకుంటారు. అక్కడ శ్రీకాంతాచారి విగ్రహానికి నివాళి అర్పిస్తారు. ఎల్బీనగర్ నుంచి సరూర్‌నగర్ స్టేడియానికి చేరుకుంటారు. సరూర్‌నగర్ స్టేడియంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యువ సంఘర్షణ సభలో ప్రసంగిస్తారు. ఈ సందర్భంగా ప్రియాంక కాంగ్రెస్ కార్యకర్తలు కుటుంబాలకు బీమా సాయం అందించనున్నారు. ప్రియాంక ప్రసంగం 20 నుంచి 25 నిమిషాల పాటు ఉంటుంది. సభ ముగిసిన తర్వాత... బేగంపేట నుంచి ప్రత్యేక విమానంలో ఢిల్లీకి పయనమవుతారు. ప్రియాంకగాంధీకి తెలంగాణలో ఇది తొలి రాజకీయ సభ కావడంతో విజయవంతం చేసేందుకు పార్టీ నేతలు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. కర్ణాటక ఎన్నికల ప్రచారంలో ఉన్న ప్రియాంక ఆ రోజు తనకు టైట్ షెడ్యూల్‌తో అతి తక్కువ సమయం మాత్రమే తెలంగాణకు కేటాయించగలిగారు.ఒక విధంగా ఆమె సుడిగాలి పర్యటన చేస్తున్నారు. మొత్తంగా సరూర్‌నగర్ స్టేడియంలో జరిగే యువ సంఘర్షణ సభలో ప్రియాంకగాంధీ 45 నుంచి 50 నిమిషాల పాటు గడపనున్నట్లు వెల్లడించారు. ప్రియాంక సమక్షంలో సిఎల్పీ నేత భట్టి విక్రమార్క, పిసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి ప్రసంగించనున్నారు. బట్టి పాదయాత్ర ముగింపులో ఉంది. ఆదివారం రాత్రి నగరంలోని ఎల్‌బినగర్‌కు చేరుకుంది. సోమవారం ఉదయం ఎల్‌బి నగర్ నుంచి సరూర్‌నగర్ వరకు పాదయాత్ర చేస్తారు.

# పది నియోజకవర్గాల్లో మోడీ ఎన్నికల మెగార్యాలీ!

**బెంగళూరు, మే 7:** కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ తేదీ సమీపిస్తున్న కొద్దీ ప్రధానిమోడీ తన ఫోకస్ మొత్తం రాష్ట్రంపైనే పెట్టారు. ముందురోజు 26 కిలోమీటర్లమేర ర్యాలీ నిర్వహించి 13 నియో జకవర్గాలను కవర్‌చేసిన ప్రధానిమోడీ ఆదివారం కూడా పదినియోజకవర్గాలపరిధిలో ఎన్నికల ర్యాలీనిర్వహించారు. నీట్ పరీక్ష జరుగుతుం డటంతో విద్యార్థులకు అసౌకర్యం కలుగకుండా ర్యాలీని కుదించారు. పదికిలోమీటర్లమేర ర్యాలీని ఆదివారం నిర్వహించారు. పోలింగ్‌కు మూడు రోజులు మాత్రమే మిగిలి ఉన్న తరుణంలో బిజెపి రాష్ట్రంలో తన పట్టును ఎలాగైనా కొనసాగిం చేందుకు తాపత్రయ పడుతోంది. మరోపక్క కాంగ్రెస్‌పార్టీకి ఎన్నికల్లో ఆదరణ పెరుగుతోందని ప్రభుత్వ వ్యతిరేకత ప్రజలను కాంగ్రెస్‌వైపు మళ్లిస్తోందన్న ప్రచారాన్ని తిప్పికొట్టేందుకు మోడీ తనవంతుగా విస్తృత ప్రచారంనిర్వహిస్తున్నారు. ఆదివారం ఉదయం పది గంటలకు కెంపెగౌడ విగ్రహం వద్దనుంచి బయలుదేరింది. హెచ్‌ఎఎల్ రెండో స్టేజ్, ఓల్డ్‌మద్రాసురోడ్డుమీదుగా ట్రినిటీ సర్కిల్‌కు చేరి 11.30 గంటలకు ముగిసింది. బెంగళూరు వ్యవస్థాపకుడు కెంపెగౌడ విగ్రహానికి నివాళులర్పించిన అనంతరం సెంట్రల్ బెంగ ళూరులో ర్యాలీనిర్వహించి ఐదునియోజక వర్గాలను చుట్టుముట్టారు. ప్రత్యేకంగా అలంకరించిన వాహ నంపై మోడీ ర్యాలీతీసారు. కేంద్ర సహాయ మంత్రి రాజ్‌చంద్రశేఖర్, బెంగళూరు సెంట్రల్ ఎంపి పిసి మోహన్‌లు మోడీ వెంట పర్యటనలో పాల్గొన్నారు. ర్యాలీ అనంతరం బిజెపి ఏర్పాటుచేసిన నాలుగు బహిరంగసభల్లో ప్రసంగిస్తారని బిజెపి నేతలు వెల్లడించారు. కర్ణాటక ఎన్నికలకు మే పదవ తేదీ వెళుతుంది. లెక్కింపు మే 13వ తేదీ నిర్వహిస్తారు.

# వానముంపులో 'వెలిగొండ'

>>హెడ్‌రెగ్యులేటర్ ద్వారా వరద నీటి ప్రవాహం 18 కిలోమీటర మేర ప్రయాణించి టన్నల్ 1, టన్నల్ 2 ఎగ్జిట్ పాయింట్ల వద్దకు చేరుకుని 15 అడుగుల ఎత్తు ఐదుమీటర్ల మేర ఒక లక్ష 73 వేల క్యూబిక్ మీటర్ల వర్షపు నీరు నిలిచిపోయిందని దీంతో సొరంగాల లోపల వేసిన విద్యుత్ సరఫరా సైతంఅంతరాయం కలగడంతో సొరంగం పనులు నిలిచిపోయాయని అధికారులు యుద్ధప్రాతిపదికన మరమ్మత్తు పనులు పూర్తి చేసి వెలిగొండ ప్రాజెక్టు సొరంగం పనులు పునరుద్ధరించాలని మంత్రి సురేష్ అధికారులను ఆదేశించారు. 15 అడుగుల ఎత్తు ఐదు మీటర్ల వరకు వ్యాపించి నిలిచిన వరద నీటిని 485 హార్స్ పవర్ గల 9 మోటార్ల ద్వారా వెలుపలికి పంపుతున్నట్లు అధికారులు గుత్తేదారులు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ఈ నీటిని తోడేందుకు మరో వారం రోజులు పడుతున్నప్పటికి అధికారులు యుద్ధప్రాతిపదికన ఈ 9 మోటార్లతో పాటు మరో 9 మోటార్లు ఏర్పాటు చేసి రేపు లేదా ఒకటి, రెండు రోజుల్లో నిల్వ నీటిని పంపిణీ చేయాలని మంత్రి ఆదేశించారు. వచ్చిన వరద నీటితో సొరంగాల్లో నీరు ఉండటం వలన రైలు పట్టాలు, యంత్రాలు నీటిలో మునిగిపోయాయని, దీంతో తాత్కాలికంగా పనులు నిలిచిపోయాయని మంత్రిసురేష్ తెలిపారు. ఏది ఏమైనప్పటికి మరమ్మత్తు పనులు రేపటిలోగా చేసి సొరంగాల పనులు యధావిధిగా జరుగులాగున గుత్తేదారులు అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ఇక్కడి పరిస్థితులను జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు పర్యవేక్షిస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకే అనుకున్న సమయానికి వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేసి నీటిని విడుదల చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. మంత్రి సురేష్‌తో పాటు ప్రాజెక్టు ఎగ్జిక్యూటీవ్ ఇంజనీరు షేక్ అబుతాలిం, మెఘా ఇంజనీరింగ్ ప్రతినిధి కృష్ణారెడ్డి, పెద్దదోర్నాల వైఎస్సార్సీ మండల కన్వీనర్ ఘంటావెంకటరమణారెడ్డి, వైఎస్సార్సీ నాయకులు మాజీ జడ్పీటీసీ సభ్యులు అమిరెడ్డి రామిరెడ్డి, ఘంటా గురవారెడ్డి, షేక్ అబ్దుల్ మజీద్, కొత్తూరు ఎక్కంటి వెంకటేశ్వరరెడ్డి, అల్లు రాంభూపాల్‌రెడ్డి, పులి వేముల గాలయ్య, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# పౌర సేవల విస్తరణ

>>ముందుకు సాగుతుందన్నారు. ప్రపంచబ్యాంకు, ఐఎంఎఫ్. యునెస్కో వంటి సంస్థలతో కుడా భాగస్వామ్యాన్ని కలుపుకుని మనం ముందుకు నడవాల్సి వుందన్నారు.ఈ క్రమంలో మనం ఎంత వరకు ఎంత వరకు లక్ష్యాలను చేరుకుంటు న్నామనే అంశంలో అత్యంత అవగాహన అవసరమన్నారు.లోపాలేమిటో ఎప్పటికప్పుడు గుర్తించాలన్నారు.వాటిని సరిదిద్దుకోవాలన్నారు. నిరంతరం మనం ప్రతి విషయంలో నిశిత పరిశీలన చేయాల్సి వుంటుందన్నారు.అందుకు అనుగుణంగా సృజనాత్మకంశాలను గుర్తించాల్సి వుంటుందన్నారు.ఈ క్రమంలో మనకు డేటాను క్రోడీకరించుకోవడం వలన ఎంతో ప్రయోజనం ఉంటుందన్నారు.సచివాలయాల రోజు వారి పనితీరుపై జిల్లా కలెక్టర్లుకు.సంబంధిత విభాగ నిర్దేశిత జాయింట్ కలెక్టరుకు పర్యవేక్షణ ఉండాలన్నారు.సంక్షేమ పథకాలకు సంబంధించి అర్హత ఉండి వాటి ప్రయోజనాలను అందుకొని వారిని గుర్తించి,సంబంధిత లబ్ధిని అందించాలన్నారు.గ్రామ సచివాలయంలో అన్ని రకాల సేవలు అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు.ఎటువంటి ప్రభుత్వ సేవైనప్పటికి గ్రామ సచివాలయంలో లభిస్తుందనే దిశలో ప్రజలకు సేవలు అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు 521పైగా పౌరసేవలు అందుబాటు లో ఉంచామన్నారు.కనీసంగా 300ల వరకు సేవలు 72గంటల వ్యవధిలో పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు.మరిన్ని సేవలను సచివాలయ వ్యవస్థ ద్వారా అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు. ఈ సేవలను అందించే విషయంలో సచివాలయ ఉద్యోగుల్లో అంకిత భావం అవసరమన్నారు.బాధ్యతగా ప్రజలకు సేవలను అందించడంతో పాటుగా జవాబుదారీతనం లోపించకూడదన్నారు.అందువలనే తాము కలెక్టరు,ఆపై స్థాయి అధికారులను నిరంతరం సచివాలయాలపై పర్యవేక్షణ కలిగివుండాలని ఆదేశాలు జారీ చేస్తున్నామన్నారు. గ్రామ/ వార్డు సచివాలయాల ఉద్యోగులు సేవలను విస్తరించుకో వాల్సి న అవసరం ఉందన్నారు. ఈ క్రమంలోనే వారి సేవలకు,వారు చేస్తున్న పనికి అత్యంత గుర్తింపును ఇవ్వాలన్నారు. సచివాలయాల ఉద్యోగులు,గ్రామ,వార్డు వాలంటీర్లు బాధ్యతగా వ్యవహరించాలన్నారు.,గ్రామ, వార్డు సచివాలయాలు మరింత మెరుగ్గా, సమర్థవంతంగా పనిచేసేలా చూడండి. సచివాలయాల సిబ్బంది పనితీరుపై కచ్చితమైన మానిటరింగ్ ఉండాలన్నారు.ప్రభుత్వం అమలులోకి తీసుకుని వచ్చిన ప్రతి సంక్షేమ పథకాన్ని సచివాలయ వ్యవస్థ ద్వారానే అమలు చేస్తున్నామన్నారు.ఆయా పథకాలను గురించి ప్రజలకు వివరించడం,లబ్దిదారులనుంచి దరఖాస్తులను ఆహ్వానించడం దగ్గరనుంచి అనేక కీలక బాధ్యతలు సచివాలయాల సిబ్బందిపై ఉంచామన్నారు.ఈ గురుతర బాధ్యతను వారు సక్రమంగా నిర్వహించాల్సి వుందన్నారు.ఈ బాధ్యతను ఏ మాత్రం విస్మరించినా వ్యవస్థ అమలులో ఇబ్బంది ఉంటుందన్నారు.అయితే గ్రామ సచివాలయ సిబ్బంది ఈ బాధ్యతను కచ్చితంగా నిర్వహిస్తున్నారన్నారు..ప్రతి సంక్షేమ పథకానికి సంబంధించి క్షేత్రస్థాయిలో సామాజిక ఆడిట్ విషయంలోను శ్రద్ధ ఉండాలన్నారు.పథకాల ప్రయోజనం పారదర్శకంగా అందరికి అందాలన్నారు.లబ్దిదారుల్లో అర్హులకు ఏ కారణం చేతనైనా ఆ పథకాల ప్రయోజనం వర్తించకుంటే తిరిగి వారికి ఆ ప్రయోజనం కల్పించాలన్నారు.ప్రతి గ్రామ, వార్డు సచివాలయాల వద్ద 1902 నంబరును కచ్చితంగా డిస్‌ప్లే చేయాలన్నారు.అలా చేయడం వలన ప్రజలు నేరుగా ఆయా పథకాల లబ్ధి,ఇతర అంశాల్లో తమకు ఏలా ప్రయోజనం కలుగుతున్నది తెలుసుకునే వీలుకలుగుతుందన్నారు,ఆయా అంశాల్లో ప్రజల ఫిర్యాదులను స్వీకరించి పరిష్కరించడానికి వీలు కలుగుతుందన్నారు.అందుకే ఈ టోల్‌ఫ్రీ నెంబరుపై వచ్చే ప్రతికాల్‌కు స్పందించాలన్నారు.ప్రజలు దృష్టికి తీసుకుని వచ్చి అంశాలపై వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు.ప్రతి అంశంలోను జవాబుదారితనం అత్యంత కీలకమన్నారు.

## వారం - వర్జ్యం

**8-5-2023 సోమవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
వైశాఖ మాసం, కృష్ణ పక్షం, కార్తె భరణి
తదియ రా.07-17; జ్యేష్ఠ రా.08-18
వర్జ్యం లేదు
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** రుణాలు చేస్తారు. క్రయ-విక్రయాలు సామాన్యంగా ఉంటాయి.

**వృషభం:** ఖర్చులధికం. ముఖ్యమైన పనుల్లో ఆటంకాలుంటాయి.

**మిథునం:** ఉద్యోగులకు పదోన్నతి. సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది.

**కర్కాటకం:** సొంతింటి స్వప్నం సాకారమవుతుంది. చర్చలు ఫలిస్తాయి..

**సింహం:** పేరు ప్రతిష్ఠలు లభిస్తాయి. ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**కన్య:** విశేష వస్తువులు కొనుగోలు. ఆరోగ్య సమస్యలుంటాయి.

**తుల:** సాహిత్య సభలు, సమావేశాల్లో పాల్గొంటారు. ఆకస్మిక ధన యోగం.

**వృశ్చికం:** ప్రభుత్వ సంబంధమైన పనులు పూర్తవుతాయి. ప్రయాణ సూచనలున్నాయి.

**ధనుస్సు:** రుణాలు తీర్చడంలో ఇబ్బందులు. క్రయ-విక్రయాలు లాభదాయకం.

**మకరం:** ముఖ్యమైన నిర్ణయాలు అమలు. ఉద్యోగులకు స్థానచలన సూచనలున్నాయి.

**కుంభం:** ఆర్థికంగా బాగుంటుంది. ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది.

**మీనం:** సమస్యలకు పరిష్కారం లభిస్తుంది. కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:07/05/23

| DAY - SINGAM SERIES Dr No:185 | DAY - KUIL SERIES Dr No:185 |
|---|---|
| 1st Prize Rs.100000/- 639752 | 1st Prize Rs.100000/- 485623 |
| 2nd Prize Rs.7000/- 84137 | 2nd Prize Rs.7000/- 69042 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 12719 17221 17453 19597 24218 | 11361 11441 13744 29538 37191 |
| 25152 28184 61293 73963 77854 | 46308 56968 81813 86250 91977 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0272 1416 2391 5410 6177 6562 6695 | 0130 1258 3516 4679 5475 6099 6184 |
| 7234 9809 9984 | 6838 6918 9271 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0454 4745 6432 6653 7318 7512 7805 | 2202 2276 4911 5545 7410 7678 8144 |
| 7948 8252 9629 | 8511 8792 9273 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0358 0948 2467 4719 5934 7535 8894 | 0117 1808 2993 4991 6059 7526 9249 |
| 0418 0964 2834 4814 6079 7677 9205 | 0271 1867 3044 5153 6100 7566 9345 |
| 0459 1070 2973 4893 6259 7755 9343 | 0322 1899 3099 5252 6332 7656 9362 |
| 0558 1313 3004 4934 6531 7764 9361 | 0360 1984 3267 5273 6431 7707 9407 |
| 0601 1339 3088 4962 6666 7938 9411 | 0393 2004 3323 5334 6512 8023 9625 |
| 0609 1516 3109 5047 6741 7986 9535 | 0429 2014 3388 5445 6522 8026 9661 |
| 0610 1538 3111 5269 6939 8083 9627 | 0606 2364 3486 5464 6667 8053 9669 |
| 0640 1793 3714 5272 7026 8240 9745 | 0646 2521 3616 5566 6724 8269 9776 |
| 0714 1836 4016 5338 7136 8303 9815 | 0755 2535 3719 5631 6881 8423 9894 |
| 0717 2179 4124 5398 7153 8584 9830 | 0899 2751 3844 5722 7019 8434 9954 |
| 0767 2194 4145 5661 7198 8670 | 0926 2758 4339 5727 7174 8506 |
| 0787 2214 4370 5819 7228 8680 | 1296 2774 4381 5746 7202 8821 |
| 0800 2233 4453 5833 7383 8719 | 1458 2901 4412 5757 7311 8911 |
| 0864 2238 4560 5842 7408 8742 | 1587 2960 4443 5800 7363 8998 |
| 0895 2313 4659 5851 7502 8745 | 1644 2964 4591 5842 7462 9157 |

ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:07/05/23

| DAY - ROSA SERIES Dr No:185 | DAY - DEAR SERIES Dr No:185 |
|---|---|
| 1st Prize Rs.100000/- 779387 | 1st Prize Rs.100000/- 536244 |
| 2nd Prize Rs.7000/- 54907 | 2nd Prize Rs.7000/- 47736 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 07682 14903 15467 47743 51573 | 03474 12476 21150 25707 40370 |
| 56100 59288 61760 81304 99168 | 53083 65249 82466 85404 90826 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0466 1742 1834 3022 3181 4586 6149 | 0177 2023 2487 2852 3087 4033 4335 |
| 8136 8437 9268 | 6568 7166 9617 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0875 3329 4544 5027 5261 7677 7855 | 0348 1439 4441 7137 7320 7367 8025 |
| 8134 8442 9884 | 8392 9423 9934 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0025 1565 2556 3707 5432 7569 9002 | 0027 1608 3213 4579 5885 7384 9127 |
| 0312 1659 2646 3739 5472 7607 9016 | 0077 1793 3283 4589 5926 7470 9203 |
| 0348 1672 2665 3935 5750 7643 9057 | 0316 1865 3358 4803 6002 7625 9272 |
| 0380 1750 2881 4092 5989 7756 9172 | 0435 2010 3391 4834 6012 7775 9393 |
| 0431 1842 2926 4130 6115 7792 9237 | 0479 2124 3415 4886 6061 7931 9454 |
| 0440 1976 2960 4173 6165 7831 9762 | 0615 2233 3496 5138 6110 8121 9455 |
| 0513 2033 3078 4237 6279 7852 9791 | 0747 2465 3539 5271 6161 8181 9753 |
| 0617 2060 3303 4423 6305 7873 9833 | 0895 2468 3636 5543 6219 8188 9767 |
| 0667 2111 3451 4647 6412 8178 9849 | 0901 2489 3679 5559 6326 8290 9890 |
| 0751 2223 3465 4717 6551 8253 9944 | 0920 2563 3729 5566 6339 8399 9894 |
| 1131 2293 3466 4807 7056 8278 | 0997 2805 3849 5610 6574 8401 |
| 1261 2350 3516 4859 7397 8430 | 1159 2935 3933 5683 7051 8402 |
| 1373 2473 3518 4870 7430 8607 | 1196 2982 4113 5719 7103 8528 |
| 1394 2501 3573 5110 7479 8870 | 1368 3061 4255 5746 7115 8794 |
| 1468 2539 3621 5115 7489 8899 | 1592 3094 4533 5860 7374 8934 |

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:07/05/23

| DAY - THANGAM SERIES Dr No:185 | DAY - VAIRAM SERIES Dr No:44 |
|---|---|
| 1st Prize Rs.100000/- 116980 | 1st Prize Rs.50000/- 964645 |
| 2nd Prize Rs.7000/- 42199 | 2nd Prize Rs.7000/- 93478 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 16621 34787 43855 44609 46852 | 01417 17006 32808 46273 51662 |
| 56161 57235 72267 87084 93824 | 53539 55382 56924 81216 99227 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1788 2213 4228 5477 5820 6225 6365 | 0442 0836 3203 4004 5325 5518 5546 |
| 6777 8261 9778 | 6145 7892 8489 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0858 1510 2144 2605 4972 5212 6197 | 0997 1397 1586 1623 4433 6245 7232 |
| 8238 9365 9543 | 8854 9325 9621 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0117 1450 3297 4813 6444 7878 9506 | 0157 1457 3334 4275 5403 6753 8475 |
| 0173 1504 3409 4836 6474 8078 9517 | 0288 1561 3336 4355 5429 7037 8576 |
| 0368 1586 3471 4856 6531 8345 9526 | 0390 1570 3350 4481 5432 7416 8628 |
| 0444 1881 3512 4904 6538 8406 9588 | 0409 1765 3468 4516 5503 7494 8817 |
| 0484 2271 3516 5024 6550 8413 9652 | 0525 1916 3532 4520 5539 7496 8836 |
| 0503 2408 3658 5091 6834 8427 9756 | 0696 2024 3580 4585 5611 7571 9181 |
| 0518 2456 3702 5102 6853 8456 9771 | 0710 2113 3779 4700 5754 7651 9441 |
| 0549 2643 3806 5313 6929 8511 9850 | 0763 2230 3914 4799 5794 7741 9705 |
| 0653 2651 3821 5690 7037 8513 9868 | 0952 2459 4026 4800 5867 7765 9794 |
| 0718 2855 3993 5863 7069 9024 9978 | 1047 2887 4056 4912 5900 7789 9901 |
| 0801 2918 4008 5969 7172 9044 | 1110 2965 4135 4959 6087 7862 |
| 0855 3146 4014 6011 7267 9183 | 1128 3075 4190 4985 6202 7887 |
| 0962 3179 4233 6064 7529 9225 | 1248 3102 4229 5039 6313 8061 |
| 1162 3263 4427 6263 7593 9373 | 1292 3240 4235 5055 6665 8142 |
| 1394 3273 4641 6276 7723 9374 | 1400 3304 4274 5348 6716 8368 |

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:07/05/23

| DAY - NALLANERAM SERIES Dr No:185 | DAY - MANI SERIES Dr No:44 |
|---|---|
| 1st Prize Rs.50000/- 267217 | 1st Prize Rs.50000/- 885329 |
| 2nd Prize Rs.7000/- 82049 | 2nd Prize Rs.7000/- 75617 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 02599 04159 13567 16964 23340 | 10442 11693 19007 19996 41103 |
| 27176 44040 62097 66283 79835 | 55766 66566 73395 78903 99066 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2796 3345 4332 4564 6643 7316 7519 | 0611 2532 3936 4125 5756 6432 7121 |
| 8313 9493 9569 | 8086 8373 8626 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2012 2397 2832 2855 4206 5023 5100 | 0077 1248 3376 5688 6094 6680 7757 |
| 5341 6146 6759 | 7894 7917 9505 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0001 1324 3126 4546 5861 7983 9087 | 0302 1807 3317 4726 6675 7750 9340 |
| 0011 1477 3314 4604 6168 8048 9137 | 0308 1879 3485 4728 6690 7780 9379 |
| 0040 1673 3357 4630 6173 8107 9221 | 0393 1918 3633 4930 6696 7788 9450 |
| 0214 1680 3370 4723 6229 8119 9263 | 0443 1927 3685 4939 6862 7876 9490 |
| 0328 1803 3429 4838 6241 8310 9433 | 0596 2070 3823 5131 6937 7989 9555 |
| 0387 2106 3488 4929 6469 8340 9489 | 0768 2114 3837 5630 6997 7993 9564 |
| 0481 2197 3553 5046 6525 8407 9522 | 0862 2115 3983 5657 7073 8056 9593 |
| 0654 2266 3638 5049 6578 8474 9540 | 0940 2137 4000 5711 7157 8107 9683 |
| 0719 2342 3724 5211 6819 8630 9712 | 1368 2202 4105 5742 7243 8729 9838 |
| 0748 2493 3842 5230 7134 8632 9818 | 1407 2344 4219 5760 7343 8973 9972 |
| 0856 2859 3880 5258 7570 8884 | 1521 2726 4287 5899 7425 9082 |
| 1070 2981 3894 5591 7585 8986 | 1562 2778 4304 6048 7508 9095 |
| 1117 3008 4072 5631 7714 9012 | 1620 2874 4450 6294 7639 9143 |
| 1311 3032 4315 5659 7810 9013 | 1627 3047 4527 6480 7645 9164 |
| 1319 3118 4369 5684 7936 9031 | 1675 3213 4621 6562 7663 9322 |

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:07/05/23

| DAY - KUMARAN SERIES Dr No:185 | DAY - VISHNU SERIES Dr No:185 |
|---|---|
| 1st Prize Rs.50000/- 669618 | 1st Prize Rs.50000/- 135712 |
| 2nd Prize Rs.7000/- 45330 | 2nd Prize Rs.7000/- 73921 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 10970 18233 21983 45597 48383 | 02330 09161 15090 17027 69501 |
| 78749 79383 80858 82305 95658 | 74255 75370 77582 81775 93346 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1070 1315 1874 2435 4574 4665 5349 | 2171 2970 3601 4405 4559 6314 6712 |
| 6136 6405 9129 | 7665 8523 9874 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1619 2059 3215 4722 6288 6541 6614 | 1185 1406 1848 1979 2488 5233 6684 |
| 7067 8598 9186 | 6812 7341 9516 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0110 1852 2892 4136 5348 6892 9117 | 0082 1844 3402 4916 6564 7794 9410 |
| 0121 1946 2950 4208 5360 7286 9190 | 0085 1993 3584 5340 6915 7873 9439 |
| 0204 2036 2971 4255 5361 7442 9219 | 0441 2141 3701 5362 6964 7893 9580 |
| 0395 2180 2994 4356 5395 7488 9330 | 0508 2228 3777 5391 7064 8088 9640 |
| 0523 2329 3023 4504 5484 7494 9478 | 0604 2243 3820 5394 7124 8385 9680 |
| 0580 2330 3073 4568 5495 7761 9588 | 0722 2261 3949 5514 7309 8386 9735 |
| 0984 2382 3110 4606 5578 7777 9629 | 1004 2364 3986 5592 7325 8582 9817 |
| 1149 2457 3174 4687 5888 7786 9782 | 1033 2557 4186 5757 7380 8588 9843 |
| 1216 2496 3359 4755 6209 7917 9853 | 1122 2558 4234 5872 7411 8625 9856 |
| 1309 2567 3506 4866 6233 8010 9940 | 1396 2572 4409 5945 7522 8724 9950 |
| 1343 2676 3599 4948 6254 8290 | 1451 2598 4439 6097 7558 8768 |
| 1532 2679 3600 5024 6633 8439 | 1477 2711 4487 6267 7696 9213 |
| 1704 2772 3642 5058 6764 8581 | 1722 2940 4634 6320 7699 9249 |
| 1747 2785 3650 5093 6822 8917 | 1765 3251 4641 6452 7723 9287 |
| 1805 2825 3918 5269 6837 8969 | 1838 3349 4794 6499 7781 9310 |

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:07/05/23

| SWARNALAXMI SERIES Dr No:185 | DAY - LION SERIES Dr No:44 |
|---|---|
| 1st Prize Rs.50000/- 351703 | 1st Prize Rs.50000/- 859328 |
| 2nd Prize Rs.7000/- 62619 | 2nd Prize Rs.7000/- 61121 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 16721 27846 38228 38738 49589 | 15858 26407 26851 37692 48949 |
| 51144 62228 73428 84960 95412 | 59648 61650 72795 83570 94407 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1195 2155 2765 3211 3299 6182 6439 | 1116 1656 2328 3635 4009 4312 5040 |
| 6680 7305 9990 | 7504 8537 9835 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0489 2425 2885 5291 6551 6586 6879 | 0875 1008 2361 3463 7283 7503 7648 |
| 8678 8685 8862 | 9352 9759 9940 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0099 1732 2815 5023 6534 7732 9276 | 0002 1193 2610 4597 5982 7924 8959 |
| 0201 1807 3025 5137 6644 8070 9301 | 0143 1218 2664 4710 6025 7986 8976 |
| 0272 1902 3140 5150 6654 8141 9476 | 0163 1397 2918 4862 6235 8007 9565 |
| 0511 1949 3234 5265 6774 8172 9492 | 0212 1513 3055 4920 6421 8013 9573 |
| 0564 1970 3388 5319 6815 8180 9499 | 0354 1657 3180 4998 6736 8117 9599 |
| 0580 2082 3519 5353 6846 8287 9530 | 0596 1734 3449 5185 6793 8161 9612 |
| 0704 2294 3749 5749 7047 8531 9610 | 0610 1836 3476 5352 6945 8300 9823 |
| 0971 2344 3787 5764 7205 8533 9762 | 0822 1995 3829 5361 6969 8463 9970 |
| 1113 2371 3958 5829 7230 8633 9840 | 0842 2119 3859 5374 6973 8492 9972 |
| 1322 2428 3969 5923 7313 8646 9886 | 0877 2223 3899 5509 7658 8505 9986 |
| 1346 2457 4050 6111 7357 8817 | 0911 2245 3943 5743 7708 8513 |
| 1416 2467 4081 6188 7376 9058 | 0916 2258 3952 5795 7731 8514 |
| 1475 2634 4105 6245 7472 9070 | 1143 2377 4023 5833 7886 8645 |
| 1498 2780 4366 6302 7639 9137 | 1164 2412 4417 5899 7907 8798 |
| 1556 2785 4691 6361 7678 9151 | 1166 2464 4451 5922 7911 8932 |

08-05Pg3exHMNWJQE:Layout 1 5/8/23 12:18 AM Page 1



# వాయులింగేశ్వరుని దర్శనం కోసం జనం జాతర



**శ్రీకాళహస్తి,మే 7 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయానికి రెండు రోజులుగా భకక్తులు కదలి తరంగాల్లా కదలి వస్తున్నారు., రెండేళ్ల తరువాత వేసవి కాలంలో ఆలయానికి భక్తులు తండోపతండాలుగా వస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం ఆలయం భక్తులతో కిక్కిరిసింది.ఎటు చూసినా భక్త జనమే. ఎటు చూసినా వాహనాల రద్దీయే కనబడింది. వరుస సెలవులతో జిల్లాలోని ఆలయాలు కిట కిట లాడుతున్నాయి. ఓ వైపు ఎండ మాడు పగల గొడుతున్నా, మధ్యాహ్నం నుంచి వర్షం కురుస్తున్నా లెక్క చేయక భక్తులు కదలి వచ్చారు. దాంతో వాయులింగేశ్వరుని దర్శనం కోసం భక్త జనులు సతమతమయ్యారు.

**బస సదుపాయం ఓ సమస్య:**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తి శ్రద్దలతో వచ్చే భక్తులకు బస సదుపాయాలు ఓ సమస్యగా మారగా శని,ఆదివారాల్లో పొద్దుపోయాక వచ్చే భక్తులకు తిండికి తిప్పలు తప్పటం లేదు. గతంలో చోటు చేసుకున్న కొన్ని సంఘటనలతో ఇఒ వికెసాగర్ బాబు వచ్చిన భక్తులకు ప్రసాదాల అందుబాటుకు సంబంధించి పరిశీలించుకున్నారు. అయితే శనివారం రాత్రి నుంచి సునామిలా భక్త జనం శ్రీకాళహస్తి చేరుకున్నారు. శివయ్యా! ఇదెక్కడి జనం అంటూ పరిశీలకులు ఆశ్చర్యపోతున్నారు. నెల రోజులుగా శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తుల తాకిడి పెరుగుతుంది.తిరుమలేశుని దర్శనం సులభతరం చేయటంతో ఇంకా రద్దీపెరిగింది. ఓవైపు బస్సులు, మరో రైళ్ళలో ఇంకొక వైపు కార్లలో తండోపతండాలుగా భక్తులు శివయ్య కరుణ కోసం పరుగులు తీస్తున్నారు. అయితే ఇక్కడకు వచ్చిన భక్తుల తిప్పలు వర్ణనాతీతంగా మారింది. ఇక్కడి ఆలయం రూపు రేఖలు మార్చటానికి భక్తుల సౌకర్యార్థం రూపొందించిన మాస్టర్ ప్లాన్ అమలు అరచేతిలో స్వర్గంగా మారింది.

**తండోపతండాలుగా భక్తులు:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే రాహుకేతు దోష నివారణ పూజలకు విశేష స్పందన లభిస్తుంది. దేశ విదేశాల నుంచి వేల సంఖ్యలో భక్తులు వస్తున్నారు. అయితే ఇక్కడకు వచ్చిన భక్తుల సమస్యలు వచ్చిన తరువాత కానీ అర్థం కావటం లేదు. ముఖ్యంగా శని,ఆదివారం రాత్రి వచ్చే భక్తుల సంఖ్యను బట్టి ఇక్కడి లాడ్జి యజమానులు రేట్లు ఖరారుచేస్తున్నారు. సింగిల్‌గదికూడా రూ.2500లు వసూలు చేసుకుంటున్నారంటే ఇక్కడి లాడ్జిల యజమానుల దోపిడి అర్థమౌతుంది.ఈ దోపిడికి సంబంధించి ఇటీవల ఇక్కడ మీఎస్‌పితో మీ స్పందన కార్యక్రమంలో భక్తులను లాడ్జిల యజమానులు ఎలా దోపిడీ చేస్తున్నారో కొందరు వివరించారు. ఈ అంశం తమ పరిధిలో లేదని జిల్లా కలెక్టర్ దృష్టికి తెస్తామని ఆయన భరోసా ఇచ్చారు. ఇక్కడి లాడ్జిలకు ఎక్కడా పార్కింగ్ సదుపాయం లేదు. రోడ్ల మీదనే వాహనాలు పార్కింగ్ చేస్తారు.అయినా పోలీసులు పట్టించుకోరు.కారణం వారికి గదుల కేటాయింపు,మామూళ్లను అందజేస్తారు కాబట్టి ఏవీ అడ్డం ఉండవు.

**సామన్య భక్తుల తిప్పలు:**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే సామన్య భక్తులు బస కోసం పడుతున్న తిప్పలు వర్ణనాతీతంగా మారింది. ఇక్కడ రద్దీ రోజుల్లో గదులు వేలరూపాయలు పలుకుతుంటే వచ్చిన సామన్య భక్తులు ఏం చేయాలో దిక్కుతోచని స్థితి చోటు చేసుకుంటుంది. దేవస్థానంకు సంబంధించిన గదులు పరిమితంగా ఉన్నాయి.వాటికి సంబంధించి కూడా సమాచారం లేదు. దాంతో ఆటోడ్రైవర్ల ఇష్టారాజ్యంగా మారింది. లాడ్జిల యజమానులతో కాంటాక్టు పెట్టుకొని నిలువునా దోచుకుంటున్నారు. భక్తులనుంచి దోచుకుంటున్న సొమ్మును లాడ్జిల యజమానులు సగం, ఆటోల డ్రైవర్లు సగం అంటూ పంచుకుంటూ నిలువు దోపిడి చేస్తున్నారు. భక్తుల ఆవేదనను పట్టించుకునే దిక్కు లేదు. శనివారం రాత్రి భక్తులు పోలో మని వచ్చారు. వచ్చిన వారికి తిండి కోసం ఉన్న కొన్ని ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లలో కనీసం అల్పాహారం కూడా దొరక్క తిప్పలు పడ్డారు.కనీసం టీ కూడా దొరకని స్థితి.ఆలయానికి వచ్చే భక్తులకు కృష్ణారెడ్డి మండపంలో సమాచారం అందించి అక్కడే సెంట్రల్ రిసెప్షన్‌ను ఏర్పాటు చేస్తే కొంత వరకు ప్రైవేటు దోపిడి నుంచి భక్తుల్ని కాపాడిన వారౌతారు.

శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే భక్తుల వాహనాలు పార్కింగ్ చేయటానికి సరైన సదుపాయం లేదు. సన్నిధివీధిలో ఎక్కడ బడితే అక్కడ పార్కింగ్ సదుపాయం కల్గించారు. కానీ ఎక్కడా నిలువ నీడ లేదు. ఎండలైతే తల మాడు పగలాల్సిందే. ఇలా భద్రత కరువై ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దేవస్థానం ముక్కుపిండి పార్కింగ్ ఫీజులు వసూలు చేస్తున్నారు తప్ప వారికి కనీస సదుపాయాలే కల్పించాలనే ధ్యాస లేకపోవటం శోచనీయం.



## 16న సంపూర్ణ సుందరకాండ

# అఖండ పారాయణం

### హనుమజ్జయంతి ఉత్సవాలకు అంజనాద్రి ముస్తాబు

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** కలియుగవైకుంఠం ఏడుకొండలపైన మరో దివ్యక్షేత్రం ఆకాశగంగ సమీపంలోని "అంజనాద్రి"లోనే అంజనీదేవి హనుమంతునికి జన్మనిచ్చిందని పురాణాలు, శాస్త్రాలు ఆధారంగా టిటిడి పండితుల కమిటీ ధృవీకరించింది. ఈ నేపథ్యంలో అంజనాద్రిలో గత రెండు సంవత్సరాలుగా హనుమజ్జయంతి ఉత్సవాలను తిరుమల తిరుపతి దేవస్థానం ఘనంగా నిర్వహిస్తోంది. ఈ ఏడాది అంజనాద్రిలోనే హనుమజ్జయంతి వేడుకలను వైభవంగా జరిపించేందుకు టిటిడి ఏర్పాట్లు చేస్తోంది. యాదాద్రి తరహాలో అంజనాద్రిని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు రెండు సంవత్సరాల క్రిందట టిటిడి ప్రణాళికలు రూపొందించింది. ఈ మేరకు ఆలయ అభివృద్ధికి, యాత్రికులకు సౌకర్యాల కల్పనకు భూమిపూజ పనులు కూడా మొదలుపెట్టింది. అవసరాల మేరకు పనులు చేపట్టేందుకు శ్రీకారం పడింది. కానీ కొన్ని అనివార్యకారణాల వల్ల ఈ పనులు నత్తనడకన సాగుతున్నాయి. ఈ హనుమజ్జయంతికి కూడా అదనపు ఏర్పాట్లతోనే టిటిడి సరిపెట్టనుంది. ఇదే సమయంలో దివ్యక్షత్రం అంజనాద్రిలో జరిగే హనుమజ్జయంతి వేడుకల్లో భాగంగా ఈనెల 16వతేదీ మంగళవారం దాదాపు 16గంటల పాటు 67మంది ప్రముఖ పండితులతో తిరుమల ధర్మగిరి వేదపాఠశాలలో సంపూర్ణ సుందరకాండ అఖండ పారాయణం జరిపించేందుకు టిటిడి సమాయత్తమవుతోంది.

16వతేదీ ఉదయం 5.50గంటల నుంచి రాత్రి 10.30 గంటల వరకు నిరాటంకంగా అఖండ పారాయణంలో 2,900శ్లోకాలను పండితులు పారాయణం చేయనున్నారు. హనుమంతుడు సీతాన్వేషణ కోసం లంకకు వెళ్లి సీతమ్మజాడ తెలుసుకుని శ్రీరామచంద్రునికి తెలియ జేసే పూర్తి ఘట్టంలోని ఈ శ్లోకాలు విశ్రాంతి లేకుండా రామకార్యం కోసం వెళ్లిన విధంగా పండితులు నిరంతరాయంగా సంపూర్ణ సుందరకాండను పారాయణం చేస్తారు. తిరుమల ధర్మగిరి వేదవిజ్ఞానపీఠం, ఎస్వీ వేదవిశ్వవిద్యాలయం, జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం, టిటిడి వేదపండితులు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు. ఆ రోజు ఎస్వీబిసి ఈ సంపూర్ణ సుందరకాండ అఖండ పారాయణం ప్రత్యక్షప్రసారం చేయనుంది.



## భగవన్నామస్మరణతోనే

# భక్తులకు ముక్తి

### దత్తపీఠం పీఠాధిపతి గణపతిసచ్చిదానంద

**తిరుమల,మే 7ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగంలో భగవన్నామస్మరణతోనే భక్తులకు మోక్షం కలుగుతుందని, ముక్తిమార్గం లభిస్తుందని మైసూరు దత్తపీఠం పీఠాధిపతి గణపతిసచ్చిదానందస్వామి తెలిపారు. కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వర స్వామి అనుగ్రహంతోనే లోకంక్షేమంగా ఉంటుందని, ప్రజలు సిరిసంపదలతో విరాజిల్లుతున్నారని అన్నారు. ఆదివారం ఉదయం శిష్యులతో కలసి ఆలయం వద్దకు విచ్చేసిన గణపతిసచ్చిదానంద స్వామికి టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, డిప్యూటీ ఇఒ హరీంద్రనాధ్, ఆలయ పేష్కార్ శ్రీహరి, అర్చకులు స్వాగతం పలికారు. స్వామివారికి వెంకన్న దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

# 72 గంటల్లో ధాన్యం కొనుగోలు చేయాలా?

### ఏప్రిల్ 16 నుంచే నిరంతరాయంగా కొనుగోళ్లు

### అకాల వర్షాలతో నిబంధనల సడలింపు

### రాజానగరం ఎమ్మెల్యే జక్కంపూడి రాజా



**రాజమహేంద్రవరం సిటీ, మే 7, ప్రభాతవార్త:** 72 గంటల్లో ధాన్యం కొనుగోళ్లు చేయాలని అల్టిమేటం ఇవ్వడం హాస్యాస్పదమని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు, రాజానగరం ఎమ్మెల్యే జక్కంపూడి రాజా వ్యాఖ్యానించారు. తూర్పుగోదావరి జిల్లా కేంద్రం రాజమహేంద్ర వరంలో ఆదివారం జక్కంపూడి రాజా మీడియాతో మాట్లాడారు. ఏప్రిల్ 16 నుంచి రబీ ధాన్యం కొనుగోళ్లు నిరంతరాయంగా సాగుతుంటే ఇప్పుడు కొత్తగా 72గంటల గడువుతో అల్టిమేటం ఇవ్వడం ఆయన రాజకీయ దురాగతాన్ని బహిర్గతం చేస్తోంద న్నారు. అసలు చంద్రబాబు గోదావరి జిల్లాల పర్య టన పరమార్థం చిట్‌ఫండ్ వ్యవహారాల్లో నిబంధ నలు ఉల్లంఘించి, సిఐడి కేసులో ఇరుక్కుని, సెంట్రల్ జైలు పాలైన తమ పార్టీ నేతలను పరామ ర్శించుకోవడానికేనని స్పష్టం చేశారు. మొదటి పంట అయిన ఖరీఫ్‌ను ముందుగానే ప్రారంభిం చేలా సిఎం జగన్ ప్రణాళిక రూపొందించారని, జూన్ 1కే ఖరీఫ్ పంటకు నీరివ్వడం ఇందులో భాగమేనన్నారు. అకాల వర్షాలు ప్రస్తుత రబీ సీజ నులో రైతులకు తీవ్ర నష్టాన్ని కల్గించాయన్నారు. రబీ పంటకు సంబంధించి గత తెలుగుదేశం ప్రభుత్వం 11,014 కోట్లు ఖర్చుచేస్తే, 74,69, 981 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తే, నాలుగేళ్ల వైఎస్సార్ ప్రభుత్వ హయాంలో గత ప్రభుత్వం రైతులకు చెల్లించవల్సిన బకాయిలు చెల్లించడంతో పాటు, కోటి 31 లక్షల 83వేల 454 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసి, 24,488 కోట్ల రూపాయలు ఖర్చు చేసిందని రాజా వివరిం చారు.

51లక్షలకు పైగా అధికంగా ధాన్యం కొనుగోలు చేశామన్నారు. గత ప్రభుత్వం 4.31 లక్షల మంది రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేస్తే తమ ప్రభుత్వం 9.97 లక్షల మంది నుంచి ధాన్యం కొనుగోలు చేసిందని రాజా వివరించారు. అన్ని రకాలుగా రైతులకు మేలు చేయడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ అంకెలు రుజువు చేస్తున్నాయన్నారు. 26 జిల్లాలకు గానూ 13 జిల్లాల్లో వర్షాలు రైతులను ఇబ్బంది పెట్టాయని, ప్రజలకు అన్నం పెడుతున్న రైతన్న నష్టపోకూడదని, రంగుమారిన, మొలకెత్తిన ధాన్యం కూడా కొనుగోలు చేయాలని సిఎం జగన్ ఆదేశించాన్నారు. సిఎం జగన్ పట్ల పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్వలేకే చంద్రబాబు నాయుడు కోడిగుడ్డుపై ఈకలు పీకే చందంగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు.

సుమారు 11వేల రైతుభరోసా కేంద్రాలను తీర్చిదిద్దారన్నారు. తూర్పుగోదావరి జిల్లాకు సంబంధించి 6వతేదీ నాటికి 1,18,466 టన్నుల ధాన్యం కొనుగోళ్లు జరిగాయని, ఇప్పటివరకూ రూ.64.33 కోట్లు చెల్లించడం జరిగిందన్నారు. మరో రూ. 115 కోట్ల వరకూ చెల్లించాల్సి ఉందన్నారు. సగటున 10 రోజుల్లోపు రైతు ఖాతాలకు సొమ్ము చేరుతోందని వివరించారు. గత ఎన్నికల్లో వచ్చిన 23 సీట్లు కూడా వచ్చే అవకాశం టిడిపికి లేదన్నారు. పార్టీ కనుమరుగై కార్యాలయానికి తాళాలు వేసుకునే పరిస్థితి ఎదురవుతుందని గుర్తించాలని జక్కంపూడి రాజా హితవు పలికారు.

# బెంగళూరు వెంకన్న ఆలయంలో సుందర పుష్కరిణి

**తిరుమల,మే 7ప్రభాతవార్తప్రతినిధి:** కర్నాటక రాష్ట్రం బెంగుళూరునగరంలోని తిరుమల తిరుపతి దేవస్థానం అనుబంధంగా ఉన్న వేంకటేశ్వరస్వామి ఆలయం ప్రాంగణంలో 7లక్షల రూపాయలతో సుందరంగా పుష్కరిణిని నిర్మించారు. ఆలయం ఆవరణలోనే కల్యాణకట్టను ఆదివారం ఉదయం టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి ప్రారంభించారు. బెంగుళూరు స్థానిక సలహామండలి అధ్యక్షుడు సంపత్ రవి నారాయణన్, ఉపాధ్యక్షుడు రాధాకృష్ణ అడిగ, కార్యదర్శి భక్తవత్సలరెడ్డి పాల్గొన్నారు. బెంగళూరులోని వయ్యాలికావల్‌లో ఉన్న శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో నూతనంగా నిర్మించిన పుష్కరిణి, కల్యాణకట్ట తిరుమలకు రాలేని భక్తులకు సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. అన్ని ఏర్పాట్లు ఇక్కడ ఆలయంలో కల్పించామని




ఛైర్మన్ తెలిపారు. కల్యాణకట్ట, ప్రసాదాల విక్రయ కేంద్రం, టిటిడి ఉత్పత్తుల విక్రయ కేంద్రం, టిటిడి సేవా టిక్కెట్ల కౌంటర్‌ను ప్రారంభించారు. బెంగళూరులోని టిటిడి కల్యాణమండపంలో జరుగుతున్న ఎస్వీబిసి స్టూడియో పనులను ఈ సందర్భంగా సుబ్బారెడ్డి పరిశీలించారు.

# రైతును హతమార్చిన ఏనుగులు

### కుప్పం సరిహద్దు తమిళనాడు కృష్ణగిరిలో ఘటన

**కుప్పం, మే 7 ప్రభాతవార్త:** వ్యవసాయ పొలాల వద్ద ఉన్న ఓ రైతును రెండు ఏనుగులు హత మార్చాయి. ఈసంఘటన కుప్పం సరిహద్దు తమిళ నాడు రాష్ట్రం కృష్ణగిరి నగరం సమీపంలోని కుందార్సనపల్లి వద్ద చోటు చేసుకుంది. ఈసంఘటనకు సంబంధించి స్థానికుల కథనం మేరకు వివరాలిలా.. కృష్ణగిరి నగరం సమీపంలోని చెరువు వద్దకు రెండు ఏనుగులు చేరాయి. వాటిని దారి మళ్లించేందుకు అటవీ అధికారులు, స్థానికులు చర్యలు చేపట్టారు. ఈ నేపథ్యంలో చెరువు నుంచి బయటకు వచ్చిన రెండు ఏనుగులు సమీపంలోని కుందార్సనపల్లి వద్ద వ్యవసాయ పొలంలో ఉన్న రైతు పెరుమాళ్ '(65)ను హతమార్చాయి. ఓ ఏనుగు పెరుమాళ్‌ను తన దంతంతో పొడిచి పైకి ఎత్తి కిందకు పడేయడంతో అతని ప్రేగులు బయటకు వచ్చేశాయి. దీంతో గ్రామంలో విషాదం చోటు చేసుకుంది.

# శివయ్యసేవలో తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి



వెండి కిరిటాలు అందిస్తున్న తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి

**శ్రీకాళహస్తి,మే 7 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆదివారం తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి కుటుంబసమేతంగా పూజలు జరిపించుకున్నారు.

### వెండి కిరీటాలు బహూకరణ

రాహుకేతుదోష నివారణ దివ్యక్షేత్రంగా విరాలజిల్లుతున్న శ్రీకాళహస్తీశ్వరాలయానికి తెలుగురాష్ట్రాల నుంచే కాకుండా పొరుగున ఉన్న తమిళనాడు, కర్ణాటకల నుంచి విశేష సంఖ్యలో జ్యూడిషియల్ శాఖకు చెందిన ప్రముఖులు వస్తున్నారు.

ఆదివారం హైకోర్టు న్యాయమూర్తి పి.సుధా కుటుంబసభ్యులతో వచ్చారు.వారికి ఆలయ మర్యాదలతో ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు దక్షిణగోపురం వద్ద వేదపండితులతో స్వాగతం పలికారు.

**వెండి కిరిటాలు బహూకరణ:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన స్వామి అమ్మవార్లకు భక్తుల నుంచి విరివిగా విరాళాలు అందుతున్నాయి.ఈ నేపథ్యంలో తెలంగాణ న్యాయమూర్తి పి.సుధా వెండి కిరిటాలు విరాళంగా తెచ్చారు.వాటిని ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ద్వారా ఆలయాధికారులకు అందించారు. ఈకార్యక్రమాల్లో ఆలయానికి చెందిన సూపరింటెండెంట్ నాగభూషణం, వెంకటస్వామి, సుదర్శనం నాయుడు సిబ్బంది పాల్గొన్నారు.

# అన్నమయ్య గొప్పసామాజిక వేత్త

### భూమన సుబ్రమణ్యం రెడ్డి



**తిరుమల,మే 7ప్రభాతవార్తప్రతినిధి:** భగవంతుని దృష్టిలో మనుషులంతా సమానమేనని తన సంకీర్తనల ద్వారా చాటిచెప్పిన మహనీయుడు తాళ్ళపాక అన్నమయ్య గొప్పసామాజికవేత్త అని శ్వేత మాజీ సంచాలకుడు భూమన సుబ్రమణ్యంరెడ్డి చెప్పారు. 600 సంవత్సరాల క్రితం అప్పటి సామాజిక పరిస్థితులకు వ్యతిరేకంగా అన్నమయ్య గళం విప్పారని అన్నారు. పలు సంకీర్తనల్లో ఆనాటి గ్రామీణ పరిస్థితులు, పాడిపంటలు, సాగునీరు, కుటుంబసంబంధాలు తదితర అంశాలను తెలియజేశారని అన్నారు. మహిళలకు సమాన అవకాశాలుండాలని నొక్కి చెప్పారని తెలిపారు. అన్నమాచార్యకళామందిరంలో జరుగుతున్న అన్నమయ్య 615వ జయంతి ఉత్సవాల్లో ఆదివారం జరిగిన సభలో అన్నమయ్య-సామాజికత అంశంపై ఉపన్యసించారు. అన్ని మతాలవారు శ్రీవేంకటేశ్వరస్వామిని కొలిచారని చెప్పారు. అన్యమతాలకు చెందిన ప్రభువులు, రాజులు తిరుమల సందర్శించినప్పుడు వెంకన్నకు సమర్పించిన కానుకలను కొండపై ఇప్పటికీ చూడవచ్చన్నారు. బెంగుళూరుకు చెందిన ఆచార్య జిఎస్ మోహన్, తిరుపతికి చెందిన జి.నాగేశ్వరనాయుడు బృందం అన్నమయ్య సంకీర్తలను ఆలపించారు.

# ఇద్దరు యువతుల ఆత్మహత్యాయత్నం

### ఒకరు మృతి, మరొకరి పరిస్థితి విషమం

**నాయుడుపేట, మే 7 ప్రభాతవార్త:** చిత్తూరు జిల్లా నాయుడుపేట మండలం తిమ్మాజికండ్రిగ గ్రామ సమీపంలో స్వర్ణముఖి నదివద్ద ఇద్దరు యువతులు కూల్‌డ్రింక్‌లో గుళికలు కలుపుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. వీరిలో ఒకరు మృతి చెందగా, మరొకరి పరిస్థితి విషమంగా ఉంది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. ఓజిలి మండలం కొత్తపేట గ్రామానికి చెందిన ముమ్మడి రజిత (20), సమీప బంధువైన బట్టా యామినిలు స్కూటీ నేర్చుకునేందుకు వెళుతున్నామని చెప్పి నాయుడుపేటకు వచ్చారు. స్వర్ణముఖి నది వద్ద వారి వెంట తెచ్చుకున్న గుళికలను తిని కొంతసేపటి తర్వాత తాము గుళికలు సేవించినట్లు యామిని తండ్రి సురేష్‌కు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. దాంతో సురేష్ 108కు సమాచారం అందించి కుటుంబ సభ్యులతో సంఘటన స్థలానికి చేరుకొని వారిని నాయుడుపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అయితే ఆసుపత్రిలో రజిత చికిత్స పొందుతూ మృతిచెందింది. యామిని పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్య చికిత్సల నిమిత్తం నెల్లూరుకు తరలించారు.

# ఐఐటిని జాతికి అంకితమివ్వనున్న ప్రధాని



ఏర్పేడులో ఐఐటి పరిసరాల్లో హెలిపాడ్‌ల ఏర్పాటుకు పరిశీలిస్తున్న జిల్లా అధికారులు,సెక్యూరిటి సిబ్బంది

**శ్రీకాళహస్తిరూరల్,మే 7 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ఏర్పేడు వద్ద ఏర్పాటు చేసిన ఐఐటి విద్యాసంస్థలను ప్రధాని నరేంద్రమోడీ జాతికి అంకితమివ్వటానికి త్వరలో వస్తున్నట్లు సమాచారం అందింది. ఈ మేరకు ఆదివారం జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి, ఎస్‌పి పరమేశ్వరరెడ్డిలు సెక్యూరిటి సిబ్బందితో కలసి స్థల పరిశీలన జరిపారు. 2015లో అప్పటి కేంద్ర ప్రభుత్వం, తెలుగుదేశం ప్రభుత్వం కలసి తిరుపతి పుణ్యక్షేత్రం సమీపంలో కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన ప్రతిష్టాత్మక రెండు విద్యాసంస్థలను మంజూరు చేసింది. అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు,స్థానిక నాయకుడుమంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి సారథ్యంలో ఏర్పేడు మండల కేంద్రానికి సమీపంలో ఐఐటి, ఐసర్ విద్యాసంస్థల ఏర్పాటుకు నిర్ణయించారు.

**ఐఐటికి 540 ఎకరాల స్థలం కేటాయింపు:**

శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రానికి సుమారు 15 కిలోమీటర్లదూరంలోని ఏర్పేడు

### హెలిపాడ్ ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు

మండల కేంద్రానికి సమీపంలో రెండు ప్రతిష్టాత్మక విద్యాసంస్థలను మంజూరు చేయగా అప్పటి ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు స్థానిక మంత్రి గోపాలకృష్ణారెడ్డితో చర్చించి ఐఐటికి 540 ఎకరాల స్థలాన్ని కేటాయించారు. 2016 నుంచి విద్యాసంస్థలను తాత్కాలిక ప్రాతిపదికన తిరుపతికిసమీపంలోని ఓ ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో శ్రీకారం చుట్టారు. విద్యా సంవత్సరాన్ని ప్రారంభించారు. నాడు ఇక్కడ శంకుస్థాపన కార్యక్రమాలకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు,కేంద్ర మంత్రి వెంకయ్యనాయుడు,స్మృతి ఇరాని హాజరయ్యారు.ఏర్పేడు సమీపంలో మరో ప్రపంచంగా 'ఐఐటి భవనాలను' తీర్చి దిద్దారు.రూ.850కోట్లతో ఇక్కడ విద్యాలయంతో పాటు విద్యార్థులకు హాస్టల్ సదుపాయంతో పాటు చక్కటి గ్రంథాలయం,గ్రౌండ్ ఏర్పాటు చేసారు. ఇక్కడి డైరెక్టర్ సత్యనారాయణ విద్యార్థులకు సదుపాయాలతోపాటు విద్యాప్రమాణాల్లో దేశంలోనే మొదటి స్థానంలో నిలబెట్టడానికి కృషి చేస్తున్నారు.ఈ నేపథ్యంలో 2019 నుంచి తరగతులను ఏర్పేడు వద్ద ఉన్న సొంత భవనాల్లో దశల వారిగా భవన నిర్మాణాలు పూర్తి చేసారు.

**ప్రధాని పర్యటనకు పరిశీలనలు:**

శ్రీకాళహస్తికి సమీపంలోని ఏర్పేడు వద్ద నిర్మించిన ఐఐటిని జాతికి అంకితం చేయటానికి ప్రధాని నరేంద్రమోడీ వస్తున్నట్లు సమాచారం అందింది.ఈ నెలలోనే ఆయన పర్యటన ఉంటుందని భావిస్తున్నారు. 2014 ముందు బిజెపి నాయకుడుగా నరేంద్ర మోడీ శ్రీకాళహస్తీశ్వరాలయంలో రాహుకేతుదోష నివారణ పూజలు చేయించుకున్నారు. బహుశా వచ్చే ఏడాది సార్వత్రిక ఎన్నికలు జరుగనున్న దృష్ట్యా ఏర్పేడు పర్యటనతో పాటు శ్రీకాళహస్తీశ్వరాలయాన్ని సందర్శిస్తారా? అనేది చర్చించుకుంటున్నారు.

## మణిపూర్‌లో తెలుగు విద్యార్థులను కాపాడడంలో

# ప్రభుత్వం విఫలం: అచ్చెన్నాయుడు



**మంగళగిరి, మే 7, ప్రభాతవార్త :** మణిపూర్‌లో ఉన్న తెలుగు విద్యార్థులను ఆదుకునేందుకు ఎపి ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం దుర్మార్గం. అక్రమ కేసులు పెట్టడంపై ఉన్న శ్రద్ధ విద్యార్థులను కాపాడటంలో లేదని టిడిపి అధ్యక్షుడు కింజరపు అచ్చెన్నాయుడు విమర్శించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా తెలుగువారి సంక్షేమం కోసం కృషి చేస్తుందన్నారు. వైఎస్సార్సీ మాత్రం అవినీతి సంపాదన, అక్రమ కేసులే ప్రధాన అజెండగా మలుచుకుందని ఆరోపించారు.తెలుగు విద్యార్థుల సమస్యలు మీకుపట్టవా? రంగులువేయడం కోసం, పార్టీ ప్రచారం కోసం కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారు గానీ ఆపదలో ఉన్న విద్యార్థులను ఆదుకోరా? అని ప్రభుత్వాన్ని నిలదీశారు.ప్రత్యేక విమానాల్లో తిరిగే ముఖ్యమంత్రి మణిపూర్‌లో ఉన్న తెలుగు విద్యార్థులను తీసుకొచ్చేందుకు ఒక ప్రత్యేక విమానం ఏర్పాటు చేయకపోవడం సిగ్గుచేటన్నారు.

# నేటి నుంచి బెల్గాం ఎక్స్‌ప్రెస్ మణుగూరు వరకు పొడిగింపు

**గుంతకల్లు రైల్వే, మే 7 ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల మీదుగా, ప్రస్తుతం బెల్గాం-సికింద్రాబాద్-బెల్గాంల మధ్య తిరుగుతున్న ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ఈనెల వరకు ప్రయోగాత్మకంగా మణుగూరు వరకు పొడిగించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. బెల్గాం నుంచి మణుగూరు వెళ్లే నెంబర్ 07335 రోజువారి ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 07 ఆదివారం నుంచి ఈ నెల 31 వరకు సికింద్రాబాద్‌నుంచి ప్రతిరోజు తెల్లవారు జామున 05-25/40, భువనగిరి ఉదయం 06-14/15, జనగాం 06-41/42, ఖాజీపేట 07-43/45, వరంగల్ 7-53/55, కె.సముద్రం 07-59/8-00, మహబూబాబాద్ 08-59/09-00, డోర్నకల్ 09-23/25, మణుగూరుకు మధ్యాహ్నం 12-50 గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో మణుగూరు నుంచి బెల్గాం వెళ్లే నెంబర్ 07336 రోజువారి ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 08 సోమవారం నుంచి జూన్ 01 వరకు ప్రతి రోజు మధ్యాహ్నం 3:40 గంటలకు మణుగూరు నుంచి బయల్దేరి, భద్రాచలం రోడ్ సాయంత్రం 4:50/05:00, డోర్నకల్ 06:03/05, మహబూ బాబాద్ 06-19/20, కె.సముద్రం 06-31/32, వరంగల్లు 07-28/30, ఖాజీపేట 07-50/52, జనగాం 08-37/38, భువనగరి 09-09/10, సికింద్రాబాద్ రాత్రి 10-20/30 గంటలకు బెల్గాంకు బయల్దేరుతుంది. ఈరైళ్ల రాకపోకలవేళలకు సంబంధించి, బెల్గాం-బేగంపేట-బెల్గాంల మధ్య వేళల్లో ఎలాంటి మార్పులులేవని రైల్వే వర్గాలు తెలిపాయి.

8-5Pg4 :Layout 1 5/8/23 12:15 AM Page 1



వార్త

రాజకీయాలలో తప్పులు చేస్తే వాటి విషఫలితాలను లక్షలు, కోట్ల మంది అనుభవించవలసి వస్తుంది.

-గోథే

# ఆగని మాటల యుద్ధం

చర్చలు సంప్రదింపులే లేనివిధంగా రెండుదేశాలమధ్య గడచినకొన్నేళ్లుగా కొనసాగిన పరిస్థితులు నెలకొన్న తరుణంలో షాంఘై సహకార సంస్థ సదస్సుకు దాయాది దేశం నుంచి విదేశాంగశాఖమంత్రి మొట్టమొదటిసారి హాజరయ్యారు. ఎస్‌సిఒ విదేశాంగ మంత్రుల సదస్సుకు హాజరైన పాక్ విదేశాంగమంత్రి బిలావల్‌భుట్టోజర్దారి భారత విదేశాంగమంత్రి జైశంకర్‌లమధ్య మళ్లీ మాటల యుద్ధం తప్పలేదు. చర్చలద్వారానే పరిస్థితులను చక్కబెట్టుకోవాలని దాయాది ప్రతినిధి చేసిన వ్యాఖ్యలు మంచిదే అయితే కాశ్మీర్‌పై చేసిన ప్రస్తావనకు భారత విదేశాంగమంత్రి కౌంటర్ ఇచ్చారు. ఆగస్టు ఐదవ తేదీకి ముందున్న హోదాను కాశ్మీర్‌కు కల్పించాలన్న డిమాండ్‌ను తీసుకువచ్చిన భుట్టో తీరుచూస్తుంటే ఇప్పటికీ కాశ్మీర్‌కోసమే కుట్రలుచేస్తున్నట్లు స్పష్టంగాకనిపిస్తోంది. సంప్రదింపులతో పరిష్కారానికి తాము సిద్ధమేనని చెపుతున్న పొరుగుదేశం భారత్ గడ్డపైకి వచ్చినా అదేతీరు అదేధోరణి అవలంబించిందని చెప్పకతప్పదు. షాంఘైసహకారసంస్థ విదేశాంగ మంత్రుల సదస్సుకు భారత్ ఆతిథ్యం ఇస్తున్న సంగతి తెలిసిందే. ఈ సమావేశానికి ఇతర దేశాలతోపాటు పాక్ ప్రతినిధిగా భారత్‌కు వచ్చిన ఆదేశ మంత్రి బిలావల్ భుట్టోజర్దారి వచ్చారు. ఉగ్రవాదం పెంచి పోషిస్తూ భారత్‌పైకి రెచ్చగొడుతూ దాడులకు తెగబడుతూ ఇరుదేశాల మధ్య చర్చలుకూడా లేనిస్థితిలో ఉన్న తరుణంలో భుట్టో పర్యటన ఇపుడుచర్చనీయాంశంగా మారింది. ఇరుదేశాలు డిజిటల్ విప్లవం, ఉక్రెయిన్‌రష్యా యుద్ధం, అంతర్జాతీయ పరిస్థితులు,పెట్టుబడులు ఇతర వాణిజ్యఅంశాలు కీలకంగా చర్చించుకోవాలని అజెండా రూపొందించినా సమావేశంలో కాశ్మీర్ ప్రస్తావనకు సైతం తీసుకురావడం ఇపుడు ఇరుదేశాలమంత్రులమధ్య వాగ్యుద్ధానికి దారితీసింది. పాక్ మంత్రి పర్యటన సందర్భంగా ఇరుదేశాలమంత్రులమధ్య జరిగిన మాటల యుద్ధంచూస్తుంటే చర్చలకు ఎక్కడా తావులేదన్న వాతావరణమే కనిపించింది. బిలావల్ భుట్టో జర్దారిని ఉగ్రవాదాన్ని పెంచిప్రోత్సహించే దేశ ప్రతినిధిగా భారత మంత్రిజైశంకర్ పేర్కొన్నారు. ఉగ్రవాదానికి బాధితులైనవారు ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న ప్రతినిధులతో కలిసి కూర్చుని చర్చలుజరపడం కల్ల అని స్పష్టంచేసారు. కుట్రదారులతో కూర్చుని చర్చలేమిటన్నట్లు ఆయన వ్యాఖ్యానించారు. ఈ తీరుతోనే ఇద్దరుమంత్రుల మధ్య ఎలాంటి ద్వైపాక్షిక చర్చలుకూడా జరగలేదు. జమ్ముకాశ్మీర్‌లోని పూంచ్‌సెక్టార్‌లో ఐదుగురు సైనికులు చనిపోయిన సంఘటన జరిగిన తరుణంలోనే భారత్‌లో పాక్‌మంత్రి పర్యటన ఇపుడు చర్చలకు తావిచ్చింది. చర్చలు సంగతి అటుంచితే 2011తర్వాత భారత్‌లో మళ్లీ పాక్‌మంత్రి పర్యటించారు. ఆనాటి విదేశాంగమంత్రి హినా రబ్బాని ఖర్ భారత్‌లో పర్యటించి చర్చలుజరిపారు. మంత్రి హోదాలో సర్తాజ్ అజీజ్ 2016లో పర్యటించారు. ఆ తర్వాత ఇరుదేశాల మధ్యదౌత్య, సంబంధాలు పునరుద్ధరించుకోవాల్సిందిపోయి పాక్ మళ్లీ అదేధోరణిలోవ్యవహరించింది. పుల్వామా ఘటన తర్వాత ఇరుదేశాలమధ్య పచ్చగడ్డివేస్తే భగ్గుమనే వాతావరణం ఉంది. ఈ తరుణంలో కూడా భారత్ తన దౌత్యనీతిని ప్రదర్శించిందనే చెప్పాలి. పాక్ విదేశాంగమంత్రిని సాదరంగా ఆహ్వానించింది. సదస్సులో విదేశాంగమంత్రి ఉగ్రవాదాన్ని సమిష్టిగా ఎదుర్కొనాలని, సమిష్టి కార్యాచరణ, ప్రణాళికలతోనే ముందుకుపోవాలని భారత్ విదేశాంగమంత్రి వెల్లడిస్తే పాక్‌మంత్రి తనధోరణిలో తాను ప్రసంగించడం ఆశ్చర్యపరిచింది. తన పర్యటన ద్వారా ప్రతి ముస్లింఉగ్రవాది అనుకునే భావన తొలగిపోతుందని విశ్వసిస్తున్నామని, భారత్‌తో ఇప్పటికీ చర్చలు సంప్రదింపులకు తాము సిద్ధమేనని ఆగస్టు ఐదవ తేదీకి ముందున్న స్థాయిని కాశ్మీర్‌కు కల్పించాలని,ప్రత్యేక రాష్ట్ర హోదా ఇవ్వాలని, ముస్లిం మైనార్టీలకు రక్షణ పెంచాలని చేసిన వ్యాఖ్యలు పొరుగుదేశం అంతర్గత వ్యవహారాల్లో జోక్యంచేసుకోవడమే. భుట్టో, జైశంకర్‌లమధ్య ద్వైపాక్షిక భేటీ జరగకపోయినా ఇరువురునేతలమధ్యమాటలయుద్ధం మాత్రం పతాకస్థాయిలోనే జరిగింది. ఉగ్రవాదంపరంగా పాకిస్థాన్‌ప్రతిష్ఠ ఆదేశ విదేశీకరెన్సీ రిజర్వులకంటేవేగంగా తగ్గిపోయిందని, తీవ్ర ఆర్థికసంక్షోభంలో చిక్కుకున్న ఆ దేశం ఇపుడు అప్పులకోసం ప్రతిదేశం తలుపుతడుతున్నదని జైశంకర్ చేసినవ్యాఖ్యలు భుట్టోకు సూటిగా తగిలాయి. ప్రతిష్ఠాత్మకమైన జి20దేశాల సదస్సు ను వచ్చే సెప్టెంబరులో గతంలో ఎన్నడూలేని విధంగా నిర్వహించేందుకు సిద్ధం అవుతున్న భారత్ ముందుగా సన్నద్ధ సమావేశాలు కూడా భారీస్థాయిలోనే నిర్వహిస్తోంది. ముందుగా జరిగిన షాంఘై సహకారసంస్థ విదేశాంగ మంత్రుల సదస్సు ఈ సదస్సులోభాగమే. అయితే ఇతర ఉజ్బెకిస్తాన్, తజకిస్తాన్, కజికిస్తాన్, కిర్గిజ్, వంటిదేశాల తోపాటు పాకిస్థాన్, భారత్‌లు కూడా ఈ కూటమిలో శాశ్వత సభ్యదేశాలుగా ఉన్నాయి. చైనాపాకిస్థాన్ ఆర్థిక కారిడార్‌కోసమే ఈ కూటమి ఆవిర్భవించిందని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. అయితే భారత ఆక్రమిత కాశ్మీర్ గుండా ఈ కారిడార్ వెళుతుండటం పై భారత్ తీవ్ర అభ్యంతరాలు ఆక్షేపణలు తెలియ జేసింది. ఈకోణం నుంచి చూస్తే ఆక్రమిత కాశ్మీర్‌లో కార్యకలాపాల ద్వారా ఇపుడు కాశ్మీర్‌వైపు పాకిస్థాన్ ఫోకస్ పెంచిందని నిస్సందేహంగా చెప్పవచ్చు. ఇరుదేశాల మధ్య కనీసం మాటలు కూడా లేనిస్థాయిలో ఆదేశమంత్రి భారత్ పర్యటనలో అయినా కనీసం రెండుదేశాలమధ్య దౌత్య, వాణిజ్య సంబంధాలు పెంచుకునే ప్రయత్నాలు కూడా కనీసం జరగలేద నిపిస్తోంది. అసలు పాక్‌మంత్రి ఎప్పుడూ కూడా కాశ్మీర్ పాకిస్థాన్‌లో అంతర్భాగమని ఎప్పటికైనా సాధిస్తామని చేసిన ప్రకటనలు కూడా ఈసందర్భంగా గుర్తుచేసుకోవాల్సిన అవసరం ఉంది. ఐక్యరాజ్యసమితిలో నిత్యం కాశ్మీర్ పైనే గళం విప్పి భంగపడుతున్న పొరుగుదేశం ఇపుడు ఎస్‌సిఒ సదస్సులో కూడా తన హుందాతనాన్ని కాపాడుకోలేకపోయిందని చెప్పవచ్చు.

రాజకీయం అనేది గొప్పకళ. పేదల నుండి ఓట్లు, సంపన్నుల నుండి నోట్లు తీసుకొని ఒకరి నుంచి మరొకరిని రక్షిస్తామని చెప్పడమే రాజకీయం.



ఆస్కార్ అమెరింగల్

రాజనీతిజ్ఞుడు తాను ప్రభుత్వానికి చెందిన వాడినని అనుకుంటే రాజకీయవేత్త ప్రభుత్వమే తనది అని అనుకుంటాడు.



డబ్ల్యు.ఆర్.ఆల్జర్

# ప్రజావాక్కు



### రైతులను ఆదుకోవాలి

**రాష్ట్రవ్యాప్తంగా** గత వారం రోజులుగా కురిసిన భారీ వర్షాలు, వడగళ్ల వాన వల్ల అన్ని గ్రామాలలో వడగళ్లవానతో కోట్లాది రూపాయల నష్టం జరిగింది. కోతకి వచ్చిన మామిడి, మిర్చి, పత్తి,అరటి పండ్లతోటలు పూర్తిగాదెబ్బతిన్నాయి. అకాల వర్షాల వల్ల అపార నష్టాన్ని కలిగించింది. మిరప, వరి, మొక్కజొన్న, మామిడి,టమాటో,వరి, కూరగాయలు వంటి పంటలతోపాటు కొన్ని చోట్ల ఇండ్లు దెబ్బతిన్నాయి. పిడుగుపాటుకు సుమారు 13 దుక్కిటెద్దులు మరణించాయి. నష్టపోయిన రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. అధికారులు పంట నష్టాల అంచనా వేయాలి. వ్యవసాయ,రెవెన్యూ వంటి శాఖల అధికారులు సర్వే నిర్వహించి, పంటనష్టాలు అంచనాలు తేలిన తర్వాత పరిహారం అందించే విషయంలో ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలి.

-కె. సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### ఇసుక అక్రమాలు!

**రాష్ట్రంలో** ఇసుకసరఫరాపై అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పాలకుల ఆర్భాటప్రచారం శృతి మించిపోయింది. అంతా పాదర్శకం, అవకతవకల్లేవు. అందరికీ అందుబాటులో ఇసుక అంటూ వారం వారం చిట్‌ఫండ్ కంపెనీ లెక్కన ప్రకటనలు గుప్పిస్తున్నారు. అయితే గత తొమ్మిది నెలలుగా ఇసుక డబ్బు ప్రభుత్వ ఖజానాకు చేరని వైనం పత్రికల్లో వచ్చింది. దీనిపై పాలకుల్లో ఉలుకూ లపలుకూ లేదు. మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా నదీగర్భాల నుంచి అర్ధరాత్రి అక్రమ తవ్వకాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. పాలకపార్టీలోనే ఈ అక్రమ దందాల్లో కొట్లాటలు నిత్యంపత్రికల్లో చూస్తున్నాం. ఇసుక అక్రమ లావాదేవీల్లోచిక్కుకొని ఆత్మహత్యలకు సైతం పాల్పడుతున్న వార్తలు వెలుగుచూస్తున్నాయి. గత ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేసిన పెద్దలు ప్రస్తుత దుస్థితిపై పెదవి విప్పాలి.

-ఉప్పలపాటిరాజా, గంగన్నగూడెం, ఏలూరుజిల్లా

### కలుషితం అవుతున్న జలాలు

**దేశంలో** చాలా ప్రాంతాల్లో మానవ వ్యర్థాలను మురుగు కాలువల్లోకి వదులుతున్నారు. దానివల్ల అనేక ప్రాణాంతక వ్యాధులు ప్రబలుతున్నాయి. ఇప్పుడు అందుబాటులోకి వస్తున్న ఆధునికసాంకేతికతతో వ్యర్థాల తొలగింపునకు మెరుగైన యంత్రాలను వాడేలా ప్రణాళికలను సిద్ధం చేయాలి. మురుగునీరు, ఇతర వ్యర్థాలు ఉత్పత్తి అయ్యే ప్రదేశంలోనే వాటిని సురక్షితంగా భూమిలోకి పంపించే పద్ధతులను ప్రోత్సహించాలి. అందుకోసం ప్రత్యేక గుంతలు, మురుగునీటి శుద్ధి వ్యవస్థలను ఏర్పాటు చేసుకునేలా చూడాలి.

-జి.నవీన్‌కుమార్, హైదరాబాద్

### జోనల్ కార్యాలయాలు ఏర్పాటు చేయాలి

**రాష్ట్ర** హైకోర్టులోనే కాకుండా లోకాయుక్త వద్దకు వేల కొలది ఫిర్యాదులు పరిష్కారం కోసం వస్తున్నాయి. పరిస్థితి తీవ్రతను గుర్తించి ప్రజల సౌలభ్యం కోసం రాష్ట్ర లోకాయుక్త కర్నూల్‌తో పాటు విజయవాడ, విశాఖపట్నం నగరాల్లో లోకాయుక్త జోనల్ కార్యాలయాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. అయితే 15 నెలలుగడిచినా ప్రభుత్వం జోనల్ కార్యాలయాల ఏర్పాటు చేయలేదు. ఆదిశగా ప్రయత్నాలు కూడా లేవు. పాలనా వికేంద్రీకరణ ద్వారా అభివృద్ధి సాధ్యమని చెబుతున్న పాలకులులోకాయుక్త జోనల్ కార్యాలయాలు ఎందుకు ఏర్పాటు చేయడం లేదు. అలాగే లోకాయుక్త కార్యాలయంలో దాదాపు 70పోస్టులు భర్తీచేయాల్సి ఉన్నా గత నాలుగు సంవత్సరాలుగా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. రాష్ట్ర రాజధాని విషయం వివాదాస్పదం చేసినప్రభుత్వం కార్యాలయం నిర్వహణ గాలికి వదిలేయడం పాలకుల చిత్తశుద్ధికి అద్దంపడుతున్నది.

-కె. కోటేశ్వరరావు, విశాఖపట్నం

### ప్రభుత్వ విద్యపై నిర్లక్ష్యమెందుకు?

**ప్రాథమిక** విద్యారంగాన్ని సముద్ధరించాలన్న సంకల్పం రెండు తెలుగు రాష్ట్రప్రభుత్వాల నుంచి గట్టిగా వినవస్తున్నా, ప్రభుత్వ పాఠశాలలో దశాబ్దాలతరబడి తిష్ట వేసిన మౌలిక సమస్యలు ఈ యేడాది వెంటాడుతున్నాయి. తెలంగాణ వ్యాప్తంగా 28 లక్షలమంది, ఆంధ్రప్రదేశ్‌లో 37లక్షలమంది విద్యనభ్యసిస్తున్నారు. ఎప్పటిలాగే ఈ చదువులు వానాకాలం చదువులుగా సాగుతున్నాయనడంలో సందేహంలేదు. ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయ శిక్షణను మెరుగు పర్చడం, పిల్లల్ని కేంద్రీకృత బోధనవైపు మళ్లించడంలో సంస్థా గత లోపాలు అనేకం. ప్రైవేట్ పాఠశాలల్లో నాల్గవ వంతు సీట్లను పేద పిల్లల కోసం కేటాయించాలనే నిబంధన అమలు కావడం లేదు. ఆఖరుకు పేదపిల్లల కోసం ప్రవేశపెట్టిన మధ్యాహ్నభోజన పథకం కూడా లోపభూయిష్టంగా అమలవుతోంది.

-సి.హెచ్.సాయిరుత్విక్, నల్గొండ

### మరమ్మతులు చేపట్టాలి

**శ్రీకాకుళంజిల్లా** మత్స్యలేశంలో బ్రిటీష్ హయాంలో నిర్మించిన ఆర్‌అండ్‌బి బంగ్లా శిథిలావస్థకుచేరింది. గతంలో ఇక్కడ బీచ్‌ను సందర్శించేందుకు వచ్చేపర్యాటకులు, అధికారులు, ప్రజాప్రతినిధులుఈబంగ్లాలో కొద్దిసేపు విశ్రాంతి తీసుకొనేవారు. తర్వాత కాలంలో పర్యాటకాభివృద్ధిలో భాగంగా బీచ్‌లో ప్రభుత్వం గెస్ట్ హౌస్ నిర్మించి అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ రహదారి బంగ్లాను వదిలేయడంతో శిథిలావస్థకు చేరుకుంది.

-ఎన్.రమణ, శ్రీకాకుళం

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# రైతు కంట నీరు దేశానికి అరిష్టం

*దేశంలో రైతులు లేనిదే పంటలు లేవు. ఏ రంగంలో అభివృద్ధికైనా వ్యవసాయ పంటలే ఆధారం. ఒకవైపు చైనాను అధిగమించి ప్రపంచంలో అధిక జనాభా గల దేశంగా భారతదేశం పేరుపొందింది. మరోవైపు పట్టణీ కరణ వల్ల పారిశ్రామిక అవసరాలకు వ్యవసాయ భూములు తరిగి పోతున్నాయి. రియల్ ఎస్టేట్ బిజినెస్ బాగా పెరిగింది. రైతులకు వ్యవ సాయం చేయడానికి భూమిలేదు. ఉన్నా వివిధ కారణాల వల్ల పంట దిగుబడి తగ్గింది. పండించిన పంటకు కనీస మద్దతు ధర లభించడం లేదు. ఆహార కొరత ఏర్పడితే 145 కోట్ల జనాభా పోషణ దుర్భరమవుతుంది. ఈ విపత్కర పరిస్థితులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో ముందుచూపుతో వ్యవ హరించి ఆహారసమస్యలు తలెత్తకుండా చూడాలి.*

**డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్**

మనదేశంలో గ్రామీణ పేదల అభ్యున్నతికి భూమి యాజమాన్యం కీలకం. బ్రిటిష్ వలసవాదం నుండి స్వాతంత్ర్యం పొందిన డెబ్బై సంవత్సరాల తరువాత కూడా ధనిక భూస్వామ్యవర్గాలు విస్తారమైన భూమిని ఆక్రమించగా 80 శాతం మంది రైతులు, వ్యవసాయ కౌలుదార్లు కొద్దిపాటి భూమిని మాత్రమే కలిగిఉన్నారు. పేదరిక నిర్మూలన ప్రక్రియలో వ్యవసాయోత్పత్తి అలాగే ఉత్పాదకతను గుణాత్మకంగా, పరిమాణాత్మకంగా పెంచడంలో భూమిలేని పరిస్థితి వారికి ప్రధాన అడ్డంకి. తర్వాత వచ్చిన ప్రభుత్వాలు అమలును సౌకర్యవంతంగా విస్మరించి భూ సంస్కరణల అజెండాను కూడా తారుమారు చేశాయి. నయా ఉదారవాద ఆర్థిక సంస్కరణలు భూమిని, ఆహారాన్ని అమ్ముకోదగిన వస్తువులుగా మార్చడానికి తోడ్పడ్డాయి. దక్షిణాసియాలో మిలియన్ల మంది పేద రైతులనూ భూమిలేని గ్రామీణ పేదలను దూరం చేశాయి. మనదేశంలో స్వాతంత్ర్యం వచ్చిన వెంటనే, జమీందారీ వ్యవస్థను రద్దు చేశారు. రైతులకు భూమిని పంపిణీ చేయాలనే ఉద్దేశ్యంతో భూ సంస్కరణలు ప్రతిపాదించారు. భూమి లేని వారికి కొంత భూమిని అందించి చిన్న రైతులుగా మార్చడమే అసలు ఉద్దేశం. కానీ ఇది మన దేశమంతటా విజయవంతంగా అమలు కాలేదు. చాలా తక్కువ పరిమాణంలో భూమి ఉన్న రైతులు దానిని లాభదాయకంగా ఉపయోగించలేని పరిస్థితుల్లో వాటిని వేగంగా కోల్పోతున్నారు. 1960వ దశకం చివరిలో హరిత విప్లవం, ఆహారోత్పత్తిని పెంచింది. అయితే గ్రామాల్లో చిన్న,సన్నకారు రైతులు అలాగే ధనిక భూస్వాముల మధ్య అసమానతలు కూడా పెంచింది. దేశంలో భూ సంస్కరణల ఫలితాలు వేగంగా తిరోగమిస్తున్నాయి. భూస్వామ్య దోపిడీకి,బ్రిటిష్ వలసవాదులకు వ్యతిరేకంగా కార్మికవర్గంతో కలిసి పోరాడిన రైతాంగానికి చాలా ద్రోహం జరిగింది. 1950 ప్రారంభంలో తెలంగాణ (పశ్చిమ బెంగాల్)లో భూ యాజమాన్యంలోని అసమాన భూపోరాటాలు సమగ్రంగా అలాగే ప్రజానుకూలమైనవి కానందు వల్ల వాటి అమలు బలహీనంగా, టోకెన్ పంపిణీకి దారితీసింది. చివరిగా గ్రామాల్లో భూమి యాజమాన్యం నిర్మాణంలో గణనీయంగా మార్పుఏమీ జరగలేదు. అధిక మొత్తంలో భూమి ధనిక రైతాంగం, మధ్య తరగతి రైతు వర్గాల చేతుల్లోనే ఉండిపోయింది. వెనుకబడిన దళిత, నిమ్నవర్గాలకు చెందిన చిన్న పాటిరైతులకు కొద్దిపాటి భాగం మాత్రమే అందుబాటులోకి వచ్చింది. అసలు సెంటు వ్యవసాయ భూమిలేని వ్యవసాయ కార్మికులు పెద్ద సంఖ్యలోనే ఉన్నారు. కాలక్రమంలో ప్రభుత్వం చేపట్టిన భూ సంస్కరణల వైఫల్యంతో మిగులు భూములు ప్రభుత్వం జప్తు చేసింది. సాగు భూమిలో కేవలం 2.1 శాతం భూమి మాత్రమే అతి తక్కువగా పేదలకు పంపిణీచేశారు. చాలా భూమి పెద్దమొత్తంలో ధనిక రైతుల ఆధీనంలో కొనసాగుతుంది. కొన్నిచోట్ల చట్టవిరుద్ధంగా అధికార ప్రతిష్టంభనలో భాగంగా కోర్టు వివాదాల్లో చిక్కుకొని అపరిష్కృతంగా మిగిలిపోయింది. చట్టపరంగా వివాదాలులేని మిగులు భూములను, భూమిలేని రైతులకు పంపిణీ చేయాలన్న ఆలోచనే నెరవేరలేదు. నేషనల్ శాంపిల్ సర్వే, 2020 ప్రకారం చిన్న,సన్నకారు రైతులకు భూస్వాములకు చెందిన దాదాపు పది లక్షలఎకరాల భూమిలో 84.2శాతం భూమిలేని పేదలకు పంపిణీ చేయాలని, ఆయా రాష్ట్రాల్లో 1960-70లలో అఖిల భారత కిసాన్‌సభ పోరాటాలు చేసింది. అలాగే ఈ సమస్యను భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ భూ సంస్కరణలను ప్రధాన ఎజెండాగా మళ్లీ ప్రధాన స్రవంతిలోకి తీసుకువచ్చింది. ఈపోరాటాల కారణంగా భారతప్రభుత్వం,వివిధ రాష్ట్రప్రభుత్వాలు భూ సంస్కరణల అమలును పునఃపరిశీలించవలసి వచ్చింది. ఫలితంగా కొన్ని రాష్ట్రాల్లో చట్టాలు చేశారు. భూపరిమితి చట్టంచేశారు. మరికొంత భూమి భూస్వాముల నుండి జప్తు కూడా చేశారు. ముఖ్యంగా వివిధ రాష్ట్రాల్లో పేదరికం, నిరుద్యోగం అధికంగాఉన్న గ్రామాల్లో భూమి పంపిణీ సమస్య ఇప్పటికీ అపరిష్కృతంగానే ఉంది. 2020 నాటికి చిన్న, సన్నకారు రైతులు 84.2 శాతం మంది రైతులు రెండు హెక్టార్ల కంటే తక్కువ భూమినే కలిగి ఉన్నారు. చిన్న,సన్నకారు



రైతులు కలిసి సొంతంగా సాగు చేసుకుంటున్నారు. పంట విస్తీర్ణంలో 47.3శాతం మాత్రమే మిగిలిన 52.7 శాతం పెద్ద, మధ్య తరగతి వర్గాల రైతుల వద్ద ఉండిపోయింది. తెలంగాణలో 1973 భూసంస్కరణల చట్టం వ్యవసాయ హోల్డింగ్స్‌పై సీలింగ్ నిబంధనల ప్రకారం అమలు చేశారు. 2.0హెక్టార్ల కంటే తక్కువ భూమిని కలిగి ఉండి మొత్తం రైతుల జనాభాలో 13.8 శాతం ఉన్నారు. భూమి కలిగిన ధనికరైతులు 47.3 శాతం కలిగి ఉన్నారు. పంట భూమి పంపిణీలో వివిధరాష్ట్రాలలో భూయాజమాన్య నిర్మాణంలో కూడా భారీ వ్యత్యాసం ఉంది. పంజాబ్, బీహార్‌లలో 80 శాతం భూమి కేవలం 10 శాతం ధనిక భూస్వాముల ఆధీనంలో ఉంది. అయితే తెలంగాణ,రాజస్థాన్, కర్ణాటకలలో 55 శాతం వ్యవసాయ భూమి 10శాతం ధనికుల ఆధీనంలోఉంది. భారతదేశంలో కేవలం 4.9శాతం మందిరైతులు 32శాతం వ్యవసాయ భూమిని నియంత్రిస్తున్నారు. ఒక పెద్దరైతు చిన్నపాటి రైతు కంటే 45 రెట్లు ఎక్కువ భూమిని కలిగి ఉన్నారు. నాలుగు మిలియన్ల ప్రజలు లేదా 56.4 శాతం గ్రామీణ కుటుంబాలు భూమిలేనివారుగా మిగిలిపోయారు. మొత్తం నికరపంట విస్తీర్ణంలో దాదాపు 82 శాతం సారవంతమైన, నీటిపారుదల భూమి అగ్రశ్రేణిధనిక రైతుల స్వాధీనంలో ఉంది. దేశంలో చిన్న,సన్నకారు రైతుల వద్ద ఉన్న భూమి తక్కువ సారవంతమైన, ఎక్కువగా వర్షాధార సాగు భూమిగా ఉంది. చాలా మంది రైతులు తమ భూమిని కోల్పోవడంతో వ్యవసాయ కూలీలుగా మారుతున్నారు. చిన్న, మధ్యతరహా రైతులు తమ భూమిని కోల్పోవడానికి గల కారణాలలో సాగుఖర్చు పెరగడం ముఖ్యమైనది. రసాయన ఎరువులు, డీజిల్ విత్తనాల అధిక ధరలు రైతులు భరించలేకపోవడం. మార్కెట్లో దోపిడీ, పెద్ద అగ్రి బిజినెస్ కార్పొరేషన్ల ద్వారా చిన్న రైతులు ఎక్కువగా దోపిడీకి గురవుతున్నారు. మరోవైపు కేంద్ర ప్రభుత్వం విధానాల వల్ల, కనీస మద్దతు ధర లభించకపోవడం, మార్కెట్‌లో వ్యవసాయక ఉత్పత్తులకు విలువ లేకపోవడంతో చిన్న,సన్నకారురైతులు గ్రామీణ రుణభారానికి గురయ్యారు. చిన్నరైతులను స్థానభ్రంశం చేసి కార్పొరేట్ యాజమాన్యానికి భూమిని అప్పగించడానికి కార్పొరేట్ సంస్థలకు ప్రయోజనం చేకూర్చడానికి భూ సంస్కరణల నమూనాను పూర్తిగా తారుమారు చేయబడింది. రైతుల ఆదాయం 2018-19లో వ్యవసాయ కుటుంబాల సగటు నెలవారీ నికరఆదాయం రూ.8,337. కానీ వ్యవసాయ కుటుంబాల నెలవారీ ఆదాయంలో దాదాపుసగం ఇతర రంగాలలో, వ్యవసాయ కూలీలుగా సంపాదించినవి. కూలీ ఆదాయం పంటల సాగు నుండి కాకుండా కూలీ పని, పాడి పశువులు, కోళ్ల పెంపకం ద్వారా సంపాదించినందున ఇది పెద్ద మార్పు కనపడుతుంది. ఒకహెక్టారు కంటే తక్కువ భూమి ఉన్న వ్యవసాయ కుటుంబాలకు బయటి పంటలసాగు ప్రధాన వనరుగా మారింది. ఆదాయ నష్టం, విద్యావైద్య ఖర్చుల భారంతో రైతులు అప్పులపాలై తమ భూములను తక్కువ ధరలకే అమ్ముకుంటున్నారు. ఈభూమిని రియల్‌ఎస్టేట్ లాబీలు లేదా పెద్ద సంస్థలు లేదా ధనిక భూస్వాములు స్వాధీనం చేసుకుంటున్నారు. రైతుల కౌలుదారుల సంఖ్యపెరగడం సాగుకు అధికఖర్చులు కావడం పంటలకు కనీస మద్దతు ధర లభించకపోవడంతో రైతులు భూములు కోల్పోవడానికి,రైతులు పేదలుగా మారడానికి ప్రధాన కారణాలు. భారతదేశంలో 2001 జనాభా లెక్కల ప్రకారం 127.3 మిలియన్ల భూమిని కలిగి ఉన్న రైతులున్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం భారతదేశంలో భూమిని కలిగిఉన్న రైతులసంఖ్య 8.6 మిలియన్లు తగ్గింది. భూమిలేని, చిన్న రైతులు కౌలు రైతులుగా మారారు. తెలంగాణ, గుజరాత్, మహారాష్ట్ర,ఆంధ్రప్రదేశ్, పశ్చిమబెంగాల్ వంటి రాష్ట్రాల్లో దాదాపు 40 శాతం వరకు ఇదే పరిస్థితులలో ఉన్నారు. పశ్చిమబెంగాల్, కేరళ, త్రిపుర, జమ్ముకాశ్మీర్ రాష్ట్రాల్లో భూమి పంపిణీ జరిగింది. దేశవ్యాప్తంగా వామపక్షాలు చేసిన భూ ఆక్రమణ పోరాటాలతర్వాత ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, బీహార్, త్రిపుర, పంజాబ్, తమిళనాడులలో రాష్ట్రప్రభుత్వాలు భూ సంస్కరణలను అమలు చేశాయి. భారతదేశం అంతటా 68.72 లక్షల ఎకరాల భూమి సీలింగ్ మిగులుగా ప్రకటించబడింది. ఇందులో 60.27 లక్షల ఎకరాలు ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోగా, 2006 వరకు 48.99 లక్షల ఎకరాలనుపంపిణీ చేశారు. దేశంలో రైతులు లేనిదే పంటలు లేవు. ఏ రంగంలో అభివృద్ధికైనా వ్యవసాయ పంటలే ఆధారం. ఒకవైపు చైనాను అధిగమించి ప్రపంచంలో అధిక జనాభా గల దేశంగా భారతదేశం పేరుపొందింది. మరోవైపు పట్టణీకరణ వల్ల పారిశ్రామిక అవసరాలకు వ్యవసాయ భూములు తరిగిపోతున్నాయి. రియల్ ఎస్టేట్ బిజినెస్ బాగా పెరిగింది. రైతులకు వ్యవ సాయం చేయడానికి భూమిలేదు. ఉన్నా వివిధ కారణాల వల్ల పంట దిగుబడి తగ్గింది. పండించిన పంటకు కనీస మద్దతు ధర లభించడం లేదు. ఆహార కొరత ఏర్పడితే 145 కోట్ల జనాభా పోషణ దుర్భరమవుతుంది. ఈ విపత్కర పరిస్థితులను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో ముందుచూపుతో వ్యవహరించి ఆహారసమస్యలు తలెత్తకుండా చూడాలి. ●

# రిజర్వేషన్లలో బిసిల వెనుకబాటు

**దుండ్ర కుమారస్వామి**

భారతదేశ జనాభాలో సింహభాగం ఉన్న వెనుకబడిన తరగతులు కేంద్ర విధానాలతో ఇంకావెనుకబాటుతనం నుంచి విముక్తులు కాలేకపోతున్నారు. కేంద్రంలో ఎన్ని ప్రభుత్వాలు మరినా ప్రజల తలరాతలలో మార్పు రాకపోవడం ఇది భారతదేశ ప్రజల కర్మ. వెనుకబడిన తరగతుల ప్రజలు కోరుకున్నంత శాతం రిజర్వేషన్స్ ఇంకా ఇవ్వలేదు. ఆ డిమాండ్లను నెరవేర్చుకోవడం కోసం ఎన్నో సంఘాలు ముందుకు వచ్చాయి. ఎన్నో సంఘాలు ఉద్యమబాటలో నడుస్తూ ఉండడం కూడా మంచి పరిణామం. సమాజంలో వ్యాపార, ఉపాధి రంగాల్లో బిసిల శక్తిని తక్కువ చేసి చూడకూడదు. దేశ భవిష్యత్తుకు బీసీలే మూలకారణమని కూడా కేంద్ర ప్రభుత్వాలు గమనించాలి. ఏరంగంలో అయినా బిసిలు రాణిస్తూ ఉన్నారు. కానీ చాలా వరకు ప్రజలు ఇంకా వెనుకబడే ఉన్నారు. గుంపులో గోవింద య్యల్లా నిస్తేజంగా బీసీలు ఉండటానికి కేంద్రవిధానాలేమూలం. బీసీల అభివృద్ధికి తెలంగాణ లాంటి రాష్ట్రాలు ముందుకు వచ్చినా కేంద్ర ప్రభుత్వం దెబ్బకు వెనక్కు వెళ్లకతప్పడం లేదు. బీసీలకు రాజ్యాధికారం లక్ష్యందిశగా పయనం సాగుతున్నా ఆలక్ష్యం దూరం పెరుగుతూనే వస్తోంది. సమాజ ప్రగతి రథపగ్గాలు పట్టే సత్తా బీసీలకు ఉన్నా వారికి తెలియకుండానే ఆ పగ్గాలను కొన్ని శక్తులు లాక్కుంటూవస్తున్నాయి. రాజ్యాధికారం వారు అనుభవిస్తూ బీసీలను పల్లకీ మోయడానికి ఉపయోగిస్తూ వస్తున్నారు. ఒక పథకం ప్రకారం అగ్రకులాల పెద్దలు బీసీలను తొక్కేస్తూ వస్తున్నారు. బీసీలందరూ కలిస్తేనే అనుకున్నది సాధిస్తాం. రాజ్యాధికారాన్ని సొంతం చేసుకోగలుగుతామనే సత్యాన్ని ఎప్పుడూ తెలుసుకుంటారో ఎప్పుడు ఐక్యంగా ముందుకు వస్తారో. బీసీలు తమ హక్కుల సాధన, రాజ్యాధికారం కోసం ఉద్యమిస్తున్నారు. అయితే కొంతవరకే ముందుకువచ్చి ఆగిపోతూ ఉన్నారు. కొన్ని వృత్తుల వారు లేదా కొన్ని రంగాలకు చెందిన వారికే బీసీ హక్కుల సాధన అవసరమా? అలా అనుకోకూడదు తెగించి ముందుకు రావాలి. అందరూ కలిసి ఓ గొడుగు కిందకు వస్తే ఎలాంటి శక్తినైనా ఎదిరించగలిగే సత్తా ఉన్నట్లే. ఇక పొలిటికల్ పార్టీలు ఓట్ల కోసం మాత్రమే బీసీలతో ఆడుకోకూడదు. వాడుకోకూడదు. బీసీల కోసం ఒక ఐక్యకార్యాచరణ సమితిని రూపొందించడానికి అన్నిసంఘాలు కలిసి ముందుకు రావాలి. బీసీల హక్కుల గురించిన అవగాహన క్షేత్రస్థాయికి వెళ్లాలి. క్షేత్రస్థాయిలో ప్రతి బిసి కుటుంబానికి బిసిరిజర్వేషన్లు హక్కుల గురించి అవగాహన కల్పించడమే ఒక ఉద్యమంగా ముందుకు సాగాలి. పట్టణాల్లోనే కాదు గ్రామాలలో కూడా బిసి ప్రజలలో రాజ్యాధికార ఆకాంక్షను రగల్చాలి. అందుకు తగ్గట్టుగా వాళ్లను ఉద్యమానికి సిద్ధం చేయాలి. ఈ ఉద్యమంలో బీసీలలో ప్రతి కులం, ప్రతి రంగానికి చెందిన వారు సారథులుగా ఉన్నప్పుడు బీసీల హక్కుల సాధన, ఆశయాలు సాకారమయి తీరుతుంది. స్థానిక పంచాయతీ ఎన్నికలలో రిజర్వేషన్లు కల్పించాలి. కేంద్ర ప్రభుత్వం వెంటనే కులగణన చేయాలి. బిసి కుల జనగణన జరిగి జనాభాపరంగా రిజర్వేషన్లు పెరిగితే బీసీలకు న్యాయం జరుగుతుంది. బీసీ కులగణన, రిజర్వేషన్ పరిధి పెంపుపైకేంద్ర ప్రభుత్వాలు ఆలోచించాలి. బీసీల్లో చైతన్యం వచ్చింది. మెజార్టీ ఓటర్లయిన బీసీలు కలిస్తే ఏపార్టీ అయినా గెలుస్తుంది. ఏ పార్టీనైనా గద్దె దించేసత్తా ఉంటుంది. బిసి జనాభా ప్రకారం అవకాశాల కోసం పోరాటం సాగుతూనేఉండాలి. కులాల వారి లెక్కలు తీయాలని కేంద్రప్రభుత్వాన్ని అన్ని పార్టీలు మొత్తుకుంటున్నాయి. కేంద్ర ప్రభుత్వం జనగణనలో కులగణన చేయకుండా బిసి వ్యతిరేక వైఖరి అవలంభించడం మానుకోవాలి. కేంద్రప్రభుత్వం దిగిరాకపోతే బిసినేతలు పార్లమెంటు సమావేశాలను బహిష్కరించాలి. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు రాజ్యాంగం కల్పించిన సదుపాయాలకోసం కులగణన అవసరముంది. కులగణనతో ఒక్కోకులం జనాభా,సాంఘిక ఆర్థిక రాజకీయ వివరాలు సేకరించివారి కులాలకు జనాభా ప్రకారం రిజర్వేషన్లు కల్పించేఅవకాశం ఉంటుంది. అలా చేస్తే బీసీల అభివృద్ధికి బాటలు వేసినవారవుతారు. ●

# ప్రభుత్వ సంస్థలను ప్రైవేట్‌పరం చేయొద్దు!

**దండంరాజు రాంచందర్‌రావు**

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, ప్రభుత్వరంగాన్ని నిర్వీర్యం చేసి కార్పొరేట్ సంస్థలకు దారులు తెరుస్తూ తద్వారా సంక్షేమ రాజ్యం స్థాపించవచ్చునని ఆలోచనలో ఉన్నది. ఆత్మ నిర్భర్ భారత్ ద్వారా ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరించడం, కొత్త కొత్త విధానాలను అనుసరించడం ద్వారా ప్రైవేట్ రంగాలకు దారులు వేస్తున్నది. రాజకీయాలు, ఆర్థికాంశాలు ఎప్పటికీ విడదీయలేవు. ఇది ఏ దేశమైనా స్వభావం, స్వభావాన్ని నిర్ణయించి బహిర్గతం చేసే రాజకీయ ఆర్థిక వ్యవస్థ. బ్యాంకుల ప్రైవేటీకరణ ప్రణాళిక అమలు కోసం ప్రభుత్వం భారతీయ రిజర్వుబ్యాంకుతో కలిసి పనిచేస్తుందని ఆర్థిక మంత్రి ప్రకటన ప్రభుత్వరంగ బ్యాంకులను ప్రైవేట్ చేతులకు అప్పగించాలనే ప్రభుత్వం మరోసంకల్పం. ఇది భారతదేశాన్ని బ్యాంకు జాతీయీకరణకు కాలానికి ముందు తీసుకెళ్తుంది. అసమానత, పేదరికం, సంపద, ఉత్పత్తి సాధనాల కేంద్రీకరణను కొంత మంది చేతుల్లోకి తీసుకువెళుతుంది. 2014 నుండి ఆర్థికవ్యవస్థ బాగా క్షీణించడం, దాని మూలాలు దారుణంగా బలహీనపడడం, ఆర్థిక వ్యవస్థను ప్రైవేటీకరించే ఆత్మహత్యా విధానం, స్వావలంబన భారతదేశ ఆవిర్భావానికి అపారమైన దోహదపడిన ఘనత కలిగిన వ్యూహాత్మక, ప్రభుత్వరంగ సంస్థలను నిర్వీర్యం చేయడం ద్వారా ఈ ప్రక్రియ మరింత వేగవంతంగా జరుగుతుంది. ప్రభుత్వరంగాన్ని పణంగా పెట్టి ప్రైవేట్, కార్పొరేట్ రంగాలను బలోపేతం చేసేందుకు ఇటువంటి చర్యలవల్ల ప్రజలకు ఎలాంటి ఉపయోగం ఉండవు. ఆర్థికవ్యవస్థ, సమాజంపై ఇటువంటి విధానాల ప్రతికూల పరిణామాలు ఇప్పటికే తీవ్రంగా ఉన్నాయి. మార్కెట్ శక్తులు, ప్రైవేట్ రంగం, కార్పొరేట్లకు మరింత స్థలాన్ని అందించడం ద్వారా భారత పౌరులకు సామాజిక, ఆర్థిక న్యాయం ప్రమాదంలో పడింది. రైల్వేలు, బ్యాంకులు, నవరత్న కంపెనీలతో కూడిన ప్రభుత్వరంగ సంస్థలను ప్రభావితం చేస్తున్న మోడీ పాలన దూకుడు ప్రైవేటీకరణ ప్రక్రియ రాజ్యాంగం కల్పించిన సామాజిక, ఆర్థిక న్యాయాన్ని తీవ్రంగా దెబ్బతీస్తున్నది. మనదేశం విషయంలో ముఖ్యంగా ఆందోళన కలిగించే విషయమేమిటంటే కులం, మతం, ప్రాంతం, లింగం వంటి వాటితో ఇప్పటికే చీలిపోయిన సమాజానికి ఆర్థిక అసమానతలు మరింత జోడించబడుతున్నాయని కొందరు విశ్లేషకులు విశ్లేషిస్తున్నారు. ప్రైవేటీకరణ అనేది రిజర్వేషన్ విధానంపై ప్రత్యక్ష ప్రభావం చూపుతుంది. ఇది ఎస్సీ,ఎస్టీలు, ఒబిసిలు, వికలాంగులకు ప్రభుత్వరంగంలో ఉపాధి,విద్యను పొందకుండా చేస్తుంది. ప్రైవేట్



రంగంలో రిజర్వేషన్లు కల్పించే చట్టం లేదు. ఇది రాజ్యాంగం నిర్ణయించిన చర్యలకు స్వస్తి పలికి సామాజిక న్యాయానికి ముగింపు పలికే ప్రయత్నం. ప్రైవేటీకరణపై ఆధారపడిన ఆర్థిక ప్రక్రియ ప్రస్తుత లోపాలను, కులం,పితృస్వామ్యం, లింగం వంటి అసమానతల నిర్మాణాత్మక రూపాలను తీవ్రతరం చేసే సంక్షోభాలను సృష్టిస్తుంది. మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్, 2008 ఆర్థిక సంక్షోభం నుండి రక్షింపబడటానికి కారణం అది పూర్తిగా ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేట్‌పరం కావడంవల్లనే. ప్రభుత్వరంగసంస్థలు, బ్యాంకులను ప్రైవేటీకరించడం ద్వారా మోడీ పాలన భారతదేశాన్ని జాతీయ, ప్రపంచ పరిణామాల బహుళ సంక్షోభాలకు మరింత హానిచేస్తున్నది. ఇది ఆర్థికవ్యవస్థ, సమాజం, రాజకీయాల విస్తృత స్థాయిలలో సంక్షోభాలను తీవ్రతరంచేస్తుంది. భారతదేశాన్నిప్రపంచ శక్తుల నియంత్రణకు సులభమైన లక్ష్యంగా చేస్తుంది. భారతదేశం తన ఆర్థిక పరపతిని కోల్పోతుంది. విస్తారమైన ప్రజలు మరింత పేదరికం,తీవ్రమైన కష్టనష్టాలను ప్రజలు ఎదుర్కోవలసి వస్తుంది. అంతర్జాతీయంగా ప్రసిద్ధి చెందిన ఆర్థికవేత్త జోసెఫ్ స్టిగ్లిట్జ్ భారతదేశంలోని ప్రభుత్వరంగ బ్యాంకులను నియంత్రించే నియంత్రణ యంత్రాంగాలు కొన్ని అభివృద్ధి చెందినదేశాలను ముంచెత్తిన అనేక సంక్షోభాల నుండి దేశాన్ని స్వేచ్ఛగా ఉంచడంలో ప్రయోజనకరమైన ప్రభావాలను కలిగి ఉన్నాయని చెప్పారు. కేంద్రం పాలన ఉద్దేశపూర్వకంగా ఇటువంటి వివేకవంతమైన పరిశీలనలను విస్మరించి, విధానపరమైన చర్యలతో ముందుకు సాగుతోంది. ఇది భారత ఆర్థికవ్యవస్థను కుంగదీసింది. ప్రజలకు మొత్తం సమాజానికి కీడు చేసే పరిణామాలకు దారితీస్తుంది. ప్రపంచవ్యాప్తంగా కోవిడ్ మహమ్మారి సమయంలో ప్రభుత్వరంగ ఆస్పత్రులు, ఆరోగ్య రంగంతోసహా ప్రభుత్వరంగంలోని సంస్థలు అత్యంత తక్కువ ఖర్చుతో ప్రజలను రక్షించడానికి ముందుకు వస్తాయని విధాన రూపకర్తలు ఆలోచన చేశారు. ప్రభుత్వరంగం దేశ నిర్మాణంలో కీలకపాత్ర పోషించింది. ప్రభుత్వరంగాన్ని బలోపేతం చేయడానికి బదులు, దానిని నిర్వీర్యం చేసే ఘోరమైన తప్పిదానికి కేంద్రం పాల్పడుతోంది. ఇది మొత్తం దేశానికి ప్రాణాంతకం. గ్రామీణ, పట్టణ ప్రాంత శ్రామిక ప్రజలు కేంద్రపాలన కొనసాగింపునకు బలమైన ప్రతిఘటనను ఏర్పాటు చేయాలి. ఆర్థిక, సామాజిక న్యాయానికి భరోసా ఇచ్చే సంక్షేమ రాష్ట్రంగా కొనసాగడానికి భారతదేశాన్ని రక్షించాలి. రాజ్యాంగాన్ని, దేశాన్ని కాపాడేందుకు సైద్ధాంతిక రాజకీయ నిబద్ధత కలిగిన రాజకీయ పార్టీలు ఏకతాటిపైకి వచ్చి దేశవ్యాప్తంగా ప్రజా ఉద్యమాలను నిర్మించాలి. దేశాన్ని పెట్టుబడి ప్రైవేట్‌దారుల నుండి రక్షించుటకు స్వచ్ఛంద సంస్థలు, సామాజికవేత్తలు ఆర్థికరంగ నిపుణులు రాజకీయ నాయకులు ఏకమై ప్రభుత్వరంగం ప్రైవేట్‌పరం కాకుండా అడ్డుకోవాలి. ●

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
సోమవారం, 8 మే, 2023


విప్లవ వీరుడు అల్లూరికి ఘన నివాళులర్పించిన

## నగర మేయర్



11లో

నియోజకవర్గ స్థాయిలో టెన్త్ ఫస్ట్ వచ్చిన

## విద్యార్థులను అభినందించిన డిప్యూటీ సీఎం ముత్యాల నాయుడు



11లో

## హింసాత్మక ఘటనలతో అట్టుడుకుతున్న మణిపూర్

### చిక్కుకున్న ఆంధ్రప్రదేశ్ విద్యార్థులు



విశాఖపట్నం, మే 7 ప్రభాతవార్త

గత మూడు, నాలుగు రోజులుగా ఈశాన్య రాష్ట్రం మణిపూర్ హింసాత్మక ఘటనలతో అట్టుడుకుతోంది. చదువుల నిమిత్తం మణిపూర్ వెళ్లిన ఆంధ్రప్రదేశ్ విద్యార్థులు అక్కడ చిక్కుకుపోయారు, ప్రస్తుతం జరుగుతున్న హింసాత్మక ఘటనలతో విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారు, ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. తమ పిల్లల క్షేమ సమాచారం కోసం తల్లిదండ్రులు కూడా కంగారుపడుతున్నారు. మణిపూర్‌లో చిక్కుకున్న 150 మందికి పైగా గతంలో చదువుతున్న తెలుగు విద్యార్థులు, తిండిలేక అవస్థలు పడుతున్నారు తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే చర్యలు ప్రారంభించారు, కానీ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో విద్యార్దులు మరియు తల్లిదండ్రులు ఆందోళనలు చెందుతున్నారు. రంగులు వేయటం కోసం, పార్టీ ప్రచారం కోసం కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారు గాని ఆపదలో ఉన్న తెలుగు విద్యార్థుల సమస్యలు మీకు పట్టడం లేదా.? అక్కడ చిక్కుకున్న తెలుగువారిని క్షేమంగా తీసుకొచ్చేందుకు ముఖ్యమంత్రి గారు ఒక ప్రత్యేక విమానంలో వారిని సురక్షితంగా రాష్ట్రంకు చేరేవిధంగా త్వరితగతిన చర్యలు చేపట్టాలని కోరుతున్నాను.



రవీంద్రనాథ్ ఠాగూర్ జన్మదిన దినోత్సవం సందర్భంగా డా.వి.ఎస్ కృష్ణ లైబ్రరీలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. హానరీ లైబ్రేరియన్ ప్రొ.పి.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సూపరింటెండెంట్ రాజ్‌గోపాల్, లైబ్రరీ అసిస్టెంట్స్, లైబ్రరీ టెక్నికల్ అసిస్టెంట్స్, లైబ్రరీ సిబ్బంది పాల్గొన్నారు. (ప్రభాతవార్త, విశాఖపట్నం)

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఆర్మీ ఉద్యోగికి

## డిప్యూటీ సీఎం నివాళి



చీడికాడ, మే, 7 ప్రభాతవార్త

మండలంలోని దిబ్బపాలెం గ్రామానికి చెందిన మధుమంతి మహేష్ (25) ఆర్మీలో పనిచేస్తున్నారు. విధులలో ఉండగా ప్రమాదవశాత్తు చనిపోయారు. మహేష్ పార్థివదేహాన్ని ఆదివారం స్వగ్రామం దిబ్బపాలెం తీసుకురాగా ప్రభుత్వ లాంఛనాలతో దహన సంస్కారాలు నిర్వహించారు. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు మహేశ్ మృతి పట్ల ఆవేదన వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

చిత్రకొండ నర్సీపట్నం ఎస్సార్‌సీఎంటి మేల్ బస్సులో

## గంజాయి తరలింపు... డ్రైవర్ క్లీనర్ అరెస్టు, ఇద్దరు పరారీ



నర్సీపట్నం మే 7 ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా నర్సీపట్నం నియోజకవర్గం గొలుగొండ మండలం ఏటి గైరంపేట వద్ద చిత్రకొండ నర్సీపట్నం వెళ్ళు ఎస్సార్ సీఎంటి బస్సులో 19 కేజీల 500 గ్రాములు గంజాయి పట్టుకున్నారు. కండక్టర్ భావిశెట్టి కృష్ణ, శారదనగర్, నర్సీపట్నం చెందిన వ్యక్తి.డ్రైవర్ రూత్తల లోవ వెంకటరమణ, గోపన్న వీధి, నర్సీపట్నం ఇద్దరినీ అరెస్ట్ చేశారు. కర్రీ వెంకటేష్ దార కొండ అల్లూరి సీతారామరాజు జిల్లా, కలిదిండి లోవరాజు నర్సీపట్నం వీళ్ళిద్దరూ పరారీలో ఉన్నారు. మీరు వద్ద నుండి మూడు సెల్‌ఫోన్లు, 12000 నగదు గొలుగొండ ఎస్ఈబి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

# చెప్పిన పని చేశాకే ఓట్లు అడుగుతా!

- పని చేయకపోతే మీరు నాకు ఓటేయకండి : రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్





11లో

శ్రీ మోదకొండమ్మ తల్లి జాతర

# ఉత్సవాలు ప్రారంభం





ప్రభాతవార్త హుకుంపేట

ఉత్తరాంధ్ర ప్రజల ఆరాధ్య దైవమైన శ్రీ మోదకొండమ్మ తల్లి జాతర ఉత్సవాలు మండల కేంద్రం హుకుంపేటలో ఆదివారం నుండి అత్యంత వైభవంగా ప్రారంభమైంది. అమ్మవారి ఘటాలు స్థానిక మోదకొండమ్మ తల్లి ఆలయం నుండి ఉదయం 9 గంటలకు భక్తులు ఊరేగింపుగా బయలుదేరి శతకం పట్టు వద్ద కొలువు తీర్చారు. గ్రామస్తులు అందరూ ఎంతో భక్తి శ్రద్ధలతో అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని మరియు ఘటాలను మోసేందుకు భక్తులు పోటీపడ్డారు స్థానిక ఎంపీడీవో వెంకటరావు ఎస్ఐ బి సతీష్ సమిడ వెంకటాపూర్ణిమతోసహ పలువురు ప్రజా ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొని భక్తిశ్రద్ధలు చాటుకున్నారు. ఈ కార్యక్రమం సందర్భంగా ఉత్స కమిటీ అధ్యక్షులు పాంగి బొంజుబాబు.(అనీల్) మాట్లాడుతూ ఆదివారం మొదటి రోజు రాత్రి మండల కాంట్రాక్టుల వారి ఆర్థిక సహకారంతో డాన్స్ బేబీ డాన్స్ కార్యక్రమం మరియు అదే రోజు రాత్రి శతకం పట్టు వద్ద బాలనాగమ్మ బుర్రకథ తో పండుగ మొదటి లౌరోజు ప్రారంభమవుతుంది అలాగే రెండో రోజు మూడో రోజు కూడా పలు ఈవెంట్లతో అమ్మవారి ఉత్సవాలు ఘనంగా జరుగుతాయి. జాతర మూడో రోజు అమ్మవారి ఘటాలు మిగతా 11వ పేజీలో

# పాడేరులో భారీ వర్షాలు





11లో

## కలెక్టర్ కార్యాలయం వద్ద కూలిన చెట్టు.. ఘాట్‌లో కూలిన చెట్టు



## కోరాడ గ్రామంలో శ్రీ పైడితల్లి అమ్మవారి దేవాలయ ప్రారంభోత్సవం



పద్మనాభం మే 7 ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం కోరాడ గ్రామ పంచాయతీలో కొలువైయున్న శ్రీ పైడితల్లి అమ్మవారు ఆలయ ప్రారంభోత్సవం ఆదివారం కోరాడ సర్పంచ్ కోరాడ లక్ష్మణ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న వైఎస్ఆర్సిపి భీమిలి ఇన్చార్జ్ ముత్తంశెట్టి మహేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతనలో వ్యవహరించి దైవానుగ్రహం పొందాలని కోరారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా 5000 మందికి అన్నసంతర్పణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ గాడు వెంకటప్పుడు భీమిలి పద్మనాభం మండలాల అధ్యక్షులు వాసు రాజు కే.రాంబాబు వైస్ ఎంపీపీ కే.మంజు మాజీ ఎంపీటీసీ కే శ్రీనివాసరావు వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు కే రామకృష్ణ ఆనందు జగదీష్ సురేషు ఈ గ్రామ యువత కోరాడ గ్రామ పంచాయతీలో ఉన్న శివారు గ్రామాల ప్రజలు హాజరై అమ్మ వారి ఆశీస్సులు పొంది తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## అరకులోయలో ఈదురు గాలులతో భారీ వర్షం



అరకులోయ మే 7, ప్రభాతవార్త

పర్యాట కేంద్రమైన అందాల అరకులోయ పట్టణంలో ఆదివారం ఈదురు, గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. మధ్యాహ్న వరకు ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నప్పటికీ, ఒక్కసారిగా వాతావరణంలో మార్పులు చోటు చేసుకుని కుండపోత వర్షం కురిసింది. దీంతో అరకులోయ ఒక్కసారిగా చల్లబడింది. ఇటీవల కాలంలో ప్రతిరోజు మధ్యాహ్నం సమయంలో వర్షం కురుస్తోంది. మైదాన ప్రాంతానికి భిన్నంగా అరకులోయలో ప్రతిరోజు వర్షం కురవడంతో ఇక్కడి అందాలను తిలకించడానికి విచ్చేస్తున్న పర్యాటకులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. మైదాన ప్రాంతంలో ఎండలు విపరీతంగా ఉండడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, ఆంధ్ర కాశ్మీర్‌గా పేరెందున అరకులోయలో నెలకొన్న వాతావరణానికి తాము ముగ్ధులయ్యమని సందర్శకులు ఆనందంగా చెబుతున్నారు. అరకులోయ పేరుకు తగ్గట్టుగా ఇక్కడ వాతావరణం ఉందని, ఎక్కడో సుదూర ప్రాంతాల్లో ఉన్న కాశ్మీర్‌కి వెళ్లే బదులు అరకలోయ కి వచ్చి ఇక్కడి అందాలను తిలకిస్తే ప్రతి ఒక్కరూ ఆనందిస్తారని పలువురు సందర్శకులు పేర్కొంటున్నారు.

## వేంపాడులో అల్లూరి వర్ధంతి వేడుకలు

నక్కపల్లి, మే 7 ప్రభాతవార్త



జయంతి నుండి వర్ధంతి వరకూ శతవేడుకల నిమిత్తం కొల్లాయిదిగిపాయల నిదురను మంజూరుచేసే అల్లూరి సీతారామరాజు పోరాటస్ఫూర్తిపట్ల దేశవ్యాప్తంగా ప్రధానినరేంద్రమోదీ గుర్తింపు ఇచ్చినట్లు బీజేపీ కిసాన్‌మోర్చా ఉత్తరాంధ్రా జోనల్ ఇంచార్జి పాకలపాటిరవిరాజు తెలియచేసారు. రవి అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన మన్యంవీరుడు అల్లూరి సీతారామరాజు 100వ వర్ధంతి వేడుకలను నక్కపల్లి మండలం వేంపాడులో ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈవేడుకను పురస్కరించుకుని పాకలపాటి రవిరాజు అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేస్తూఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా రవిరాజు మాట్లాడుతూ అల్లూరిసీతారామరాజు దేశంకోసం చేసిన సేవలకు చిహ్నంగా ప్రధానమంత్రి నరేంద్రమోడీ అల్లూరి శతజయంతి ఉత్సవాలను నాందిపలికారన్నారు. మన్యంలో అల్లూరిపోరాటసమయంలో దాడిచేసిన చింతపల్లి, రాజఒమ్మంగి తదితర పోలీస్‌స్టేషన్లను ఆధునీకీకరించడం అలాగే అల్లూరి సేవలను దేశవ్యాప్తంగా చాటిచెప్పేందుకు ప్రధానమంత్రి మోదీ మంచినిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. అల్లూరి వర్ధంతి వేడుకలను నేడు దేశవ్యాప్తంగా అంతా జరుపుకోవడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో పార్టీలకు అతీతంగా నాయకులు సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గుడివాడలో అల్లూరి వర్ధంతి

నక్కపల్లి, మే 7 ప్రభాతవార్త



అల్లూరి ఒకవ్యక్తికాదని సామూహికశక్తి అని సాయుధపోరాటమే సాధ్యమని తలంచి తెల్లదొరలను తరిమికొట్టిన విప్లవవీరుడు మన్యంవీరుడు అల్లూరిసీతారామరాజు 100వ వర్ధంతి వేడుకలను జరుపుకోవడం ఎంతో ఆనందదాయకంగా బీజేపి పేట నియోజక వర్గ సమన్వయకర్త, న్యాయవాది ధూళినూకరాజు తెలిపారు. అల్లూరి వర్ధంతి వేడుకలను పురస్కరించుకుని ఎస్‌రాయవరం మండలం గుడివాడ గ్రామంలో అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ధూళి నూకరాజు మాట్లాడుతూ గిరిజనులను సమీకరించి తిరుగుబాటుచేసిన తెలుగుబిడ్డ అల్లూరిగా అన్నారు. పరిమితవనరులతో పటిష్టమైన బ్రిటీష్‌సామ్రాజ్యాన్ని ఢీకొన్నట్లు తెలిపారు. గిరిజనులపై బ్రిటీష్ అధికారులు చేస్తున్న దౌర్జన్యాలపై ఉద్యమాలకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశవ్యాప్తంగా అల్లూరి జయంతినుండి వర్ధంతి వరకూ కొల్లాయిదిగిపాయల నిదురలో అల్లూరి అప్పట్లో ఆయుధాలకోసం దాడిచేసిన పోలీస్‌స్టేషన్లను తీర్చిదిద్దడం వంటి కార్యక్రమాలు తెలిపిందనేని ధూళినూకరాజు ఈసందర్భంగా తెలియచేసారు. ఈకార్యక్రమంలో బిజెపి మండలఉపాధ్యక్షుడు దార్లవెంకట రమణ, మాజీసర్పంచ్ వెంకటేశ్వరరావు గుడివాడగ్రామానికి చెందిన అనేకమంది పాల్గొన్నారు.

## జెడ్డంగి గ్రామంలో మండలస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

రాజవొమ్మంగి, మే 7, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం జెడ్డంగి గ్రామంలో ఆదివారం శ్రీభ్రమరాంబిక మల్లికార్జునస్వామి మండలస్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను మండల సొసైటీ చైర్మన్ శింగిరెడ్డి రామకృష్ణ, జెడ్‌పిటిసి వడుగుల జ్యోతిలు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. యువతలో ఉన్న క్రీడాప్రతిభ వెలుగులోకి రావడానికి టోర్నమెంట్లు దోహదపడతాయని చైర్మన్ రామకృష్ణ అన్నారు. గింజర్తి దోనెలపాలెం జట్ల మధ్య జరిగిన పోటీలో గింజర్తి టీమ్ గెలుపొందింది. రాజవొమ్మంగి, రేవతిపాలెం టీమ్‌ల మధ్య పోటీలో రాజవొమ్మంగి టీమ్ విజయం సాధించింది. గ్రామపెద్దలు సహకారంతో టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నట్టు ఎస్.బి.ఎం.కె. యూత్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్డంగి ఎస్ఐ కె.షరీఫ్, మండల కోఆప్షన్ సభ్యులు అడపా కామేశ్వరరావు, సర్పంచులు కొంగర మురళీకృష్ణ, దాసరి నాగేశ్వరరావు, కానిస్టేబుల్ ప్రసాద్‌రెడ్డి, వైఎస్ఆర్‌సిపి నాయకులు సింగిరెడ్డి రవి, అంకం రవికుమార్, తోలాటి దుర్గాప్రసాద్, ఆవాల ఏసుబాబు, చిక్కాల శ్రీనివాస్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## విప్లవవీరుడు అల్లూరికి ఘననివాళులు

రాజవొమ్మంగి, మే 7, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలంలో ఆదివారం విప్లవవీరుడు అల్లూరి సీతారామరాజు వర్ధంతి గ్రామగ్రామాన నిర్వహించారు. రాజవొమ్మంగి పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఉన్న అల్లూరి విగ్రహానికి ఎస్ఐ తొర్లపాటి గోపి నరేంద్రప్రసాద్ పూలమాలలను వేసి నివాళులను అర్పించారు. గిరిజన ప్రజల స్వేచ్ఛా స్వాతంత్రాల కోసం చిన్న వయస్సులో బ్రిటిష్ వారి



పోరాటం చేసిన అల్లూరి పేరు చిరస్మరణీయమని ఎస్ఐ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ గోపినరేంద్రప్రసాద్, ఆదివాసీ నేతలు వంతు బాలకృష్ణ, వజ్రపు అప్పారావు, కానిస్టేబుల్‌లు పాల్గొన్నారు. కొండపల్లి గ్రామంలో అల్లూరి విగ్రహానికి దాట్ల వెంకటేష్‌రాజు పూలమాలలను వేసారు. లోదొడ్డి పంచాయతీ పూదేడు గ్రామంలో అల్లూరి విగ్రహానికి గిరిజన సంఘం రాష్ట్రఅధ్యక్షులు లోతా రామారావు పూలమాలలను వేశారు. గిరిజన సంఘం ఆధ్వర్యంలో దుర్గానగర్‌లో అల్లూరి వర్ధంతిని నిర్వహించారు. పూదేడులో జరిగిన కార్యక్రమంలో రామారావు మాట్లాడుతూ గిరిజన ప్రజల బానిస బ్రతుకుల నుండి విముక్తి కోసం బ్రిటిష్ సైన్యంపై అలుపెరగని పోరాటం చేసి సైన్యాన్ని మట్టికరిపించిన దీరుడు అల్లూరి అని అన్నారు. ఈ కార్యక్రమంలో జర్తా రాజు, మేలిన రమేష్, పొత్తూరు సత్యనారాయణ, మణుగుల రాజబాబు, ఎల్.శ్రీను, పి.రమేష్, జె.ఉపేంద్ర,పి.లోవరాజు, గంగ, చంటమ్మ పాల్గొన్నారు. జెడ్డంగి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఉన్న అల్లూరి విగ్రహానికి సొసైటీ చైర్మన్ శింగిరెడ్డి రామకృష్ణ, జెడ్‌పిటిసి వడుగుల జ్యోతి పూలమాలలను వేశారు. ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యులు అడపా కామేశ్వరరావు, సర్పంచులు కొంగర మురళీకృష్ణ, దాసరి నాగేశ్వరరావు, వైసిపి నేతలు శింగిరెడ్డి రవి, అంకం రవికుమార్, బదిరెడ్డి శ్రీధర్, తోలాటి దుర్గాప్రసాద్, చిక్కాల శ్రీనివాస్, ఆవాల ఏసుబాబు, పేరూరి బాబూరావు పాల్గొన్నారు.

## మైనర్ల వాహనాల నడపడంపై ప్రత్యేక కార్యక్రమం : ఎస్ఐ తొర్లపాటి గోపి నరేంద్రప్రసాద్

రాజవొమ్మంగి, మే 7, ప్రభాతవార్త




అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగిలో మైనర్ల వాహనాలను నడపడంపై ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు రాజవొమ్మంగి ఎస్ఐ తొర్లపాటి గోపి నరేంద్రప్రసాద్ తెలిపారు. వేసవి సెలవులు రావడంతో చాలామంది యువకులు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా రోడ్లపై వాహనాలను నడుపుతున్నారన్నారు. రోడ్డు ప్రమాదాలు నివారణలో భాగంగా వారం రోజులు ప్రత్యేకంగా తనిఖీలను నిర్వహించి అటువంటి వారితో బాటు వారికి వాహనాలను ఇచ్చిన తల్లిదండ్రులుపై కఠిన చర్యలను తీసుకొంటామని ఎస్ఐ ఆదివారం ప్రకటనలో తెలిపారు.

## రోజరీ కాన్వెంట్ పూర్వవిద్యార్థుల కలయిక

ఆరిలోవ, మే 7, ప్రభాతవార్త



ఇసుకతోట రోజరీ కాన్వెంట్ పాఠశాలలో 1999 బ్యాచ్‌లో పదో తరగతి చదువుకొన్న పూర్వ విద్యార్థులు ఆదివారం రుషికొండ బీచ్ ప్రాంతలోగల షోర్ ఫ్రంట్ రిసార్ట్‌లో కలిశారు. వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన వారంతా ఒకే చోట కలిసి ఒకరికొకరు ఆప్యాయంగా పలికరించుకొని రోజంతా సరదాగా గడిపారు. చిన్ననాటి పాత జ్ఞాపకాలు, అల్లరి చేష్టలు గుర్తు చేసుకుని సందడి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆనాటి మధుర స్మృతులు ఎప్పటికీ మరిచిపోలేమన్నారు. వాటిని మళ్ళీ గుర్తు చేసుకోవడానికి అందరం ఒకే చోట కలిశామని ఆనందం వ్యక్తం చేశారు. ఆత్మీయ కలయికను విజయవంతంగా నిర్వహించిన పూర్వ విద్యార్థుల సారధులు దొడ్డి ప్రవీణ్‌కుమార్, దమ్ము కిరణ్ కుమార్‌ను ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.

## రామాలయం నిర్మాణంకు శంఖుస్థాపన

పరవాడ,మే7, ప్రభాతవార్త





నూతన రామాలయం నిర్మాణం చేయడం ఎంతో షంతోషకరమని పెందుర్తి ఎమ్మెల్యే అదీప్‌రాజ్ అన్నారు. ఆదివారం జివియంసి 79 వవార్డు దేశపాత్రునివానిపాలెం గ్రామంలో రామాలయం నిర్మాణం శంఖుస్థాపన చేసారు. ఈకార్యక్రమంలో వైసిపి సిఇసి సభ్యులు పైల శ్రీనువాసరావు,జెడ్‌పిటిసి పైల సన్యాసిరాజు,79వ వార్డు వైసిపి ఇన్‌చార్జి అప్పికొండ మహాలక్ష్మి నాయడు, స్థానిక నాయకులు కర్రి వినోద్,డివిరమణ,రవి, రవి, అచ్యుత్‌రావు, రాధాకృష్ణ, ప్రసాద్, సురేష్ తదితరులు పాల్గొన్నారు. ఇదే కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులుతో కలసి మాజి మంత్రి బండారు సత్యనారాయణ మూర్తి రామాలయం శంఖుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నూకాంబిక అమ్మవారిని దర్శించుకున్న భక్తులు

అనకాపల్లి, మే7, ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర ఇలవేల్పు ప్రముఖ పుణ్యక్షేత్రం అనకాపల్లి గవరపాలెంలో వెలిసిన అనకాపల్లి గవరపాలెంలో వెలిసిన నూకాంబిక అమ్మవారి ఆలయం ఆదివారం భక్తులతో నిండిపోయింది.ఆలయంలో అమ్మవారి దర్శనం చేసుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు.ఎటువంటి అసౌర్యాలు కలగకుండా దేవాదయశాఖ అధికారులు ఏర్పాట్లు చేసారు. బాలింతలకు ఆలయం వద్ద పిల్లలకు పాలిచ్చేందుకు ప్రత్యేకంగా ఒక గదిని తయారు చేసారు. భక్తుల కు దర్శనం, తీర్థ ప్రసాదాలు అందించినట్లు అలయ ఇవో బండారు ప్రసాద్ తెలిపారు.

## పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఉత్సవాలు

**సాంస్కృతిక ప్రచార పోస్టర్ అవిష్కరణ, ఘనంగా ఉత్సవాలు నిర్వాహాణకు ఏర్పాటు, ఉత్సవ కమిటీ**



పాడేరు,మే 7,ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్యదేవత,మన్య ప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలకు ఈనెల 14,15,16 వ తేదీల్లో అత్యంతవైభవంగా ఘనంగా నిర్వహించేందుకు ఉత్సవ ఉమిటీ అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో భాగంగా మూడు రోజుల శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఉత్సవాలకు సంబందించిన పలు సాంస్కృతిక, ఉత్సవాలకు సంబం దించిన కార్యక్రమాల ప్రచార పోస్టర్‌ను పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఆలయం ప్రాంగణంలో ఉత్సవ కమిటీ గ్రామ పెద్దలు,ఆలయ కమిటీ సమక్షంలో పోస్టర్‌ను అవిష్కరించారు.ఈ కార్యక్రమానికి ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు కొట్టగుల్లి సుబ్బారావు అధ్యక్షతన జరిగింది. అమ్మవారి ఉత్సవాలకు సంబందించిన పోస్టర్ అవిష్కరణలో



ఉత్సవ కమిటీ అధ్యక్షులు వర్తన పిన్నయ్యదొర, ఉత్స కమిటీ ప్రధానకార్యదర్శి నవరమోద కొండబాబు, తమర్భ ప్రసాదనాయుడు, ఆలయకమిటీ ప్రధానకార్యదర్శి కొట్టగుల్లి సింహాచలంనాయుడు, పాడేరు మేజర్ పంచాయితీ సర్పంచ్ కొట్టగుల్లి ఉషారాణి,పాడేరు పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బి.సుధాకర్,పాడేరు పంచాయితీ ఉప సర్పంచ్ బూరెడ్డి రామునాయుడు, బిజెపి గిరిజన మోర్చ రాష్ట్ర అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వరరావు, ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు రొబ్బానాగభూషణంరాజు, కె.గంగన్న పడాల్, పలాసి కృష్ణారావు, కె.రామారావు, జె.ప్రసాద్, మాజీ ఎంపిపి వర్తన ముత్యాలమ్మ,పాడేరు వైస్ ఎంపిపి కనకాలమ్మ, గంగ పూజారి శివకుమార్,ఉత్సవ కమిటీ సభ్యులు కొట్టగుల్లి రామారావు, రాజుబాబు, లకే నానిపాత్రుడు, బాలన్నపడాల్, కిల్లో రమేష్‌నాయుడు,కొట్టగుల్లి రమేష్‌నాయుడు, యువతి ఎక్స్‌క్లూసివ్ లేడీస్ షోరూం యజమానిత్రినాధ్,ఉప్పల వెంకటరత్నం, సత్యవరపు సోమరాజు, కెజియారాణి,చిన్ని,గబ్బాడ సింహా చలం, దాసరి నాగు,కొట్టగుల్లి పోతురాజు, వియ్యపు అప్పలరాజు(ఆటో), సత్యనారాయణ,మాగాపు సత్య మోహన్,శ్రీను,బలరామ్ మజ్జి,కిముడు వెంకటరత్నం(చిన్ని), సల్లాచిట్టమ్మ,కాసులమ్మ,కోడా సుశీల, కూడా సురేష్‌కుమార్,కెవిరమణ,ధర్మారావు గ్రామ పెద్దలు,ఉత్సవ కమిటీ,ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కనివిని ఎరుగని రీతిలో పాడేరు

**శ్రీ మోదకొండమ్మ అమ్మవారి మూడు రోజులు ఉత్సవాలు, పాడేరు పట్టణం అంతా భారీవిద్యుత్ కటౌట్లు,ఎల్‌ఈడి బోర్డులు, ఎంతో వైభవంగా ఉత్సవాలు నిర్వాహణకు ఏర్పాటు, ఉత్సవ కమిటీ అధ్యక్ష,గౌరవ అధ్యక్షులు వర్తన పిన్నయ్యదొర, కొట్టగుల్లి సుబ్బారావు వెల్లడి**

పాడేరు,మే 7,ప్రభాతవార్త:



ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్యదేత,మన్య ప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీ మోదకొండమ్మఅమ్మవారి జాతర మహోత్సవాలు ఈనెల 14,15,16 తేదీల్లో ఎంతో వైభవంగా ఉత్సవ కమిటీ అన్నివర్గాల సహకారంతో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని ఉత్సవ కమిటీ అధ్యక్షులు వర్తన పిన్నయ్యదొర తెలిపారు.ఆదివారం పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా ఉత్సవాలకు సంబందించిన ఏర్పాట్లుపై ఉత్సవ కమిటీ అధ్యక్షులు వర్తన పిన్నయ్యదొర మాట్లాడుతూ పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి డా. నరసింగరావు,జిల్లా కలెక్టర్,ఐటిడిఎ పిఒ,ఎస్పీ, పోలీసులు, అన్ని శాఖల అధికారులు,ఆలయ కమిటి ప్రధానకార్యదర్శి కొట్టగుల్లి సింహాచలంనాయుడు, కమిటీ సభ్యులు, గ్రామ పంచాయితీ పెద్దలు, గ్రామస్తులు, వ్యాపారులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, అందరి సహకారంతో ఘనంగా ఉత్సవాలు నిర్వహించనున్నామని పిన్నయ్యదొర తెలిపారు. ఉత్సవాలకు అందరూ సహయసహకారాలు అందిస్తున్నారన్నారు.అమ్మవారి ఆశిస్సులతో అమ్మవారి ఉత్సవాలు ఘనంగా నిర్వహించనున్నామన్నారు.అందరూ సహకరిస్తేనే పండుగ విజయవంతం అవుతుందన్నారు.ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు కొట్టగుల్లి సుబ్బారావు మాట్లాడుతూ ఈ ఏడాది ఉత్సవాల్లో కనివినీ ఎరుగని రీతిలో పాడేరు పట్టణంలో అన్ని ప్రాంతాల్లో భారీ విద్యుత్ కటౌట్లు,ఎల్‌ఈడి బోర్డులు ఏర్పాటు చేస్తున్నామని సుబ్బారావు వెల్లడించారు.పాడేరు పట్టణంలో 40+40 భారీ 17 విద్యుత్ కటౌట్లను ఏర్పాట్లు చేస్తున్నామని ఇప్పటికే బారికేట్లు నిర్మాణం జరిగిందన్నారు.20+20 కటౌట్లు అలాగే మూమెంట్స్ 70 ఎల్‌ఈడి బోర్డులను ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.కాలేజీ గేట్ నుంచి ఆర్టీ కాంప్లెక్సు వరకూ అక్కడ నుంచి ఫైర్ స్టేషన్ అక్కడ నుంచి పాడేరు ఎమ్మెల్యే తలారిసింగి వరకూ అలాగే సతకంపట్టు నుంచి జిసిసి వరకూ అక్కడ నుంచి సాయిబాబా గుడి నుంచి పెట్రోల్ బంక్ వరకూ అక్కడ నుంచి చాకలిపేట వరకూ సాయిబాబా గుడి నుంచి సుండ్రుపుట్టు భరత మాత గుడి వరకూ అమ్మవారి గుడి నుంచి ముఖద్వారం అక్కడ నుంచి పాతబస్టాండ్(అంబేద్కర్‌జంక్షన్) అక్కడ నుంచి బజాజ్ బైక్ షోరూం వరకూ అక్కడ నుంచి కాలేజీ గేటు వరకూ పాతబస్టాండ్ నుంచి మెదమాంబ కాలనీ,సతకంపట్టు వరకూ రేషన్ డీపో మీదుగా బూరెడ్డి రామునాయుడు షాపువరకూ అలాగే సతకం పట్టు నుంచి గోల్డు షాపులు మీదుగా గుడివాడ మీదుగా కోపరేటీవ్‌బ్యాంక్ వరకూ అక్కడ నుంచి కాఫీ అతిధి గృహం వరకూ అలాగే భరత మాత గుడి నుంచి డిగ్రీకాలేజీ మీదుగా మెదమాంబ పాఠశాల మీదుగా సినిమా హాలు లైను,టైర్లు నానాజీ షాపు నుంచి బక్కలపనుకు మీదుగా ఎమ్మెల్యే పాల్గుణ ఇంటి నుంచి సినిమా హాలు లైను వరకూ అలాగే వెంకటేశ్వర లాడ్జి నుంచి పిఎంఆర్‌సి,సిల్వర్ నగర్ వరకూ,అమ్మవారి గుడి నుంచి పిఒ,కలెక్టర్ బంగ్లా,సెయింటెన్స్ కాన్వెంట్ మీదుగా గొందూరు చర్చి వరకూఅలాగే కాన్వెంట్ నుంచి కొత్తపాడేరు మామిడి చెట్టు వరకూ అలాగే పాతపాడేరు రోడ్డు శివాలయం వరకూ కనీవినీ ఎరుగని రీతిలో విద్యుత్ అలంకరణ కార్యక్రమాలు చేపడుతున్నామని గౌరవ అధ్యక్షులు కొట్టగుల్లి సుబ్బారావు తెలిపారు.విద్యుత్ అలంకరణ నిమిత్తం సుమారు 35 లక్షల వరకూ దాతలు ద్వారా వ్యయం చేస్తున్నామని సుబ్బారావు వెల్లడించారు.

**ప్రత్యేక ఆకర్షణీయంగా సతకంపట్టు ఏర్పాటు:** పాడేరు మెయిన్ రోడ్డు వద్ద ఏర్పాటు చేస్తున్న సతకంపట్టును ప్రత్యేక ఆకర్షణీయంగా 3లక్షల రూపాయలతో రూపొందిస్తున్నామని సుబ్బారావు పేర్కొన్నారు.సతకంపట్టు వద్ద భక్తులకు సౌకర్యాంగా ఉండేలా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.సతకం పట్టు డేకరేషన్ లైటింగ్ అన్ని కూడా ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్నామన్నారు.ఉత్సవాలు మొదటి రోజు 101 డప్పులను అలాగే ముగింపు ఊరేగింపు రోజు 301డప్పులనే వినియోగిస్తున్నామని ఈ డప్పుల కోసం3లక్షల 75 వేలరూపాయలను ఖర్చు చేస్తున్నామన్నారు.అలాగే మొదటి రోజు ఉత్సవాలకు శక్తివేషాలు,కాంతార వేషాలు,తీన్‌మార్,కోలాటం,కేరళ డ్రమ్స్,గరగలు డ్యాన్స్ ముగుంపు రోజున ఆరు నృత్యబృంధాలు,2లక్షల రూపాయల వ్యయంతో మందుగుండు సామాగ్రి ఏర్పాటు చేస్తున్నామని చింతూరు నుంచి గిరిజన సంప్రదాయ నృత్యాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ నృత్యాలు ఉత్సవాలు మూడు రోజులు ఉంటాయని అలాగే సప్రాయిపుట్ట కళాకారులతో ధింసా నృత్యాలు మూడు రోజులు ఉంటామన్నారు.ఉత్సవాలు మూడు రోజులు పట్టణంలో ఐదు స్టేజ్‌లను ఏర్పాటు చేస్తున్నామన్నారు.సినిమాహాలు వద్ద , సతకంపట్టు వద్ద,పాతబస్టాండ్ వద్ద ,మోదకొండమ్మ ఆలయ ం వద్ద మెగాసినీ డూప్స్ ఈవెంట్స్ ఏర్పాటు చేస్తున్నామని సుబ్బారావు తెలిపారు.ఉత్సవాలకు కాంట్రాక్టర్స్,అన్ని పార్టీ రాజకీయనాయకులు సహకారంతో ఏర్పాటు చేస్తున్నామన్నారు.అలాగే ఏర్పాటు చేసిన ఐదు స్టేజీల వద్ద కూడా సెలిబ్రేటీలు ఉంటారని ఒకే స్టేజ్‌పై ఉంటే అక్కడే క్రౌండ్ ఎక్కువగా ఉంటుందని పోలీస్ శాఖ సూచనలతో ఈ విధంగా సెలిబ్రేటీలను అన్ని స్టేజీల్లో ఉండేలా చర్యలు తీసుకున్నామన్నారు. ఉత్సవాలకు పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి,డాక్టర్ నరసింగరావు,ఎంపి, మంత్రులు గుడివాడ అమర్‌నాథ్,రాజన్నదొర అందరి సహయ సహకారలు అందిస్తున్నారని సుబ్బారావు తెలిపారు.పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఉత్సవాలు పార్టీలకు,రాజకీయాలకు అతీతంగా నిర్వహిస్తున్నామని అన్ని వర్గాల ప్రజలు సహయసహకరాలను అందించి విజయవంతం చేయాలని ఉత్సవ గౌరవ అధ్యక్షులు కొట్టగుల్లి సుబ్బారావు కోరారు.ఈ సమావేశంలో ఉత్సవ కమిటీ ప్రధానకార్యదర్శులు తమర్భ ప్రసాదనాయుడు, నవరమోద కొండబాబు ఉత్సవ కమిటీ సభ్యులు లకే నానిపాత్రుడు, రాజబాబు,మాగాపు సత్యమోహన్,సత్యవరపు సోమరాజు,కొట్టగుల్లి రామరావు,తదితరులు పాల్గొన్నారు.

## చినదొడ్డిగల్లు గ్రంధాలయంలో అల్లూరివర్ధంతి

నక్కపల్లి, మే 7 ప్రభాతవార్త



రగిలింది విప్లవాగ్ని ఈరోజు ఆఅగ్నిపేరు అల్లూరి సీతా రామరాజు అని గ్రంధాలయ అధికారి జనార్ధన్ అన్నారు. నక్కపల్లి మండలం చినదొడ్డిగల్లు శాఖాగ్రంధాలయంలో ఆదివారం గ్రంధాలయ అధికారి కెజనార్ధన్ ఆధ్వర్యంలో విప్లవ వీరుడు అల్లూరిసీతారామరాజు వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా అల్లూరిసీతా రామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసారు. ఈసంధర్భంగా అల్లూరిసేవలను వివరించారు. ఈకార్యక్రమంలో స్థానిక గ్రంధాలయ అభివృద్ధికమిటీ చైర్మన్ ఎఅప్పలరాజు, సిబ్బంది రమణమ్మ, యూత్‌సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వేసవి సంబరాలకు వేళాయే..

**ఈనెల 8 నుండి జూన్ 11 వరకూ వేసవి శిక్షణా తరగతులు**

నక్కపల్లి, మే 7 ప్రభాతవార్త



విద్యార్దులకు ఇస్తున్న సుదీర్ఘవేసవి సెలవులను ఆటపాటలతో జ్ఞానసముపార్జనతో సద్వినియోగం చేసుకునేలా ఎపి పౌరగ్రంధాలయశాఖ ఆధ్వర్యంలో జగనన్న ప్రభుత్వంలో అన్నిశాఖాగ్రంధాలయాలలో ప్రత్యేక వేసవి శిక్షణాశిబిరాలను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. దీనిలో భాగంగా ఈనెల 8నుండి ప్రారంభమయ్యే కార్యక్రమాలకుగాను ప్రజలు, తల్లిదండ్రులు, విద్యార్దులు గ్రామపెద్దలు ఉపాధ్యాయులకు స్థానిక గ్రంధాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలని అవగాహన కల్పిస్తూ గ్రంధాలయఅధికారి కెజనార్ధన్ ఆధ్వర్యంలో ఇంటింటా తిరిగి కరపత్రాలను అందించారు. కధలు వినుట పుస్తకములు పుస్తకసమీక్షలు వంటి వాటితోపాటు సృజనాత్మకతను పెంపొందించే చిత్రలేఖనం పేపరు క్రాఫ్ట వంటి వివిధ అంశాలను గ్రంధాలయంలో ప్రతిరోజూ అవగాహన కల్పించి పోటీలను నిర్వహించి విద్యార్దులకు బహుమతులు ప్రశంసాపత్రాలు అందచేయడం జరుగుతుందని వారికి తెలియచేసారు. ప్రతిరోజూ ఉదయం 8నుండి మధ్యాహ్నం 12గంటలవరకూ ఈకార్యక్రమాలు ఉంటాయని అన్నారు. విద్యార్దులకు ఇది ఒక చక్కని సువర్ణావకాశంగా భావించి అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో గ్రంధాలయ కమిటీసభ్యులు ఉపాధ్యాయుడు కెరంగబాబు తదితరులు పాల్గొన్నారు.

## విప్లవవీరుడు అల్లూరి స్ఫూర్తితో పోరాటం

నక్కపల్లి, మే 7 ప్రభాతవార్త



స్వాతంత్రసమరయోదుడు విప్లవవీరుడు అల్లూరి సీతారామరాజు 99వ వర్ధంతిని పురస్కరించు కుని హెటిరోడ్రగ్సు పైపులైనుకు వ్యతిరేకంగా మత్స్యకారులు చేస్తున్న మహాశాంతియుత ధర్నా వద్ద 521వరోజు అల్లూరిచిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసంధర్భంగా సిపియం జిల్లాకార్యదర్శివర్గసభ్యులు ఎంఅప్పలరాజు మాట్లాడుతూ దేశస్వాతంత్రంకోసం 27సంవత్సరాలు అతిచిన్నవయస్సులో ప్రాణాలు అర్పించిన వీరుడు అల్లూరిసీతారామరాజు జీవితం అందరికీ ఎంతో స్ఫూర్తిదాయకంగా అన్నారు. ఈకార్యక్రమంలో వాసుపల్లినూకరాజు, పిక్కిగంగరాజు, పిక్కికోదండం, గోసల సోమేశ్వరరావు, మైలపల్లి మహేష్‌బాబు, దైలపల్లిశ్రీను. చొక్కాకాశీ, చేపలసోమేష్, వాసుపల్లిసోమి, కోడాకాశీరావు, బొందినూకరాజు తదితరులు పాల్గొన్నారు.

## బంగారయ్య ఉచిత వైద్యశిబిరంలో 500మందికి వైద్యసేవలు

నక్కపల్లి, మే 7 ప్రభాతవార్త



ప్రతివారం మాదిరిగానే ఆఈదివారం కూడా ఎస్‌రాయవరం మండలం పెద్దగుమ్ములూరు తిమ్మాపురం గ్రామాలలో డాక్టర్ బిఆర్ ప్రజావైద్యశాల వద్ద డాక్టర్ బంగారయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచితవైద్యశిబిరంలో సుమారు 500మంది ఉచితంగా వైద్యపరీక్షలు చేయించుకుని ఉచితంగా మందులు తీసుకున్నారు. వారిలో అనేకమందికి అత్యవసర వైద్యం అవసరం అని తదుపరి వైద్యం నిమిత్తం విశాఖపట్నం వస్తే వైద్యసేవలు అందిస్థామని తెలిపారు. అలాగే సదరం సర్టిపికెట్‌ల కొరకు 20మంది అభ్యర్ధన తెలపగా వారందరికీ కూడా తగిన సహాయం అందిస్థామని బంగారయ్య హామీ ఇచ్చారు. ఉచిత వైద్యశిబిరాన్ని సందర్శించిన కొంతమంది నాయకులు పెద్దలు డాక్టర్ బంగారయ్య ప్రజలకు అందించే సేవలు ఎనలేనివని ఆయన సేవలు పొందడం పేట నియోజకవర్గప్రజలు చేసుకున్న అదృష్టం అని అన్నారు. ఈకార్యక్రమంలో కర్రివెంకటసత్యనారాయణ, రాయవరం మండలం పెట్టుగోళ్ళపల్లి గ్రామ మాజీసర్పంచ్ వియ్యపువరహాలు, వెదుళ్ళతాతబాబు, మోటూరిశేషు, మణికంఠ, దేవేంద్ర, జైరాం, ప్రసాద్ వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 27సంవత్సరాల స్కూలు చరిత్రలో టాఫర్‌లో విద్యార్ధిని ధాత్రి


పాయకరావుపేట, మే 7 ప్రభాతవార్త



27సంవత్సరాల తమస్కూలు చరిత్రలో 10వతరగతి పరీక్షాఫలితాలలో గోళ్ళదాత్రి 588మార్కులతో టాఫర్‌గా నిలిచినట్లు పాయకరావుపేట, తుని సిద్దార్ధ విద్యాసంస్థల స్కూలు యాజమాన్యం తెలియచేసారు. పాయకరావుపేటకు చెందిన గోళ్ళనారాయణస్వామి కుమార్తె గోళ్ళదాత్రి ఈప్రతిభ సాధించడం పట్ల తోటివిద్యార్దులతో పాటుగా అధ్యాపకులు అభినందించారు. తనతల్లిదండ్రులు ఇచ్చిన సహకారంతో పాటుగా అధ్యాపకులు ప్రోత్సాహంతో తాను 588మార్కులు సాధించగలిగినట్లు దాత్రి ఈసంధర్భంగా వారికి కృతజ్ఞతలు తెలియచేసారు.

## ఘనంగా అల్లూరి సీతారామరాజు వర్ధంతి

గాజువాక, మే7, ప్రభాతవార్త.



బిజెపి నగర ఉపాధ్యక్షులు దీనంకొండ కృష్ణంరాజు అధ్యక్షతన విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు 100వ వర్ధంతి సందర్భంగా శ్రీనగర్‌లో అల్లూరి విగ్రహానికి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా అధ్యక్షులు మేడపాటి రవీంద్ర, గాజువాక నియోజకవర్గ కన్వీనర్ కరణంరెడ్డి నర్సింగరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా అల్లూరి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు బాటా శ్రీను, వెంకటలక్ష్మీ, గణపతి, రవి, కె.ఉష, కె.రేవతి, త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి ఫలితాల్లో శ్రీచైతన్య విద్యార్థుల సంచలనం



గాజువాక, మే7, ప్రభాతవార్త

శ్రీ చైతన్య స్కూల్, కూర్మన్నపాలెం బ్రాంచ్ నుండి బొడ్డు అభిరామ్, పాత్రి అస్మితలు 592మార్కులు సాధించి గాజువాక జోన్ లోనే అత్యధిక మార్కులు సాధించారని ప్రిన్సిపాల్ శ్రీమతి ఎల్.లక్ష్మీ, గాజువాక రీజనల్ ఇంచార్జి ఎం.రమణ తెలిపారు. వీరికి పాఠశాలలో అభినందన సభ ఏర్పాటు చేసి విద్యార్థులను, తల్లిదండ్రులను అభినందించారు. ఇంతటి కీర్తిని సంపాదించిన ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## వంశీరెడ్డి ఆధ్వర్యంలో ప్రజా సేకరణ పత్రాలను ఎమ్మెల్యే నాగిరెడ్డికి అందజేత

గాజువాక, మే7, ప్రభాతవార్త.



రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన జగనన్నే మా నమ్మకం నువ్వే మాధైర్యం అనే కార్యక్రమం గత నెలలో పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు స్థానిక శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి ఆధ్వర్యంలో జీవీఎంసీ 74వ వార్డు కార్పొరేటర్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ తిప్పల వంశీరెడ్డి స్థానిక సచివాలయ కన్వీనర్లు, సిబ్బంది, గృహసారధులు, స్థానిక వార్డు ముఖ్య నాయకులతో కలిసి వార్డులో ప్రజల వద్దకు వెళ్లి రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అందిస్తున్న అన్ని సంక్షేమ పధకాలు వాటి ప్రాముఖ్యత, ప్రయోజనాలను ప్రజలకు క్లుప్తంగా వివరించడమే కాకుండా ప్రజా సమస్యలని కూడా తెలుసుకొని వాటిని పరిష్కరించి ప్రజలకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించడంతో పాటు 2024జరిగే ఎన్నికలలో వైసీపీ ప్రజలందరూ మద్దతు తెలిపి వారి విలువైన ఓటును వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించి మళ్లీ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డి చేసుకోవాలని అప్పుడే రాష్ట్రం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చెందుతుందని ప్రజలకు తెలియజేయడమే కాకుండా ప్రజల నుంచి ప్రభుత్వం పై ఉన్న నమ్మకాన్ని తెలుపుతూ వారి నుంచి సేకరించి పత్రాలను ఆదివారం 74వ వార్డు పార్టీ కార్యాలయం క్యాంపస్-1లో స్థానిక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డిని కలిసి ప్రజా సేకరణ పత్రాలను కార్పొరేటర్ వంశీరెడ్డి అందజేశారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు ఎన్‌వై నాయుడు, వార్డు ఇతర ముఖ్య నాయకులు గృహసారధులు, కన్వీనర్లు పాల్గొన్నారు.

## మన్యంలో వెలిగిన విప్లవజ్యోతి

గొలుగొండ మే 7, ప్రభాతవార్త

విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా సీపిఎం పార్టీ అధ్వర్యంలో అల్లూరి వర్ధంతి ఎఎల్‌పురం,చీడిగుమ్మల,చోద్యం,కృష్ణాదేవిపేటలో ఉన్న అల్లూరి విగ్రహలకు పూలమాలలు వేసి వివాళులు అర్పించారు. ముందుగా అల్లూరి గంటందొర సమాదులకు నివాళులు అర్పించి అనతరం గ్రమాల్లో ఉన్న అల్లూరి విగ్రహలకు వివాళులు అర్పించారు. ఈ సంతర్భంగా సిపిఎం నాయుకులు రామునాయుడు మాట్లాడుతూ అల్లూరి అందిచిన విల్లవ జ్యోతి ప్రభుత్వాలకు కనివిప్పు కలిగించాలన్నారు. ప్రభత్వు రంగ సంస్థలను కాపాడుకోవడం కోసం,విద్యా,ఉపాధి కోరకై పోరాడతాం అనే నినాదంతో ఈ యెక్క అల్లూరి సూర్తిజ్యోతి యాత్ర జరుగుతుందన్నారు. దేశంలో ప్రభుత్వాలు కార్పోరేట్ వ్యవస్థలను ప్రోత్సహిస్తు మెడి వాటి కొమ్ముకాస్తున్నారని అరోపించారు. మెడీ నినాదాలకు వ్యతిరేకంగా యువత పోరాడాలని పిలుపునిచ్చారు. యువతకు రెండుకోట్లు ఉధ్యోగాలు ఇస్తాన న్న బీజేపి ప్రభుత్వం మాటలు నీటి మూటలుగా మిగిలాయని అరోపించారు. అల్లూరి చేసిన పోరాటం అట్టడుగు వర్గాల కోరకు పోరాటం చేసారని వారి అభ్యున్నతికి తెల్లదోరలతో ప్రత్యక్ష పోరాటం చేసారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు జి గురుబాబు,డిసిహెచ్ క్రాంతి,ఏఐటియూసి జిల్లా నాయుకులు ఎల్‌వి రమణ, కమిటీ నాయుకలు సతీష్,చలపతి,నాగిరెడ్డి,సత్యనారాయణ,అప్పలనాయుడు పాల్గోన్నారు.

8-05Pg6exHMNWJQE:Layout 1 5/8/23 1:29 AM Page 1




అల్లూరి చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న సిఎం జగన్

## అల్లూరి నేటి తరానికి స్ఫూర్తిదాయకం: సిఎం జగన్

**విజయవాడ,మే7, ప్రభాతవార్త ప్రతినిధి:** స్వాతంత్ర్య సమర యోధుడు,మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అల్లూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు ,ట్వీటరు వేదిక ఆయర అల్లూరి 99వ వర ్ధంతిని పురస్కరించుకుని నివాళిని అర్పించారు. తెలుగుజాతి తెగువకు నిలువెత్తు నిదర్శనమైన మన్యం వీరుడు అల్లూరి జీవితం తరతరాలకు స్ఫూర్తిదాయకమని సిఎం వైఎస్ జగన్ కొనియాడారు. ఈ మేరకు ప్రజల హక్కుల కోసం, స్వాతంత్ర్య పోరాటం కోసం బ్రిటీష్ సామ్రాజ్యమనే మహాశక్తిని ఢీకొన్న విప్లవవీరుడు అల్లూరి సీతారామరాజు అని శ్లాఘించారు.స్వాతంత్రం కోసం మృత్యువుకు ఎదురెళ్ళిన అల్లూరి తెలుగువారి తెగువకు ప్రతిబింబం అన్నారు.

ఆయన చరిత్ర నేటి తరానికి స్ఫూరి్తదాయకం కావాలన్నారు.గతఏడాది ఆయన జయం తి సందర్భంగా అల్లూరి ఆయన కాంశ్య విగ్రహాన్ని భీమవరంలో ప్రధాని ఆవిష్కరించిన సంఘటన మరువలేని చారిత్రక పరిణామన్నారు, అల్లూరి త్యాగాలు యువతకు స్ఫూర్తి కావాలన్నారు.


అకాల వర్షాలకు దెబ్బతిన్న మొక్కజొన్న పంటను పరిశీలిస్తున్న మాజీ ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్

## అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందా, లేదా!?

### టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్ఎ శ్రీరాం రాజగోపాల్

**జగ్గయ్యపేట, మే 7, ప్రభాతవార్త :** ఆరుగాలం శ్రమించి అప్పులుచేసి వ్యవసాయం చేసిన రైతులు పంట చేతికందే తుదిదశలో అకాల వర్షాల కారణంగా దారుణంగా నష్టపోవటం బాధాకరమణి, ఆవేదనలోవున్న రైతులను వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం ఆదుకుంటుందా లేదా అంటూ టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ప్రశ్నించారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలంలోని అన్నవరం గ్రామంలో ఆదివారం పర్యటించిన రాజగోపాల్ వర్షాలతో రంగుమారిన ధాన్యంతోపాటు మిరప, మొక్క జొన్న, పంటలను మామిడి తోటలను పరిశీలించి నష్టపోయిన రైతులతో మాట్లాడారు. మొలకెత్తిన ధాన్యాన్ని చూపుతూ రైతులు కంటనీరు పెట్టుకున్నారు. కోలుకోలేని రీతిలో నష్టపోయిన రైతులను ఆదుకోవటంలో ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తోందని రాజగోపాల్ విమర్శించారు. తక్షణమే రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం ముందుకు రావాలని డిమాండ్‌చేశారు. అనంతరం అన్నవరం, షేర్‌మహ్మద్‌పేట గ్రామాల్లో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్ళి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధా నాల గురించి వివరించారు. కార్యక్రమాల్లో రాష్ట్రగ్రీ వెన్స్ కన్వీనర్ ముల్లంగి రామకృష్ణారెడ్డి, జగ్గయ్యపేట మండల టిడిపి అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు, గ్రామపార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నైజీరియాలో చిక్కుకున్న శ్రీకాకుళం వాసులను తక్షణమే ఆదుకోవాలి

### కేంద్రానికి లేఖ రాసిన ఎంపి రామ్మోహన్ నాయుడు

**శ్రీకాకుళం, మే 7 ప్రభాతవార్త:** నైజీరియాలో చిక్కుకున్న ఆంధ్రులను తక్షణమే ఆదుకోవాలని శ్రీకాకుళం ఎంపి రామ్మోహన్‌నాయుడు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. పని కోసం విదేశాలకు వెళ్లి మోసపోవడం ఎక్కువగా జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నైజీరియాలో శ్రీకాకుళానికి చెందిన వారు 23 మంది వున్నారని, వారు పని చేసే కంపెనీ 9 నెలలు నుంచి జీతాలు ఇవ్వకపోవడంతో కనీసం తినడానికి కూడా లేక అవస్థలు పడుతున్నారని, ఇదే విషయాన్ని వీడియోలో వారు వెల్లబుచ్చుకున్నారని అన్నారు. ఆ వీడియోను సోషల్‌మీడియాలో చూసితక్షణమే స్పందించి కేంద్ర మంత్రిత్వశాఖకు అప్రమత్తమయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగిందని అన్నారు. బాధితులతో వీడియో కాల్ ద్వారా మాట్లాడి భరోసా కల్పించానని తెలిపారు. తమ స్వదేశాలకు కూడా పంపడానికి వెళ్లనివ్వకపోవడం వారి కుటుంబ సభ్యులను సైతం కలవరపెడుతుందని అన్నారు.



నైజీరియా ప్రభుత్వంతో సంప్రదించి వారికి తక్షణమే సాయం అందేలా చూడాలని కేంద్రప్రభుత్వానికి లేఖ రాసారు. ఆంధ్రులు, నా శ్రీకాకుళం ప్రజలు ఇబ్బం దుల్లో వుంటే ఎలాం టి పరిస్థితుల్లోనైనా సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. బాధితులకు న్యాయం జరిగే వరకూ తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని ఆయన అన్నారు. బాధితులను వారి స్వదేశాలకు తరలించేలా చర్యలు తీసుకోవాలని రామ్మోహన్ నాయుడు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.


ప్రపంచ నవ్వుల దినోత్సవంలో డ్రీమర్స్ స్విమ్మర్స్ అసోసియేషన్ స్విమ్మర్లు

## జగ్గయ్యపేటలో స్విమ్మర్స్ ప్రపంచ నవ్వుల దినోత్సవం

**జగ్గయ్యపేట, మే 7, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణ శివారులోని కె అగ్రహారం ఓంకారేశ్వరస్వామి వారి పాలేటి ఘాట్ వద్ద ఆదివారం జగ్గయ్యపేట డ్రీమర్స్ స్విమ్మర్స్ అసోసియేషన్ స్విమ్మర్లు ప్రపంచ నవ్వుల దినోత్సవం నిర్వహించారు. నవ్వు ఎంతటి ఆరోగ్యమో అలాగే శారీరక వ్యాయామంలో ఈత అత్యంత ప్రధానమైనదని డ్రీమర్స్ స్విమ్మర్స్ కోచ్ దంపతులు పొట్టాబత్తిన పాండురంగారావు-లక్ష్మి అన్నారు. ఈత శిక్షణ పొందటం ద్వారా బాలలు నీటి ప్రమాదాలకు దూరం అవ్వవచ్చునని, వేసవి సెలవుల్లో సుశిక్షితుల వద్ద ఈత నేర్చుకోవటం ద్వారా బాలల అకాల నీటి ప్రమాదాల రేటు తగ్గుతుందని అభిప్రాయపడ్డారు. జగ్గయ్యపేటలో బాలలతోపాటు మహిళలు ఎవరైనా ఉచితంగా ఈత నేర్చుకునేందుకు అవకాశం కల్పించినట్లు చెప్పారు. అలాగే ఈత శిక్షణ పూర్తిచేసుకున్న బాలలతో మొక్కలు నాటించే కార్యక్రమం కూడా చేపట్టామని, బాల్యం నుండే పర్యావరణ పరిరక్షణపై బాలలకు అవగాహన కల్పిస్తున్నట్లు వివరించారు. ఈనెల 27వ తేదీ నుండి ఢిల్లీలో జరుగనున్న జాతీయ ఈతల పోటీలకు స్విమ్మర్లు శిక్షణ, సాధన చేస్తున్నారన్నారు. మహిళలతో పాటు 20 మందికి తగ్గకుండా జాతీయ ఈతల పోటీల్లో పాల్గొనన్నారని తెలిపారు. కాగా కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కలాలి నరేష్, టీమ్ మేనేజర్ ఏ కళ్యాణ్, స్విమ్మర్స్ కో-కన్వీనర్, సీనియర్ పాత్రికేయులు యలదండి శ్రీనివాసరావు తదితర సభ్యులు పాల్గొన్నారు.

# సిఎం పర్యటనను విజయవంతం చేయండి

### పర్యాటక మంత్రి రోజా పిలుపు

**మచిలీపట్నం, మే 7, ప్రభాతువార్త' :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఈ నెల 19, 22 తేదీల్లో కృష్ణాజిల్లాలో పర్యటిస్తారని జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక యువజన అభ్యుదయ శాఖ మంత్రి ఆర్‌కె రోజా తెలిపారు. మచిలీపట్నంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ మచిలీపట్నం ఎమ్మెల్యే పేర్ని వెంకట్రామయ్య (నాని) గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు (నాని) ఎమ్మెల్సీ తలశిల రఘురాం, కలెక్టర్ పి.రాజబాబు, ఎస్పీ జాషువా, డిఆర్వో ఆర్డీవో, పోర్టు అధికారులతో సమావేశమై మంత్రి రోజా మాట్లాడారు. అనంతరం ఆమె నేరుగా మచిలీపట్నం పోర్ట్ నిర్మాణ స్థలం, హెలీ ప్యాడ్, పైలాన్‌లను పరిశీలించారు. అనంతరం జడ్పీ సమావేశ మందిరంలో ఆయా కార్యక్రమ నిర్వాహణ నిమిత్తం ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి రోజా మాట్లాడుతూ మచిలీపట్నం పోర్టు యావత్ కృష్ణాజిల్లా ప్రజలు చిరకాల వాంఛను సిఎం జగన్మోహన్‌రెడ్డి ఈ నెల 22న నెరవేర్చబోతున్నారని ఆమె తెలిపారు. పోర్టు పనులకు భూమి పూజ ఒక చారిత్రాత్మకమైన మదుర ఘట్టమని, మంత్రి రోజా అబివర్ణించారు. సుమారు రూ.5వేల కోట్లతో 17 ఎకరాల్లో మొదటి దశ పోర్టు నిర్మాణ పనులు ఆరోజు నుంచే మొదలు కాబోతున్నాయని తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో మేయర్ మోకా వెంకటేశ్వరమ్మ, డిప్యూటీ మేయర్లు లంకా సూరిబాబు, తండిపూటి కవిత ధామస్ నోబుల్, మాజీ మున్సిపల్ చైర్మన్ షేక్ సిలాం ్దాదా, జిల్లా రెవిన్యూ అధికారి, ఎం.వెంకటేశ్వర్లు, ఆర్.డి.వో ఐ.కిషోర్, తహశీల్దార్ సునీల్‌బాబు, పోర్టు ఎండి విద్యాశంకర్, మెగా ఇంజనీరింగ్ ప్రాజెక్ట్ హెడ్ తులసీదాస్, డ్వామా పిడి జివి సూర్యనారాయణ, కమిషనర్ చంద్రయ్య, పలువురు కార్పొరేటర్లు కో ఆప్షన్ మెంబర్లు, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.


ఆదివారం మచిలీపట్నంలో మీడియాతో మాట్లాడుతున్న మంత్రులు రోజా, జోగి, ఇతర ప్రజా ప్రతినిధులు అధికారులు

# యుపిఐ మోసాల పట్ల జరభద్రం : ఎస్పీ మలికాగర్గ్

**ఒంగోలు క్రైమ్, మే 7, ప్రభాతవార్త:** మీ బ్యాంకు ఖాతాల సమాచారం క్రెడిట్/ డెబిట్ కార్డు నెంబరు, యూపీఐ పిన్; ఓటీపీ, సీవీవీ వంటి వివరాలు ఎవరితోను షేక్ చేయవద్దని, ఇతరులకు ఫోన్ ద్వారా డబ్బులు పంపాలంటే పిన్ తప్పనిసరి కాని మనం డబ్బులు స్వీకరించడానికి అవసరం లేదని, యుపీఐ పిన్ వివరాలు బ్యాంకులు లేదా మరే ఇతర ప్రభుత్వ సంస్థ మిమ్మల్ని ఎప్పటికి అడగరని, ఇలా అడిగితే అది మోసమని గ్రహించండి, ఫోన్‌పే, గూగుల్ పే, పేటియం మొదలైన యూపీఐ యాప్‌ల ద్వారా డిజిటల్ చెల్లింపుల సమయాల్లో జరిగే మోసాలు పట్లప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ సూచించారు. ప్రస్తుత సాంకేతిక యుగంలో డిజిటల్ పేమెట్లు చేయుటకు యుపీఐ యూజర్ల సంఖ్య భారీగా పెరిగిందని, దాంతో సైబర్ మోసగాళ్ల వివిద మార్గాల ద్వారా మీ డబ్బులు దోచుకుంటారని, కాబట్టి ప్రజలు యూపీఐ మోసాల పట్ల చాలా అవగాహన కలిగి ఉండటం వలన ఆ మోసాలకు గురి కాకుండా ఉండవచ్చని ఎస్పీ తెలిపారు. ప్రజల ఫోన్ నుండి నగదు చెల్లింపులు చేసే సమయంలో ఏ మాత్రం జాగ్రత్తగా లేకపోయినా మీ అకౌంట్‌లో ఉన్న నగదు మోసగాళ్ల చేతుల్లోకి వెళ్ళిపోతుందని, యూపీఐ మోసాల్లో ఎక్కువగా పిన్ మోసాలు జరుగుతుంటాయని, నేరగాళ్ల పేటీఎం, గూగుల్ పే ఫోన్ పే, ఇతర యూపీఐల ద్వారా డబ్బుల కోసం అభ్యర్థన పంపడం, కేవైసీ లేదా మీ ఖాతా అప్‌డేషన్ పేరుతో మీ యూపీఐ పిన్‌ను చెప్పమని అడుగుతారని, తద్వారా మీ బ్యాంకు అకౌంట్, ఆధార్, పాన్ నెంబరులతో సహా మొత్తం డేటాతో యూజర్ బ్యాంకు ఖాతా నుంచి నేరుగా నగదును కాజేస్తారని తెలిపారు. యూపీఐ మోసాలకు గురి కాకుండా పాటించాల్సిన జాగ్రత్తలు నియమాలు ఏదైనా యూపీఐ యాప్ లేదా ఇతర పేమెంట్స్ యూప్స్ గూగుల్, ప్లే స్టోర్, యాపిల్ స్టోర్ నుంచి మాత్రమే డౌన్‌లోడ్ చేసుకోవాలని, గుర్తు తెలియనివారి నుంచి వెరిఫైకాని లింక్‌లపై క్లిక్ చేయడం ద్వారా అప్లికేషన్‌ను ఆండ్రాయిడ్ అప్లికేషన్ ప్యాకేజీ, ఫైల్స్ డౌన్‌లోడ్ చేసుకోవద్దని, వెరిఫైకాని లింక్‌లపై క్లిక్ చేయడం ద్వారా గాని, గుర్తు తెలియని వారి నుంచి వచ్చే అప్లికేషన్స్‌ను డౌన్‌లోడ్ చేసుకోవద్దని, యూపిఐ యాప్స్ డౌన్లోడ్/ఇన్‌స్టాల్ చేసుకునే సమయంలో ఏమైనా అనుమతులు కోరితే జాగ్రత్తగా ఉండాలని, మీ ఖాతాలో ఎలాంటి అనాధరైజ్డ్ చర్యలు జరగకుండా మీ ఈమెయిల్ ఐడీతో రిజిస్టర్ చేసుకోండి, అలాగే రెగ్యులర్‌గా మీ అకౌంట్‌ను చెక్ చేసుకోండి, యూపీఐ యాప్స్‌కు శక్తివంతమైన స్క్రీన్ లాక్‌ను ఏర్పాటు చేయడం మంచిది. మొబైల్ నెంబర్లను పాస్వర్డుగా ఉపయోగించకండి, ఎందుకంటే వాటిని సులభంగా హ్యాక్ చేసే అవకాశం ఉంది. మీరు ఎవరైనా వ్యాపారికి పేమెంట్ చేస్తున్నట్లయితే యూపీఐ ఐడీని స్కాన్ చేసే సమయంలో వ్యాపారిని ఒకటికి రెండు సార్లు నిర్ధారణ చేసుకోవడం చాలా ఉత్తమం. మీకు తెలిసిన వ్యక్తి నుంచి రిక్వెస్ట్ మనీ ఆప్షన్ ద్వారా డబ్బులు ట్రాన్స్ ఫర్ చేయాలనే విజ్ఞప్తి వస్తే వ్యక్తిగతంగా వారికి ఒకసారి ఫోన్ చేసి నిర్ధారించుకోండి, తెలియని వారి నుంచి మనీ రిక్వెస్ట్ వస్తే స్పందించకండి, ప్రతి నెలకి ఒకసారి మీ పిన్ నెంబరులను మార్చుకోవడం మంచిది. ఒక వేళ మీ పిన్ బహిర్గతమైందని మీకు అనుమానం వస్తే, వెంటనే దాన్ని మార్చుకోవడం మంచిది. ఆధార్ బయెమెట్రిక్‌ను యుఐడీ ఏఐ లేదా ఎం ఆధార్ మొబైల్ అప్లికేషన్ ద్వారా లాగ్ చేసుకోవడం మంచిది. ఆయా యూపీఐ పేమెంట్స్ యాప్స్ భారీగా ఆఫర్లను ఇస్తున్నాయని చెప్పి ఒకటి, రెండు కంటే ఎక్కువ యూపిఐ యాప్స్ వాడటం మంచిది కాదు. యూపీఐ యాప్స్‌ను ఎప్పటికప్పుడు తాజా వెర్షన్‌కి అప్‌గ్రేడ్ చేయడంతో మీ యూపీఐ ఖాతాలను సురక్షితంగా ఉండొచ్చు. మీ కాంటాక్ట్, యూపీఐ సమాచారాన్ని సోషల్ మీడియా లేదా వెబ్‌సైట్‌లో ఎప్పుడు పోస్ట్ చేయవద్దని, మోసగాళ్లు మీ పోస్టులను చూసి మిమ్మల్ని మోసం చేసే అవకాశం ఉంటుందన్నారు. మీ ఫోన్‌ను ఎక్కడైనా పోగొట్టుకుంటే సిమ్ కార్డును బ్లాక్ చేయించి, ఫోన్లో మీరు లాగిన్ అయిన అకౌంట్ల నుంచి వెబ్‌లో లాగ్ ఔట్ అవ్వండి, మీకు తెలియకుండా ట్రాన్సాక్షన్ జరిగినట్లు తెలిస్తే వెంటనే బ్యాంకుకు తెలియజేయండి. ప్రజలు యూపీఐ మోసానికి గురయినప్పుడు ఆ లావాదేవీ యొక్క స్క్రీన్ షాట్ తీసి ఉంచాలని, దాన్ని బ్యాంకు అధికారులకు లేదా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని లేదా సైబర్ హెల్ప్‌లైన్ నెంబరు 1930కు కాల్ చేయాలని, లేదా నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ. సైబర్‌క్రైమ్. జీఓవీ. ఇన్‌లో ఫిర్యాదు చేయాలని ఎస్పీ మలికాగర్గ్ తెలిపారు.



# సొంతగడ్డపై చేతులెత్తేసిన రాజస్థాన్ రాయల్స్
# నాలుగు వికెట్ల తేడాతో సన్‌రైజర్స్ హైదరాబాద్ విజయం

**జైపూర్:** సొంతగడ్డపై రాజస్థాన్ రాయల్స్‌ను ఓడించింది ఆరెంజ్ ఆర్మీ హోరాహోరీగా జరిగిన పోరులో థ్రిల్లింగ్ విక్టరీ నమోదుచేసింది. చివరి ఓవర్‌లో హైడ్రామాకు దారితీసింది. చివరి బంతికి ఐదు పరుగులు అవసరమైన సమయంలో సందీప్ నోబాల్‌వేసాడు. ఆబంతికి సమద్ ఔట్ అయ్యాడు. అయితే నోబాల్‌ఖకావడంతో నాలుగుపరుగులు విజయానికి అవసరం వచ్చింది. ఆ బాల్‌ఫ్రీహిట్ అవడంతో సమద్ సిక్స‌ర్‌బాది హైదరాబాద్‌కు విజయాన్ని తెచ్చాడు. 2015 పరుగుల భారీ టార్గెట్‌తో బరిలోక ఇదిగిన హైదరాబాద్ నిర్ణీత 20 ఓవర్లలో ఆరువికెట్లనష్టానికి 217 పరుగులుచేసింది. దీనితో నాలుగు వికెట్ల తేడాతో హైదరాబాద్ విజయం సాధించింది.హైదరాబాద్ బ్యాటర్లలో అభిషేక్‌శర్మ 34 బంతుల్లో ఐదుఫోర్లు రెండు సిక్స్‌లతో 55 పరుగులుచేసాడు. రాహుల్‌త్రిపాఠి 29 బంతుల్లో రెండుఫోర్లు మూడు సిక్స్‌లతో 47 పరుగులు చేసాడు. అన్మోల్‌ప్రీత్ 25 బంతుల్లో నాలుగుపోర్లు ఒక సిక్స్‌తో 33 పరుగులుచేసాడు. గ్లెన్‌ఫిలిప్స్ ఐఏడు బంతుల్లో 25పరుగులు, ఒకఫోర్ మూడు సిక్స్‌లు కూడా బాదాడు. హెన్రిచ్‌క్లాసెన్ 12 బంతుల్లో రెండుఫోర్లు రెండుసిక్స్‌లతో 26 పరుగులుచేసి రాణించారు.చివరిలో ఏడు బంతుల్లో 17 పరుగులుచేసి హైదరాబాద్‌కు సమద్ విజయం తెచ్చాడు. రాజస్థాన్ బౌలర్లలో చాహల్ నాలుగు వికెట్లతో సత్తా చాటగా కుల్దీప్‌యాదవ్ రవిచంద్రన్ అశ్విన్ చెరోవికెట్ తీసారు. భారీ టార్గెట్‌తో వచ్చిన సన్‌రైజర్స్‌కు అదిరిపోయే ఆరంభం లభించింది. యువ ఓపెనర్లు అన్మోల్‌ప్రీత్, అభిషేక్‌శర్మలు మంచి స్టార్ట్ ఇచ్చారు. ఈ యంగ్ ఓపెనర్లు వీలు చిక్కినపుడల్లా బౌండరీలు బాదారు. ఈ క్రమంలో తొలి వికెట్‌కు 50 పరుగుల భాగస్వామ్యాన్ని జోడించారు. అయితే ఈ జోడీకి చాహల్‌బ్రేకులు వేసాడు. 25 బంతుల్లో 33 పరుగులుచేసిన అన్మోల్‌ప్రీత్‌సింగ్‌చాహల్ బౌలింగ్‌లో ఔట్ అయ్యాడు. దీనితో 51 పరుగుల వద్ద తొలివికెట్‌నష్టపోయింది ఆరెంజ్ ఆర్మీ అయితే మొదటి వికెట్ చేజారినా తర్వాతకూడా మంచి భాగస్వామ్యం ఆరెంజ్ ఆర్మీకి లభించింది. మరో ఓపెనర్ అభిషేక్‌శర్మ, రాహుల్ త్రిపాఠితో కలిసి స్కోరుబోర్డును ముందుకు తీసుకువెళ్లారు. ఈ ఇద్దరు వీలుచిక్కినపుడల్లా సిక్సర్లు ఫోర్లతో రెచ్చిపోయారు. ఈ క్రమంలో అభిషేక్ తన అర్ధసెంచరీ పూర్తిచేసాడు. అయితే అర్ధసెంచరీ తర్వాత అభిషేక్‌శర్మ ను అశ్విన్ పెవిలతియన్ పట్టించాడు. అశ్విన్ బౌలింగ్‌లో చాహల్‌కు క్యాచ్ ఇచ్చి అభిషేక్‌క్రీజును వీడాడు. 34 బంతుల్లో ఈ యువబ్యాటర్ 55 పరుగులుచేసాడు. తర్వాత వచ్చిన హెన్రిచ్‌క్లాసెన్ వచ్చీరావడంతోనే మెరుపులు మెరిపించాడు. రెండుఫోర్లు రెండు సిక్సర్లతోస్కోరు బోర్డును పరుగులుపెట్టించాడు. అయితే ఈమెరుపులకు చాహల్ అడ్డుకట్టవేసాడు. 12 బంతుల్లో 26 పరుగులుచేసిన క్లాసెన్ చాహల్ బౌలింగ్‌లో ఔట్ అయ్యాడు. దీనితో 157 పరుగులవద్ద మూడో వికెట్‌పడింది. ఇక అప్పటికే జోరుమీదున్న రాహుల్‌త్రిపాఠిని కూడా చాహల్ క్రీజునుంచి బయటికి పంపించాడు.త్రిపాఠి 29 బంతుల్లో 47 పరుగులుచేసి బౌండరీమాద జైస్వాల్‌కి క్యాచ్ ఇచ్చి ఔట్‌ఖ అయ్యాడు. ఇక అదే ఓవర్‌లో మార్క్రమ్‌ని కూడా ఔట్‌చేసి ఆరెంజ్ ఆర్మీకి భారీ షాకిచ్చాడు చాహల్. దీనితో 174 పరుగులవద్ద ఐదో వికెట్‌నష్టపోయింది. చాహల్ 18వ ఓవర్‌లోకేవలం మూడుపరుగులిచ్చి రెండువికెట్లు తీసాడు. దీనితో హైదరాబాద్ చివరి రెండు ఓవర్లలో 41పరుగులుచేయాల్సి వచ్చింది. 19వ ఓవర్‌లో గ్లెన్‌ఫిలిప్స్ రెచ్చిపోయాడు. కుల్దీప్ వేసిన ఆ ఓవర్‌లో హ్యాట్రిక్ సిక్సర్లతోపాటు ఓ ఫోర్ బాదాడు. మొదటి నాలుగు బొంతుల్లో 22పరుగులుచేసిన ఫిలిప్ ఐదో బంతి భారీ షాట్ ఆడబోయి క్యాచౌట్ అయ్యాడు. చివరి ఓవర్‌లో 17పరుగులు అవసరం వచ్చాయి. ఆ ఓవర్ సందీప్ వేస్తే మొదటి నాలుగు బంతుల్లో 11పరుగులు చేసాడు సమద్. చివరి రెండు బంతులకు ఆరుపరుగులు అవసరం అయ్యాయి.ఐదో బంతికి సింగిల్‌మాత్రమే సందీప్ వదిలాడు. చివరిబంతికి సందీప్‌నోబాల్‌వే సాడు. చివరి బంతికి నాలుగు పరుగులు అవసరం అయ్యాయి. ఆ బాల్‌ఫ్రీహిట్ ఇవ్వడంతో సమద్‌సిక్సర్‌బాది హైదరాబాద్‌కు విజయాన్ని అందించాడు. అంతకుముందు సొంతగడ్డపై రాజస్థాన్ రెచ్చిపోయింది. జట్టు టాపార్డర్ ఆకాశమే హద్దుగా చెలరేగడంతో హైదరాబాద్ ముందు భారీ టార్గెట్‌ను సెట్‌చేసింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న నిర్ణయానికి తగున్యాయం చేసారు.

రాజస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో రెండు వికెట్లనష్టానికి 214 పరుగులుచేసింది. ఆ జట్టు బ్యాటర్లలో జోస్‌బట్లర్ 59 బంతుల్లో 95 పరుగులుచేసాడు.పదిఫోర్లు, నాలుగుసిక్సరు ్లకూడా లాగేసి అదిరిపోయే ఇన్నింగ్స్‌తో సూపర్‌కమ్‌బ్యాక్ ఇచ్చాడు. అయితే ఐదు పరుగులతేడాతో సెంచరీ మిస్ అయ్యాడు గత నాలుగు మ్యాచ్‌ల్లో బట్లర్ విఫలమైన సంగతి తెలిసిందే.సంజూశాంసన్ 38 బంతుల్లో 66పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. నాలుగుఫోర్లు, ఐదు సిక్స్‌లు కొట్టాడు. యశస్వి జైస్వాల్18 బంతుల్లో 35పరుగులుచేసాడు. ఐదుఫోర్లు రెండు సిక్స్‌లతోరాణించాడు. రాజస్థాన్ బ్యాటింగ్‌ముందు ఆరెంజ్‌ఆర్మీ బౌలర్లు తేలిపోయారు. మార్కో జాన్సెన్, భువనేశ్వర్‌కుమార్‌లు చెరొక వికెట్‌తీసారు.




# విద్యుత్ బకాయిల ఫైల్స్ సమర్పించండి

### వాటిని పరిశీలించన తదుపరే పిటీషన్‌పై విచారణ

### కేంద్ర విద్యుత్ మంత్రిత్వశాఖకు తెలంగాణ హైకోర్టు ఆదేశం

**హైదరాబాద్, మే7, ప్రభాతవార్త:** తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య నడుస్తున్న వివాదంపై తెలంగాణ హైకోర్టు ధర్మాసనం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఇరు రాష్ట్రాల మధ్య ఉన్న విద్యుత్ బకాయిలకు సంబంధించిన ఫైళ్లను సమర్పించాలని కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖను ఆదేశించింది. ఏప్రాతిపదికన తెలంగాణ విద్యుత్ సంస్థలు బకాయిల సొమ్మును ఆంధ్రప్రదేశ్‌కు చెల్లించాలని ఉత్తర్వులు ఇచ్చారో వాటి వివరాలతో కూడిన ఫైళ్లను అందచేయాలని తెలిపింది. కేంద్ర విద్యుత్ మంత్రిత్వశాఖ సంబంధిత బకాయిల ఫైళ్లను అందచేసిన తదుపరి వాటిని పరిశీలించాకే తెలంగాణ పిటీషన్‌పై విచారణ చేస్తామని స్పష్టం చేసింది. అనంతరం విచారణను జూన్ 9వ తేదీ నాటికి వాయిదా వేస్తూ చీఫ్ జస్టిస్ ఉజ్జల్ భూయాన్, జస్టిస్ తుకారంజీలతో కూడిన డివిజన్ బెంచ్ ఇటీవల ఆదేశాలు జారీ చేసింది. కాగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్విభజన చట్టం 2014 ప్రకారం తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తదుపరి విద్యుత్ వినియోగానికి సంబంధించి బకాయిల రగడ ఇరు రాష్ట్రాల మధ్య ఏర్పడింది. విద్యుత్ వినియోగించినందుకుగాను తమకు తెలంగాణ ప్రభుత్వం దాదాపు 7 వేల కోట్ల రూపాయల మేర బకాయిలను చెల్లించాలని కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ ఉత్తర్వులు ఇచ్చింది. విద్యుత్ ఉత్పత్తి సరఫరా నిమిత్తం చెల్లించాల్సిన బకాయిలు తాలూకా అసలు 3,441.78కోట్ల రూపాయలు, దీన్ని చెల్లించకుండా జాప్యం చేసినందుకుగాను సర్‌చార్జి తదితర వాటికింద మరో 3,315.14 కోట్ల రూపాయలు కలిపి మొత్తం 6,756.92కోట్ల రూపాయలను చెల్లించాలని తెలంగాణ విద్యుత్ సం స్థలకు 2022 అగస్టు నెలలో కేంద్ర విద్యుత్ మంత్రిత్వశాఖ అధికారులు ఆదేశాలు జారీచేశారు. అయితే ఈ ఉత్తర్వులపై తెలంగాణ విద్యుత్ సంస్థలు, రాష్ట్రప్రభుత్వం కూడా హైకోర్టును ఆశ్రయించాయి. ఈ పిటీషన్ ఇటీవల విచారణకు వచ్చింది. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ కేంద్రానికి బకాయిల వివరాలను సమర్పించాలని ఆదేశించింది.

## మరోసారి తెలంగాణకు ప్రధాని మోడీ రాక

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే7:** వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో సత్తా చాటాలని భావిస్తున్న బిజెపి రాష్ట్రంలో వరుస పర్యటనలు, కార్యక్రమాలకు సిద్ధమవుతోంది. కర్ణాటక ఎన్నికల్లో బిజీబిజీగా ఉన్న ప్రధాని మోడీ, కేంద్ర మంత్రి అమిత్‌షా, జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా తదితర కీలక నేతలు ఇక తెలంగాణపై దృష్టి సారించారు. ఈ నేపథ్యంలో త్వరలో ప్రధాని నరేంద్ర మోదీ మళ్లీ తెలంగాణకు రాబోతున్నారని బిజెపి శ్రేణుల్లో సన్నాహాలు మొదలయ్యాయి. వరంగల్‌లో ఏర్పాటు చేసిన టెక్స్‌టైల్ పార్కును ప్రారంభించనున్నట్లు విశ్వసనీయ సమాచారం. సోమవారంతో కర్ణాటకలో ఎన్నికల ప్రచారానికి తెరపడుతుండగా... మరుసటి రోజు తెలంగాణకు రాబోతున్నట్లు తెలుస్తోంది. కర్ణాటక ఎన్నికల కోడ్ సమస్య లేకుండా జహీరాబాద్,నారాయణపేట లేదా మరెక్కడైనా సభ నిర్వహించే అవకాశం ఉందని చెబుతున్నారు. తెలంగాణలో త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ప్రజలకు మరింత చేరువయ్యేందుకు అనేక వ్యూహాలు రచిస్తున్నారు. కెసిఆర్ ప్రభుత్వంపై విమర్శల దాడిని కొనసాగించడంతో పాటు కేంద్ర మంత్రులు,ముఖ్యనేతల పర్యటనల ద్వారా పార్టీ కేడర్‌లో ఉత్సాహం నింపాలని భావిస్తున్నారు. కేంద్ర పథకాల ద్వారా రాష్ట్రానికి వివిధ రంగాల్లో మంజూరైన నిధులు,ప్రయోజనాలను క్షేత్ర స్థాయిలో ప్రజలకు వివరించాలని నిర్ణయించారు.

## ఆర్ఎస్ఎస్ వ్యక్తికి సోనియా ప్రచారం చేస్తారా

### ఇదేనా మీ సెక్యులరిజం:

### సోనియాగాంధీపై ఒవైసి విమర్శలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే7:** మాజీ సిఎం,బిజెపి నుంచి కాంగ్రెస్‌లో చేరిన జగదీశ్ షెట్టర్ తరఫున ఎఐసిసి మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ ప్రచారం చేయడంపై ఎంఐఎం అధినేత,హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇదేనా సెక్యులరిజం అంటూ ప్రశ్నించారు. హుబ్బలిలో జరిగిన ఓ ర్యాలీలో ఒవైసీ మాట్లాడుతూ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్‌కు చెందిన వ్యక్తికి సోనియాగాంధీ ప్రచారం చేస్తారని తాము ఊహించలేదని అన్నారు. జగదీశ్ షెట్టర్ ఆర్ఎస్ఎస్‌కు చెందిన వ్యక్తి అని పేర్కొన్నారు. ఇదేనా మీ సెక్యులరిజం? మోడీని ఇలాగే ఎదుర్కొవాలా? అని మండిపడ్డారు. దురదృష్టవశాత్తు కాంగ్రెస్ సైద్ధాంతిక పోరాటంలో ఓడిపోయినందని, బిజెపికి బీ టీమ్ అంటూ ఆ పార్టీకి చెందిన జోకర్లు,సేవకులు,బానిసలు తమను నిందిస్తున్నారని ఒవైసి ధ్వజమెత్తారు. బిజెపి టికెట్ నిరాకరించడంతో మాజీ సిఎం జగదీశ్ షెట్టర్ ఇటీవల కాంగ్రెస్‌లో చేరారు. ప్రస్తుతం హుబ్బలి నుంచి పోటీ చేస్తున్నారు. ఆయన తరఫున సోనియాగాంధీ శనివారం ప్రచారం చేశారు. ఈ సీటును కాంగ్రెస్, బిజెపి ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని ప్రచారం చేస్తున్నాయి.

## ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్



మాధవధార, మే 7, ప్రభాతవార్త

ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ కంచరపాలెం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆటో డ్రైవర్లకు అవగాహ న కల్పించే కార్యక్రమంలో భాగంగా కంచరపాలెం మెట్ట, జ్ఞానాపురం, తాటిచెట్ల పాలెం, మర్రిపాలెం, ఎన్ఏడి బ్రిడ్జి ఏరియాల లో కంచరపాలెం ట్రాఫిక్ సీఐ మళ్ల అప్పారావు ఆధ్వర్యంలో ట్రాఫిక్ ఎస్ఐలు పాపారావు, వాసుదేవ రావు, ఉలహోక్‌లు ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ చేసే కార్యక్రమాన్ని చేశారు. ఆటో డ్రైవర్లు పరిమితికి నుంచి ప్రయాణీకులను ఎక్కించరాదని, డ్రైవర్ పక్కన సీట్లో ప్రయాణీకులు కూర్చోవడానికి అనుమతిం చరాదని, ఆటోడ్రైవర్లు విధిగా యూనిఫారం ధరించి ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని తెలియజేశారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

దేవీపట్నం, మే 7, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం దేవిపట్నం మండలం పెనికిల పాడు గ్రామం మూలపేట వీధిలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త సారపు రమేష్ కుమార్తెల వాణిల ఫంక్షన్ హాజరైన ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి నూతన వధువులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో అడ్డతీగల సొసైటీ ప్రెసిడెంట్, దేవీపట్నం జడ్పిటిసి ఎంపీపీ, వైస్ ఎంపీపీలు, సర్పంచులు, ఎంపీటీసీలు, వైస్ సర్పంచులు, వార్డ్ మెంబర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహసారధులు, వివిధ కార్పొరేషన్ చైర్మన్, డైరెక్టర్లు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఇందుకూరుపేట గ్రామంలో అల్లూరి సీతారామరాజు వర్ధంతి



దేవీపట్నం, మే 7, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడ వరం నియోజకవర్గం దేవీపట్నం మండలం ఇందు కూరుపేట గ్రామంలో అల్లూరి సీతా రామరాజు వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలువేసి ఎమ్మెల్యే నాగు లపల్లి ధనలక్ష్మి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అడ్డతీగల సొసైటీ ప్రెసిడెంట్, దేవీపట్నం జడ్పిటిసి ఎంపీపీ, వైస్ ఎంపీపీలు, సర్పం చులు, ఎంపీటీసీలు, వైస్ సర్పంచులు, వార్డ్ మెంబర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారధులు, వివిధ కార్పొరేషన్ చైర్మన్, డైరెక్టర్లు వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## పది ఫలితాల్లో కస్తూర్భా విద్యార్థుల ప్రతిభ



ఏటపాక, మే 7, ప్రభాతవార్త

పది ఫలితాల్లో ఏటపాక కస్తూర్భా విద్యార్థులు ప్రతిభ చూపించారని కళాశాల ప్రిన్సిపాల్ పి.కిష్టమ్మ ఆదివారం పత్రిక ప్రకటనలో తెలిపారు. అల్లూరి సీతా రామరాజు జిల్లాలో ఉన్న అన్ని కస్తూర్భా పాఠశాలలో కంటే ఏటపాక పాఠ శాలకు చెందిన మోతుకురి చంద్ర లేఖ ఐదు వందల ఇరవై మూడు మార్కులు సాధించి ప్రథమ స్థానం దక్కించుకుందని అన్నారు. విద్యార్థులకు ప్రోత్సహించి అధిక మార్కులు సాధించేందుకు కృషి చేసిన ఉపాధ్యాయులను అలాగే విద్యా ర్థులను ఆమె అభినందించారు.

## మన్యం గిరిజనులకు అల్లూరి చేసిన సేవలు చరిత్ర ఎన్నటికి మరవజాలదు



వి.ఆర్.పురం, మే 7, ప్రభాతవార్త

విప్లవ వీరుడు, మన్యం గిరిజనుల ఆధరాభి మాని, అల్లూరి సీతారామరాజు గిరిజనులకు చేసిన సేవలు ఎన్నటికి మరవజాలనివని, గిరిజన సంఘం మండల కార్యాదర్శి పూనెం ప్రతీఫ్ కుమార్ స్పష్టం చేశారు. ఆదివారం అల్లూరి సీతారామరాజు 99.వ వర్ధంతి వేడుకలను రేఖపల్లిలోని బొప్పిన భీమయ్య భవనంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అల్లూరి చిత్ర పటానికి పూనెం ప్రతీఫ్ కుమార్ పూలమాలలువేసి, ఘనంగా నివాళి అర్పించారు. అల్లూరి పోరాట స్ఫూర్తితో, మన్యంలోని గిరిజనుల సమస్యలపై రాజీలేని పోరాటాలు చేస్తామన్నారు. సీతారామరాజు గిరిజనుల సామాజిక, ఆర్థిక పరిస్థి తులను చూసి చలించిపోయి, గిరిపుత్రుల సంక్షేమమే ధ్యేయంగా బ్రిటిష్ పాలకులను ఎదిరించి పోరాడి అసువులు బాసిన మహనీయుడన్నారు. ఆ మహనీయుని ఆదర్శాలు స్ఫూర్తిగా తీసుకుని గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి కోసం పునరంకితం అవుదామని ప్రతీఫ్ కుమార్ పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో సిపిఎం మండల కార్యాదర్శి సోయం చిన్నబాబు, సిపిఎం జిల్లా నాయకులు పూనెం సత్యనారాయణ, మండల నాయకులు సోడి మల్లయ్య, నాళ్ళవరపు ప్రకాష్‌రావు, పంకు సత్తిబాబు, యూటిఎఫ్ నాయ కులు సున్నం చందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనుల సంక్షేమమే ధ్యేయంగా బ్రిటిష్ వారిని ఎదుర్కొన్న మన్యం వీరుడు

### అల్లూరి స్ఫూర్తితో గిరిజనుల సేవకు పునరంకితం : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

పాడేరు, మే 7, ప్రభాతవార్త



గిరిజనుల సామాజిక, ఆర్థిక పరిస్థితులను చూసి చలించిపోయి వారి సమస్యలు పరిష్కరించటానికి, వారి సంక్షేమమే ధ్యేయంగా బ్రిటిష్ పాలకులను ఎదిరించి పోరాడిన అల్లూరి సీతారామరాజు మనం దరికీ స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ కొనియాడారు. ఆదివారం అల్లూరి సీతారామరాజు వర్ధంతిని పురస్కరించుకొని కలెక్టరేట్ ఆవరణలో అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూల మాల లు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అటువంటి మహనీయుని ఆదర్శాలు స్ఫూర్తిగా తీసుకుని గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి కోసం పునరంకితం అవుదామని కలెక్టర్ పిలుపు నిచ్చారు. అల్లూరి సేవలను, బ్రిటిష్ వారిపై అల్లూరి తిరుగుబాటును స్మరించుకున్నారు. అల్లూరి సీతారామ రాజుకు జ్యోతి షం, హస్తసాముద్రికం, గుర్రపు స్వారీపై మక్కువ ఎక్కువని, తీర్థ యాత్రలన్నా ఆసక్తి ఎక్కువేనని తెలిపారు. బ్రిటిష్ వారిపై దాడి చేయటానికి వీలుగా, పాపికొండల ప్రాంతంలో గిరిజనులు ఎక్కువగా వున్న ప్రాంతంలో నివాసం ఏర్పరుచుకొని గిరిజనుల్లో చైతన్యం పరిచారన్నారు. సాయుధ పోరాటం ద్వారానే స్వతంత్రం వస్తుందని నమ్మి దాని కొరకే కేవలం 27 ఏళ్ళ వయసులో తన ప్రాణాలను అర్పిం చిన మహాయోధుడు అల్లూరి అని విశ్లేషించారు. ఆదివాసులు, రైతులు, సానుభూతి పరుల శక్తులను సమీకరించి బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా గొరిల్లా పోరాటాలలో నిమగ్నమయ్యారని, అనేక పోలీస్ స్టేషన్ల మీద దాడిచేశారని, అతని వీరోచిత పరాక్రమాలను చూసి గ్రామస్తులు అతనిని మన్యంవీరుడని కీర్తిం చారని కలెక్టర్ వివరించారు. దాడులకు ప్రతిస్పందనగా తిరుగుబాటును అణచి వేయడానికి బ్రిటిష్ అధికారులు అల్లూరి సీతారామరాజు కోసం రెండేళ్లు సుదీర్ఘ అన్వేషణ చేపట్టి చివరకు 1924లో మే 7న చింతపల్లి అడవుల్లోని కొయ్యూరు గ్రామంలో పట్టుకుని ఏటువంటి విచారణ లేకుండా సీతారామ రాజును కాల్చి చంపారని తెలిపారు. గిరిజనుల సంక్షేమం కోసం, బ్రిటిష్ ప్రభుత్వాన్ని ఎదిరించిన అల్లూరి సీతారామరాజు పేరుతో మనకు కొత్త జిల్లా ఏర్పాటు చేయడం అదృష్టంగా భావించాలని, అందుకు ప్రభుత్వానికి ఋణపడి ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ జే.శివ శ్రీని వాసు, డిఆర్ఓ పి.అంబేద్కర్, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరి ఆశయాలను కొనసాగిస్తాం : ఏఐటీయూసీ జిల్లా కో-కన్వీనర్ అమర్

పాడేరు, మే 7, ప్రభాతవార్త



బ్రిటిష్ పరాయి పాలకుల బానిస చెరల నుండి మాతృదేశానికి విముక్తి కావాలని సుదీర్ఘంగా రెండు సంవత్సరాల పాటు బ్రిటిష్ పరాయి పాలకులపై గెరిల్లా పోరాటాన్ని నడిపి కొయ్యూరు ప్రాంతంలో మంప వద్ద 1924 మే 7వ తేదీన తెల్లోళ్ల తుపాకీ తూటాలకు ఎదురొడ్డి నేలరాలిన అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పాడేరు లో ఐటిడిఏ వద్ద ఉన్న అల్లూరి విగ్రహానికి పూల మాలలు వేసి ఘనమైన నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా కో-కన్వీనర్ అమర్ మాట్లాడుతూ స్వతంత్ర పోరాటంలో 27 ఏళ్ల వయసుకే ప్రాణాలర్పించిన అగ్గిపిడుగు అల్లూరి సీతారామరాజని మన్యం వీరుడుగా పేరుపొందిన అల్లూరి ఆశయాలను కొనసాగిస్తూ గిరిజన ప్రాంతంలో జరుగుతున్న అక్రమాలకు, అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడుతామని 75 సం.ల స్వాతంత్ర్యం తెచ్చుకొని నేటికీ మన్యమంతా కూడా అభివృద్ధికి నోచుకోలేని వెనుకబడిన ప్రాంతంగా మిగిలిపోయిందని అన్నారు. విద్య, వైద్యం, ఉపాధి కల్పనలో పాలకవర్గాలు పూర్తిగా వైఫల్యం చెందాయని విమర్శించారు. గిరిజన ప్రాంతంలో అపారమైనటువంటి అటవీ ఉత్పత్తు లు, వ్యవసాయ ఉత్పత్తులు ఉన్నప్పటికీ వాటి ఆధారితంగా కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఉపాధి చూపించడంలో పాలకవర్గాలు నిర్లక్ష్యాన్ని కనబరుస్తున్నా యని అన్నారు. గిరిజన ప్రాంతంలో అటవీ ఉత్పత్తులు, వ్యవసాయ ఉత్పత్తులు దళారీ చేతుల్లోకి వెళ్లి గిరిజనులకు గిట్టుబాటు ధర లేకుండా మోసగిస్తున్నప్పటికీ కూడా అధికారులు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరించడం దారుణమని అధికారులని విమర్శించారు. ఈ గిరిజన ప్రాంతంలో హైడ్రోపవర్ ప్రాజెక్టులకు వ్యతిరేకంగా అల్లూరి పోరాట స్ఫూర్తితో పోరాడుతామని కల్పితంగా హైడ్రోపవర్ ప్రాజెక్టు నిర్మించకుండా అడ్డుకుంటామని పాలకవర్గాలను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ అర్జీవి కళాసి యూనియన్ అప్పలనాయుడు, శేషు, కొండబాబు, మహేష్, అలానే అప్పి, చందు, ప్రభాస్ తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరి జిల్లా నక్కలపుట్టులో అల్లూరి ఘన నివాళి



పాడేరు, మే 7, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా పాడేరు మండలం నక్కలపుట్టు గ్రామం లో అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అల్లూరి నివాళులు అర్పిం చారు. అల్లూరి నివాళులు అర్పించిన వారిలో పంచాయి తీరాజ్ ఛాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, తెలుగుదేశం రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు, జేఏసీ రాష్ట్ర కార్యదర్శి సోనా లి గంగరాజు, తెలుగుదేశం పాడేరు మండల శాఖ మాజీ అధ్యక్షులు, వంతాడపల్లి పంచాయితీ మాజీ సర్పంచ్ బాకూరు బాలరాజు పూలమాలలతో అల్లూరి విగ్రహానికి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత నాయకులు దొంబేరి విశ్వనాథంక్, బుక్క జగదీష్, డి.వెంకటరమణ, బి.శ్రీను, కర్రీ రమణ, పాడేరు రెవెన్యూ శాఖ డిప్యూటీ సర్వే వి.భీమన్న దొర పలాసి సుబ్బారావు అల్లూరి విగ్రహానికి నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

## అల్లూరి స్ఫూర్తితో హైడ్రోపవర్ ప్రాజెక్ట్, బోయవాల్మీకిపై పోరాటం

పాడేరు, మే 7, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు స్ఫూర్తితో కార్పొరేట్ కంపెనీలకు ఏజెన్సీ ప్రాంతాల్లో అడ్డుకునేందు కు పోరాటం ఉధృతం చేస్తామని గిరిజన సం ఘం జాతీయ కార్యవర్గ సభ్యుడు పి.అప్పల నర్స అన్నారు. పాడేరు గిరిజన సంఘం కా ర్యాలయంలో అల్లూరి సీతారామరాజు వర్ధం తి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పి.అప్పలనర్స మాట్లా డుతూ నాడు అల్లూరి సీతారామరాజు ఏజెన్సీ ప్రాంతంలో స్థానిక గిరిజనులకు సంపదపై అధికారం ఉండాలని, అడవి హక్కు ఇవ్వాలని, బ్రిటిష్ ప్రభుత్వం నిర్బంధానికి వ్యతిరేకంగా పోరాటం నిర్వహించి గిరిజనుల్లో చైతన్యం ప్రజల్లో వ్యాప్తి చేయడమే, కాక స్వాతంత్ర్య ఉద్యమంలో తన ప్రాణానికి ప్రాణంగా పెట్టి విశాఖ ఏజెన్సీ ప్రాంతంలో స్వాతంత్ర్య స్ఫూర్తిని రగిలించిన మహనీయుడు అన్నారు. అల్లూరి సీతారామరాజు పోరాట యోధుడు స్ఫూర్తి ఏజెన్సీ ప్రాంతంలో కార్పొరేట్ కంపెనీలకు అమ్ముడు పోయిన గిరిజన ప్రజా ప్రతినిధులపై పోరాటం ఉధృతం చేయాలని అన్నారు. హైడ్రోపవర్ ప్రాజెక్ట్ నిర్మాణం పేరుతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గిరిజనుల అధీనంలో ఉన్న 15వేల ఎకరాల అటవీ భూమిని అదానీ, శిర్డి సాయి గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్‌కు అప్పగించాలని వైసిపి ప్రభుత్వం అనుమతి మంజూరు చేసిందని అదాని గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్‌కు హైడ్రోపవర్ ప్రాజెక్ట్ నిర్మాణం అప్పగించాలని మోడీ ప్రభుత్వ ఆదేశాల మేరకే కేంద్ర ప్రభుత్వ పర్యావరణ అనుమతి కుడా మంజూరు చేశారని, ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న ఆది వాసీలను అడవి నుండి గెంటివేతకు కేంద్ర ప్రభుత్వ అటవీ సంరక్షణ చట్టం సవరణను 2023 ఫిబ్రవరి లో జరిగిన పార్లమెంట్ సమావేశం నిర్ణయం చేశారని ఆయన అన్నారు. అల్లూరి సీతారామరాజు పేరుతో గిరిజన జిల్లా ఏర్పాటు చేసిన వైసిపి ప్రభుత్వం గిరిజన హక్కులు, చట్టాలు ఉల్లంఘించడంలో ముందు ఉందనీ, స్థానిక గిరిజన గ్రామంలో పర్యటన చెయ్యకుండానే బోయ వాల్మీకిలను ఎస్టీ జాబి తాలో చేర్పించడంపై అసెంబ్లీ తీర్మానం ఏకపక్షంగా చేయడం అల్లూరి స్ఫూర్తికి విరుద్ధంగా ఉందని అన్నారు. రాజకీయ లబ్దికోసం రాష్ట్ర ప్రజల మధ్య చిచ్చు రేపిన జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంపై ఉద్య మం నిర్వహించాలని ప్రజాతంత్ర వాదులకు, గిరిజనులకు పిలుపు ఇచ్చారు. జిల్లా అధ్యక్షుడు పి.లక్కు, మండల నాయకులు ఎల్.సుందరరావు, వరహాలబాబు, దాస్, చిన్నారావు, మాణిక్యం పాల్గొన్నారు.

## ఐటిడిఎలో ఘనంగా మన్యం వీరుడు అల్లూరి ఘన నివాళి

పాడేరు, మే7, ప్రభాతవార్త

మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఐటిడిఎ సమావేశ మందిరంలో ఆదివారం అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి ఐటిడిఎ ఎపిఓ వి.ఎస్.ప్రభాకరరావు, పరిపాలన అధికారి హేమలత పూల మాలలు వేసి నివాళుల్పించారు. ముందుగా ఐటిడిఎ ఆవరణలో ఉన్న అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఎ సిబ్బంది పాల్గొన్నారు.

## అల్లూరి స్ఫూర్తితో గిరిజన అభివృద్ధికి కృషి చేస్తాం



### అల్లూరి ఘనంగా నివాళులు అర్పించిన బీజేపీ నేతలు

పాడేరు, మే 7, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా ఆదివారం బీజేపీ ఆధ్వర్యంలో పాడేరు జిల్లా కేంద్రంలో పాడేరు ఐటీడీఏ ప్రాంగణంలో గల అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా గిరిజన మోర్చ రాష్ట్ర అధ్యక్షుడు కురుసా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ అతి చిన్న వయసులోనే బ్రిటిష్ ప్రభుత్వాన్ని గడగడలాడించి, ప్రాణత్యాగం చేసిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజుని స్మరంచుకోవటం గర్వంగా ఉందని ఆయన స్ఫూర్తితో గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధికి కృషి చేస్తానని రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షుడు కురుసా ఉమామహేశ్వరరావు మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షుడు కురుసా ఉమామహేశ్వరరావు, జోనల్ ఇన్‌చార్జి రాజారావు, బీజేపీ ఎస్సి మోర్చా జోనల్ ఇన్‌చార్జి రవికుమార్ పెనుమాక, జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి సల్లా రామకృష్ణ, గిరిజన మోర్చా కార్యవర్గ సభ్యులు కాకర చిన్నయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అల్లూరి వర్ధంతి

చింతపల్లి, మే 8, ప్రభాతవార్త



మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా ఆదివారం పాత బస్టాండ్ వద్దనున్న అల్లూరి విగ్రహానికి ఎంపీపీ కోరాబు అనుషాదేవి సర్పంచి దురియా పుష్పలత పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అల్లూరి సీతారామరాజు గిరిజనులలో పోరాట కాంక్షను రగిలించి బ్రిటిష్ పాలకులకు ముప్ప తిప్పలు పెట్టించిన సీతారామ రాజు చేసిన త్యాగాలను స్మరించుకొని నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కో-ఆప్షను సభ్యులు నాజర్వల్లి, వార్డు మెంబర్ బుజ్జి, వైకాపా నాయకులు మోరి రవి, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## చీడికాడ గ్రంథాలయంలో ప్రారంభమైన వేసవి శిబిరం



మాడుగుల, మే 7, ప్రభాతవార్త

జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో చీడికాడ శాఖా గ్రంథాలయంలో ఆదివారం నుంచి వేసవి విజ్ఞాన శిబిరం ప్రారంభమైంది. జూన్ 11వ తేదీ వరకు ఈ శిబిరం నిర్వహిస్తారు. ఈ శిబిరంలో విద్యార్థులకు అవసరమైన విజ్ఞాన కార్యక్రమాలపై అవగాహన శిక్షణ కల్పిస్తారు. ఈ సమ్మర్ క్యాంపున కు గ్రామ పెద్దలు, ఉత్సాహ వంతులైన యువత తమ వంతు సహాయ సహకారములు అందించి విజయవంతం చేయవలసినదిగా గ్రంథాలయ అధికారిని ఎంఎస్ఎల్ జోగేశ్వరి కోరారు.

## అంబేద్కర్ కాలనీలో కాలువల నిర్మాణానికి శంకుస్థాపన

మాడుగుల, మే 7, ప్రభాతవార్త



మాడుగుల పంచాయితీ పరిధిలో గల అంబేద్కర్ కాలనీలో రూ.20 లక్షలతో నిర్మించిన సిమెంట్ కాలువల నిర్మాణానికి ఎంపీపీ రామధర్మజ ఆదివారం శంకుస్థా పన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు చొరవతో ఇప్పటికే మాడుగుల పంచాయితీలో అనేక చోట్ల కాలువలు రహదారులు నిర్మించడం జరిగిందని తాజాగా అంబేద్కర్ కాలనీలో కూడా పక్క కాలువలు నిర్మాణం ద్వారా మురుగునీరు రోడ్లపై పారకుండా చర్యలు చేపట్టొచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎడ్ల కళావతి, ఉప సర్పంచ్ ఎస్ శ్రీనివాసరావు, ఎంపిటిసి పి విజయలక్ష్మి, వైసిపి నాయకులు ఎస్ సత్తిబాబు పి.చిన్నారావు మండల కన్వీనర్ బి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## అమర జవాన్‌కు ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు



మాడుగుల, మే 7, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా మాడుగుల నియోజక వర్గ పరిధిలో గల చీడికాడ మండలం దిబ్బపాలెం గ్రామానికి చెందిన మధు మంతి మహేష్ (25) అనే యువ సైనికుడు ఈనెల 5న శుక్ర వారం ఢిల్లీలో ట్రాఫిక్ క్లియర్ చేస్తుండగా ఊహించని విధంగా రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఆ సైనికుని పార్థివ దేహాన్ని ఆదివారం స్వగ్రామానికి తరలిస్తుండగా చోడవరం మండలం వెంకన్నపాలెం ప్రధాన కూడలి నుంచి పెద్ద ఎత్తున యువకులు, గ్రామస్తులు, స్నేహితులు అధిక సంఖ్యలో తరలివెళ్లి స్వగ్రామమైన దిబ్బపా లెంకు భారీ ఊరేగింపుగా తీసుకువెళ్లారు. పట్టణంలో జాతీయ జెండాలతో జై జవాన్ అంటూ నిర్వహిం చిన సైనికుని పార్థివ దేహం ఊరేగింపు చూపరులను సైతం కంట తడి పెట్టించింది. విధి నిర్వహణలో అమరుడైన మధుమంతి మహేష్‌కు సైనిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. దెబ్బ పాలెం గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. చిన్న వయసులోనే దేశ సేవలో అమరుడు అయ్యాడని గ్రామస్తులు కన్నీటి భాష్పాలతో కొనియాడారు.

## పాత్రికేయులు నిబద్ధతతో పని చేయాలి

### సమస్యలు వెలికి తీయాలి : డిప్యూటీ సీఎం బూడి



మాడుగుల, మే 7, ప్రభాతవార్త

పాత్రికేయులు తమ వృత్తి ధర్మాన్ని పాటిస్తూ నిబద్ధతతో పనిచేస్తూ సమస్యలు వెలికి తీయాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు సూచించారు. ఆది వారం మాడుగుల తులసి కళ్యాణ మండపం లో జరిగిన మాడుగుల ప్రెస్‌క్లబ్ సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాత్రికేయుల ఉద్దేశించి మాట్లాడారు. తప్పు జరిగినప్పుడు విధిగా రాయాలని అని ఎవరో చెప్పారని తప్పుడు వ్రాతలు రాయకూడదని ఆయన హితవు పలికారు. సమాజంలో సమస్యలు వెలికి తీసినాడు వాటి పరిష్కారానికి మోక్షం లభిస్తాదని ఆ దిశగా పాత్రికేయులు ముందుకు సాగాలన్నారు. పాత్రికేయుల అక్రిడేషన్ నిబంధనలు సడలింపు అంశాన్ని సీఎం జగన్ దృష్టికి తీసుకు వెళ్తానని డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు అన్నారు. జిల్లా అధ్యక్షులు స్వామి ఆధ్వర్యంలో పలువురు పాత్రికేయులు అక్రిడేషన్ నిబంధనలు సడలించాలని డిప్యూటీ సీఎంకి వినతి పత్రం సమర్పించారు. పాత్రికేయుల సమస్యల పరిష్కారానికి తన వంతు సహకారాన్ని అందిస్తానని బూడి హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ఎంపీపీవీ రామధర్మజ, గ్రామ సర్పంచ్ ఎడ్ల కళావతి, ఉప సర్పంచ్ ఎస్ శ్రీనివాసరావు, ఎం.కోడూరు సర్పంచ్ జీ.సంజీవరావు, అనకాపల్లి జిల్లా డిపిఆర్ఓ సాయిబాబా, మాజీ ఎంపీపీ పి.అప్పలరాజు, మాజీ సర్పంచ్ డి.సూర్యారావు, ఏపీయూడబ్ల్యూజే ప్రతినిధులు కే.చంద్ర రావు, ఎస్.రామకోటి, కే.జోగి నాయుడు, సిహెచ్ సురేష్ శాంతో, దవరపల్లి జడ్పిటిసి కర్రీ సత్యం, ఉపముఖ్యమంత్రి ఓఎస్డి ఎం.పోలినాయుడు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనగా వారందరినీ శాలువాలతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. మాడుగుల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు జీ త్రినాధ రావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ప్రెస్ క్లబ్ నూతన పాలకవర్గ ఎన్నికలు నిర్వహించారు.

## ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొన్న డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడు

మాడుగుల, మే 7, ప్రభాతవార్త



దేవరాపల్లి మండలంలోని బొయిల కింతాడ శివారు గ్రామం బి.కొత్తూరులో ఆదివారం జరిగినశ్రీ కోదండ రామ స్వామి సహిత సీతారాముల వారి ఆలయ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్ర మం ఘనంగా జరిగింది. ఈ వేడుకల్లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యా లనాయుడు పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాడుగుల మండలం ఎం.కోడూరు గ్రామంలో ఆదివారం జరిగిన శ్రీ మోదకొండమ్మ అమ్మవారి పండుగ మహోత్సవంలో పాల్గొన్న మంత్రి ముత్యాల నాయుడు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవరపల్లి జడ్పిటిసి కర్రీ సత్యం, మాడుగుల ఎంపిపి వి.రామధర్మజ, ఎం.కోడూరు మాడుగుల సర్పంచులు ఎడ్ల కళావతి గొల్లవిల్లి సంజీవరావు, మాడుగుల ఉపసర్పంచ్ శ్రీనివాసరావు, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు టి.రాజారాం పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎం.కోడూరు మోదమ్మ జాతర



మాడుగుల, మే 7, ప్రభాతవార్త

మాడుగుల మండలం ఎం.కోడూరు గ్రామం లో గ్రామదేవత శ్రీ మోదకొండమ్మ వారి జెం డా పండుగ ఆదివారం ఘనంగా జరిగింది. గత నెల 8న అమ్మవారు కొలువు ప్రారంభిం చారు నెలరోజులపాటు గ్రామ శతకం పాటు వద్దే అమ్మవారికి పూజలు నిర్వహించి దర్శిం చుకున్నారు. అనంతరం ఆదివారం ఉత్సవ కమిటీ గ్రామ యూత్ గ్రామ సర్పంచ్ సంజీవరావు ఆధ్వర్యంలో నిర్వహించిన పండుగ ఘనంగా జరి గింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరిం చారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీవీ రామధర్మజ, మండల అధ్యక్షుడు టివి రాజారాం, గ్రామ సర్పంచ్ జి.సంజీవరావు, సహకార సంఘం అధ్యక్షుడు జి.రాజేష్, మాడుగుల సర్పంచ్ ఎడ్ల కళావతి, ఉప సర్పంచ్ శ్రీనివాసరావు, దేవరపల్లి జడ్పిటిసి కర్రీ సత్యం పలువురు నాయకులు వివిధ గ్రామాల చెందిన భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.

## మొదటిర్యాంకు సాధించిన విద్యార్థినికి అభినందనలు

చోడవరం, మే 7, ప్రభాతవార్త



చోడవరం ప్రభుత్వ బాలిక ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న సీలం సాయి శ్రీవల్లి మండలంలో మొదటి ర్యాంకు సాధించిందని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తెలిపారు. విద్యార్థిని పదో తరగతి పరీక్షల్లో 600కి 580 మార్కులు సాధించిందన్నారు. ఈ పాఠశాల నుంచి మొత్తం 89 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుగా వారిలో 72 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై 81 శాతం సాధించడం జరిగిందని చెప్పారు. అలాగే గనూరు షర్మిల 600కి 569 మార్కులు సాధించి ద్వితీయ స్థానం పొందినట్టు చెప్పారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు అమ్మాజీ పాఠశాల ఉపాధ్యాయులు ఆ విద్యార్థులను అభినందించారు.


## ఉచిత వైద్య, రక్తదాన శిబిరానికి విశేష స్పందన



చోడవరం, మే 7, ప్రభాతవార్త

చోడవరం కమ్యూనిటీ పేరుతో కొప్పాక రాజేష్ ఆధ్వర్యంలో ఆదివారం ఉషోదయ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరం శిబిరానికి విశేష స్పందన లభించింది. పెద్ద ఎత్తున రోగులు రక్తదాతలు హాజరయ్యారు. చోడవరం ప్రాంతంలో గల యువత అంతా కలిసి సేవా కార్యక్రమాలు చేయాలని దృక్పథంతో చోడవరం కమ్యూనిటీ అనే సంస్థను స్థాపించి తొలిసారిగా చోడవరం ఉషోదయ కాలేజీ ఆవరణలో నిర్మించిన ఈ శిబిరంలో 16 రకాల వ్యాధులకు సంబంధించిన డాక్టర్ల చేత ఉచిత వైద్య సేవలు అందజేశారు. అలాగే అమ్మ బ్లడ్ బ్యాంక్ వారి సౌజన్యంతో ఉచిత రక్త దాన శిబిరం కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఏ హేమంత్ హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. అలాగే అతిథులుగా ఉషోదయ సంస్థల అధినేత రమ ణాజీ, ఆడమ్స్ అధిపతి వెంకట్రావు చోడవరం పలు ఆసుపత్రులకు సంబంధించిన అధినేతలు, పలు వురు స్థానిక ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉచిత వైద్య శిబిరానికి 250 మంది రోగుల హాజరై కావలసిన వైద్య సేవలు పొంది ఉచిత మందులు కూడా పొందారు. ఈ ఉచిత వైద్య శిబిరానికి వైద్యులుగా సంజీవిని హాస్పిటల్, అనిల్ నీరుకొండ హాస్పిటల్, సన్షైన్ ఫార్మసీ, ఐ డ్రీమ్స్ ఆప్టికల్స్ శంకర్ ఐ ఫౌండేషన్, సిటీ దంత వైద్యశాల, శ్రీ సాయి లక్ష్మీ నర్సింగ్ హోమ్, ఆరోగ్య హాస్పిటల్, అమృత హాస్పిటల్, న్యూ లైఫ్ హాస్పిటల్, జనని ఫిజియోథెరపీ, డాక్టర్ శివరామకృష్ణ హోమి యో, వైద్య సంస్థ లకు సంబంధించిన డాక్టర్స్ హాజరు కాగా రోగులను పరీక్షించి ఉచితంగా మందులు అందజేశారు. ఉచితంగా మందులతో పాటు సహాయ సహకారాలు అందించడానికి శ్రీ వాసవి కిరాణ మర్చంట్ అసోసియేషన్, శ్రీరామ ఏజెన్సీస్, కెవిఆర్ ఫార్మసీ, గ్రామీణ వైద్యులు, పతాంజలి యోగా శిక్షణ కేంద్రం, న్యూ శేశానందం చందు మెడికల్ స్టోర్, ఉషోదయ విద్యాసంస్థలు, వెల్ సెన్స్ కమ్యూ నిటీ, అన్నవరం యూత్ అసోసియేషన్, సమాజసేవ వ్యక్తులు పాల్గొని సహకరించారు. ఉచిత రక్తదాన శిబిరంలో 50 మంది పాల్గొనగా వారి నుంచి 32 యూనిట్లు అమ్మ బ్లడ్ బ్యాంకు ఆధ్వర్యంలో సేకరించారు. ఈ కార్యక్రమంలో చోడవరం కమ్యూనిటీ హెల్త్ ఫౌండర్ కొప్పాక రాజేష్ బ్రదర్స్, పోట్నూరు కిరణ్ కుమార్, అనపర్తి కోటేశ్వరరావు, అమ్మ బ్లడ్ బ్యాంక్, ఎస్‌పిఎల్ డి.మూర్తి, బాబ్జీ, పుల్లేటి సతీష్, డిఫెన్స్ అకాడమీ డైరెక్టర్ పుల్లేటి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## యాదవ కులం అన్ని రంగాల్లో రాణించాలి



ఎస్.రాయవరం, మే 7, ప్రభాతవార్త

యాదవకులం అన్ని రంగాలలో రాణించాలని అనకా పల్లి జిల్లా యాదవసంఘం అధ్యక్షులు భరణికాన బాబూరావు ఆకాంక్షించారు. ఆది వారం ఉదయం తిమ్మాపురం శివారు కోన వానిపాలెం గ్రామంలో ఆయన పర్యటిం చారు. ఇటీవల ప్రమాదంలో గాయ పడిన గ్రామానికి చెందిన యాదవ నాయకుడు మామిడి నాగ రాజును పరామర్శించారు. పదవతరగతిలో ప్రతిభ చూపిన విద్యార్థిని గొర్లపూజితను శాలువాతో సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విశాఖ జిల్లా నుండి అనకా పల్లి జిల్లా విడివడిన తరువాత జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించానని తెలిపారు. యాదవజాతి అభ్యున్నతికి తనవంతు కృషిగా జిల్లాలో విస్తృత పర్యటనలు చేస్తూ వారిలో చైతన్యం నింపుతున్నామ న్నారు. జిల్లా స్థాయిలో రెండు నియోజకవర్గాల ఎమ్మెల్యే టిక్కెట్లను యాదవులకు కేటాయించాలని డిమాండ్ చేశారు. యాదవులు తమ పిల్లలను విద్యావంతులుగా తీర్చిదిద్దే దిశగా కృషి చేస్తున్నామన్నారు. పదవతరగతి, ఇంటర్‌లో మెరుగైన ఫలితాలు సాధించిన పేద విద్యా ర్థులకు తమ సంఘం ద్వారా ప్రోత్సాహకాలు అందిస్తున్నామన్నారు. గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు కమిటీలు ఏర్పాటు చేసి తమ జాతి అభ్యున్నతిలో అందరూ భాగస్వాములయ్యే విధంగా బలో పేతం చేస్తున్నామ న్నారు. ఈయన వెంట జిల్లా ఉపాధ్యక్షులు వియ్యపు సింహాచలం, ప్రధాన కార్యద ర్శులు సబ్బి శ్రీను, సోమునాయుడు, చోడవరం నియోజకవర్గ అధ్యక్షులు మొల్లి ప్రసాద్ పాయక రావుపేట నియోజకవర్గ అధ్యక్షులు కోన అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## తెల్లదొరల గుండెల్లో అగ్గి పిడుగు అల్లూరి

**సాలూరు, మే 7 ప్రభాతవార్త :**



విప్లవ వీరుడు అల్లూరి సీతారామ రాజు వర్ధంతి సందర్భంగా ఆదివారం ఉదయం ఆయన చిత్రపటానికి టీ డీపీ పొలిట్ బ్యూరో సభ్యురాలు జి.సంధ్యా రాణి పూల మాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తెల్లదొరల పెత్తనానికి ఉగ్రరూపం అడుగు పిడుగై మాట తూటాగా పేలి, తెల్లవాడి గుండెల్లో నిదురించిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు అని అన్నారు. బ్రిటిష్ వారి తుపాకులు చుట్టుముట్టినా బెదరక, వీపు చూపక అక్కడ కాదురా ఇక్కడ కాల్చు మంటూ గుండెలు చూపిన తెగువ, తూటా గుండెలో దిగుతున్నా చలించని ధైర్యం, వందేమాతరమంటూ నినదించిన పౌరుషం ఆ మహావీరుడు అల్లూరి సీతారామ రాజుకి జోహార్లు తెలిపారు. టీడీపీ పట్టణ అధ్యక్షుడు నిమ్మాది. చిట్టి ,అల్లు అప్పయమ్మ, బందాపు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే టికెట్ ఎవరికిచ్చినా కష్టపడి పనిచేస్తాం

**– ఎమ్మెల్సీ రఘురాజుపై వచ్చిన తప్పుడు కథనాలను ఖండించిన ఎంపీపీ, జెడ్పీటీసీలు**

**– ఎమ్మెల్యే కడుబండి పార్టీ కార్యక్రమాలకు మమ్మల్ని పిలవడం లేదు**

**– ప్రెస్ మీట్‌లో ఎంపీపీ సోమేశ్వరరావు, జెడ్పీటీసీ వెంకటలక్ష్మి వెల్లడి**



**శృంగవరపుకోట, మే 7 ప్రభాతవార్త :**

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాబోయే ఎన్నికల్లో పార్టీ తరపున ఎమ్మెల్యే టిక్కెట్ ఎవరికిచ్చినా కష్టపడి ఆ అభ్యర్థి గెలుపునకు పని చేస్తామని ఎస్.కోట ఎంపీపీ ఎస్.సోమేశ్వరరావు, జెడ్పీటీసీ ఎం.వెంకటలక్ష్మి, సర్పంచ్ జి.సంతోషికుమారి స్పష్టం చేశారు. ఎస్.కోట పట్టణంలోని ఎమ్మెల్సీ రఘురాజు స్వగృహంలో ఎస్.కోట ఎంపీపీ, జెడ్పీటీసీ, సర్పంచులు ఆదివారం ప్రెస్మీట్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఇటీవల పలు పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియాల్లో ఎమ్మెల్సీ రఘురాజుని భోగాపురం ఎయిర్ పోర్టు శంఖుస్థాపనకు విచ్చేసిన సందర్భంలో ముఖ్యమంత్రి జగనన్న ఏదో అన్నట్లు వచ్చిన కథనాలను ఖండించారు. కనీసం ఎటువంటి వివరణ తీసుకోక పోవడం, ముఖ్యమంత్రి అంటుంటే మా పక్కన ఉండి మాటలు విన్నట్లు కొన్ని పత్రికలలో కథనాలు ప్రచురించటాన్ని తప్పుబట్టారు. ఇటీవల భోగాపురం ఎయిర్ పోర్టు శంఖుస్థాపన కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్యమంత్రి జగనన్న పార్టీ కార్యక్రమాల్లో అందరినీ కలుపుకుని వెళ్లాలని ఎమ్మెల్యే కడుబండికి సూచించారన్నారు. అయినప్పటికీ ఎమ్మెల్యే ఎస్.కోట మండలం, వీరనారాయణం గ్రామంలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ఎంపీపీ అయిన తనను కనీసం ఆహ్వానించకపోవడం ముఖ్యమంత్రి ఆదేశాలను ధిక్కరించటం కిందకు వస్తుందని వ్యాఖ్యానించారు. ఎమ్మెల్యే తమ మధ్య చిన్న చిన్న పొరపొచ్చాలు తప్పించి ఎటువంటి వివాదాలు లేవని స్పష్టం చేశారు. జెడ్పీటీసీ ఎం.వెంకటలక్ష్మి మాట్లాడుతూ భోగాపురం ఎయిర్ పోర్టు శంఖుస్థాపన కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్యమంత్రి జగనన్న మా అందరితో నవ్వుతూ మాట్లాడారని, పార్టీ కార్యక్రమాల్లో ఎమ్మెల్సీ రఘురాజుని కాకుండా ఇంటింటికి ఎస్.కోట వైస్ ఎంపీపీ సుధమ్మను తీసుకెళ్లాలని సీఎం సూచించారని, ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోవాలని వైస్ ఎంపీపీ సుధమ్మతో సీఎం అన్నారని గుర్తు చేశారు. అయినప్పటికీ వీరనారాయణంలో ఎమ్మెల్యే నిర్వహించిన కార్యక్రమానికి ఎంపీపీ, వైస్ ఎంపీపీని ఆహ్వానించక పోవడం విస్మయం కలిగించిందన్నారు. మా గ్రామంలో నిర్వహిస్తున్న పార్టీ కార్యక్రమానికి నేను వెళ్లనని చెబితే ఎమ్మెల్సీ రఘురాజు వారించి పాల్గొనాలని చెప్పారని తెలిపారు. ఎమ్మెల్యే టిక్కెట్ ఎవరికిచ్చినా కష్టపడి అభ్యర్థిని గెలిపించుకుంటామని జెడ్పీటీసీ వెంకటలక్ష్మి వెల్లడించారు. ఎస్.కోట సర్పంచ్ జి.సంతోషికుమారి మాట్లాడుతూ ఇటీవల భోగాపురం ఎయిర్ పోర్టు శంఖుస్థాపన కార్యక్రమంలో ముఖ్యమంత్రి జగనన్నను నేరుగా కలిసే భాగ్యాన్ని ఎమ్మెల్సీ రఘురాజు కల్పించారన్నారు. కనీసం ముఖ్యమంత్రి జగనన్న జిల్లాకు వస్తున్న కార్యక్రమంలో పాల్గొనాలని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు సమాచారం ఇవ్వలేదని ఆవేదన వ్యక్తంచేశారు.

## భూ హద్దుల రాళ్లను త్వరితగతిన అమర్చాలి

**మక్కువ, మే 7 ప్రభాతవార్త :**



జగనన్న సమగ్ర భూ సర్వేలో భాగంగా మార్కొండ పుట్టి పంచాయతీ పెదఘూసిల రెవెన్యూ పరిధిలోని జరుగుతున్న హద్దుల రాళ్లను త్వరితగతిన అమర్చాలని తహశీల్దార్ ఆవాల సూర్య నారాయణ సిబ్బందికి తెలిపారు. రైతుల మధ్య ఎటువంటి తగాదాలకు తావు లేకుండా సర్వే జరగాలని రైతులు మధ్య సమస్యలు ఉంటే పరిష్కరిస్తామని ఆయన అన్నారు. సర్వేలో భాగంగా తహశీల్దార్, మండల సర్వేయర్ పి.లింగమూర్తి రీసర్వేడిటీ జి.హేమలత హద్దురాలను అమరుస్తున్న భూమికి వెళ్లి పరిశీలించారు. పలువురు రైతులు తమకు వచ్చిన పాస్ బుక్కులు తప్పులుగా ఉన్నాయని తహసిల్దార్ దృష్టికి తీసుకువెళ్లగా రైతులతో తహసిల్దార్ తప్పులుగా ముద్రనైన పాస్ బుక్కులు మరల చెక్ చేసుకుని సరియైన పాసుబుక్కులు అందజేస్తామని రైతులతో అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్వే అసిస్టెంట్ మనీషా, అరుణ్ గ్రామ విఆర్ఓ తిరుపతిరావు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## గత ప్రభుత్వాల వల్ల రాష్ట్రానికి ఒరిగిందేమీలేదు



**విజయనగరం టౌన్, మే 7 ప్రభాతవార్త :**

గతటీడీపీ, వైసీపీ ప్రభుత్వాల వల్ల రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదని ఆంధ్రప్రదేశ్ భాజపా స్వచ్ఛ్ భారత్ కో.కన్వీనర్ కుసుమంచి సుబ్బారావు అన్నారు. ఆదివారం కోట వద్ద జరిగిన భారతీయ జనతా పార్టీ విలేకర్ల సమావేశంలో కుసుమంచి మాట్లాడుతూ మన ప్రధాన మంత్రి తీసుకుంటున్న నిర్ణయాలకు యావత్ ప్రపంచానికే దిక్సూచిగా ఉంటే ఆంధ్రరాష్ట్రంలో మాత్రం గత టీడీపీ, వైసీపీ ప్రభుత్వాలు స్వచ్ఛ్ భారత్ ద్వారా అందరికి మరుగుదొడ్లు, ఇల్లు, జలజీవన్ మిషన్‌తో అందరికి నీళ్ల వంటి పథకాలు అమలు చేయకుండా కేవలం అధికార దాహంతో ఈ రెండు ప్రభుత్వాలు రాష్ట్రాభివృద్ధికి తూట్లుపొడిచారని ధ్వజమెత్తారు. రాష్ట్రానికి సరైన రాజధాని నిర్మాణం, సాగు నీరు, తాగునీరు అందించే పోలవరం ప్రాజెక్ట్ పూర్తి చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నారని వాపోయారు. నష్టపోయిన రైతులకు ప్రధానమంత్రి ఫసల్ భీమా పథకం ద్వారా ఇవ్వవలసిన రుసుమును కూడా ఈ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు చేరవేయక పోవడం శోచనీయమన్నారు. పట్టణ 19వ డివిజన్ లంకాపట్నంలో సుమారు 200 మంది కుటుంబాలకు గత, ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయనందున విజయనగర భాజపా శ్రేణి ఈ సమస్యను కేంద్ర ప్రభుత్వానికి సిపార్సు చేయడమైందన్నారు. ఈ కార్యక్రమంలో భాజపా విజయనగర నార్త్ మండల అధ్యక్షులు ఇమంది సుధీర్, సౌత్ మండల అధ్యక్షులు ఇప్పిలి గోపాలకృష్ణ, మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అబ్దుల్ ఆధిల్, కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి గ్రంధి కృష్ణమూర్తి, యువ మోర్చా కన్వీనర్ సోము మహేష్, నార్త్ జోన్ ప్రధాన కార్యదర్శి రిక్కా పైడిరాజు, హుస్సేన్, ప్రకాష్‌రావు తదితర బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## శేషగిరి మాస్టారు జ్ఞాపకార్థం రక్తదాన శిబిరం

**విజయనగరం, మే 7 ప్రభాతవార్త :**




విద్యార్థి, ఉపాధ్యాయ ఉద్యమాలలో కీలకంగా పనిచేసిన రాష్ట్ర కార్యదర్శి, ఉపాధ్యాయుడు కోరెడ్ల శేషగిరి జ్ఞాపకార్థం గాంధీ బ్లడ్ డోనర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా ప్రభుత్వ రక్తనిధిలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు డి.రాము, జిల్లా గ్రంథాలయ సేవా సంఘం ప్రధాన కార్యదర్శి కె.దయానంద్‌లు అతిధులుగా హాజరై శేషగిరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ శేషగిరి అకాల మరణం వారి కుటుంబానికి, సమాజానికి పెద్ద లోటని అన్నారు. అనంతరం శేషగిరి సతీమణి చేతుల మీదుగా రక్తదాతలకు సర్టిఫికెట్స్ అందజేశారు. తొలి రక్తదాత మిమ్స్ విద్యార్థి నిఖిల్ కు అతిధులు, నిర్వాహకులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు అబ్దుల్ రవూఫ్, సమన్వయకర్తలు విశ్వేశ్వరరావు, మురళి, చిరంజీవిరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ సీతారాముల ఆలయం ప్రారంభోత్సవం

**కొత్తవలస, మే 7 ప్రభాతవార్త :**



మండలంలో ఆదివారం తుమ్మికాపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతా రాములవారి ఆలయం ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంనకు విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, శృంగవరపుకోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాస రావు, ఎమ్మెల్సీ రఘురాజు, రామాలయ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. తుమ్మికా పల్లి గ్రామ మధ్యలో పురాతన రామాలయ వుండేది. ఆ రామాలయాన్ని తొలగించి గ్రామ సర్పంచ్ విరోతి కొండలరావు, నాయకత్వంలో గ్రామ పెద్దలు ప్రజలు రామాలయాన్ని నిర్మించారు. ప్రస్తుత సర్పంచిగా కొనసాగుతున్న విరోతీ కొండల రావును గ్రామస్థులంతా కలిసి ఏకగ్రీవంగా సర్పంచ్‌గా నియమించి, గ్రామంలో ఉన్న రామా లయాన్ని తొలగించి, నూతన రామాలయాన్ని నిర్మించాలని కోరారు. గ్రామస్తులు కోరిక మేరకు సుమారు రూ 50లక్షలతో నూతన సీతారామ ఆలయం నిర్మించడం జరిగింది. ఈ రామాలయం గ్రామస్థులు అందరు కలిసి కన్నులపండువగా సీతారామ ఆలయ వేదమంత్రాలతో ప్రారంబోత్సవం జరిగింది. గ్రామస్థులంతా కలిసి సుమారు నాలుగు వేలమందికి అన్నసతర్పన జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్రకొప్పల వెలమ కార్పొరేషన్ ఛైర్మన్ నెక్కల నాయుడుబాబు, ఎంపిపి నీలంశెట్టి గొవమ్మ, పిఎసిఎస్ చైర్మన్ గొరపల్లి శివ, గొరపల్లి రవి, వబ్బిన నాయుడు, అతవ రమేష్, మాజీ సర్పంచ్ పిల్లా అప్పలరాజు తదితదితరులు పాల్గొన్నారు.

### పర్యావరణ పరిరక్షణలో

## రైతుల భాగస్వామ్యం అవసరం



**మక్కువ, మే 7 ప్రభాతవార్త :**

పార్వతీపురం మన్యం జిల్లా టీక లోవలో కార్బన్ క్రెడిట్ పై భాగస్వామ్యమైన రైతులు స్మార్ట్ సంస్థ ఆధ్వర్యంలో సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో జి.కే.ఎఫ్ అధినేత ఎస్.కె.ఎం.భాషా పాల్గొన్నారు ఆయన మాట్లాడుతూ ఇంకా ఎవరైనా రైతులు నమోదు కాకపోతే వెంటనే నమోదు చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమం తాలూకు విధివిధానాలు రైతుల లాభనష్టాలపై ఆయన ప్రస్తావించారు. పర్యావరణ పరిరక్షణ చేసి భూగోళాన్ని భద్రంగా ఉంచాలని ఆయన పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమం తాలూకా విధివిధానాలను రైతుల ఆర్థిక సామాజిక అభివృద్ధిపై రైతులతో చర్చించారు. తర్వాత రైతులు జిల్లా అంతట ఈ కార్యక్రమాన్ని విస్తరింప చేయాలని ఆయన అన్నారు. 2023 పూర్తి అయ్యేనాటికి 1500 మంది రైతులు భాగస్వామ్యమే పనిగా పని చేస్తామని స్మార్ట్ సంస్థ సిబ్బంది హామీ ఇచ్చారు.

## మండలంలోని ప్రభుత్వ భూములను పంచాలి

**– పేదలు సాగుభూములకు పట్టాలివ్వాలి**

**– తహశీల్దార్ ఆవరణలో వంట, వార్పు, నిద్రతో నిరసన**

**మెంటాడ, మే 7 ప్రభాతవార్త :**



మండలంలో ప్రభుత్వ భూములను పంచాలని, సాగు చేస్తున్న భూములకు పట్టాలు మంజూరు చేయాలని సిపిఎం పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి రాకోటి రాములు తెలిపారు. తరతరాలుగా ప్రభుత్వ భూములను పంచాలని, ప్రభుత్వ భూములను సాగు చేస్తున్న భూములను పేదలకు పట్టాలివ్వాలని ఆయన డిమాండ్ చేశారు. నిరుపేదలు, గిరిజనులు పోడు వ్యవసాయం చేసుకుంటూ జీవనం గడుపుతున్న వారికి తరుపున గిరిజన సంఘం, సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నాలు చేసి హక్కులు కల్పించాలని అధికారులను కోరారు. అయినప్పటికీ ఇప్పటికీ కార్యరూపం దాల్చే పరిస్థితి లేదు. ఇటువంటి సమస్యలపై సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 9వతేదిన మండలం తహశీల్దార్ కార్యాలయం వద్ద వంట,వార్పు,నిద్ర కార్యక్రమం ద్వారా నిరసన కార్యక్రమం నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా గోడపత్రికను విడుదల చేసారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘ జిల్లా సహాయ కార్యదర్శి తామారాపల్లి సోములు పాల్గొన్నారు.

## ఘనంగా బంగారుతల్లి గుడి పునః ప్రతిష్ట



**గుర్ల, మే 7 ప్రభాతవార్త :**

బంగారు తల్లి గుడి పునః ప్రతిష్ట మహోత్సవం గత రెండు రోజులుగా అత్యంత వైభోపేతంగా నిర్వహించారు. చివర రోజు ఆదివారం అమ్మవారు ప్రతిమలు ప్రతిష్టించారు. వేకువ జాము నుంచే భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించి దర్శించు కున్నారు. వేద పండితుల మోహనరావు శర్మ అధ్వర్యంలో వేద మంత్రాలతో కళశ పూజా నిర్వహించారు. తరువాత అమ్మవారు విగ్రహ ప్రతిమలు గుడిలో ఏర్పాటు చేశారు. గ్రామంలో ఉన్న మహిళలు, గ్రామ పెద్దలు,కమిటీ సభ్యులు బంగారు తల్లి అమ్మవారు విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొని పూజలు నిర్వహించుకున్నారు. తరవాత ముత్యాలతల్లి, పైడితల్లమ్మ తల్లిని మహిళలంతా వెళ్లి పూజలు నిర్వహించి దర్శించుకున్నారు. సాంప్రదాయం ప్రకారం పుజారి కుటుంబాలు పూజా కార్యక్రమాలలో పాల్గొని పూజలు నిర్వహించుకున్నారు. గుడి నిర్మాణ పనులను గ్రామ పెద్దలు, పలువురు భక్తులు చందాలు వేసుకుని పునః ప్రతిష్ట మహోత్సవంకు పాత్రులయ్యారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం వచ్చిన భక్తులకు అన్నధానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## 60 కేజీల గంజాయి పట్టివేత

**శృంగవరపుకోట, మే 7 ప్రభాతవార్త :**



మండలంలోని బొడ్డవర పోలీసు చెక్ పోస్టువద్ద ఆదివారం నిర్వహించిన వాహనాల తనిఖీల్లో అరుకు ఏజెన్సీ ప్రాంతం నుంచి వస్తున్న ఒక కారులో అక్రమంగా తరలిస్తున్న 60కేజీల గంజాయిని పట్టుకున్నామని ఎస్ఐ తారకేశ్వర రావు తెలిపారు. గంజాయిని తరలిస్తున్న మహారాష్ట్రకు చెందిన ఇద్దరు వ్యక్తులు ఫరుక్ ఇస్మయిల్ ,దాలే అరుణ్ రామారావులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించామన్నారు. కారును సీజ్ చేసి పోలీసు స్టేషన్ కు తరలించామన్నారు. ఈ తనిఖీల్లో తహశీల్దార్ శ్రీనువాసరావు, బొడ్డవర వీఆర్వో సోమరాజు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కెవిఆర్ ఎస్టేట్స్ ఆధ్వర్యంలో క్లబ్ హౌస్ ప్రారంభం





**బొబ్బిలి, మే 7 (ప్రభాతవార్త) :**

మండలంలో రంగరాయిపురం వద్ద కాయల (కెవిఆర్) రియల్ ఎస్టేట్స్ ఆధ్వర్యంలో క్లబ్ హౌస్ బొబ్బిలి యువరాజు ఆవిఎస్‌కెకె రంగారావు(బేబినాయన) ప్రారంభించారు. ఈ సందర్భంగా బేబినాయన మాట్లాడుతూ మంద్రాస్, బెంగుళూరు లాంటి పెద్ద కార్పోరేట్ పట్టణాలలో ఉండాల్సిన వసతులతో ఇంత అద్భుతంగా నిర్మించిన క్లబ్ హౌసే కాదు, స్విమ్మింట్‌ఫూల్, విశాలమైన ఆటస్థలం ఇక్కడ చూస్తేనాకు ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఈ సంస్థచే నిర్మించిన రియల్ ఎస్టేట్ చాల సుందరంగా ఉందన్నారు. సంస్థ ప్రతినిధి రామకృష్ణ మాట్లాడుతూ వ్యాపారం కాదు మాసంస్థచే ఆనేక సామాజిక, ఆరోగ్య కార్యక్రమాలు చేయడం మా లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖవైద్యులు కె.వి.ఆప్పారావు, నంబియార్ వేణుగోపాలనాయుడు, రంగరాయపురం సర్పంచ్ గోవింద, వివిద రాజకీయ పార్టీలకు చెందిన గ్రామ పెద్దలు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం వార్త 25 Glorious years

సోమవారం, 08 మే 2023

## ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత

**– మాజీ కేంద్ర మంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజు**



**నెల్లిమర్ల, మే7 (ప్రభాత వార్త) :**

ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని కేంద్ర మాజీ మంత్రి పి.అశోక్ గజపతిరాజు అన్నారు. మండలంలోని కొత్తపేట పంచాయితీ అప్పయ్యపేట సమీపంలో శ్రీ రమా సహిత సత్య నారాయణ స్వామి ఆలయ ప్రతిష్ట పూజల్లో పాల్గొని స్వామిని దర్శించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ ఆధ్యాత్మిక భావాలు కలిగి ఉండాలన్నారు. ఆలయాలు హిందూ సాంప్రదాయాలకు ప్రతీక అని, స్వచ్ఛందంగా ఆలయాన్ని నిర్మించడం శుభ పరిణామమన్నారు. అన్నవరం సత్యనారాయణ స్వామి ఆలయాన్ని తలపించేలా ఆలయ నిర్మాణం ఉందని కితాబిచ్చారు. ప్రతిష్టలో భాగంగా ఆలయ ధర్మకర్త కొండేటి సురేష్ ఆధ్వర్యంలో వేకువజామున ధాతున్యాసం, బీజన్యాసం, రత్నన్యాసం తదితర కార్యక్రమాలు శాస్త్రోక్తంగా జరిగాయి. అనంతరం స్వామివారి విగ్రహ, శిఖర, ధ్వజస్తంబ ప్రతిష్టాపన చేపట్టి ప్రాణ ప్రతిష్ట నిర్వహించారు. అనంతరం భారీ అన్న సమారాధన చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త కొండేటి సురేష్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో కళ్యాణ మండపం నిర్మించి ఇక్కడే కళ్యాణాలు చేసుకునే విధంగా స్వామివారి ఆశీస్సులతో అన్ని ఏర్పాట్లు చేస్తానన్నారు. అలాగే సోమవారం జరిగే సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలకు అందరూ హాజరై వ్రతాన్ని జరిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పూసపాటి అదితి గజపతిరాజు, టిడిపి ఇన్‌ఛార్జి కర్రోతు బంగార్రాజు, మాజీ ఎమ్మెల్యే పతివాడ నారాయణ స్వామినాయుడు, జిల్లా టిడిపి పార్లమెంటరీ మహిళా అధ్యక్షురాలు సువ్వాడ వనజాక్షీ, పార్టీ నాయకులు సువ్వాడ రవిశేఖర్, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు కడగల ఆనంద్‌కుమార్, టిడిపి పార్టీ నాయకులు కంది చంద్రశేఖర్, మహంతి చిన్నంనాయుడు, గేదెల రాజారావు, గురాన అసిరినాయుడు, గురాన చక్రధర్, స్థానిక ఎంఎల్ఎ బద్దుకొండ అప్పలనాయుడు, ఎంపిపి అంబళ్ల సుధారాణి, రైల్వే బోర్డు సలహామండలి సభ్యుఉ అంబళ్ల శ్రీరాములనాయుడు, జెడ్పిటీసీ సభ్యుడు గదల సన్యాసినాయుడు, డిసిసిబి వైస్ చైర్మన్ చనుమల్ల వెంకటరమణ, సర్పంచ్ అట్టాడ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

### మహిళా పార్కు ప్రారంభానికి

## మహిళలు భారీగా తరలిరావాలి

**– నగర మేయర్ విజయలక్ష్మి విజ్ఞప్తి**

**విజయనగరం కార్పొరేషన్, మే 7 ప్రభాతవార్త :**



నగరంలో మహిళా పార్కు ప్రారంభోత్సవానికి మహిళలు భారీ సంఖ్యలో తరలిరావాలని నగర మేయర్ విజయ లక్ష్మి, డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆదివారం మహిళా పార్కును మహిళా కార్పొరేటర్లతో కలిసి పరిశీలించారు. మహిళా పార్కులో ఏర్పాటు చేసిన స్విమ్మింగ్ పూల్, వాకింగ్ ట్రాక్, పిల్లల క్రీడా సామాగ్రి వంటి అంశాలను పరిశీలించి సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మీడియాతో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి మరో అడుగు ముందుకు వేసి మహిళల కోసం ప్రత్యేకంగా పార్కును ఏర్పాటు చేసి ప్రారంభించడం గొప్ప విశేషమన్నారు. సోమవారం సాయంత్రం నాలుగు గంటలకు ఆనంద గజపతి ఆడిటోరియం నుండి 5వేలకు పైగా మహిళలతో ర్యాలీ చేపట్టి ప్రారంభోత్సవ ప్రాంతానికి చేరుకోనున్నట్లు చెప్పారు. రాష్ట్ర మంత్రులు బొత్స సత్యనారాయణ, ఆర్కే రోజా, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు ర్యాలీలో చెప్పారు. మహిళల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పార్కును మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. మధ్యతరగతి మహిళలకు కూడా ఉపయుక్తంగా ఉండే విధంగా స్విమ్మింగ్ ఫూల్ తదితర అంశాలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రేవతి దేవి, మహిళా కార్పొరేటర్లు పిన్నింటి కళావతి, సత్యకుమారి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలి

**– పది పంచాయతీల గిరిజన ప్రజలు వినతి**



**గుమ్మలక్ష్మీపురం మే 7 ప్రభాతవార్త :**

పార్వతీపురం ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలోని మండలంలోని కేదారిపురం వయా గుమ్మ లక్ష్మీపురం మీదుగా ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని పలువురు గిరిజన ప్రజాప్రతినిధులు గిరిజన సంఘాల నాయకులు కోరుతున్నారు. ఈ బస్సు సౌకర్యం కల్పిస్తే కేదారిపురం, వంగర, నోంద్రుకోన, రెల్ల, కుక్కిడి, ఇరిడి, దుమ్మంగితదితర పది పంచాయతీ పరిధిలో గల గ్రామాల గిరిజన ప్రజలకు బస్ సౌకర్యం కలుగుతుందని వారు అభిప్రాయం చేస్తున్నారు. ఈ ప్రాంతం నుండి బస్సు సౌకర్యం లేనందువలన ఉదయం వేళల్లో జిల్లా కేంద్రానికి పనులపై వెళ్లే వారికి మెరుగైన వైద్యం కోసం పార్వతిపురం విజయనగరం విశాఖ వంటి పట్టణ ప్రాంతాలకు సమయానికి వెళ్ళకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనిగిరిజన ప్రజా ప్రతినిధులు వ్యక్తం చేస్తున్నారు. అంతేకాక గిరిజన విద్యార్థులు సమయానికి పట్టణ ప్రాంతాలకు విద్య కోసం, పరీక్షల హాజరయ్యేందుకు, నిరుద్యోగులకు తగు సమయానికి ఉద్యోగ ఇంటర్వ్యూలకు హాజరయ్యేందుకు పట్టణ ప్రాంతాలకు వెళ్లడం నానా అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ బస్సు ఉదయం వేళల్లో అందుబాటులో లేని కారణంగా ముందు రోజే పట్టణ ప్రాంతానికి వెళ్లి బస చేయడం జరుగుతుందని దీనికి కారణంగా ఆర్థికంగానూ శారీరకంగానూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గిరిజన సంఘాలు వ్యక్తం చేస్తున్నాయి. కేదారి పురంలో ఈ బస్సు నుతెల్లవారి జామున బయలుదేరినట్లుచర్యలు చేపడితేఈ పది పంచాయతీల ప్రజలకే కాకసరిహద్దు అయిన ఒడిస్సా రామన్నగూడ చుట్టుపక్కల గ్రామాల్లో ప్రజలకు ఎంతో బస్సు సౌకర్యం కలుగుతుందని గిరిజన సంఘాలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు గతంలో పార్వతీపురం ఆర్టీసీ డిపో అధికారులు ఈ రూట్లో బస్సు సౌకర్యం కల్పించేందుకు సర్వేలు కూడా చేశారని సంఘాలు తెలిపాయి. ఈ సర్వేను పునఃపరిశీలించి బస్సు సౌకర్యం కల్పించేలా ఆర్టీసీ ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంత గిరిజన సంఘాలు, గిరిజన ప్రజాప్రతినిధులు, గిరిజన ప్రజలు కోరుతున్నారు.

## సింహాద్రప్పన్నస్వామికి ప్రత్యేక పూజలు

**రామభద్రపురం, మే 7 ప్రభాతవార్త :**



మండలపరిధిలోగల భూసాయివలస గ్రామంలో ఆదివారం ఘనంగా సింహాద్రప్పన్నస్వామికి పూజలు నిర్వహించి కులదేవతకు మొక్కులు తీర్చుకున్న ధర్మకర్త మడక తిరుపతిరావు, వేలాది భక్తులు కుంకుమ పూజలు, వస్త్రాలతో మొక్కులు తీర్చుకున్నారని టీడీపీ పార్టీ మండల స్థాయి నాయకుడు మడక తిరుపతిరావు అన్నారు. మూడు వేల మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పేదలకు వస్త్రాలు పంపిణీ చేశారు. ప్రజలు తమ మొక్కులను తీర్చుకున్నారు.

# ఘనంగా మన్యం వీరుడు అల్లూరి వర్ధంతి



**విజయనగరం టౌన్, మే 7 ప్రభాతవార్త :** తమన్నా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణ నిరాశ్రయుల వసతి గృహంలో మన్యం వీరుడు, స్వాతంత్ర్య సమర యోధుడు, బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడ గడ లాడించిన విప్లవవీరుడు అల్లూరి సీతారామరాజు 99 వ వర్ధంతి నిర్వహించడం జరిగినది. కార్యక్రమంలో వసతి గృహం మేనేజర్ రాజేష్, సీనియర్ ఎయిర్ వెటరన్ సాగి నారాయణ రాజు, శ్రీ ప్రసాద్, శ్రీ ఉమా మహేశ్వరరావు, సూర్యప్రభ పాల్గొన్నారు. కార్యక్రమం నిర్వహణ ఫౌండేషన్ వ్యవస్థాపక, అధ్యక్షుడు బొడ్డేపల్లి రామకృష్ణరావు నిర్వహించారు. ఫౌండేషన్ అధ్యక్షులు మాట్లాడుతూ ఉత్తరాంధ్ర వాసులు చేసుకున్న పుణ్యం అటువంటి మహనీయుడు మన ప్రాంతంలో జన్మించడం మన అదృష్టమన్నారు. దేశం కోసం, మన్యంవాసుల హక్కులు కోసం ప్రాణార్పణ చేసిన అల్లూరి జన్మ ధన్యమన్నారు.

# జగనన్నపై నమ్మకం ఉంచండి

## – ఎమ్మెల్యే కడుబండి శ్రీనువాసరావు



**శృంగవరపుకోట, మే 7 ప్రభాతవార్త :** ప్రతి నిత్యం ప్రజల సంక్షేమం కోసమే కృషి చేస్తున్న జగనన్నపై ప్రతీ ఒక్కరూ నమ్మకం ఉంచాలని ఎమ్మెల్యే కడుబండి శ్రీనువాసరావు తెలిపారు. ఆదివారం మండలంలోని వీరనారాయణం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కడుబండి ముఖ్య అతిదిగా పాల్గొని మాట్లాడుతూ గడచిన నాలుగేళ్ళ వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అనేక సంక్షేమ పథకాలను అమలుచేశారన్నారు. రాష్ట్రంలో అన్ని రంగాల ప్రజలకు సీఎం జగన్ న్యాయం చేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ఎం.వెంకటలక్ష్మి, ఎంపీటీసీ బి.వెంకటలక్ష్మి, సర్పంచ్ ఎం.సరోజిని, వైసీపీ నేతలు వెంకటరావు, గోవింద, సోంబాబు, సోషల్ మీడియా కన్వీనర్ ఎం.శంకర్, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

# గుర్ల గ్రంధాలయంలో వేసవి విజ్ఞాన శిబిరాలు



**గుర్ల, మే 7 ప్రభాతవార్త :** ఈనెల 8నుంచి స్థానిక గ్రంధాలయంలో వేసవి విజ్ఞాన శిబిరాలు జరుగుతున్నాయని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సాకా గ్రంధాలయం మాస్టర్ పి. రామారావు తెలిపారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఈనెల 8నుండి 11వరకు సమ్మర్ క్యాంపు జరుగుందని తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ ఇ.ప్రసాద్, ఎంపిటిసి పి.సీతారాం లుతో కలిసి వాల్ పోస్టర్‌ను విడుదల చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులంతా వేసవి విజ్ఞాన శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తల్లి దండ్రుల కుడా తమ పిల్లలు వివరించి చెప్పి శిబిరంలో చేరేవిధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

# కొత్తవలసలో ఘనంగా అల్లూరి వర్ధంతి వేడుకలు



**కొత్తవలస, మే 7 ప్రభాతవార్త :** మండలంలో అల్లూరి సీతారామ రాజు 99వ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. అయన అందించిన సేవలు నేటితరం స్ఫూర్తిగా తీసుకోవాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అల్లూరి సేవలను గుర్తించి భోగాపురం ఎయిర్‌పోర్టుకు అల్లూరి సీతారామరాజు పేరును పెట్టాలని క్షత్రియ సమాజం కోరుతుందని కొత్తవలస మండల క్షత్రియ సేవా సమితి అధ్యక్ష కార్యదర్శులు గోపిరాజు శ్రీనివాస్ వర్మలు తెలిపారు. మన్యం వీరుడు విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు 99 వర్ధంతి సందర్భంగా కొత్తవలస తహాశీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ సిబ్బంది కొత్తవలస క్షత్రియ సేవా సమితి ఆధ్వర్యంలో అల్లూరి వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కొత్తవలస తాసిల్దార్ కార్యాలయ సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దార్ రమేష్, మండల క్షత్రియ సేవా సమితి అధ్యక్షుడు ఎం గోపిరాజు ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ తాసిల్దార్ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాడి స్వాతంత్ర్య సమ పార్జునకు బీజాలు వేసిన మహోన్నత వ్యక్తి అల్లూరి సీతారామరాజు అని కీర్తించారు. కొత్తవలస మండల క్షత్రియ సమితి కార్యదర్శి పాకలపాటి శ్రీనివాస వర్మ మాట్లాడుతూ అల్లూరి అంకుటిత దీక్ష నేటి తరాలు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. అల్లూరి సేవలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం గత ఏడాది ఆజాద్ కి అమృత్ ఉత్స వాలను నిర్వహించి గౌరవించిందని రాష్ట్ర ప్రభుత్వం అల్లూరి పేరుతో కొత్త జిల్లాను ఏర్పాటు చేసి అల్లూరికి ఘన నివాళులర్పించిందని అన్నారు. క్షత్రియ సేవా సమితి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నట్లు సేవా సమితి అధ్యక్షుడు గోపిరాజు తెలిపారు. కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరణ



**వేపాడ, మే 7 ప్రభాతవార్త :** మండలంలో బక్కునాయుడుపేట గ్రామం ఏపీ ఆదర్శ పాఠశాలలో 2023-24 విద్యా సంవత్సరానికి గాను 6వ తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఆ పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్.ఈశ్వరరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు ఈనెల 9నుండి 25వ తేదీ లోపున అంతర్జాలంలో (ఆన్‌లైన్‌లో) దరఖాస్తు చేసుకోవాల న్నారు. ఎస్సీ, ఎస్టీ కేటగిరికి సంబంధించిన విద్యార్థులు 75 రూపాయల ఫీజు చెల్లించవలసి ఉంటుందన్నారు. ఓసి, బీసీ కేటగిరికి సంబంధించిన విద్యార్థులు 150 రూపాయల ఫీజును చెల్లించాల న్నారు. అదేవిధంగా దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు జూన్ 11న బక్కు నాయుడుపేటలో గల ఏపీ మోడల్ స్కూల్లో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు జరిగే పరీక్షకు హాజరు కావాలన్నారు. విద్యార్థులను పరీక్షలో వచ్చిన మార్కుల మెరిట్ బట్టి ఎంపిక చేయడం జరుగుతుందని పాఠశాల ప్రిన్సిపాల్ ఈశ్వరరావు తెలిపారు. ఇదివరకు లాటరీ పద్ధతి ద్వారా విద్యార్థులను ఎంపిక చేసేవారని అలా కాకుండా ఈ విద్యాసంవత్సరం పరీక్షలలో విద్యార్థుల నైపుణ్యతను బట్టి ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఈ విషయాన్ని మండలంలోని అన్ని గ్రామాల విద్యార్థుల తల్లిదండ్రులు గమనించాలని ప్రిన్సిపాల్ తెలిపారు.

# వేసవి శిక్షణా తరగతులపై విస్తృత ప్రచారం



**బాడండి, మే7 (ప్రభాత వార్త) :** బాడంగి గ్రంథాలయం నిర్వహించే వేసవి శిక్షణా తరగతులు ఈనెల 8 నుండి జూన్ 11 వరకు మొత్తం 35 రోజులు పాటు నిర్వహిస్తున్నామని, వీటిని పిల్లలు అందరూ వినియోగించుకోవాలని సూచిస్తూ గ్రామాలలో కరపత్రాలు ద్వారా, ప్రచార మాధ్యమాలు ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించడం జరుగుతుందని గ్రంధాలయాధికారి దుర్గా ప్రసాద్ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పెద్దింటి రామారావు పాల్గొని మండల కేంద్రంలో ఉన్న అన్నీ వీధుల్లో ప్రచార కార్యక్రమంలో పాల్గొని గ్రంధాలయంలో నిర్వహించబోయే వేసవి శిక్షణా శిబిరాన్ని అందరూ వినియోగించుకోవాలని కోరారు. అదేవిధంగా పిండ్రంగి వలస ప్రాథమిక పాఠశాల ప్రధానోధ్యాయులు రవిబాబు మాట్లాడుతూ గ్రంధాలయంలో ఈ వేసవి సెలవులు నిర్వహించే శిక్షణా శిభిరంలో వివిధ అంశాలపై అవగాహన కల్పించడమే కాకుండా కరపత్రాలను గ్రంధాలయాధికారి దుర్గాప్రసాద్‌తో పాటు అందరికీ పంపిణీ చేసారు. రేపటి నుండి జరిగే తరగతులకు మండలంలో ఉన్న అన్నీ గ్రామాల విద్యార్థులు హాజరై సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# వేసవి క్రీడా శిబిరాలను సద్వినియోగం చేసుకోండి



**గజపతినగరం, మే 7 ప్రభాతవార్త :** ప్రభుత్వం ప్రతీయేటా వేసవి శెలవుల్లో నిర్వహిస్తున్న వేసవి క్రీడా శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా క్రీడా ప్రాదికారిక సంస్థ, సెట్విజ్ సిఈఒ శ్రీనివాస్ అన్నారు. మండలం లోని మరుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో నిర్వహి స్తున్న ఖోఖో సమ్మర్ కోచింగ్ క్యాంప్‌ను ఆయన ఆదివారం పరిశీలించారు. కోచింగ్ క్యాంప్ నిర్వాహకులు, పిడి చింత సత్య నారాయణను క్యాంప్ నిర్వహణపై ప్రశ్నించారు. సుమారు 25 మంది బాలురు, 10 మంది బాలికలు శిక్షణ శిబిరానికి ప్రతిరోజు హాజరవుతున్నట్లు పిడి సత్యనారాయణ, సీఇఒ శ్రీనివాస్‌కు వివరించారు. క్రీడాకారులను ఖోఖో ప్రాథమిక స్కిల్స్‌పై ప్రశ్నిస్తూ వారి ఆట తీరును పరిశీలించారు. క్యాంప్ నిర్వహిస్తున్న తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులకు కోచింగ్ క్యాంప్‌ల వల్ల ఎంతో మేలు జరుగుతుందన్నారు. జిల్లాలోనే వివిధ చోట్ల వివిధ ఆటలకు సంబంధించి ఈ కోచింగ్ క్యాంప్‌లను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

# పాచిపెంటలో ఘనంగా అల్లూరి వర్ధంతి



**పాచిపెంట, మే 7 ప్రభాతవార్త :** పాచిపెంట మండలం మాతుమూరు గ్రామంలో ఆదివారం అల్లూరి సీతారామ రాజు 99 వర్ధంతి ఘనంగా నిర్వహించారు. అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలవేసి నివాళుల ర్పించారు. ముందుగా గిరిజన సంఘం నాయకులు డి.గంగరాజు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సుర్రు రామారావు, రైతు సంఘం నాయకులు ముఖి జగన్నాథం, గొర్రె రామారావు, రాజ్యాంగ పరిరక్షణ వేదిక నాయకులు, సిఐటియు నాయకులు కోరాడ ఈశ్వరరావు మాట్లాడారు. అల్లూరి సీతారామరాజు విశాఖ జిల్లా పాండ్రంకి గ్రామంలో 1897 జూలై 4వ తేదీన జన్మించారన్నారు. 1924 మే 7వ తేదీన అతి చిన్న వయసులో బ్రిటిష్ ప్రభుత్వం రామరాజుని కాల్చి చంపారన్నారు. ఎవరు పేరు చెబితే బ్రిటిష్ సామ్రాజ్యవాదులు గుండెల్లో గుబులు పుడుతుందో అలాంటి వ్యక్తి తెలుగు వీర లేవరా దీక్షబూని సాగర... దేశమాత స్వేచ్ఛ కోరి తిరుగుబాటు చేయరా అని విప్లవ గేయాలతో వెనకబడిన నిద్రపోతున్న గిరిజనులను వీరులుగా మార్చి బ్రిటిష్ ప్రభుత్వ దోపిడీ నిరంకుస పాలనపై తిరుగుబాటు జెండా ఎగరవేసిన గొప్ప దేశభక్తులు అల్లూరి సీతారామరాజు అని కొనియాడారు. ఈ దేశానికి నిజమైన స్వతంత్రం రావాలని కలల కన్నా అల్లూరి జాతీయ ఉద్యమ స్ఫూర్తితో మన భారత దేశంలో యువకులంతా కూడా ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవాల్సి న బాధ్యత ఎంతైనా ఉందన్నారు. ఈరోజు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం పోరాడి సాధించుకున్న హక్కులను జాతీయోద్యమ సంపూర్ణ స్వతంత్రం కోసం పోరాడి ప్రాణాలర్పించిన త్యాగాలను తుంగలో తొక్కి విశాఖ బుక్కుతో కలుపుకొని ప్రభుత్వ రంగ సంస్థలన్నీ కూడా కార్పొరేట్ సంస్థలకు అంబానీ ఆదానీలకు కట్ట అప్పజెప్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం బిజెపి ప్రభుత్వం అల్లూరి వర్ధంతి సభ స్ఫూర్తితో ఆయనకి నివాళులర్పించడం అంటే కేంద్ర ప్రబుత్వంపై ఒత్తిడి తెచ్చే దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన వీరులు త్యాగాలను ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవాల్సి న బాధ్యత మనందరిపై ఉందన్నారు. అల్లూరి స్ఫూర్తితో ప్రతి ఒక్కరు ముందుకు నడవాలని కోరారు. అలాగే సాహసానికి సంకల్పానికి అల్లూరి ఓ సందేశం దేశభక్తికి త్యాగనిరతికి రామరాజు మనందరికీ ఆదర్శమని కొనియాడారు. అల్లూరి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే మనందరం బాధ్యతన్నారు.



# పిచ్చి కుక్కలు స్వైర విహారం..

**సంతకవిటి, మే 7 ప్రభాతవార్త :** మండలంలోని మండవకురిటి గ్రామంలో గ్రామ సింహాలు రెచ్చిపోయాయి. పది మందిపై విచక్షణారహితంగా దాడిచేసాయి. దీంతో బాధితులు ఆసుపత్రికి క్యూ కట్టారు. దీంతో గాయాల పాలైన వారిని చికిత్స నిమిత్తం జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. కుక్కల కారణంగా మండవకురిటి గ్రామ వాసులు బయటికి వెళ్లాలంటే జంకుతున్నారు. కుక్కల బెడదతో తాము తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని ప్రజలు వాపోతున్నారు. కుక్కలు బెడద నివారించాలని పంచాయతీ అధికారులకు పదేపదే మొరపెట్టుకున్న స్పందించిన పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేసారు.

# ఆటో బోల్తా.. ఇరువురికి గాయాలు



**వంగర, మే 7 (ప్రభాత వార్త) :** మండలంలో అరసాడ గ్రామం పరిధిలో గల అరసాడ ముందు కొండవలస జంక్షన్లో అదుపుతప్పి ఆటో బోల్తా పడింది. ఈ సంఘటనలో తండ్రి, కుమార్తె ఇరువురికి గాయాలయ్యాయి, కందిశ.మాధురి అనే అమ్మాయికి తీవ్ర గాయాలు అయ్యాయి, వీరు 108 సంప్రదించగా వంగర మండలంలో గల 108 స్టాఫ్ ఈఎంటి :రాజారావు పైలెట్:పవన్ కుమార్ లు సంఘటన స్థలానికి చేరుకొని ప్రథమ చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్యం కొరకు ప్రభుత్వ రాజాం ఏరియా హాస్పిటల్‌కు తరలించారు.



# అల్లూరికి ఘన నివాళులు

**గరివిడి, మే 7 ప్రభాతవార్త :** విప్లవ వీరుడు అల్లూరి సీతారామ రాజు వర్ధంతి సందర్భంగా అల్లూరి సీతా రామరాజు విగ్రహానికి క్షత్రియ పరిషత్ ప్రతినిధి సీనియర్ దేశం నాయకులు కుచ్చర్లపాటి త్రిమూర్తులు రాజు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అల్లూరి సీతారామరాజు సేవలను ఈ సందర్భంగా ఆయన కొనియాడారు. క్షత్రియపరిషత్ ప్రతినిధులు సాయిరాజు, తదితరులు పెద్దసంఖ్యలో పాల్గొని అల్లూరిని స్మరించుకుని జోహార్లు అర్పించారు.

# గ్రంధాలయానికి రెండు పుస్తకాల రేక్‌లను అందిచిన శ్రీరామ చారిటబుల్ ట్రస్ట్



**ఎల్.కోట మే7 (ప్రభాత వార్త) :** మండల కేంద్రంలో గల ప్రభుత్వ శాఖా గ్రంధాలయానికి మండలంలోని శ్రీరాంపురం గ్రామ కేంద్రంగా పని చేస్తున్న శ్రీరామ చారిటబుల్ ట్రస్ట్ ట్రస్టు వి.సోమేశ్వరరావు ఆదివారం రెండు పుస్తకాలు పెట్టేందుకు ఉపయోగ పడే రేక్‌లు గ్రంధాలయాధింకారి డి.శ్రీధర్‌కి అందజేశారు. వీటి విలువ 15000 అని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా శ్రీరామ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులకు గ్రంధాల యాధికారి పాఠకులు ప్రత్యేక కృత్ఞతలు తెలిపారు. ఈ గ్రంధాలయానికి విద్యార్థులు అధిక సంఖ్యలో వచ్చి పోటీ పరీక్షల కోసం కావలసిన పుస్తకాలను చదువుకుంటున్నారు. ఇప్పటికే అనేక మంది పోటీ పరీక్షల్లో ఇక్కడ చదువుకునే ఉత్తీర్ణులు అయ్యారని, అన్ని తరగతుల విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు ఇక్కడ అందుబాటులో ఉన్నాయని పాఠకుల తాకిడి అధికంగా ఉండడంతో కొత్త రీడింగ్ రూమ్ ఏర్పాటుకు కోసం ప్రయత్నం చేసామని, త్వరలో అది పూర్తి అవుతుందని గ్రంధాలయ అధికారి తెలిపారు.

# జిల్లాలో 59, 174 ఎకరాల్లో రబీ పంట కాలంలో మొక్క జొన్న సాగు

**విజయనగరం, మే7 (ప్రభాత వార్త) :** జిల్లాలో 59,174 ఎకరాల్లో రబీ పంట కాలంలో మొక్క జొన్న సాగు జరిగిందని జాయింట్ కలెక్టర్ కె.మయూర్ తెలిపారు. ఈ సంవత్సరం గత సంవత్సరం కన్నా 2500 ఎకరాలు అదనంగా మొక్క జొన్న సాగు జరిగిందని, ఎకరాకు 35 క్వింటాళ్ళ దిగుబడి ఈ రబీ సీజన్‌లో రికార్డు చెయ్యడం జరిగిందన్నారు. ఈ విధంగా 2,07,000 మెట్రిక్ టన్నుల దిగుబడి ఈ సంవత్సరం రికార్డు అయ్యిందన్నారు. గత సంవత్సరం కన్నా దాదాపు 9000 మెట్రిక్ టన్నుల అధిక దిగుబడి ఈ సంవత్సరం రబీ పంట కాలంలో గమనించడం జరిగిందని తెలిపారు. రైతుభారోసా కేంద్రాలలో రైతులు వెంటనే తమ మొక్క జొన్న కొనుగోలు కొరకు తమ పేర్లను రిజిస్టర్ చేసుకోవాలని జిల్లా మొక్కజొన్న రైతులకు జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్ తెలియజేసారు.

### అల్లూరి జీవితం

# స్ఫూర్తిదాయకం.. ఆదర్శప్రాయం

## – ఏపీ శాసనసభ ఉపసభాపతి కోలగట్ల వీరభద్రస్వామి

## – మన్యం వీరుని ఆశయ సాధనకు కృషి : జడ్పీ చైర్మన్



**విజయనగరం, మే 7 (ప్రభాత వార్త) :** భరతమాతను దాస్య శృంఖలాల నుంచి విముక్తం చేసేందుకు.. మన్యంలో పోరాట వీరులను తీర్చిదిద్ది తెల్లవారిని గడగడలాడించిన విప్లవ యోధుడు అల్లూరి సీతారామరాజు అని ఏపీ శాసనసభ ఉపసభాపతి కోలగట్ల వీరభద్ర స్వామి అన్నారు. దేశం కోసం చిన్న వయసులోనే ప్రాణాలను అర్పించిన అల్లూరి జీవితం స్ఫూర్తిదాయకం, ఆదర్శప్రాయమని తెలిపారు. మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 99వ వర్ధంతిని అల్లూరి సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం నగరంలోని దాసన్నపేట రైతు బజార్ కూడలి(అల్లూరి సీతారామరాజు జంక్షన్) వద్ద నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావుతో కలిసి ముఖ్యఅతిథిగా కోలగట్ల హాజరయ్యారు. అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పేదలకు వస్త్ర దానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 99 ఏళ్ల గడిచినా సీతారామరాజు ప్రజల గుండెల్లో నిలిచే ఉన్నారని చెప్పారు. స్వాతంత్ర్య సంగ్రామ సమయంలో స్ఫూర్తిని కలిగించిన గొప్ప నాయకుడు అని ప్రశంసించారు. ఇటువంటి మహనీయుల వర్ధంతి, జయంతి సందర్భాల్లో సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. మహనీయుల ఆశయ సాధనకు ఈ ప్రభుత్వం ఎప్పుడూ కట్టుబడి ఉంటుందన్నారు. ఆ పోరాట యోధుని స్ఫూర్తిని చిరస్థాయిగా ఉంచేందుకే తమ హయాంలో దాసన్నపేట వద్ద విగ్రహం నెలకొల్పడంతో పాటు, అల్లూరి సీతారామరాజు కూడలిగా నామకరణం చేశామని గుర్తు చేశారు. జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ మహనీయులను స్మరించుకోవడం ద్వారా వారి ఆశయాలను భావితరాలకు అందించగలుగుతామని చెప్పారు. పోరాట యోధులకు ఉత్తరాంధ్ర పెట్టింది పేరని ఇటీవల భోగాపురంలో పర్యటించిన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి స్వయంగా అన్నారని గుర్తు చేశారు. మన్యం వీరునికి ఈ ప్రభుత్వం తగిన గుర్తింపు ఇవ్వాలన్న ఉద్దేశంతోనే ప్రత్యేకంగా ఒక ప్రాంతానికి అల్లూరి సీతారామరాజు జిల్లాగా నామకరణం చేసినట్లు తెలిపారు. సీతారామరాజు ఆశయ సాధన కోసం ప్రజా ప్రతినిధులమంతా చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్లు కోలగట్ల శ్రావణి, ఇసరపు రేవతి దేవి, కార్పొరేటర్లు గాదం మురళి, ఆల్తి సత్యకుమారి, అల్లూరి సేవా సమితి ప్రతినిధులు పాల్గొన్నారు.

# మందుబాబులకు అడ్డాగా ఆర్ అండ్ బి వసతి గృహం!



**రాజాం, మే 07 ప్రభాతవార్త :** ఎవరైనా అధికారులు, మంత్రులు కానీ వచ్చి బస చేయడానికి అనుకూలంగా ఉండడం కోసం ఆర్ అండ్ బి వసతి గృహాలను ఏర్పాటయ్యాయి. కానీ రాజాంలో మాత్రం మందు బాబులకు అడ్డాగా మారింది ఆర్‌అండ్‌బి గృహం అనడంలో అతిశయోక్తి లేదు. ఇక్కడ కనీస సౌకర్యాలు కూడా లేకపోవడంతో పాటు, బీరు బాటిల్స్, చెత్తాచెదారం, పిచ్చి మొక్కలు దర్శనమిస్తాయి. పక్కనే రోడ్ల భవనాల శాఖ కార్యాలయంతో పాటు అమ్మవారి కాలనీ వాసులు కూడా నివాసం ఉంటున్నారు. కనీసం ఆ వసతి గృహాన్ని పట్టించుకునే నాథుడు లేకపోవడంతో ఈ విధంగా తయారైందని స్థానికులు చెబుతున్నారు. రాత్రి సమయంలో మందుబాబులు ఇక్కడకు వచ్చి మద్యం సేవిస్తునడంతో, ఏ సమయంలో ఏమి జరుగుతుందొ తెలియని అయోమయ స్థితిలో కాలనీవాసులు బిక్కుబిక్కుమని ఉంటున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే రోడ్డు భవనాల శాఖ అధికారులు. పోలీస్ సిబ్బంది స్పందించి, మందుబాబు ఆగడాలను అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు.

# వైకాపా పాలనకు చరమగీతం పాడండి

## – టిడిపి నేత కరణం శివరామకృష్ణ పిలుపు



**గజపతినగరం, మే 7 (ప్రభాత వార్త) :** రాష్ట్రంలోని వైకాపా ప్రభుత్వ పాలనకు ప్రజలు చరమగీతం పాడాలని తెలుగుదేశం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం శివరామకృష్ణ పిలుపు నిచ్చారు. ఆదివారం సాయంత్రం మండలంలోని బంగారమ్మ పేట గ్రామంలో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి వైకాపా ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగేళ్ల కాలంలో వైకాపా ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలం చెందిందన్నారు. రాష్ట్రంలో సామాన్యులు బ్రతికే పరిస్థితి లేదన్నారు. నిత్యవసర వస్తువుల దగ్గర నుంచి ప్రతి వస్తువు ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయన్నారు. మరోవైపు రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతుందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఈ రాష్ట్రానికి చంద్రబాబు లాంటి అనుభవజ్ఞులైన వ్యక్తి ముఖ్యమంత్రి కావాల్సి న అవసరం ఎంతైనా ఉందన్నారు. రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలను జగన్మోహన్ రెడ్డి నిర్వీర్యం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నేతలు గోవింద, జగ్గినేని సత్తిబాబు, లంక చిన్నంనాయుడు, మిత్తి రెడ్డి వెంకటరమణ పాల్గొన్నారు.

# చీపురుపల్లి డిఎస్పీగా బాధ్యతలు చేపట్టిన చక్రవర్తి



**రాజాం, మే 7 ప్రభాతవార్త :** చీపురుపల్లి డిప్యూటీ సూపరెంటెండెంట్ ఆఫ్ పోలీస్ అధికారిగా ఏ.ఎస్ చక్రవర్తి గురువారం బాధ్యతలు చేపట్టారు. ఆయన గతంలో రాజాం సర్కిల్ ఇన్స్పెక్టర్ పనిచేశారు. శాంతి భద్రతల విషయంలో రాజీపడేది లేదని తెలియజేశారు. పోలీస్ స్టేషన్ వచ్చిన వాళ్లకు మర్యాద పూర్వకంగా సేవలు చేయడానికి పోలీస్ ఫ్రెండ్ లింగ్ వ్యవస్థను బలోపతం చేస్తామని తెలిపారు.

### ఎల్.కోట శాఖా గ్రందాలయంలో

# ఉచిత వేసవి శిక్షణా శిబిరాలు

**లక్కవరపుకోట, మే 7 ప్రభాతవార్త :** మండల కేంద్రం లోని ప్రభుత్వ శాఖా గ్రంధాలయంలో జూన్ మే 8 నుంచి జూన్ 11 వరకు విద్యార్థులకు వివిధ అంశాలకు సంబంధించి శిక్షణ ఇచ్చేందుకు వేసవి శిక్షణ శిబిరాలు నిర్వహిస్తున్నట్లు గ్రంధాలయ అధికారి డి.శ్రీధర్ తెలిపారు. ఈ శిబిరాలలో కథలు కథనాలు పుస్తక సమీక్షలు చిత్రలేఖనం పేపర్ ఆర్ట్ ,థియేటర్ ఆర్ట్ వంటి సృజనాత్మక విషయాలు నిపుణులైన శిక్షకులు ద్వారా ఇప్పించడం జరుగుతుంది అని ఆయన తెలిపారు. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 వరకు 1 నుంచి 10 వ తరగతి వరకు చదివే పిల్లలు ఈ శిబిరం లో పాల్గొనవచ్చున్నారు తల్లిదండ్రులు ఉపాధ్యయులు పిల్లలను ఈ శిబిరానికి వచ్చేలా ప్రోత్స హించాలని విజ్ఞప్తి చేశారు.

# రామమందిర ప్రతిష్ట మహోత్సవాల్లో ఎమ్మెల్యే



**బాడంగి, మే 7 ప్రభాతవార్త :** మండలంలో రేజేరు గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీరామ మందిర ప్రతిష్ట మహోత్స వాలు గత మూడు రోజులుగా ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్, ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు స్థానిక ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు హాజరై సీతారమ కల్యాణోత్స వంలో పాల్గొని సీతారాముల వారికి ప్రత్యేక పూజలు చేసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే సర్పంచ్ గ్రామ సహయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెట సర్పంచ్ బొమ్మినాయుడు, వెంకటనాయుడు, వైస్ ఎంపిపి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## విశాఖపట్నం స్మార్ట్‌సిటీ లైన్స్‌క్లబ్ రక్తదాన శిబిరం

జగదాంబ,మే 7,ప్రభాతవార్త




విశాఖపట్నం స్మార్ట్‌సిటి లైన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం కార్యక్రమాన్ని ఆదివారం మండల ప్రజాపరిషత్ స్కూల్ చెల్లూరు విజయనగరం వద్ద నిర్వహించారు.దీనిలో భాగంగా రక్తదాన శిబిరంతో పాటు మొక్కలు నాటే కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా లయన్స్ డిస్ట్రిక్ట్ క్యాబినెట్ సెక్రటరీ లయన్స్ జానకిదేవి, డిస్ట్రిక్ట్ క్యాబినెట్ ట్రెజరర్ లయన్ యు.ప్రకాష్, క్లబ్ ప్రెసిడెంట్ లయన్ త్రినాధరావు, ట్రెజరర్ లయన్ ఐఎస్ఎన్ రాజు, లయన్ సిహెచ్ చంద్రశేఖర్, లయన్ జి.శంకర్రావు, లయన్ కోట్ల దిలీప్, లయన్ ఎం.హరికి పాల్గొని ఈ కార్యక్రమాన్ని ప్రజల సహకారంతో విజయవంతంగా నిర్వహించారు.

## బ్రిటీషర్ల గుండెల్లోకి దూసుకుపోయిన విప్లవ బాణం అల్లూరి సీతారామరాజు

### సంఘ సేవకులు డాక్టర్ జహీర్ అహ్మద్

జగదాంబ, మే 7,ప్రభాతవార్త



శ్రీస్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థలో విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా, సంస్థ గౌరవాధ్యక్షులు డాక్టర్ జహీర్ అహ్మద్ అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీతారామరాజు బ్రిటీషర్ల గుండెల్లోకి దూసుకుపోయిన ఒక విప్లవ బాణంగా కొనియాడారు.భారత స్వాతంత్ర్య చరిత్రలో ఒక మహోజ్వల శక్తి, సాయుధ పోరాటం ద్వారానే స్వాతంత్ర్యం వస్తుందని నమ్మి తన ప్రాణాలర్పించిన మహావీరుడు సీతారామరాజు అన్నారు. అల్లూరి సీతారామరాజు జీవిత చరిత్రను విద్యార్థులకు తెలియచేసి దేశభక్తిని విద్యార్థుల్లోను, యువతలో దేశభక్తిని పెంపొందించాలని పిలుపునిచ్చారు. పార్లమెంట్ భవనంలో అల్లూరి సీతారామరాజు విగ్రహాన్ని అల్లూరి జయంతి నాటికైనా ఏర్పాటుచేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు సూరాడ అప్పారావు రౌండ్ టేబుల్ సంస్థ చైర్మన్ మక్సుదఅహ్మద్, సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## కడుపుబ్బ నవ్వించిన కామెడీక్లబ్‌లు

జగదాంబ, మే 7,ప్రభాతవార్త



లాఫ్టర్స్ ఫన్‌క్లబ్ వినోదలహరి ఆధ్వర్యంలో ప్రపంచ నవ్వుల దినోత్సవంను పురస్కరించుకుని డాబాగార్డెన్స్ అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో విశాఖలో ఉన్న అన్నికామెడీ క్లబ్‌లు ఒకే వేదికపై కామెడి స్కిట్‌లు, జోక్స్‌తో నవ్వుల ప్రవాహాన్ని సృష్టించారు.ఈ నవ్వుల ప్రాంగణంలో లాఫ్టర్స్ ఫన్ క్లబ్, విశాఖహ్యూమర్ క్లబ్, క్రియేటివ్ కామెడీక్స్, హాస్యప్రియా కామెడీక్లబ్, ఫ్రెండ్స్ కామెడీక్లబ్, మాస్య దర్బార్, బాబాయ్ లాఫింగ్‌క్లబ్, అనకాపల్లి లాఫింగ్‌క్లబ్ డాక్‌యార్డ్ కల్చరల్‌క్లబ్‌లు పాల్గొని విశాఖ నగర ప్రజలను కడుపుబ్బ నవ్వించారు.



ఈ కార్యక్రమంలో ంసస్థ అధ్యక్షులు జి.త్రినాథ్, ప్రముఖ సినీ నటులు గౌరవాధ్యక్షులు ఐ.ప్రసన్నకుమార్, వ్యవస్థాపక కార్యదర్శి , గిన్నీస్‌వరల్డ్ రికార్డ్ హోల్డర్ కోరుకొండరంగారావు, గౌరవ సలహాదారు జవ్వాది లక్ష్మి, ఉపాధ్యక్షులు పి.సత్తిపండు (జబర్దస్త్) ఉపాధ్యక్షులు పి.ప్రవీణ్‌కుమార్, సంయుక్త కార్యదర్శి పికె.దుర్గాప్రసాద్, సంయుక్తకార్యదర్శి ఎస్.శ్రీధర్, కోశాధికారి డా.ఎస్ఎస్ఆర్ కృష్ణారావు ,విశాఖనగర అభిమానులు, హాస్యప్రియులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అన్ని హ్యూమర్ క్లబ్‌లు ఒకే వేదికపై నవ్వులు పండించడం కళల పట్ల ఆసక్తికి నిదర్శనం

జగదాంబ,మే 7,ప్రభాతవార్త




ప్రపంచనవ్వుల దినోత్సవం సందర్భంగా ఫ్రెండ్స్ కామెడీక్లబ్, హైదరాబాద్ హ్యూమర్‌క్లబ్ సంయుక్త నిర్వహణలో ఆదివారం ఉదయం పది గంటలనుండి మధ్యాహ్నం 1 గంట వరకు'వినోదాల విందు' కార్యక్రమాన్ని ద్వారకానగర్ పౌరగ్రంధాలయం కాన్ఫరెన్స్ హాల్లో కళాకారులు ఎం.వి.సుబ్రహ్మణం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.దీనిలో భాగంగా స్థానిక అన్ని హాస్యక్లబ్‌లు విశాఖహ్యూమర్‌క్లబ్, ఫ్రెండ్‌సకామెడీక్లబ్, హాస్యప్రయాకామెడీక్లబ్, లాఫ్టర్స్ ఫన్‌క్లబ్, హైదరాబాద్ హ్యూమర్‌క్లబ్, విశాఖరత్న హాస్యక్లబ్,అనకాపల్లి లాఫింగ్‌క్లబ్‌హాస్యదర్బారు, బాబాయ్‌లాఫింగ్‌క్లబ్‌వారిచే లఘునాటికలు ఫ్లైఓవర్, గాడిద కొడుకు, ఐఎస్ ఐపిఎస్, సాంకేతిక లోపం,పాజిటివ్ సూపర్‌క్లయింట్, డాక్టర్-పేషెంటు,ఊరకనే ఎటిఎంలుప్రదర్శించి నవ్వులు పూయించారు. ప్రత్యేక ఆకర్షణగా 'జబర్దస్త్ ప్రకాష్' ముందుగా ఇటీవల మరణించిన అల్లురమస్‌కు శ్రద్ధాంజలి ఘటించారు.ప్రదర్శించిన కళాకారులు, యం.వి.సుబ్రహ్మణ్యం,జబర్దస్త్ ప్రకాష్,ఎల్ఎస్ఆర్ మూర్తి, కెఆర్‌కె మూర్తి,రమణలక్ష్మి,నాగలక్ష్మి, మోహన్‌కృష్ణ,శారద, రంగారావు, త్రినాధ్,రావిగోపీకృష్ణ,శివజ్యోతి, భానుప్రకాష్, ఇమందిఈశ్వరరావు,మల్లిక, నాగగణేష్, నాగరాజు, దామోదర్, అన్వేష పాల్గొన్నారు. అతిధులుగా నందూరి రామకృష్ణ,దాసరి సాంబశివరావు, ఎన్.నాగేశ్వరరావు, తిలక్‌పట్నాయక్, డా.పురుషోత్తమ్, బి.మాల్యాద్రి, బాదం గీరుసాయి, పాల్గొని శృాలువా, మెమెంటోతో కలాకారులను సత్కరించి, అన్ని హ్యూమర్ క్లబ్‌లు ఒకచోట చేరి ప్రదర్శించడం కళలపట్ల వారి ఆసక్తికి నిదర్శనం అని కొనియాడారు.

## సంఘటిత, అసంఘటితరంగ సమస్యల పరిష్కారానికే ఎల్-20

### అఖిల భారత బిఎంఎస్ అధ్యక్షుడు హిరణ్మయి పాండే

జగదాంబ, మే 7,ప్రభాతవార్త



దేశవ్యాప్తంగా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికే ఎల్20 నిర్వహించనున్నట్టు అఖిలభారత బిఎంఎస్ అధ్యక్షుడు హిరణ్మయి పాండే తెలిపారు. కార్మికులు సమస్యలు తెలుసుకునేందకు షీలాగనగర్‌లో బివికె ఆడిటోరియంలో ఆదివారం ఆయన ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జి-20కి అనుగుణంగా సెప్టెంబర్‌లో ఎల్20 నిర్వహిస్తున్నామని, దేశవ్యాప్తంగా ఏళ్ళ నుంచి బిఎంఎస్‌కె అత్యధిక సభ్యత్వం ఉండడంతో తమకు ఈ అవకాశందక్కిందని ఆయన స్పష్టం చేసారు. ఎల్-20 సదస్సులో పలు తీర్మానాలు ప్రవేశపెట్టనున్నట్టు తెలిపారు.కార్మికులందరికి సామాజిక భద్రత కల్పించాలని, కనీస వసతులు ఏర్పాటు చేయాని, నియామకాల్లోను కొంత అన్యాయం జరుతుందని, రిటైర్‌మెంట్ తర్వాత సగం జీతాన్ని పెన్షన్‌గా ఇవ్వాలనే తీర్మానాన్ని పెడుతున్నట్టు ఆయన తెలిపారు.పురుషులతో సమానంగా మహిళలకు హక్కులు కలిప ంచాలని,ఇప్పుడున్న 33 శాతం రిజర్వేషన్‌కు బదులుగా 50 శాతం అమలు చేయాలని డిమాండ్‌చేసారు. 19 దేశాల్లోఇప్పటికేరూపాయి మారకాన్ని అంగీకరించారని, మరో 86దేశాల్లో చెలామణి చేస్తామని ఆయన దేశాలు మందుకొచ్చాని, దీంతో డాలర్‌పై ప్రభావం పడనుందని, రూపాయి వలువ పెగనుందని పాండే తెలిపారు. దీనివల్ల కెరెన్సీ మార్చుకునే పరిస్థితులుకారకపోవచ్చన్నారు. కార్మికులంతా తమ సమస్యలను ఎప్పటికప్పుడు బిఎంఎస్ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఎంఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు మళ్ళ జగదీశ్వరరావు, సంఘం విశాఖ జిల్లా అధ్యక్షుడు రొక్కం సురేష్‌కుమార్, రాష్ట్రప్రధాన కార్యదర్శిఎంవిఎస్ నాయుడు, ఆర్టీసి పెన్షనర్ల అధ్యక్షుడు రాయ్‌తోపాటు సుమారు 500 మంది కార్మికులు పాల్గొన్నారు.

## అంబరాన్నంటిన అల్లూరి శతవర్ధంతి వేడుకలు

### అల్లూరి యువజన సంఘం, బిజెపి, టిడిపి ఆధ్వర్యంలో నివాళి

కొయ్యూరు, మే 7, ప్రభాతవార్త



ఆదివారం మండలకేంద్రంతో పాటు, మంపలో అల్లూరి సీతారామరాజు శతవర్ధంతి వేడుకలు అంబరాన్నంటాయి. అల్లూరి సీతారామరాజు యువజన సంఘం, బిజెపి, టిడిపి ఆధ్వర్యంలో వేర్వేరుగా నేతలు అల్లూరివిగ్రహాలకు పూలమాలలువేసి నివాళులర్పించారు. మాజీఎమ్మెల్సీ పివిఎన్‌మాధవ్ నేతృత్వంలో బిజెపిశ్రేణులు అతిభారీకాన్వాయ్‌గా వచ్చి మంపలో అల్లూరివిగ్రహానికి నివాళులర్పించడం చూపరులను ఆకట్టుకుంది. అల్లూరి యువజనసంఘ వ్యవస్థాపక అధ్యక్షులు పడాల వారభద్రరావు, సభ్యులు శ్యామలవరలక్ష్మి,మాకాడబూర్గులయ్య తదితరుల నేతృత్వంలో మంపలో అల్లూరివిగ్రహానికి పూలమాలలువేసి, నివాళులర్పించి మహిళలకు చీరలు పంపిణీచేసారు. అలాగే టిడిపినేతలు అనిశెట్టిచిరంజీవి, తోటదొరబాబు, గొలిసింగిసత్యనారాయణ, బి.శివరామరాజు తదితరుల నేతృత్వంలోనూ వేర్వేరుగా అల్లూరివిగ్రహాలకు పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు.

## విప్లవ వీరుడు అల్లూరికి ఘన నివాళులర్పించిన నగర మేయర్

విశాఖపట్నం, మే 7 ప్రభాతవార్త

మన్యం ప్రజల ఆశాజీవి, సాయుధ పోరాట వీరుడు, బ్రిటిష్ వారి వెన్నులో వణుకు పుట్టించిన ఆంధ్ర రాష్ట్ర ధీరుడు, మన్యం వీరుడు, దివంగత శ్రీ అల్లూరి సీతారామరాజు అని, అటువంటి మహోన్నతమైన వ్యక్తి శ్రీ అల్లూరి సీతారామరాజు వారి 99వ వర్ధంతి నేడు గౌరవప్రదంగా జరుపుకుంటున్నామని విశాఖ నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి అన్నారు. ఆదివారం ఆమె జీవీఎంసీ డిప్యూటీ మేయర్లు జియ్యాని శ్రీధర్, కట్టమూరు సతీష్, జీవీఎంసీ కమిషనర్ సి.ఎం సాయికాంత్ వర్మ, ఉత్తర నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త, నెడ్కాప్ చైర్మన్ కె.కె. రాజు, కార్పొరేటర్ అనిల్ కుమార్ రాజు, జీవీఎంసీ అధికారులతో కలిసి నగరంలో గల పార్క్ హోటల్ జంక్షన్ నందు ఉన్న అల్లూరి సీతారామరాజు వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ గొప్ప ఉద్యమ స్ఫూర్తి దారుడైన అల్లూరి సీతారామరాజు చిన్న వయసులో సాయుధ పోరాటంలో ప్రాణాలను కోల్పోవడం ఈ దేశానికి ఎన్నటికీ తీరని లోటు అని అన్నారు. గిరిజన వాసులు, మన్యం జీవుల శ్రేయస్సుకు, వారి హక్కుల కోసం ఆయన బ్రిటిష్ వారితో నిరంతరం పోరాటం చేసేవారన్నారు. బ్రిటిష్ పాలనలో రాంపా, గెరిల్లా యుద్ధాలలో పాల్గొని మన దేశ ప్రజలకు, మన్యం ప్రజలకు స్వేచ్ఛను అందించారన్నారు. అటువంటి మహా వీరునికి చిరస్థాయి జ్ఞాపికగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వై.యస్ జగన్మోహన్ రెడ్డి, ఆ వీరుని పేరు మీదున అల్లూరి సీతారామ రాజు జిల్లాగా ఒక జిల్లాను ఆంధ్ర రాష్ట్రంలో ఏర్పాటు చేయడం వలన, నిరంతరం ఈ దేశ ప్రజలు వారి పేరును స్మరించుకుంటూ ఉంటున్నారన్నారు. ఇప్పటికీ అల్లూరి సీతారామరాజు వారి కథలను పాఠ్య పుస్తకాల్లో ఈ నాటి విద్యార్థినీ విద్యార్థులు చదువుకుంటూ స్ఫూర్తిని పొందు తున్నారన్నారు. అంతటి మహోన్నతమైన వ్యక్తికి ఈరోజు ఘన నివాళులు అర్పించుకోవడం మన అందరి అదృష్టంగా భావించాలని మేయర్ పేర్కొన్నారు.

## నియోజకవర్గ స్థాయిలో టెన్త్ ఫస్ట్ వచ్చిన విద్యార్థులను అభినందించిన డిప్యూటీ సీఎం ముత్యాల నాయుడు

దేవరాపల్లి, మే 7, ప్రభాతవార్త

తిమిరాం గ్రామంలోని మదర్ థెరిస్సా హైస్కూల్ విద్యార్థులు పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. పోతల భానుచందర్ (590), తుంపాల బాలాజీ (580), గేదెల హర్షిత (577), ఆడారి సుధా (577) మార్కులు సాధించి మాడుగుల నియోజకవర్గంలో ఉన్న అన్ని పాఠశాలలో కంటే అత్యధిక మార్కులు పొందుకున్నారని కరస్పాండెంట్ అప్పాల నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా తారువలోని డిప్యూటీ సీఎం క్యాంప్ కార్యాలయంలో ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు సదరు విద్యార్థులను అభినందించి వారిని ఘనంగా సత్కరించి మరింత ఉన్నత చదువులు చదవాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ ఎంపిపి కిలపార్తి భాస్కరరావు పాల్గొన్నారు.

## చెప్పిన పని చేశాకే ఓట్లు అడుగుతా!

అనకాపల్లి, మే 7 ప్రభాతవార్త

"చెప్పిన పని చేశాకే మీ దగ్గరికి వచ్చి ఓట్లు అడుగుతాను. పని చేయకపోతే మీరు నాకు ఓటేయకండి.." అని అనకాపల్లి మండలం మూలపేట గ్రామస్తులతో రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్న మాటలు ఇవి. ఈ గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఆదివారం జరిగింది. ఇందులో పాల్గొన్న మంత్రి అమర్నాథ్ గడప గడపకు వెళ్లే సమయంలో ఒక వీధిలో తాము చాలాకాలంగా రోడ్లు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని స్థానికులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. రోడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని మంత్రి చెప్పారు. గత ప్రభుత్వంలో తాము చాలాసార్లు ప్రజా ప్రతినిధులకు చెప్పామని, అయినా ఇప్పటికీ తాము రోడ్లకు నోచుకోలేకపోతున్నామని వారు వాపోయారు. దీనిపై స్పందించిన మంత్రి అమర్నాథ్ ఈ ప్రాంతానికి తాను రోడ్లు వేయిస్తానని, రోడ్లు వేసిన తరువాతే మీ దగ్గరికి వచ్చి ఓట్లు అడుగుతానని, ఒకవేళ రోడ్లు వేయలేకపోతే తాను మీ దగ్గరికి వచ్చి ఓట్లు అడగనని చెప్పారు. ఆయన మాటలు విన్న గ్రామస్తులు ఆశ్చర్యపోయారు. గ్రామాలలోని సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించడం కోసమే తాను చర్యలు తీసుకుంటున్నానని అమర్నాథ్ చెప్పారు. 'అన్ని సమస్యలను ఒకేసారి పరిష్కరించలేను కదా?' దశలవారీగా సమస్యలన్నిటిని పరిష్కరిస్తానని అమర్నాథ్ చెప్పారు. ఈ గ్రామంలో 20 లక్షల రూపాయలతో తక్షణం రోడ్ల నిర్మాణ పనులు చేపట్టాలని, మరొక పది లక్షల రూపాయలతో కాలువల నిర్మాణాలు చేపట్టాలని మంత్రి అమర్నాథ్ అధికారులకు అక్కడికక్కడే ఆదేశాలు జారీ చేశారు. జలజీవన్ మిషన్లో భాగంగా ఇంటింటికి మంచినీటి కొళాయి ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. అలాగే శారదనగర్ బ్రిడ్జి నుంచి సత్యనారాయణపురం రైల్వే అండర్ బ్రిడ్జి మీదుగా మూలపేటకు రోడ్డు కావాలని స్థానికులు మంత్రి అమర్నాథ్‌ను కోరగా త్వరలోనే ఈ రోడ్డు నిర్మాణం చేపడతామని చెప్పారు. అలాగే గంగాలమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి నిధులు కేటాయించాలని వారు కోరారు. గ్రామంలో లబ్ధిదారులకు పథకాలు ఏ విధంగా అందుతున్నాయో అడిగి తెలుసుకున్నారు. అర్హత ఉండి ఇంకా పథకాలు అందని వారిని గుర్తించి పథకాలు అందేలా చూడాలని మంత్రి అమర్నాథ్ అధికారులకు సూచించారు. గ్రామంలో కొండల మీద నివసిస్తున్న వారి ఇళ్లకు కూడా మంత్రి నడిచి వెళ్లి వారికి మంజూరైన పథకాలకు సంబంధించిన బ్రోచర్లను అందజేశారు. అనంతరం మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ గత ప్రభుత్వాలు గ్రామ సమస్యలను ఏమాత్రం పట్టించుకోలేదని, గ్రామస్తుల మొర వినలేదని దీని ఫలితంగా గ్రామాల్లో సమస్యలు పేరుకు పోయాయని అన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిధులకు వెనకాడకుండా అభివృద్ధే మంత్రంగా ఒక్కో పనిని చేసుకువస్తున్నామని, ఈ మార్పును ప్రజలు గుర్తించాలని కోరారు. పేదల బతుకుల్లో వెలుగు నింపేందుకు జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం మరిన్ని సంక్షేమ పథకాలను అమలు చేయనుందని ఆయన చెప్పారు. గతంలో ఏ మంత్రి అయినా ఇలా గ్రామాలకు వచ్చి ప్రజల కష్టసుఖాలు తెలుసుకున్నారా? అని అమర్నాథ్ ప్రశ్నించారు. అభివృద్ధి చేసి చూపిస్తున్నాం కనుకే ప్రజా ప్రతినిధులమంతా ధైర్యంగా గడప గడపకు రాగలుగుతున్నామని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి అమర్నాథ్ గ్రామంలోని వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్‌ను సందర్శించారు.

## పాడేరులో భారీ వర్షాలు

పాడేరు, మే 7,ప్రభాతవార్త

పాడేరులో ఆదివారం కురిసిన భారీ వర్షానికి పాడేరు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి సమీపంలో ఉన్న భారీ చెట్టు కూలిపోయింది. ఈ చెట్టు కలెక్టర్ కార్యాలయం రోడ్డుపై కూలిపోగా ప్రహరీగోడ పాక్షికంగా దెబ్బతినగా కుమ్మరిపుట్టు అటవీశాఖ నర్సరీ గోడ చెట్టు పడటంతో గోడ కూలిపాయింది. అలాగే పాడేరు ఘాట్‌లో భారీ వృక్షం కూలిపోయింది. దీంతో చెట్టు రోడ్డుకు అడ్డంగా పడటంతో చెట్టును కొంతభాగం కట్ చేసి ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా చేశారు. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో ప్రజలు ఇబ్బందులకు గురౌతున్నారు.

### శ్రీ మోదకొండమ్మ తల్లి జాతర ...

5వ పేజీ తరువాయి....

శతకం పట్టు వద్ద నుండి అనుపుత్సవం ఊరేగింపు కార్యక్రమంలో పులి వేషాలు, పూసల డాన్స్, శక్తి వేషాలు, తీన్మార్, ముందు ముందు సామాగ్రితో ఊరేగింపు మరియు దింస నృత్యాలతో అమ్మవారి ఊరేగింపు కార్యక్రమం అత్యంత వైభవంగా జరుగుతుందని ఈ జాతరకు విచ్చేసే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి కొర్రకాసులమ్మ ఎంపీటీసీ కొమ్మరమ, వైయస్ సర్పంచ్ కూడిదాసు గోవింద్ టిడిపి మండల కార్యదర్శి సిగం సూర్యకాంతం, వర్తక సంఘం అధ్యక్షులు కోరుబిల్లి ప్రవీణ్ కుమార్, ఉత్సవ కమిటీ కార్యదర్శి దుర్గాప్రసాద్ ,గ్రామస్తులు లక్ష్మణ్ రామయ్య, వెంకట్ పాల్గొన్నారు.

## సీమాట్స్ ఇంజనీరింగ్ వార్షిక సవీతా డిసిప్లినరీ పరిశోధన సమావేశం

విశాఖపట్నం,మే 7,ప్రభాతవార్త



సీమాట్స్ ఇంజనీరింగ్ (ఎస్ఎస్ఇ) తమ వార్షిక సవీతా ట్రాన్స్ డిసిప్లినరీ వార్షిక పరిశోధన సమావేశాన్ని చెన్నైలోని సవీతా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ అండ్ టెక్నికల్ సైన్సెస్ వద్ద నిర్వహించిందని సిమాట్స్ డైరెక్టర్ డాక్టర్ రమ్యదీపక్, సిమాట్స్ ఇంజనీరింగ్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి.రమేష్,వెల్లడించారు. భవిష్యత్‌పై దృష్టి కేంద్రీకరించిన పరిశోధనా సదస్సుగా ఆవిష్కరణ సృజనాత్మకతపై సీమాట్స్ ఇంజనీరింగ్ దీనిని నిర్వహిచడంతోపాటుగా ఇంజనీరింం సాంకేతికత అభివృద్ధిని లక్ష్యంగా చేసుకుందన్నారు. సవీతాట్రాన్స్‌డిసిప్లినరీ యాన్యువల్ రీసెర్చ్ (స్టార్) సదస్సులో 100 మంది అత్యుత్తమ పోస్టర్స్‌కు సర్టిఫికేట్లు మెడల్స్‌ను సిమీట్స్ చాన్సలర్ డాక్టర్ ఎన్ఎం వీరయ్యన్ అందచేసారు. ఈ సదస్సులో దాదాపు 1000 మంది తమ పోస్టర్లను ప్రదర్శించారు.

## సంకీర్తనా సార్వభౌముడు అన్నమయ్య



జగదాంబ,మే 7,ప్రభాతవార్త

శృతిలయ సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్నజీయర్‌స్వామివారి మంగళా శాసనాలతో అన్నమాచార్యుని 615వ జయంతి సందర్భంగా 'బ్రహ్మకడిగిన పాదము' పేరిట అన్నమాచార్య సంకీర్తన పోటీలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా పబ్లిక్ లైబ్రరీ కార్యదర్శి డిఎస్ వర్మ హాజరయ్యి జ్యోతిని వెలిగించి అన్నమాచార్య సంకీర్తన పోటీలను ప్రారంభించారు.అనంతరం ఆయనప్రసంగిస్తూ వాగ్గేయకారునిగా శ్రీవెంకటేశ్వరస్వామి వారి సేవలో తరించిన అన్నమయ్య సంకీర్తన సార్వభౌమునిగా నిలిచారని పేర్కొన్నారు. నాలుగు విభాగాలుగా నిర్వహించిన అన్నమాచార్య సంకీర్తన పోటీలకు అధిక సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు ,గురువులు హాజరయ్యారు. కార్యక్రమంలో శృతిలయ సంస్థ అధ్యక్షులు వి.ప్రభాకర్, సిహెచ్‌వి సత్యనారాయణ , కళారంగ సంస్థల గౌరవాధ్యక్షుడు కొణతాల రాజు, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్, ఎస్ఎస్ఎన్ రాజు, సన్‌మూర్తి, పుండరీకుమార్,మేడామస్తాన్‌రెడ్డి, చెన్నా తిరుమల రావు, ఫణిస్వామి, సుబ్రహ్మణ్యం, జెఎస్ ప్రసాద్ న్యాయనిర్ణేతలు, కళాభిమానులు, కళాకారులు, కళారంగ ప్రముఖులు పాల్గొన్నారు.

## మేయర్‌ను కలిసిన సాంస్కృతిక విభాగం డైరెక్టర్

ఆరిలోవ, మే 7, ప్రభాతవార్త



ఆంధ్ర రాష్ట్ర సాంస్కృతిక విభాగం డైరెక్టర్ ధూళి రఘు ఆదివారం పెదగదిలి గ్రామ సంఘం సభ్యులు, గ్రామస్తులతో కలిసి మేయర్ క్యాంప్ ఆఫీసు వద్ద నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి శ్రీనివాస్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. పార్టీ అధిష్టానం తనపై ఎంతో నమ్మకంతో ఇచ్చిన ఇంతటి బాధ్యతను సద్వినియోగం చేసుకొని పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని మేయర్‌కు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు బొట్ట అప్పలరాజుతో పాటు గ్రామ సంఘం పెద్దలు పాల్గొన్నారు.

## కాశీ తదితర ఆధ్యాత్మిక యాత్రలు ముగించుకుని వచ్చిన వివేకానంద సంస్థ సభ్యులు

### నేడు కాశీ, గంగా ప్రసాదం, మహాన్నదానం



జగదాంబ,మే 7,ప్రభాతవార్త

కాశీ తదితర ఆధ్యాత్మిక యాత్రలను ముగించుకుని వచ్చిన సందర్భంగా వివేకానంద సంస్థ వారు అన్నదానం, వస్త్రదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ప్రముఖ సంఘసేవకులు ద్రోణంరాజు శ్రీవత్సవ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖపట్నంలోనే కాకుండా గంగాపుష్కరాల్లో,త్రివేణి సంగమం వద్ద 3 రోజులపాటు అన్నదానం నిర్వహించిన వివేకానంద సంస్థ వారి సేవలు ఎంతో గొప్పవని, ఇది చాలా అభినందించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు సూరాడ అప్పారావు, వారి తల్లి సూరాడ దనయమ్మ, సంస్థ సభ్యులు పాల్గొన్నారు.రేపు 8వ తేదీ కాశీ,గంగా ప్రసాదం మహాఅన్నదాన కార్యక్రమంను నిర్వహిస్తున్నట్టు సమస్త నిర్వాహకుల తెఇపారు.ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని స్వామి వివేకానంద సంస్థ సభ్యులు కోరారు.

## అల్లూరి ఆశయస్ఫూర్తితోనే సిఎం జగనన్న పాలన స్మారకమందిరాల అభివృద్ధికి మరింత కృషి చేస్తాం

### అల్లూరి శతవర్ధంతి వేడుకల్లో ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, ఐటిడిఏపిఓ, జెడ్పీ చైర్మన్

కొయ్యూరు, మే 7, ప్రభాతవార్త



మన్యంవీరుడు అల్లూరి సీతారామరాజు ఆశయాలకు అనుగుణంగానే నేడు ముఖ్యమంత్రి జగన్‌పాలన సాగుతోందని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లిభాగ్యలక్ష్మి, జిల్లాపరిషత్‌చైర్మన్ జల్లి సుభద్ర అన్నారు. ఆదివారం మండలంలోని రాజేంద్ర పాలెం అల్లూరిస్మారకమందిరంవద్ద అల్లూరిశతవర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో పాల్గొన్న వారు మాట్లాడుతూ-పేదవాడికి తినడానికితిండి, కట్టుకోవడానికిబట్ట, ఉండటానికి గూడు, భూమిపై హక్కు ఉండాలన్నదేనాడు అల్లూరిసీతారామరాజు పోరాటలక్ష్యమని, నేడు సిఎంజగన్ సంక్షేమంపేరుతో ప్రతిపేదవాడిఇంట ఆనందం ఉండేలా పాలనసాగిస్తూ అల్లూరి ఆశయాలను నెరవేరుస్తున్నారని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి అన్నారు. కాగా స్మారకమందిరాల అభివృద్ధికి తనవంతుసహకారం అందిస్తూ



స్మారకమందిరంవద్ద స్టేజి నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని జెడ్పీజైర్మన్ సుభద్ర హామీఇచ్చారు. ఇక పాడేరు ఐటిడిఎపిఓ అభిషేక్ మాట్లాడుతూ నాడు అల్లూరిఫోరాట ఫలితమే నేడు షెడ్యూలు ఏరియా ఏర్పాటు, 1/70 యాక్టు, ఆర్ఓఎఫ్ఆర్‌పట్టాల పంపిణీ, ఉపాధిహామీపనులు అంటూ అభివర్ణించారు. అల్లూరి స్మారక మందిరాలను పర్యాటకప్రాంతాలుగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపడతామన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల విగ్రహాలు, ఫోటోలు, జీవితచరిత్రతో మ్యూజియంలు ఏర్పాటుకు చర్యలుతీసుకుంటామన్నారు. అటుపై గాంగంటందొర, మల్లుదొర కుటుంబీకులను సన్మానించారు. వారికి ప్రభుత్వం ద్వారా తగురీతిలో ఆదుకుంటామని ఎమ్మెల్యేభాగ్యలక్ష్మి హామీఇచ్చారు. అటుపై మంపవెళ్లి అల్లూరి పట్టుబడిన చెరువును వీక్షించి, అల్లూరి విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఇంకా ఎమ్మెల్సీ పాకలపాటిరఘువర్మ, ఎంపిపి బడుగురమేష్, జెడ్పీటిసివారానూకరాజు, వైస్‌ఎంపిపిలు అప్పనవెంకటరమణ, అంబటినూకాలమ్మ, చింతపల్లి ఎఎంసిచైర్మన్ జైతిరాజులమ్మ, పిఎసిఎస్‌చైర్మన్ సుమర్లసూరిబాబు, ట్రైకార్‌డైరెక్టర్లు సుమర్ల సరస్వతి, సుర్లలోవరాజు, రాజవమ్మంగి ఎంపిపి వెంకటలక్ష్మి, వైసిపి మండలాధ్యక్షుడు జల్లిబాబులు, వైసిపినేతలు గాడిసత్యనారాయణ, సర్పంచ్‌లఫోరం అధ్యక్షుడు ముసిలినాయుడు, రీమెలగంగాధర్, స్థానికసర్పంచ్ పీటాసింహాచలం, టిడబ్ల్యు ఇంజనీరింగు ఇఇ,డిఇ,జెఇలు, తహశీల్దార్ తిరుమలరావు, ఎంపిడిఓ మేరీరోజ్, ఎటిడబ్ల్యుఓ క్రాంతికుమార్, ఎపిఎం శ్రీనివాస్, ఎపిఓరాజు పలువురు అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## అల్లూరికి అధికారిక నివాళులు

గొలుగొండ మే 7, ప్రభాతవార్త



విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు నూరవ వర్ధతి వేడుకలు అధికారికంగా నిర్వహించారు. నర్సీపట్నం అర్‌డిఓ జయరావు పాల్గొని అల్లూరి, గంటందొర సమాదులకు, కాంస్య విగ్రహాంకు పూలమాలు వేసి నివాళులు అర్పించారు. మణ్యంలో అల్లూరి నింపిన ఉద్యమ స్ఫూర్తిని ఈ ఈప్రాంత యువత అందర్సంగా నిలవాలన్నారు. గిరిజనులను బ్రిటీష్ వారి బానిస బ్రతుకులు నుండి స్వేచ్ఛావాయువు వైపు నడిచేలా పోరాటం చేసిన మహావీరుడుడని కోనియాడారు. స్మార ప్రదేశాలను అదునీకరిచేందకు ప్రభుత వ్ం ఇప్పటికే ప్రణాలికలు రూపోందిచిదన్నారు. అలాగే పర్యాట ప్రాంతాలగా గుర్తించి ఇప్పటికే రూట మ్యాప్‌లో పర్యాటకులను అకర్షిస్తుదన్నారు. అల్లూరి ఉద్యంపై డాక్యూమెంటరీ రూపోందిచి స్మాకర మందిరంలో ప్రదర్సిస్తున్నామని తెలిపారు. అనతరం సర్పంచ్ లోచుల సుజాత మాట్లాడుతూ ఎఎల్‌పురంలో అల్లూరి సమాదులు,పార్కు ఉండటంతో దేశంలో గుర్తింపు వచ్చిదన్నారు. అలాగే మన్యంలో అల్లూరి చేసిన పోరాటం ఈ ప్రాంతానికి గుర్తింపు వచ్చిదన్నారు. వర్ధంతి,జయంతి వేడుకలు ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తు వస్తుదన్నారు. ఈ కార్యక్రమంలో తాహశీల్ధార్ జిఅనందరావు,ఎస్ఐ ఉపేంద్ర,అర్ఐలు నాగరాజు,మదు,సర్వేర్ చినబాబు,ఎంపిటీసి బుల్లిప్రసాద్,కార్యదర్సులు శ్రినివాస్,రాజేష్‌తో పాటు రెవెన్యూ సిబ్బంది పాల్గోన్నారు.

## సింగరాళ్లపాడులో శ్రీసీతారాముల విగ్రహప్రతిష్ట

కొయ్యూరు, మే7, ప్రభాతవార్త



మండలంలోని చింతలపూడి పంచాయితీ, సింగరాళ్లపాడులో శ్రీసీతారాముల విగ్రహప్రతిష్ఠ కార్యక్రమాన్ని అతివైభవంగా నిర్వహించారు. వేదమంత్రాలతో, ఆటపాటలతో ఎంతోచూడ ముచ్చటగా సందడిగా ఒక వేడుకలా ఈ విగ్రహప్రతిష్ట నిర్వహించారు. ఈ విగ్రహప్రతిష్ట కార్యక్రమంలో సమరసతసేవాఫౌండేషన్ రాష్ట్ర మహిళా విభాగ్ మహిళకన్వీనర్ ఇంద్రాదేవి, పాకలపాటి గురుదేవులు శ్రీశ్రీ రామానందస్వామి, జిల్లాకమిటి సమిరెడ్డిదారకొండ, సమరసతసేవాఫౌండేషన్ మండలకన్వీనర్ మామిడిపోతురాజు, మండల ఆలయకమిటిచైర్మన్ మాదలశ్రీను, మండలధర్మప్రచారక్ సెగ్గె సన్యాసిరావు, మహిళావిభాగ్ సుర్లవరలక్ష్మిదేవి, మాతెబాలమణి, సెగ్గెశ్రీదేవి, గురుభవాని బందారుసోమరాజు, సడ్డావెంకటేశ్వర్లు మాస్టారు, వనవాసీపెద్దలు కొర్రురమణ, పొట్టికజోగిరాజు, సుర్లసత్తిబాబు, ఆలయకమిటిసభ్యులు ఉల్లిసూరిబాబు, ఉల్లిలవరాజు, కొర్రువెంకటేశ్వర్లు, కినబరిబాలరాజు మరియు పలువురు గ్రామపెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

## జూన్ 6,7,8 తేదీల్లో బోడకొండమ్మ తల్లిజాతర

కొయ్యూరు, మే 7, ప్రభాతవార్త

జూన్6,7,8 తేదీల్లో మండలంలోని డౌనూరు బోడకొండమ్మ తల్లి జాతరను అంగరంగవైభవంగా నిర్వహించేందుకు ఉత్సవకమిటి,గ్రామపెద్దలు ఆదివారం నిర్ణయించారు.

## మోదకొండమ్మ తల్లి జాతరకు గట్టి బందోబస్తు ఏర్పాటు

హుకుంపేట, మే 7, ప్రభాతవార్త

హుకుంపేటలో 7,8,9 తేదీల్లో జరుగు మోదకొండమ్మ తల్లి జాతర ఉత్సవాలకు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశామని హుకుంపేట ఎస్సై బి.సతీష్ తెలిపారు. ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఉత్సవాలకు విచ్చేసే భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలుగకుండా సుమారు 60 మంది పోలీస్ సిబ్బందిని, 20 మంది మహిళా పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేశామని తెలిపారు. జాతరలో ఎటువంటి అవంచనీయ సంఘటనలు జరగకుండా గ్రామాన్ని దిగ్బంధంలోకి తీసుకున్నామని ఎప్పటికప్పుడు ప్రతి వారిని క్షుణ్ణంగా పరిశీలించి గ్రామంలోకి వదులుతున్నామని తెలిపారు. అలాగే ద్విచక్ర వాహనాలు గాని, ఆటో రిక్షాలు, కానీ కార్లు, బస్సులు, వెళ్లేందుకు వేరే రహదారులు ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. జాతరలో భక్తులు పలు జాగ్రత్తలు పాటించాలని పిక్ పాకెట్‌లు చిల్లర దొంగతనాలు తదితర సంఘటనలు జరిగే అవకాశం ఉన్నందున భక్తులు తమ విలువైన వస్తువులు ను జాగ్రత్తగా కాపాడు కోవాలని పేర్కొన్నారు. అదే కాక భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలిగిన ఆకతాయిలు అసభ్యకరంగా ప్రవర్తించిన వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని ఆయనకోరారు.



## అల్లూరికి ఘన నివాళి

పీఎం పాలెం, మే 7, ప్రభాతవార్త

7న జాతీయ విప్లవ వీరుడు మన్యం మొన గాడు అయిన అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా పౌర సంక్షేమ సంఘం అధ్యక్షులు నాగోతి సూర్యప్రకాష్ ఆధ్వర్యంలో గణేష్ నగర్‌లో ఉన్న అల్లూరి సీతారామరాజు విగ్రహా కి పూలదండలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బెల్లాపు పాపారావు, శెట్టిపల్లి జగన్మోహన్ రావు, కే.సత్యం, డా.రమేష్, బైపల్లి సతీష్, తోట ఆషా స్వరూప్, కాకి నాగేశ్వరరావు, రఘుపతి, డా.జ్యోతి రాజు ఘనంగా నివాళులర్పించారు.

## 104 ఉద్యోగుల సమస్యలు పరిష్కారంకై నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

అరకులోయ, మే 7, ప్రభాతవార్త



104 ఎంఎంయు ఉద్యోగుల యూనియన్ ఆధ్వర్యంలో సమస్యల పరిష్కారానికై ఈనెల 8వ తేదీ నుండి 14వ తేదీ వరకు దశల వారి జరిగే ఉద్యమ నిరసన కార్యక్రమాన్ని ఉద్యోగులందరూ జయప్ర దం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వి.ఉమామహేశ్వరరావు పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాకముందు 104 ఉద్యోగులకు అనేక హామీలు ఇచ్చి అమలు చేయకపోవడం దుర్మార్గమని తెలిపారు. ఈ మేరకు ఆదివారం అరకువేలి గిరిజన సంఘం కార్యాలయంలో సునీల్ అధ్యక్షతన యూనియన్ అల్లూరి సీతారామరాజు జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం వచ్చిన దగ్గర నుండి ఉద్యోగులు కార్మికులు సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలం అయ్యారని తెలిపారు. సమస్యలు పరిష్కరించవలసింది పోగా ఉద్యమిస్తున్న కార్మికులు ఉద్యోగులపై నిర్బంధాన్ని ప్రయోగిస్తున్నారని ఇది మంచిది కాదని అన్నారు. ఇప్పటికైనా 104 ఉద్యోగులు న్యాయమైన డిమాండ్స్ పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం చర్చలకు ఆహ్వానించి పరిష్కరించాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. యూనియన్ కార్యదర్శి బి రామ్మూర్తి నాయుడు మాట్లాడుతూ ఎనిమిదో తేదీ నుండి దశలవారీ పోరాటం చేయాలని కార్యచరణ చేసినట్లు తెలిపారు. 104ఎంఎంయు సేవలను గతంలో వలే రాష్ట్ర ప్రభుత్వం నేరుగా నిర్వహించాలని, 104 ఉద్యోగులను అప్కాస్‌లో కలపాలని, జీవో నెంబర్ 4459 ప్రకారం పిఎఫ్, ఈఎస్ఐ సక్రమంగా అమలు చేయాలని, డీఎస్సి, ఆర్ఓఆర్ ద్వారా నియమించబడిన సీనియర్ డ్రైవర్స్ 10, 5 సర్వీస్ పూర్తయిన వారికి స్లాబ్ సిస్టం అమలు చేయాలని, ప్రతీనెల వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులను స్థానిక ప్రదేశాలకు బదిలీ ఆకాశం కల్పించాలి, ఫుడ్ అలవెన్స్, ట్రావెల్ అలవెన్స్, మంచిని సదుపాయం కల్పించాలని, వాహనాలను సర్వీసింగ్ చేయించాలని, ఫిట్నెస్, ఇన్సూరెన్స్, ఉద్యోగులకు గ్రూప్ ఇన్సూరెన్స్ కల్పించాలని, వాహన మరమ్మతులకు అడ్వాన్స్ పేమెంట్ ఇవ్వాలని, ఉద్యోగులు యాజమాన్య ప్రతినిధులు ప్రభుత్వ అధికారులతో గ్రీవెన్స్ నిర్వహించాలన్న డిమాండ్లపై జరుగుతున్న ఉద్యమాన్ని ఉద్యోగులందరూ విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో యూనియన్ అధ్యక్షులు సూర్యనారాయణ పడాల్, పి.అప్పలరాజు పాల్గొన్నారు.

## గ్రామీణ శ్రామికుల జీవన విధానంపై సిఐటియు సర్వే



అరకులోయ, మే 7, ప్రభాతవార్త

గ్రామీణ ప్రాంతంలో రోజురోజుకు కార్మికులు పెరుగుతున్న నేపథ్యంలో సిఐటియు ఆధ్వర్యంలో అరకువేలి మండలం పెదల బుడు పంచాయితీ శరభ గూడ గ్రామంలో గ్రామీణ శ్రామికుల సర్వే జరిగింది. దీనిలో భాగంగా ఆదివారం సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి బాలదేవ్ మండల సహాయ కార్యదర్శి కె.మగ్గన్న నాయకులు సహదేవ్ బృందం సర్వేలో పాల్గొని మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో చాలీచాలని వేతనాలతో సంవత్సరానికి సరిపడా పనులు లేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. గ్రామీణ ప్రాంతంలో కూలీ తక్కువ ఉండడం, పనులు దొరకకపోవడం వంటి సమస్యలు తీవ్రంగా ఉన్నాయని, గ్రామీణ ప్రాంతంలో ప్రభుత్వం అమలు చేస్తున్న గ్రామీణ ఉపాధి హామీ పథకం పూర్తిస్థాయి పని కల్పించడం లేదని, పని చేసినా సకాలంలో కూలి అందడం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు నిరంజన్, శరభగుడ ఆశా కార్యకర్త గౌరీ, గ్రామ పెద్దలు సహదేవ్, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.


## ప్రజలను మోసం చేసి నట్టేట ముంచిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి

### మాజీమంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు

నర్సీపట్నం, మే 7, ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా నర్సీపట్నం నియోజకవర్గం నాతవరం మండలం మర్రిపాలెం గ్రామంలో ఇదేం ఖర్మ ఈ రాష్ట్రానికి కార్యక్రమంలో మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు పాల్గొన్నారు. నాతవరం మండలం మర్రిపాలెం గ్రామంలో డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన రాజ్యాంగం రాష్ట్రంలో ఎక్కడ అమలు కావట్లేదని రానున్నది తెలుగుదేశం ప్రభుత్వం అని అప్పుడు రాజ్యాంగం అంటే ఏమిటో తెలియజేస్తామని అన్నారు. మర్రిపాలెం గ్రామపంచాయితీలో ఇంటింటికి తిరుగుతూ వైసిపి చేస్తున్న మోసాలను కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రజలకు వివరిస్తూ అయ్యన్నపాత్రుడు ముందుకు సాగారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభను నుంచి అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ మూడు దశల్లో రాష్ట్ర వ్యాప్తంగా సంపూర్ణ మద్యపాన నిషేధం అమలు చేస్తామని జగన్ హామీ ఇచ్చారు. మాటనిలబెట్టుకోకపోగా, రాష్ట్రంలోని ప్రైవేట్ మద్యంయజమానులను, గుత్తాధిపత్య మద్యం విక్రయాలను స్వాధీనం చేసుకున్నారు. ప్రభుత్వ దుకాణాల్లో విపరీతమైన ధరలు, కల్తీ మద్యం కారణంగా పేద ప్రజల జీవితాలతో ఆడుకుంటూ జగన్ కోట్ల రూ తమ బినామీలకు కలిసి తాడేపల్లిప్యాలెస్ ఖజానాను నింపుకునే పనిలో పడ్డారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా తెస్తానని జగన్ హామీ ఇచ్చారు. ఇపుడు 22 మంది ఎంపీలు ఉన్నా ప్రత్యేక హోదా అంశాన్ని పార్లమెంట్లో ప్రస్తావించే ధైర్యం జగన్ కు లేదు. హత్య చేయించిన జగనకు లేదని అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లో కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్) రద్దు చేస్తామని జగన్ హామీ ఇచ్చారు. ఉద్యోగులను మోసం చేసేది చాలదన్నట్లు ప్రభుత్వ ఉద్యోగులను సకాలంలో జీతాలు కూడా ఇవ్వడం లేదని అన్నారు. ప్రతి ఏటా జనవరి 1న జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని, యువతకు 2.30 లక్షల ఉద్యోగాలు, ప్రతి సంవత్సరం 6500 పోలీసు ఉద్యోగాలు ఇస్తానని హామీ ఇచ్చిన జగన్, ఖాళీగా ఉన్న 66,000 ప్రభుత్వ పోస్టులను కూడా భర్తీ చేయలేదు. రాష్ట్రంలో పేదలకు 25 లక్షల ఇళ్లు ఇస్తానని హామీ ఇచ్చిన జగన్, అందులో 1% పేదలకు కూడా ఇల్లు పంపిణీ చేయలేదు. టీడీపీ హయాంలో పూర్తయిన 11 లక్షల ఇళ్లను కూడా పేదలకు పంపిణీ చేయడానికి జగన్‌కు మనసురాలేదన్నారు. రాష్ట్రంలోని అన్ని బీసీ వర్గాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిన జగన్ బీసీలకు 56 ఖాళీ కార్పొరేషన్లు ఇచ్చి వాటికి నిధులు ఇవ్వకుండా చేసి వారిని దారుణంగా మోసంచేశాడు. జగన్ రాష్ట్ర ప్రజలను మోసం చేయడమే కాకుండా తన సొంత తల్లిని, చెల్లిని కూడా మోసంచేశాడు. సొంత తల్లికి, చెల్లెలికి న్యాయం చేయలేని వ్యక్తి రాష్ట్ర ప్రజలకు ఏం న్యాయం చేస్తాడు? అని అన్నారు. అభివృద్ధి సంక్షేమ పథకాలు అందరికీ అందాలన్నా తెలుగుదేశం ప్రభుత్వం రావాల్సిన ఆవశ్యకత ఉందని కావున ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రెసిడెంట్ నందిపల్లి వెంకటరమణ, స్టేట్ ఎస్సీ సెల్ సెక్రెటరీ పుచ్చ విజయకుమార్, మాజీ జెడ్పిటిసి కరక సత్యనారాయణ, మాజీ ఎంపీపీ సింగంపల్లి దేవుడు, మాజీ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ లాలం అబ్బారావు, మాజీ తాండవ కాలువ చైర్మన్ పారుపల్లి కొండబాబు, నేతల విజయకుమార్ మరియు తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



శిల్పారామం, విశాఖపట్నం నందు ఆదివారం అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా శిల్పారామం పరిపాలన అధికారి, వారి సిబ్బంది ఘనంగా నివాళులర్పించారు. (పీఎం పాలెం, ప్రభాతవార్త)

## పదోతరగతిలో సత్తా చాటిన బాలికోన్నత పాఠశాల విద్యార్థినులు

### అభినందించిన ప్రముఖులు



నక్కపల్లి, మే 7, ప్రభాతవార్త



పదో తరగతి పరీక్షా ఫలితాల్లో నక్కపల్లి బాలికోన్నత పాఠశాల మండలంలోని ఉత్తమమైన మార్కులు సాధించి మండలంలోని గొడిచెర్ల హైస్కూల్ మొదటి స్థానంలో ఉండగా నక్కపల్లి బాలికోన్నత పాఠశాల రెండవ స్థానాన్ని సాధించి సత్తా చాటారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ బోధనకు నిదర్శనంగా వచ్చిన ఫలితాలు కనిపిస్తున్నాయి. నక్కపల్లి కేజీబీవీతో పాటు ప్రైవేటు పాఠశాల గురూస్‌తో పాటు మండలంలో 14 ఉన్నత పాఠశాలలు విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. వీరిలో డొంకాడ పాఠశాలకు చెందిన పేద విద్యార్థి దుర్గ 580/600 మార్కులు సాధించి శభాష్ అనిపించుకోగా నక్కపల్లికి చెందిన పేద విద్యా ర్థిని, తల్లి చిన్న వ్యాపారం చేసుకుని చదివించుకునే తల్లి రాజేశ్వరి తన కూతురు సత్యపావని 575/600 మార్కులు సాధించి పేదరికం ముందు ఏదీ నిలవదనటానికి నిదర్శనం పావని అని నిరూపించింది. ఈ విధంగా మండలంలో 1124 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 663 మంది ఉత్తీర్ణత సాధిం చగా 367 మంది మొదటి డివిజనం సాధించగా 198 రెండోవ స్థానం, 98 మందికి మూడవ స్థానం దక్కిందని ఎంఇవో డివిడి ప్రసాదు తెలిపారు. డివల్ పురం (65 శాతం), ఉద్దండపురం (90 శాతం), రాజయ్యపేట (59.8శాతం), దేవవరం (66 శాతం), గొడిచెర్ల 60.9 శాతం) గురూస్ (78 శాతం), నక్కపల్లి బాలికల (55 శాతం), నక్కపల్లి బాలుర (28.24 శాతం), నక్కపల్లి (ఏపిఆర్‌టిసి) (66.67 శాతం), వేంపాడు (73.14 శాతం), చినదొడ్డిగల్లు (75 శాతం), పెదబోదిగల్లం (44 శాతం), కేజీబీవీ (60 శాతం), జానకయ్యపేట (52 శాతం) ఫలితాలు సాధించారు. ఇదిలా ఉండగా జానకయ్యపేటకు చెందిన వెన్నెల మామిడి 572 మార్కులు సాధించగా నక్కపల్లి బాలికోన్నత పాఠశాలకు చెందిన గుత కాల బిందు (566/600)కి, బండారు పల్లవి (559/600) మార్కులు సాధించగా 548, 542, 539, 529, 525, 511, 509, 507, 501 మార్కులు అధికంగా సాధించారు. మండలంలో ప్రభుత్వ పాఠ శాలల్లో ఫలితాలు టాప్ లేపాయి. నక్కపల్లి బాలుర హైస్కూల్‌కు గట్టి దెబ్బతగిలింది. పెద్ద ఎత్తున వేం పాడు ఉన్నత పాఠశాల కూడా తూము వీరరజని 553, కమిడి హర్ష శశిధర్ 551 మార్కులు సాధిం చగా డివల్ పురం ఉన్నత పాఠశాలల్లో ఉన్నతమైన మార్కులు సాధించారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను హెచ్ఎంలు బి.పుష్పరాగం, కోడి శ్రీనివాసరావులతో పాటు రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, ప్రజా ప్రతినిధులు ఏనుగుపల్లి రత్నం, వీసం నానాజీ, అమలకంటి దేవి, సర్పంచ్ నేతల జయరత్నకుమారి, అల్లు పార్వతితో పాటు ఎంపిటిసిలు అభినందించారు.

## బిఆర్ ఆశయాలే మనకు శ్రీరామరక్ష : వైకాపా రాష్ట్ర నేత వీసం

నక్కపల్లి, మే 5 ప్రభాతవార్త





భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలే మనందరికీ శ్రీరామరక్షలాంటిదని, ఆ ఆశయాల కనుగుణంగా సమాజంలో ప్రతీ ఒక్కరూ నడుచుకుంటే అన్ని రంగాల్లో, అన్ని వర్గాల్లో ముందుంటామని రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్, దక్షిణ నియోజకవర్గపు ఎన్నికల పరిశీలకులు వీసం రామకృష్ణ అన్నారు. మండలంలోని పెదబోదిగల్లంలో పెద్ద ఎత్తున బిఆర్ కమిటీ ఏర్పాటు చేసిన డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని ఆదివారం ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల కోసం ఎన్నడూ పని చేస్తామని, అది ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నేర్పిన పాఠమని అన్నారు. బిఆర్ అంబేద్కర్ లాంటి వారి మార్గంలో ఈ సమాజం ముందడుగులు వేయాలంటే మనమందరం ఎప్పుడూ భారత రాజ్యాంగాన్ని గౌరవించాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ గోసల కాసులమ్మ, ఎంపీటీసీ గొర్లయ్య, సర్పంచ్ మున్నీషా, మాజీ సర్పంచ్ శ్రీను, యువ నాయకుడు మేడేటి శంకర్, వైకాపా నాయకులు తాళ్ల భార్గవ్, కొల్నాటి తాతాజీ, గోవిందు, మహేష్‌లతో పాటు కమిటీ సభ్యులు ఉన్నారు.

## కూనవరం మేజర్ పంచాయితీ గ్రామ సర్పంచ్ కట్టం రాజమ్మ మృతి

కూనవరం, మే 7, ప్రభాతవార్త



కూనవరం మేజర్ గ్రామపంచాయితీ సర్పంచ్ తెలుగుదేశం పార్టీకి చెందిన కట్టం రాజమ్మ(55) ఆదివారం రోజున మృతి చెందారు. గత కొంతకాలంగా అనారోగ్యం బారిన పడుతూ తుది శ్వాసను విడిచారు. ఆమెకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె. సర్పంచ్‌గా రెండు పర్యాయాలు తెలుగుదేశం పార్టీ నుండి గెలుపొందుతూ వస్తున్నారు. నిత్యం ప్రజలతో మమేకమై ప్రజా సమస్యల పట్ల ఎంతో బాధ్యతగా వ్యవహరించేవారు. సర్పంచ్ మృతి చెందారన్న వార్త వివిధ రాజకీయ పార్టీ నాయకులకు తెలియడంతో తెలుగుదేశం పార్టీ నాయకులు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఎడవల్లి భాస్కర్, మాజీ పార్లమెంట్ సభ్యుడు సోడే రామయ్య, టిడిపి నాయకులు పొడియం అప్పారావు, ప్రకాశరావు, మాజీ జెడ్పిటిసి ఎడవల్లి కన్యకా పరమేశ్వరి, తదితరులు భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు సర్పంచ్ మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. సోమవారం రోజున అంత్యక్రియలు జరగనున్నట్లు తెలుగుదేశం పార్టీ వర్గాలు తెలిపాయి.

## నర్సీపట్నంలో సిపిఐ ఆధ్వర్యంలో అల్లూరి వర్ధంతి

నర్సీపట్నం, మే7, ప్రభాతవార్త



నర్సీపట్నంలో సిపిఐ ఆధ్వర్యంలో అల్లూరి వర్ధంతి సందర్భంగా ఆదివారం ఆర్డీవో కార్యాలయం వద్ద అల్లూరి సీతారామ రాజు విగ్రహానికి పూల వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మాకిరెడ్డి రాము నాయుడు మాట్లాడుతూ స్వతంత్ర ఉద్యమంలో బిజెపి, ఆర్ఎస్ఎస్ బ్రిటిష్ ప్రభుత్వానికి కొమ్ము కాసింది తప్ప స్వతంత్ర ఉద్యమంలో పాల్గొనలేకపోయన మరోపక్క బ్రిటిష్ ప్రభుత్వం కన్నా ఏకపక్షంగా కులాల, మతాల మధ్య చిచ్చుపెట్టి భారత రాజ్యాంగ చట్టాలను నల్ల చట్టాలుగా మార్చడం ప్రజలకు వ్యతిరేకంగా అమలపరచడం లక్ష్యంగా పెట్టుకున్నారు. బిజెపి, ఆర్ఎస్ఎస్ నుండి మన దేశాన్ని కాపాడుకుందామన్నారు. స్వతంత్ర సమరయోధుడు అల్లూరి సీతారామరాజు వర్ధంతి ఘనంగా నివాళులర్పిస్తూ ఆయన స్ఫూర్తితో ఆనాటి కాలంలో కాపాడిన దేశ సంపదను నేటి పాలకులు ప్రజలపై పెనుభారం మోపుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సంపదను అమ్మడం తాకట్టు పెట్టడం తప్ప అభివృద్ధి, ప్రజా సంక్షేమం ఆలోచన లేకుండా బ్రిటిష్ ప్రభుత్వం కన్నా దౌర్జన్యంగా ప్రభుత్వ సంస్థలను అమ్మడం, తాకట్టు పెట్టడం నిరంతరం ఈ పని చేయడం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సిగ్గుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జి.గురుబాబు, డిన్‌హెచ్ క్రాంతి, ఏఐటీయూసీ జిల్లా నాయకులు ఎల్.రమణ, సీనియర్ లాయర్ ప్రకాష్, నూకరాజు, సత్తిబాబు, విశ్రాంతి ఉద్యోగస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరి వర్ధంతి వేడుకలు

భీమునిపట్నం, మే 7, ప్రభాతవార్త



మన్యం వీరుడు విప్లవకారుడు అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా భీమునిపట్నం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో భీమునిపట్నం జడ్పీటీసీ సభ్యులు, విశాఖపట్నం జిల్లా పశుగణాభివృద్ధి సంగం చైర్మన్ గాడు వెంకటప్పుడు ముఖ్యఅతిధిగా పాల్గొని అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గాడు వెంకటప్పుడు మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్య చరిత్రలో ఒక మహోజ్వలశక్తి అల్లూరి సీతారామరాజు గిరిజను లపై బ్రిటిష్ వారి దుశ్చర్యలను ఖండిస్తూ తన సాయుధపోరాటంతో బ్రిటిష్ వారికి ఏదురొడ్డి వారి గుండెల్లో వణుకు పుట్టించి తన 27 ఏళ్ల వయసులోనే దేశం కోసం ప్రాణాలర్పించిన మహనీయుడు అల్లూరి సీతారామరాజు అని కొనియాడారు. అటువంటి మహనీయునికి ప్రస్తుతం యువత అంతా ఆదర్శంగా తీసుకోవాలని ఆయన అడుగుజాడల్లో నిలవాలని తెలియజేశారు. మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షులు బోని బంగారునాయుడు మాట్లాడుతూ బ్రిటిష్ వారి కబంధ హస్తాలతో బానిస బతుకులు బతుకుతున్న బారతీయులు విముక్తికై పోరాటం చేసిన మహ నీయులు అల్లూరి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో భీమునిపట్నం జడ్పీటీసీ సభ్యులు గాడు వెంక టప్పుడు, భీమునిపట్నం మండల ప్రజాపరిషత్ ఉపాధ్యక్షులు బోని బంగారునాయుడు, భీమునిపట్నం మండల వైఎస్సార్ సీపీ అధికార ప్రతినిధి గాడు తాతినాయుడు భీమునిపట్నం మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారి పి.వెంకట రమణ, సూపరింటెండెంట్ ముక్కాల నరసింహమూర్తి, సీనియర్ అసిస్టెం ట్ నూకరాజు, జూనియర్ అసిస్టెంట్ రవి మండల ఇంజినీరింగ్ అసిస్టెంట్ శంకరరావు పాల్గొన్నారు.

## మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించిన మున్సిపల్ చైర్‌పర్సన్ రమాకుమారి



యలమంచిలి, మే 7, ప్రభాతవార్త

యలమంచిలి, మండుతున్న ఎండలకు ప్రజల మంచినీటి దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాలు అవసరమని మున్సిపల్ చైర్‌పర్సన్ రమాకుమారి అన్నారు. యలమంచిలి మున్సిపాలిటీ రైల్వే స్టేషన్ రోడ్‌లో కీర్తిశేషులు షేక్ సుభాన్ జ్ఞాపకార్థం భార్య షేక్ సయ్యద్ బీబీ ఏర్పాటుచేసిన ఉచిత మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ రమాకుమారి మాట్లాడుతూ ఈ ఏడాది ముందుగానే ప్రారంభమైన ఎండల కారణంగా వడగాల్పులు పెరగడంతో ప్రజలకు అవసరమైన మజ్జిగ చలివేంద్రాలు ప్రారంభించి ప్రజలను సేద తీర్చేందుకు ఇలాంటి చలివేంద్రాలు ఉపయోగపడతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కృష్ణవేణి, మున్సిపల్ వైస్ చైర్మన్లు బెజవాడ నాగేశ్వరరావు గుప్తా కొక్కరాపల్లి బ్యాంకు చైర్మన్ మల్ల కొండబాబు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు వర్ధంతి వేడుకలు

పద్మనాభం, మే 7, ప్రభాతవార్త



విశాఖ జిల్లా పద్మనాభం మండలంలో పాండ్రంగి గ్రామంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి మహంతి అప్పల రమణ ఆధ్వర్యంలో విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి విశాఖ జిల్లా కిసాన్ మోర్చ అధ్యక్షులు పి.వి.వి. ప్రసాదరావు పట్నాయక్ పాల్గొన్న ఆయన మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు యువతకు ఆరాధ్యుడు పాండ్రంగి గ్రామంలో పుట్టి పెరిగిన మన్యం గుండె గుడిలో కొలువైన దేవుడు అని బ్రిటిష్ ప్రభుత్వాన్ని హడలగొట్టిన ధీరుడు అని తెలుగు జాతిని వెలుగులోకి తెచ్చిన ప్రభాకరడు అని మన్యం ప్రజలు కొలుచుకొన్న శ్రీ రామ చంద్రుడు అని శ్రీ అల్లూరి సీతారామరాజు శతాబ్ది వర్ధంతి సందర్భంగా ఆ మహావీరునకు శ్రద్ధాంజలి ఘటిస్తూ ఘన నివాళులు అర్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పద్మనాభం మండల నాయకులు జిల్లా కిసాన్ మోర్చ నాయకులు సారిక ప్రకాష్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి, పాలురి కృష్ణారావు, మళ్ళారపు కృష్ణ, బిజెపి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు వర్ధంతి



భీమునిపట్నం, మే7, ప్రభాతవార్త

విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా భీమిలి బీచ్ వద్ద ఉన్నటువంటి అల్లూరి సీతారామరాజు పార్క్‌లో స్వాతంత్ర సమరయోధుడు అల్లూరి సీతారామరాజు విగ్రహానికి భీమిలి జీవీఎంసీ 3వ వార్డు అధ్యక్షులు అల్లిపిల్లి నర్సింగరావు ఆధ్వర్యంలో పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వార్డు అధ్యక్షులు అల్లిపిల్లి నర్సింగరావు మాట్లాడుతూ భారత స్వతంత్ర చరిత్రలో ఒక మహోజ్వల శక్తిఅని ఇతడు జరిపిన సాయుధ పోరాటం స్వాతంత్ర ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయం సాయుధ పోరాటం ద్వారానే స్వతంత్రం వస్తుందని నమ్మి దాని కొరకే తన ప్రాణాలు అర్పించిన యోధుడుఅని వీరత్వం, పౌరుషానికి ప్రాణం పోస్తే కనిపించే రూపం అల్లూరి సీతారామరాజు, బ్రిటీషర్లు గుండెల్లోకి దూసుకుపోయిన విప్లవ బాణం బ్రిటీషర్ల సామ్రాజ్యపు పునాదులు పెల్లగించేందుకు పుట్టిన విప్లవ వీరుడు భారత స్వతంత్రం కోసం అసమాన పోరాటం చేసిన యోధుడు మన్యం వీరుడు అగ్గిపిడుగు అల్లూరి సీతారామరాజు అని మన్యం ప్రజల హక్కుల కోసం యావత్ భారతావని స్వతంత్రం కోసం పోరాడి 27 ఏళ్ల వయసులోనే ప్రాణత్యాగం చేసిన విప్లవ వీరుడు సీతారామరాజు అని కొనియాడారు. జీవీఎంసీ 3వ వార్డు వైఎస్ఆర్సిపి నాయకులు మాజీ కౌన్సిలర్ కదిరి ఎల్లాజీ, ప్రధాన కార్యదర్శి ఎర్నింటి అచ్చిబాబు, బీసీ సెల్ అధ్యక్షులు కోండ్రు రామసూరప్పడు, కుంకుపూడి ఎర్రిబాబు, గేదెల సత్యనారాయణ, పీతల శంకర్రావు, పాసి మధు, వాసుపల్లి హరిబాబు, వాసుపల్లి జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## మహోజ్వల శక్తి అల్లూరి సీతారామరాజు

### - వర్ధంతి సభలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు

భీమునిపట్నం, మే 7, ప్రభాతవార్త



భారత స్వాతంత్ర్య చరిత్రలో బ్రిటీష్ వారిపై నిర్విరామంగా పోరాటం చేసిన మహోజ్వల శక్తి విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, పెందుర్తి నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు అన్నారు. మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా మూడవ వార్డు తెలుగుదేశం పార్టీ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ముందుగా గంటా నూకరాజు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ చురకల రమణ సంయుక్తంగా అల్లూరి సీతారామరాజు నిలువెత్తు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గంటా నూకరాజు మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు 4 జులై 1897 న పద్మనాభం మండలం పాండ్రంగిలో జన్మించారని అన్నారు. విద్యాభ్యాసం విశాఖపట్నం ఏవిఎన్ కళా శాలలో జరిగిందని అన్నారు. అతి చిన్నవయస్సులోనే దేశం కోసం తన ప్రాణాలు అర్పించిన మహా శక్తి సంపన్నులు అల్లూరి సీతారామ రాజు అని గంటా నూకరాజు అన్నారు. ఇలాంటి మహనీయుడు మనం జీవిస్తున్న ఈ నేలపై పుట్టి పెరగడం, ఇక్కడే విద్యాభ్యాసం చేయడం మన అదృష్టమని అన్నారు. అల్లూరి సీతారామరాజు జీవితాన్ని నేడు ప్రతీ విద్యార్థికి తెలియజేయాలని, చెడుపై మంచి విజయానికి ఏ విధంగా కృషి చేశారో తెలియజేయాలని గంటా నూకరాజు విజ్ఞప్తి చేశారు. తెలుగుదేశం పార్టీ సీని యర్ నాయకులు చురకల రమణ, గండిబోయిన పోలిరాజు, కెఎస్.ఆర్.కృష్ణా రావు, సంకురుభుక్త జోగారావు మాట్లాడారు. 3వ వార్డు తెలుగు మహిళ అధ్యక్షురాలు పైడిపల్లి ఎల్లయ్యమ్మ, కొక్కిరి అప్పన్న, కంచెర్ల కామేష్, రాజగిరి రమణ, నొల్లి రమణ, వియ్యపు పోతురాజు, పైడిపల్లి నర్సింగరావు, వాసుపల్లి వంశీ, దౌలపల్లి హరీష్, వాడమొదలు రాంబాబు, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి జూన్ 11 వరకు వేసవి విజ్ఞాన శిబిరం

ఆనందపురం, మే 7, ప్రభాతవార్త

మండలంలో స్థానిక శాఖ గ్రంథాలయంలో నేటి నుంచి విజ్ఞాన శిబిరం నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ అధికారి బివిఎస్ అప్పారావు తెలిపారు ఈ శిబిరం జూన్ 11 వరకు గ్రంథాలయంలో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహిస్తున్నామని ఇందులో భాగంగా పుస్తక పఠనం, ఆముద్రిక కథలు పుస్తక సమీక్ష, పేపర్ క్రాఫ్ట్, మొదలగు కథలు వంటి అంశాలు ఉంటాయన్నారు. ఆసక్తి ఉన్నవారు విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు.



## ఘనంగా అల్లూరి సీతారామరాజు వర్ధంతి

భీమునిపట్నం, మే 7, ప్రభాతవార్త

ఒకటవ వార్డు జీవీఎంసీ ప్రాథమిక పాఠశాల బంగ్లామెట్ట ప్రధానోపాధ్యాయుడు రెడ్డిపల్లి అప్పలరాజు తన ఫౌండేషన్ సాయి సంహిత ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. బ్రిటిషు పాలకులను ఎదిరించి సాయుధ పోరాటం చేసిన మన్యం ప్రాంత విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజని తెలియజేశారు. భారత స్వాతంత్ర్య చరిత్రలో అల్లూరి ఒక మహోజ్వల శక్తి అని ఇతడు జరిపిన సాయుధ పోరాటం స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయమని, సాయుధ పోరాటం ద్వారానే స్వతంత్రం వస్తుందని నమ్మి, దాని కొరకే తన ప్రాణాలర్పించిన యోధుడని కేవలం 27 ఏళ్ళ వయసులోనే నిరక్షరాస్యులు, నిరుపేదలు, అమాయకులు అయిన అను చరులతో, చాలా పరిమిత వనరులతో బ్రిటీషు సామ్రాజ్యమనే మహాశక్తిని ఢీకొన్నాడని వివరించారు. తరువాత, 1924 మే 7న కొయ్యూరు గ్రామ సమీపంలో అతనిని బంధించి ఏ విచారణ జరిపించ కుండానే పోలీసులు అతనిని కాల్చి చంపారని, ఇప్పటికీ కృష్ణదేవిపేట (కే.డి పేట)లో అతని సమాధి ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సాయి సంహిత ఫౌండేషన్ అధ్యక్షులు రెడ్డిపల్లి అప్పలరాజు, మహిళా అధ్యక్షురాలు మద్దిరెడ్డి సంతోషి కుమారి, సభ్యులు జ్ఞాన సంహిత, సాయి ప్రణీత పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత శిఖరాలను అందుకోవాలి

భీమునిపట్నం, మే 7, ప్రభాతవార్త



ప్రణాళికాబద్ధంగా సాధన చేసి ఉన్నత శిఖరాలను అందుకోవాలని పాఠశాల విద్య కమిషనర్ ఎస్.సురేష్ కుమార్ అన్నారు. రాష్ట్ర పాఠశాల విద్య కమిషనర్ ఎస్.సురేష్ కుమార్ భీమిలి జిల్లా విద్యా శిక్షణ సంస్థను ఆదివారం సందర్శించి అధ్యాపకులు ఛాత్రోపాధ్యాయులతో మాట్లాడారు. ఛాత్రోపాధ్యాయులు టీచింగ్ ప్రాక్టీస్ కొరకు వివిధ పాఠశాలలను సందర్శించేటప్పుడు అక్కడ జరిగే బోధనా తీరుతునులను పరిశీలించాలని ఆయా పాఠశాలల ఉపాధ్యా యులు విద్యార్థులకు వారి స్థాయిని బట్టి బోధిస్తున్నారో లేదో పరిశీలించి ఆ మెలకువలు నేర్చుకోవాలని ఆయన సూచించారు. డైట్ భవనాలను, సదుపాయాలను ఎస్‌సిఇఆర్‌టి డైరెక్టర్ డాక్టర్ ప్రతాపరెడ్డితో కలిసి ఆయన పరిశీలించారు. ఛాత్రోపాధ్యాయులందరూ సమకాలీన అంశాలపై మంచి పట్టు కలిగి ఉండాలని ఉపాధ్యాయులుగా మిగతా వారి కంటే మీరు ముందంజలో ఉండాలని అన్నారు. రాష్ట్రవ్యా ప్తంగా జిల్లా విద్యా శిక్షణ సంస్థలను బలోపేతం చేయదలచామని ప్రతి డైట్ ఏదో ఒక ప్రత్యేక సంవత్సరాల్లో నైపుణ్యత కలిగి ఉండాలని ఆయన కోరారు. విద్యార్థుల అభిప్రాయాలను ఆయన తెలుసుకున్నారు. ముందుగా అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ ప్రతాప రెడ్డి, ఇన్‌చార్జి రీజినల్ జాయింట్ డైరెక్టర్ లింగేశ్వర రెడ్డి, విశాఖ జిల్లా విద్యాశాఖ అధికారులు చంద్రకళ సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ బి.శ్రీనివాసరావు, డైట్ ప్రిన్సిపాల్ యు.మాణిక్యం నాయుడు, డిప్యూటీ డిఇఓ గౌరీశంకర్, వైస్ ప్రిన్సిపాల్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఛత్తీస్‌గఢ్ మద్యం సిండికేట్‌లో రూ.2వేల కోట్ల అవినీతి!




**రాయ్‌పూర్,మే 7:** రాష్ట్రంలో కొనసాగిన అక్రమ మద్యం సిండికేట్‌లో కీలకపాత్రపోషించింది ఐఏఎస్ అధికారి అనిల్ టుటేజా అని ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు గుర్తించారు. ఛత్తీస్‌ఘడ్‌లో ఉన్న ఈ లిక్కర్ సిండికేట్ మద్యం వ్యాపారి అన్వర్ ధేబర్ ఆధ్వర్యంలో నడిచిందని, అవినీతి సొమ్ముకూడా ఎన్నికల కోసం వినియోగించారని ఆరోపించింది. 2019 నుంచి 2022 వరకూ లెక్కలురాని అక్రమ మద్యం అమ్మకాలు రాష్ట్రంలో సుమారు 30నుంచి 40శాతం వరకూ ఉందని వెల్లడించింది. రాయ్‌పూర్‌లో ముందురోజు ప్రత్యేకకోర్టులో దాఖలుచేసిన దరఖాస్తులు లిక్కర్ బిజినెస్‌మాన్ అన్వర్ ధేబర్‌కు రిమాండ్ ఇవ్వాలని కోరింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద ఆయన్ను అరెస్ట్ చేసి కోర్టుకు హాజరుపరచగా నాలుగురోజుల ఇడి కస్టడీకి ఆదేశించింది. అక్రమ మద్యం కేసుకు సంబంధించి ఛత్తీస్‌గఢ్‌లో ఇడి అధికారులు, ఆదాయపు పన్నుశాఖల ప్రాసిక్యూషన్ ఫిర్యాదు ఆధారంగా కేసులు నమోదుచేసింది. అనిల్ టుటేజా మరికొందరు అధికారులపై ఈ చర్యలు చేపట్టింది. ఛత్తీస్‌ఘడ్‌లో ఒకక్రిమినల్ సిండికేట్ పనిచేస్తోందని, కీలకమైన రాష్ట్రశాఖలు ప్రత్యేకించి ఎక్సయిజ్‌శాఖ, రాష్ట్రప్రభుత్వరంగ సంస్థల ఉన్నతస్థాయి నిర్వహణను నియంత్రించడం ద్వారా అక్రమంగా సొమ్ములు వసూలు చేస్తోందని ఇడి ఆరోపించింది. సిండికేట్‌లో ప్రభుత్వ ఉన్నతస్థాయి అధికారులు, ప్రైవేటువ్యక్తులు, రాష్ట్రప్రభుత్వ రాజకీయ అధికారులున్నారు. టుటేజా వ్యవహారాలను నిర్వహించేవారని అన్వర్‌తోపాటు ఈ అక్రమ సిండికేట్‌కు ఆయన కింగ్‌పిన్‌గా ఉన్నట్లు వెల్లడించింది. మద్యం వ్యాపారి అన్వర్ ద్వారా టుటేజాకు 14.41 కోట్లు డెలివరీచేసినట్లు నిర్దిష్టమైన డిజిటల్ ఆధారాలున్నాయని వెల్లడించింది. మూడు రకాలుగా అక్రమ మద్యం సొమ్ము వసూలు చేసింది. రాష్ట్రంలో మద్యం సేల్ చేసినందుకు సరఫరాదారుల నుంచి అక్రమంగా కమీషన్ వసూలు చేయడం, ప్రభుత్వ దుకాణాలనుంచి ఆఫ్‌ది రికార్డ్ అకౌంటెడ్ కంట్రీ లిక్కర్ అమ్మకం, రాష్ట్రంలో డిస్టిలర్లను నిర్వహించేందుకు అనుమతించేందుకు చెల్లించే వార్షిక కమీషన్ వీటిలో ఉన్నాయి. రాష్ట్రంలోని ఎక్సైజ్‌పాలసీని 2017లో సవరించారు. ఛత్తీస్‌ఘడ్ రాష్ట్ర మార్కెటింగ్ కార్పొరేషన్ దుకాణాలద్వారా రాష్ట్రంలో మద్యం రిటైల్‌చేసే బాధ్యతతో సృష్టించారు. 2019లో అన్వర్‌కోరిక మేరకే అరుణ్‌పతి త్రిపాఠిని సిఎస్ఎంసిఎల్ మేనేజింగ్‌డైరెక్టర్‌గా నియమించినట్లు ఇడి ఆరోపణలు నమోదుచేసింది. సిఎస్ఎంసిఎల్ ద్వారా సేకరించిన మద్యంపై వసూలుచేసిన లంచం కమీషన్‌ను పెంచడానికి కార్పొరేషన్ నిర్వహించే దుకాణాల్లో ఎడిపి మద్యం అమ్మకానికి అవసరమైన ఏర్పాట్లుచేసేందుకు త్రిపాఠికిబాధ్యతలు అప్పగించారని, ఈ ఆపరేషన్‌లో త్రిపాఠికి అన్వర్ సీనియర్ ఐఏఎస్ అధికారులు మద్దతిచ్చారని వెల్లడించింది. 2019లో డిస్టిలర్లు ఒక్కోకేసు కమిషన్‌కింద 75 చెల్లించాలని డిస్టిలర్లను డిమాండ్‌చేసినట్లు ఇడి దర్యాప్తులో తేలింది. అయితే అన్వర్ ల్యాండ్ గోదాన్ ... దామాషా ప్రకారం పెంచుతామని హామీ ఇచ్చారని ఇడి వివరించింది. సిండికేట్‌మద్యం కేసుల విక్రయాలపై భారీ మొత్తం కమీషన్‌వసూలుచేయడం ప్రారంభించింది. సేకరించిన మొత్తంలోఎక్కువభాగాన్ని అన్వర్‌కు ఇచ్చారు. ఆతను దానిలో ఎక్కువభాగాన్ని రాజకీయ పార్టీతో పంచుకున్నాడు. 2019నుంచి 2022వరకూ రాష్ట్రంలోని మొత్తం మద్యం విక్రయాల్లోసుమారు 30నుంచి 40శాతం ఈతరహా విక్రయాలేజరిగినట్లు ఇడి విచారణలో తేలింది. డిస్టిలర్లు, స్థానిక ఎక్సైజ్ అధికారులకు చెల్లించిన తర్వాత అన్వర్ గరిష్టంగా మిగిలినమొత్తాన్ని తీసుకున్నాడు. తనకు మరియు టుటేజాకు ఉద్దేశించిన 15శాతం వాటాను తీసివేసిన తర్వాత ఆతను రాష్ట్రంలోని అత్యున్నతరాజకీయ అధికారుల ఆదేశాల మేరకు రాజకీయ నాయకులకు సరఫరా చేసేవాడని ఇడి ఆరోపించింది. 2019నుంచి జరిగిన ఈ అవినీతిలో సుమారు రెండువేల కోట్లకుపైగా అవినీతి జరిగిందని ఇడి దర్యాప్తులో వెల్లడించింది. అన్వర్ తన పేరు బయటికి రాకూడదని తన అసోసియేట్ వికాస్ అగర్వాల్‌ను ఏర్పాటు చేసాడని ఇడి వెల్లడించింది. తాను దుబాయ్‌లో ఉన్నానని, అక్రమంగా సంపాదించిన సొమ్ములన్నీ పెట్టుబడులు పెట్టానని చెప్పారు. తన క్లయింట్‌చర్య కేవలం రాజకీయ ప్రేరేపితమని అన్వర్‌తరఫు న్యాయవాది రాహుల్ త్యాగి శనివారం వాదనలు చేసారు.



## అందరూ మహిళలతోనే వచ్చే యేడాది రిపబ్లిక్‌డే కవాతు!

**న్యూఢిల్లీ, మే 7:** వచ్చే ఏదాది నిర్వహించే గణతంత్ర దినోత్సవ పేరేడ్‌ను పూర్తిగా మహిళలతోనే పేరేడ్ నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదన చేసింది. ఇందుకు సంబంధించి కంటింజెంట్, మార్చింగ్, బ్యాండ్, శకటాలు ప్రదర్శనలు అన్నింటిని కూడా పూర్తిగా మహిళలతోనే నిర్వహించాలని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు ఆదివారం ప్రకటించారు. మిలిటరీ, ఇతర అన్ని ప్రభుత్వ, ప్రైవేటురంగాల్లో మహిళల ప్రాతినిధ్యాన్ని ప్రోత్సహిస్తూ మహిళాసాధికారతను పెంపొందించేందుకుగాను రిపబ్లిక్‌డే పేరేడ్‌ను వేదికగా చేసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. రక్షణరంగంలోని అన్ని విభాగాలకు ఈమేరకు నోట్‌ను సర్క్యులేట్‌చేసారు. ప్రభుత్వశాఖలకు సైతం ఇదే సమాచారం అందించారు. ఇప్పటినుండే అందుకు సంబంధించిన ప్రణాళికలు రూపొందించుకోవాలని తెలిపింది. కర్తవ్యపథ్‌లో ఈ పేరేడ్‌ను నిర్వహిస్తారు. గత మార్చిలోనే అన్నిశాఖలకు, మిలిటరీలోని అన్ని విభాగాలకు లేఖలు పంపించారు. 2024 రిపబ్లిక్‌డే కవాతును కేవలం మహిళలతోనే నిర్వహించాలని నిర్ణయించామని సీనియర్ ప్రభుత్వ అధికారి ఒకరు తెలిపారు. హోంశాఖ, సాంస్కృతికశాఖ, పట్టణాభివృద్ధిశాఖలు ఈమేరకు ప్రణాళికలను వివరించారు. ఆర్మీ అధికారులు తమకు లేఖలు అందిందని, ఎలా అమలుచేయాలన్న అంశంపై పరిశీలన జరుపుతున్నట్లు తెలిపారు. రిపబ్లిక్‌పేరేడ్ అంటేనే భారత సాయుధ సంపత్తికి నిదర్శనంగా నిలుస్తుంది. ఆదేరోజు దేశ స్వాతంత్ర్య సమరయోధులను కూడా సత్కరిస్తుంది. రక్షణ రంగాలను, పారామిలిటరీ యూనిట్లు ఇప్పటికే కంటింజెంట్‌కమాండర్లు, డిప్యూటీ కమాండర్లుగా మహిళలనే నియమిస్తున్నాయి. 2015లో మొట్ట మొదటిసారి అందరు మహిళలే ఉన్న కంటింజెంట్‌ను త్రివిధ దళాల్లో రూపొందించి కవాతు చేయించారు. 2019లో కెప్టెన్ శిఖా సురభి మొట్టమొదటి మహిళా అధికారిగా ఆర్మీ స్టంట్ నిర్వహించారు. ఆర్మీకి చెందిన డేర్‌డెవిల్ టీమ్‌లో ఆమె సభ్యురాలు. వచ్చే ఏదాది కెప్టెన్ తానియా షెర్గిల్ అందరు పురుషులే ఉన్న కంటింజెంట్‌ను పర్యవేక్షిస్తారు. 2021లో ఫ్లైట్ లెఫ్టినెంట్ భావనా కాంత్ మొట్ట మొదటి మహిళా యుద్ధవిమాన పైలెట్‌గా పెరేడ్‌లో పాల్గొన్నారు.



## మేఘాలయ అధికారపార్టీలో పిడిఎఫ్ విలీనం!

### సిఎం కోన్రాడ్ సంగ్మా సమక్షంలో విలీనపత్రాల అందచేత

**షిల్లాంగ్, మే 7:** పీపుల్స్ డెమొక్రటిక్‌ఫ్రంట్ ప్రస్తుతం మేఘాలయలోని అధికారంలో ఉన్న నేషనల్‌పీపుల్స్ పార్టీలో విలీనం అవుతున్నట్లుప్రకటించింది. ముఖ్యమంత్రి ఎన్‌పిపి చీఫ్ కోన్రాడ్ సంగ్మా సమక్షంలోనే ఈ విలీనం జరిగింది. పిడిఎఫ్ విలీనానికి సంబంధించిన పత్రాలపై సంతకాలు చేసింది. అలాగే పార్టీ ఎమ్మెల్యేలు బంటీదార్ లింగ్డో, గావిన్ మైలియమ్‌లు ఇపుడు ఎన్‌పిపిలో అధికారికంగా చేరినట్లయింది. ఈ విలీనం సమిష్టికృషిఫలితంగా జరిగిందని, రాష్ట్ర ప్రజలకోసం ఈ విలీనంచేసినట్లు ప్రకటించారు. ఎమ్మెల్యేలు బంటీదార్ లింగ్డో, గావిన్ ఎం మైల్లియమ్ ఇతర మద్దతుదారు పిడిపినుంచి ఎన్‌పిపి కుటుంబంలోకి వచ్చారని, ఎన్‌పిపి పట్ల ఉన్న విశ్వాసం నమ్మకంతోనే విలీనానికి సిద్ధం అయినట్లు తెలిపారు. ఈ విలీనంతో ఎన్‌పిపి ఎమ్మెల్యేలు 60 మందిసభ్యులున్న శాసనసభలో 28కిపెరిగింది. పార్టీ నిక్కచ్చి మెజార్టీ సాధించేందుకు కేవలం మూడుసీట్లు మాత్రమే తక్కువగా ఉంది. 2023లో మేఘాలయ అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. గావని మైలిమ్ పిడిఎఫ్ అధ్యక్షుడుగా ఉన్నారు. అలాగే సోహ్రా అసెంబ్లీనియోజకవర్గంనుంచి నెగ్గారు. బంటీదార్ లింగ్డో కూడా మాక్రైనూ నియోజకవర్గం నుంచి గెలిచారు.

# ఒక్క ఆరోపణ రుజువు చేసినా ఉరేసుకుంటా : బ్రిజ్ భూషణ్





**న్యూఢిల్లీ, మే 7:** తనపై క్రీడాకారులు చేస్తున్న ఆరోపణల్లో ఏ ఒక్కటి రుజువు చేసినా తాను ఉరేసుకుంటానని రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు, బిజెపి ఎంపి బ్రిజ్ భూషణ్ సవాల్ చేశారు. దేశానికి చెందిన టాప్ రెజ్లర్లు భజరంగ్ పునియా, వినేష్ ఫొగాట్, సాక్షి మాలిక్, తదితరులు బ్రిజ్‌భూషణ్‌ను అరెస్ట్ చేయాలని జంతర్‌మంతర్ వద్ద కొన్నిరోజులుగా ధర్నా చేస్తున్నారు. దీనిపై భూషణ్ స్పందించారు. ఒక్క ఆరోపణ నిరూపించినా ఉరేసుకుంటాను. ఈ విషయం ఇప్పుడు ఢిల్లీ పోలీసుల వద్ద ఉంది. అందువల్ల దీన్ని గురించి ఎక్కువ మాట్లాడను. వారి వద్ద వీడియో ఆధారం ఏమైనా ఉందా అని నేను తొలిరోజు నుంచి అడుగుతున్నాను. బ్రిజ్‌భూషణ్ రావణుడివంటివాడా అని మీరు రెజ్లింగ్‌కు సంబంధించినవారిని ఎవరినైనా అడగండి. రెజ్లింగ్ కోసం, దేశం కోసం నాజీవితంలో 11 యేళ్లు వెచ్చించాన్ను అని వ్యాఖ్యానించిన వీడియోను బ్రిజ్‌భూషణ్ విడుదల చేశారు.

సుప్రీంకోర్టు జోక్యంతో ఫిబ్రవరి 28న బ్రిజ్‌భూషణ్‌పై ఎఫ్‌ఐఆర్ నమోదైంది. ఇది తమ తొలి విజయమని రెజ్లర్లు ఆ సందర్భంగా వ్యాఖ్యానించారు. గతంలో బ్రిజ్‌భూషణ్ మాట్లాడుతూ తాను అమాయకుడినని అన్నారు. దర్యాప్తునకు పూర్తిగా సహకరిస్తానన్నారు. న్యాయవ్యవస్థపై నమ్మకముందన్నారు.మీకు జంతర్‌మంతర్‌లో న్యాయం జరగదు. మీకు న్యాయం కావాలంటే పోలీస్ స్టేషన్‌కు వెళ్లండి. కోర్టులను ఆశ్రయించండి. కానీ, వారు ఈ విషయాన్ని ఇప్పటి వరకూ చేయలేదు. దూషణలు కొనసాగిస్తున్నారు. న్యాయస్థానం ఏది నిర్ణయించినా మేం అంగీకరిస్తాం అని బ్రిజ్ భూషణ్ తెలిపారు.

**రెజ్లర్ల ఆందోళనకు రైతు సంఘం మద్దతు:** బిజెపి ఎంపి బ్రిజ్‌భూషణ్‌ను పదవి నుంచి తొలగించాలని కోరుతూ రెజ్లర్లు చేపట్టిన ఆందోళనకు రైతు సంఘం, సంయుక్త కిసాన్ మోర్చా(ఎస్‌కెఎం) మద్దతు ప్రకటించింది. రెజ్లర్ల ఆందోళనకు సంఘీభావం తెలియజేయడానికి సంఘం నేతలు ఆదివారం ఢిల్లీకి బయలుదేరారు. ఢిల్లీ సరిహద్దు రాష్ట్రాల నుంచి ఖాప్ పంచాయతీ నేతలు కూడా రెజ్లర్లు ఆందోళన చేస్తున్న జంతర్‌మంతర్‌కు చేరుకునేందుకు బయలుదేరడంతో ఢిల్లీ సరిహద్దుల్లో పోలీసులు భద్రతను కట్టుదిట్టం చేశారు.

బ్రిజ్‌భూషణ్‌ను పదవి నుంచి తొలగించాలంటూ జంతర్‌మంతర్ వద్ద గత 11 రోజులుగా రెజ్లర్లు ఆందోళన చేస్తున్న సంగతి తెలిసిందే. ఆదివారం వారికి సంఘాభావం తెలిపేందుకు పంజాబ్,హర్యానా,ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన రైతు నేతలు ఢిల్లీకి బయలుదేరారు. ఈ క్రమంలో టిక్రీ సరిహద్దు వద్ద రైతులను పోలీసులు అడ్డుకున్నారు. ప్రైవేట్ వాహనాలను మాత్రమే అనుమతిస్తామని, ట్రాక్టర్లకు అనుమతి లేదని తిప్పి పంపుతున్నారు. ఒకరోజు సంఘీభావం తెలిపేందుకు తాము ఢిల్లీ వెళుతున్నామని, ఓవేళ ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోకపోతే తమ తదుపరి కార్యాచరణను ప్రకటిస్తామని రైతు నేతలు ఈ సందర్భంగా తెలిపారు.

రెజ్లర్లకు మద్దతుగా దేశవ్యాప్తంగా నిరసనలు చేపడ్తామని ఎస్‌కెఎం తెలిపింది. ఈ నెల 11 నుంచి 18 వరకు అన్ని రాష్ట్ర రాజధానులు, జిల్లా, తాలూకా కేంద్రాల్లో సభలు, నిరసన ర్యాలీలను చేపడ్తామని పేర్కొంది. గతంలో కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా ఢిల్లీసరిహద్దుల్లో ఈ సంఘం సుదీర్ఘకాలం పాటు ఆందోళనలు నిర్వహించిన విషయం తెలిసిందే.

# రష్యా కోరితే బఖుమట్ ప్రాంతం చెచెన్యా బలగాలకు అప్పగిస్తాం

### సుదీర్ఘకాలంగా రష్యానుంచి మాకు ఆయుధ కొరత ఉంది: రష్యా ప్రైవేటుసైన్యం వాగ్నార్-చీఫ్ ప్రిగోఝిన్



**బాకుమట్(ఉక్రెయిన్), మే 7:** ఉక్రెయిన్‌పై గడచిన 14 నెలలుగా దండయాత్రచేస్తున్న రష్యాసేనలకు మద్దతుగా వచ్చిన ప్రైవేటు సైన్యం వాగ్నార్ తాము స్వాధీనం చేసుకున్న ప్రాంతాలు,యుద్ధ తంత్రం మొత్తం అప్పగించేస్తామని రష్యాకు అల్టిమేటమ్‌జారీ చేయడంతో ఇపుడు చెచెన్యాకు చెందిన తిరుగుబాటు సేనలను రంగంలోకి దించాలని రష్యా అధ్యక్షుడు పుతిన్ భావిస్తున్నారు. ఇప్పటికే చెచెన్యాకు చెందిన అఖ్మట్ తిరుగుబాటుసేనల ఆధ్వర్యంలో పోరాటం చేస్తే తాము అప్పగిస్తామని వాగ్నార్ చీఫ్ ప్రిగోఝిన్ స్పష్టంచేసారు. రష్యా రక్షణమంత్రిత్వశాఖ తమకు అవసరమైన ఆయుధసామగ్రిలో కేవలం 32శాతం మాత్రమే అందచేస్తోందని, గత ఏడాది అక్టోబరు నుంచి ఇదేపరిస్థితి ఉందని కేవలం ఆయుధ కొరత కారణంగానే తాము ఈ ప్రాంతాలను వీడనున్నట్లు తెలిపారు. బఖుమట్‌ను స్వాధీనంచేసుకున్న వాగ్నార్ యోధులకు రష్యా అధికారసేనలకు మధ్య వాగ్వాదాలు కూడా పెరుగుతుండటం ఇందుకు నిదర్శనం అని చెప్పారు. ముందురోజే వాగ్నార్‌నేత ప్రిగోఝిన్ తీవ్రస్థాయి విమర్శలతో షోయిగు, చీఫ్‌ఆఫ్ జనరల్‌స్టాఫ్ వలేరి గెరాసినమోవ్‌లపై విరుచుకుపడ్డారు. చెచెన్యాకు చెందిన కదిరోవ్ రమదాన్ ఆధ్వర్యంలోని ప్రైవేటుసైన్యం వస్తే తాము ఈప్రాంతాలను స్వచ్ఛందంగా అప్పగించేస్తామని కూడా ప్రిగోఝిన్ వెల్లడించారు. గతంలో పోపాస్నా, సివియరోడోనెట్స్క్ ప్రాంతాలుతోపాటు లిసిచాన్స్క్ ప్రాంతాల్లో పోరాటంతో తమ చెచెన్యా బృందాలతోపాటు వాగ్నార్ సైన్యం కూడా కలిసి పోరాటంచేసాయని కదిరోవ్ ఈ సందర్భంగా చెపుతూ వాగ్నార్ సైన్యం తీరును ప్రశంసించారు. గడచిన కొంతకాలంగా తమకు ఆయుధాలను సరిపడా అందించడంలేదని, దీనివల్ల యుద్ధం కొనసాగించడం, కీలకప్రాంతాలను స్వాధీనం చేసుకున్నా తమ అధీనంలో కొనసాగించడం కూడా కష్టం అవుతున్నదని, ఇందుకు కేవలం రష్యా రక్షణ మంత్రిత్వశాఖదే బాధ్యత అని వాగ్నార్‌చీఫ్ వెల్లడించారు. ఇందుకు సంబంధించి రక్షణమంత్రి షెర్గేయి షోయిగుకు లేఖలు కూడా రాసారు. తాము స్వాధీనంచేసుకున్న ప్రాంతాలను రష్యా కోరితే చెచెన్ నేత రమజాన్ కదిరోవ్‌కు అప్పగిస్తామని కూడా వాగ్నార్‌చీఫ్ ప్రకటించారు.

ఈనెల పదవ తేదీలోపు ఉత్తర్వులు ఇస్తే తాము సిద్ధంగా ఉన్నామన్నారు. బఖుమట్‌తోపాటు అఖ్మట్ బెటాలియన్‌ను కూడా అప్పగిస్తామని చెప్పారు. అఖ్మట్ బెటాలియన్ చెచెన్యా శక్తివంతమైన నేత కదిరోవ్ చేతిలో ఉన్నాయి. రష్యాకు చెందిన ముస్లిం మెజార్టీ రిపబ్లిక్ ఆఫ్‌చెచెన్యాను కదిరోవ్ 15 ఏళ్లపాటు నిరాఘాటంగా పరిపాలించాడు. సుదీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న ఆయుధాల కొరతకారణంగానే తమ కమాండర్లు, ఫైటర్లు వెనక్కిపోతామంటున్నారని చెప్పాడు.



## ఎంబిబిఎస్‌లో చేరిన 63యేళ్ల మహిళ..

**చెన్నై, మే 7:** ప్రజా సేవ చేయాలన్న ఉద్దేశంతో 63 యేళ్ల మహిళ పుదుచ్చేరిలోని కారైకాల్‌లోని ఓ వైద్య కళాశాలలో చేరి పలువురి ప్రశంసలు అందుకుంటున్నారు. మధ్యప్రదేశ్‌లోని అమ్ల ప్రాంతానికి చెందిన సుజాత సైన్యంలో 8 యేళ్లు పనిచేసి ఉద్యోగ విరమణ పొందారు. తర్వాత స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో అధికారి హోదాలో కొన్నాళ్లు పని చేశారు. ఉద్యోగ విరమణ కాలంలో ప్రజలకు సేవ చేయాలని నిర్ణయించారు. అందుకు వైద్య రంగమే తనకు సరైందని భావించారు. రెండుసార్లు నీట్ రాసి గతేడాది ఉత్తీర్ణత సాధించారు. పుదుచ్చేరి కారైకాల్‌లోని వినాయక మిషన్ వైద్య కళాశాలలో ఈ యేడాది జనవరిలో ఎంబిబిఎస్‌లో చేరారు. ఆమె తొలిరోజు తరగతి గదిలోకి అడుగు పెట్టగానే కొత్త ప్రొఫెసర్ వచ్చినట్లు భావించిన విద్యార్థులు లేచి నిలుచున్నారు. తానూ విద్యార్థినేనని ఆమె చెప్పినా వారు నమ్మలేదు. గుర్తింపు కార్డు చూపించడంతో ఆశ్చర్యపోయారు. ఆస్పత్రిలేని తన గ్రామంలో వైద్య సేవలు అందించాలన్నదే తన లక్ష్యమని ఆమె వెల్లడించారు. సుజాత భర్త వినోద్‌యాదవ్(66) ప్రముఖ పారిశ్రామికవేత్త. ఆమె కుమారుడు కూడా వైద్యుడు కావడం గమనార్హం.



# మణిపూర్‌లో డ్రోన్లతో నిఘా

**ఇంఫాల్, మే 7:** మణిపూర్‌లో ఎస్‌టి రిజర్వేషన్ల అంశంలో జరుగుతున్న ఘర్షణలపై నిఘా కోసం డ్రోన్లను వినియోగిస్తున్నారు. ఘర్షణలు తీవ్రంగా జరిగిన కేంద్రాల్లో ఒకటైన చురాచాంద్‌పూర్‌లో విధించిన కర్ఫ్యూను ఆదివారం మూడుగంటలపాటు సడలించారు. మణిపూర్‌లో తాజా పరిస్థితిపై రక్షణశాఖ ప్రతినిధి మాట్లాడుతూ సైన్యం గగనతల నిఘా వ్యవస్థను పెంచింది. అందుకోసం ఇంఫాల్ లోయలో డ్రోన్లను, హెలికాప్టర్లను మోహరించాం అని వెల్లడించారు.

ఉదయం 7 గంటల నుంచి కర్ఫ్యూను ఎత్తేయడంతో ప్రజలు పెద్ద సంఖ్యలో నిత్యావసరాల కొనుగోలుకు వీధుల్లోకి వచ్చారు. తిరిగి ఉదయం 10 గంటల నుంచి కర్ఫ్యూను అమలు చేశారు. ఈ సందర్భంగా సైన్యం, అస్సాం రైఫిల్స్ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించాయి. ఇప్పటికే దాదాపు 10 వేలమంది సైనికులు, పారామిలిటరీ సిబ్బంది, కేంద్ర పోలీస్ బలగాలను మణిపూర్‌లో మోహరించారు. శనివారం సాయంత్రం కూడా 3 గంటల నుంచి 5 గంటల వరకు కర్ఫ్యూను సడలించారు.

రాష్ట్ర ప్రభుత్వం వివిధ వర్గాలతో చర్చలు జరిపిన తర్వాత చురాచాంద్‌పూర్ జిల్లాలో పరిస్థితి కొంత మెరుగైందని మణిపూర్ ముఖ్యమంత్రి బీరెన్‌సింగ్ తెలిపారు. మే 3 నుంచి రాష్ట్రంలో కర్ఫ్యూను అమలులోకి తెచ్చారు. ఘర్షణల వల్ల 13,000మంది ఊర్లు విడిచి సురక్షిత ప్రాంతాలకు, ప్రభుత్వ శిబిరాలకు తరలివెళ్లగా, 54మంది మరణించారు.



**హింసపై స్పందించిన మణిపూర్ ఉక్కు మహిళ జోక్యం చేసుకోవాలని ప్రధానికి విజ్ఞప్తి:** తన సొంత రాష్ట్రంలో జరుగుతున్న హింసాత్మక ఘర్షణలపై మణిపూర్ ఉక్కుమహిళగా పేరున్న ఇరోమ్ షర్మిల స్పందించారు. ప్రస్తుత సమస్యకు మూల కారణాలను అర్థం చేసుకొని పరిష్కరించడానికి మణిపూర్‌ను సందర్శించాలని ప్రధాని మోడీతోపాటు కేంద్ర హోంమంత్రి అమిత్‌షాకు షర్మిల విజ్ఞప్తి చేశారు. మణిపూర్ తగులబడుతోంది. మా ప్రజల బాధలు చూసి నేను విషాదంలో మునిగాను. మైతీలు, గిరిజనులు అందరికీ విజ్ఞప్తి చేస్తున్నా..ఐక్యత ప్రదర్శించి హింసకు స్వస్తి పలకండి. మహిళలు తల్లి మనసుతో ఆలోచించి శాంతి నెలకొలిపేందుకు తమ శక్తిని వినియోగించాలి అని షర్మిల విజ్ఞప్తి చేశారు. మణిపూర్‌లో తన కళ్ల ఎదుట జరిగిన ఓ హింసాత్మక ఘటనతో చలించిపోయిన షర్మిల 16 యేళ్లపాటు నిరాహార దీక్ష చేపట్టి రికార్డు సృష్టించారు. ఉక్కు మహిళగా ప్రసిద్ధి చెందారు. మణిపూర్‌లో సైనిక దళాల ప్రత్యేక చట్టం(ఎఎఫ్ఎస్‌పిఎ) రద్దును ఆమె డిమాండ్ చేస్తూ నిరసనకు దిగారు. ఆహారం తీసుకునేం దుకు ఆమె నిరాకరించడంతో ఇంఫాల్‌లోని ప్రభుత్వ ఆస్పత్రిలో ఆమెను ఓ ప్రత్యేక గదిలో ఉంచి నాసోగాస్ట్రిక్ ఇన్‌ట్యూబేషన్ పద్ధతిలో ఆమెకు ముక్కు ద్వారా సెలైన్, ఇతర ఔషధాలను అందించారు. ఇరోమ్ షర్మిల 2000 నవంబర్ 5న చేపట్టిన నిరాహార దీక్షను 2016 ఆగస్టు 9న విరమించారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 2380, మృతులు 21

### దేశంలో మొత్తం బాధితులు 4,49,69,630

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే7:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 2380 కేసులు నమోదయ్యాయి. మృతి 21 మంది. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,69,630కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటివరకు 4,44,10,738మంది కోలుకోగా 27,212మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటివరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,680 చేరినట్లు కేంద్రప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీరేటు) 98.76శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాలరేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య81,67,342కి చేరగా,80,16,930మంది వరకు కోలుకున్నారు. 1,48,536మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,00,135కి చేరింది.అందులో 68,21,448మంది కోలుకున్నారు. 71,871 మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,87,190కి చేరింది.అందులో 40,46,159మంది కోలుకున్నారు.40,351మంది మరణించారు.తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య36,09,751కి చేరింది. అందులో 35,70,251మంది కోలుకున్నారు. 38,074మంది మరణించారు.

## ప్రపంచదేశాల్లో పెరుగుతున్న వైరస్ బాధితులు

### 68.77 కోట్లకుపెరిగిన కరోనా కేసులు, 68.70 లక్షలకు చేరిన మరణాలు

**జెనీవా, మే 7:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ఆదివారం నాటికి అన్నిదేశాల్లోను మొత్తం కలిపి 68.77కోట్లకుపైగా కేసులునమోదుకాగా 68.70 లక్షల మరణాలు సంభవించాయి. మరో 39,191 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 66.02 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.06 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.90 కోట్లమందికి కరోనాసోకి వారిలో 20.54 లక్షలమందిచనిపోయారు. మరో 67365 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.48 కోట్లకుపైగా నమోదుకాగా మరో 21.04లక్షల మంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో 12.63 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 16.30 లక్షలమందిచనిపోయారు. మరో 6395 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.21 కోట్లకుపైగా నమోదుకాగా మరో 25.81 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుఓపోరాటంచేస్తున్నారు. ఆసియాదేశాల్లో మొత్తం 21.67 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 15.45 లక్షలమంది చనిపోయారు. మరో 15,666 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.06కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.45 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటం చేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం కరోనా బాధితులు 6.86 కోట్లకుపైగా నమోదుకాగా మరో 13.54 లక్షలమంది చనిపోయారు. మరో 10,128 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.64కోట్లకుపైగా నమోదుకాగా మరో 7,95,057 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 2,58,735 మందిచనిపోయారు. రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,76,804 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.42 కోట్లకుపైగా కరోనాబాధితులుంటే వారిలో 27,416 మందిపరిస్థితి ఆందోళనగాఉంది. రికవరీలు 1.40కోట్లకుపైగా నమోదు కాగా మరో 1,36,303 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది.


## దేశం సంక్షోభంలో ఉంటే షరీఫ్, భుట్టోలు విదేశపర్యటనలా?

### లాహోర్‌లో పిటిఐ ర్యాలీలో మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్



**లాహోర్, మే 7:** దేశం తీవ్రస్థాయి ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతుంటే ప్రధాని షరీఫ్, విదేశాంగమంత్రి బిలావల్ భుట్టోలు విదేశప్రయాణాలేమిటని పాక్ మాజీ ప్రధాని పిటిఐ అధినేత ఇమ్రాన్‌ఖాన్ ధ్వజమెత్తారు. నగరంలో జరిగిన పిటిఐ ర్యాలీలో ఇమ్రాన్‌మాట్లాడుతూ ప్రపంచంలో పాకిస్థాన్ అవమానాలకు గురవుతోందని, ప్రపంచ వ్యాప్తంగా పర్యటిస్తున్నందున బిలావల్‌ను అడుగుతున్నాం. మీరు పర్యటనలకు వెళ్లబోయేముందు దేశం డబ్బును ఖర్చుయపెడుతున్నా దీనినుంచి ప్రయోజనమా నష్టమా అన్న దానిపై ఎవరినైనా ప్రశ్నించండి అని ఇమ్రాన్ అన్నారు. ప్రస్తుతం పాక్ ప్రధాని షరీఫ్‌యుకెలో కింగ్ ఛార్లెస్3 పట్టాభిషేకం వేడుకల్లో పాల్గొన్నారు. మరోవైపుభుట్టో ఎస్‌సిఒ సమావేశంలో పాల్గొనేందుకు గోవాకు వచ్చారు. ఎస్‌సిఒ విదేశాంగమంత్రుల మండలి సమావేశాలో బిలావల్ మాట్లాడుతూ తమ దేశం ఉగ్రవాదానికి బలయిందని అన్నారు.వ్యక్తిగతంగా తాను సైతం బాధితుడినేనని తన తల్లి బేనజీర్ భుట్టో కూడా ముష్కరుల చేతుల్లో హతమయ్యారని తెలిపారు. అయితే ఉగ్రవాదాన్ని దౌత్యసం బంధాల్లో ఆయుధంగా వినియోగించకూడదంటూ పరోక్షంగా భారత్ ను దెప్పిపొడిచారు. ఈ సదస్సులో భారత విదేశాంగమంత్రి జైశంకర్ మాట్లాడుతూ ఉగ్రవాదం అంశాన్ని ప్రధానంగా ప్రస్తావించారు. పాక్‌పేరు ప్రస్తావించకుండానే ఆదేశంపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తీవ్రవాదాన్ని ఏరూపంలో ఉన్న సమర్థించకూడదని సీమాంతర ఉగ్రవాదం పెనుముప్పు అని ఆయన అన్నారు.

# 'జవాన్'తో సందడి చేయనున్న షారూఖ్



ఈ ఏడాది జనవరిలో పఠాన్‌తో బాక్సాఫీసు వద్ద సెన్సేషనల్ రికార్డులు క్రియేట్ చేశారు బాలీవుడ్ బాద్‌షా షారూఖ్‌ఖాన్.. ఇపుడు మరోసారి జవాన్‌గా ఆడియెన్స్‌ను అలరించటానికి సిద్ధమయ్యారు. మాస్ అండ్ కమర్షియల్ సినిమాలను తెరకెక్కించటంలో తనదైన ప్రత్యేకతను చాటుకున్న దర్శకుడు అట్లీ దర్శకత్వంలో జవాన్ చిత్రం రూపొందు తోంది.. రెడ్ చిల్లీస్ ఎంటర్‌టైన్ మెంట్స్ బ్యానర్‌పై గౌరీ ఖాన్ ఈచిత్రానిన భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు.. సెప్టెంబర్ 7న ప్రపంచ వ్యాప్తంగా హిందీ, తెలుగు, తమిళ భాషల్లో సినిమాను విడుదల చేయనున్నట్టు నిర్మాతలు తెలిపారు. దీనికి సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేశారు. ఇందులో ఓమాస్క్ ధరించిన హీరో పదునైన ఈటెను పట్టుకుని ఎగురుతున్నాడు. పోస్టర్‌ను గమనిస్తే మరోసారి షారూఖ్ మాస్ అండ్ ఇన్‌టెన్స్ క్యారెక్టర్‌తో ఆకట్టుకోనున్నారని స్పష్టమవుతోంది..షారూఖ్ కథానాయకుడిగా నటిస్తున్న ఈచిత్రంలో మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి కీలకపాత్రలో నటిస్తున్నారు. లేడీ సూపర్‌స్టార్ నయనతార, ఈచిత్రంతో బాలీవుడ్ ఎంట్రీ ఇస్తోంది.. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా పోస్టర్, టైటిల్, అనౌన్స్‌మెంట్ వీడియో సినిమాపై అంచనాలను పెంచేసింది.. మ్యూజిక్ సెన్సేషన్ అనిరుధ్ సంగీతం అందిస్తున్నారు.

# మ్యూజిక్ యూనివర్సిటీ వస్తే 200 మంది ఇళయరాజాలను తయారు చేస్తా: ఇళయరాజా...

శర్మన్ జోషి, శ్రియా శరణ్ సుహాసిని మూలే, ప్రకాష్‌రాజ్ తదితరులు ప్రధానపాత్రల్లో నటించిన చిత్రం మ్యూజిక్ స్కూల్.. మ్యాస్ట్రో ఇళయరాజా సంగీత సారథ్యం వహిస్తున్న మల్టీ లింగ్వువల్‌మ్యూజికల్ మూవీ మే 12న విడుదలకానుంది..తాజాగా ఈచిత్రం ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు.. తెలంగాణ మంత్రి కెటిఆర్, ఇళయరాజా చేతులమీదుగా మ్యూజిక్‌స్కూల్ జ్యూక్ బాక్స్‌ను విడుదల చేశారు. అనంతరం మంత్రి కెటిఆర్ మాట్లాడారు.. ఇళయరాజాగారితో కలిసి ఈ వేదికపై ఇలా ఉండటానికి అరుదైన గౌరవంతా భావిస్తానని అన్నారు. ఆయనకు పెద్ద ఫ్యాన్‌ని అని అన్నారు. ఎంటైర్‌టీంకు అభినందనలు అని తెలిపారు. ట్రైలర్‌ను చూస్తుంటే చక్కగా తెరకెక్కించారని తెలుస్తోందన్నారు. పాపారావుగారు, నాకు 16-17ఏళ్లుగా తెలుసు




అన్నారు. తెలం గాణ ఉద్యమంలో మా వెనుక ఉండి బాగా సపోర్ట్‌చేశారన్నారు.. తెలంగాణ ఏర్పడ్డాక ఐదేళ్లపాటు సలహాదారుగాపనిచేశారని అన్నారు. ఈసినిమాకు మ్యూజిక్ స్కూల్ అని పేరు పెట్టారు కానీ, మ్యూజిక్ యూనివర్సిటీ లాంటి ఇళయరాజాగారి పక్క నిలబడే అవకాశం ఇపుడు కల్గిందన్నారు. ఈచిత్రం మంచిసక్సెస్‌కావాలనికోరుకుంటున్నానని అన్నారు. అలాగే తెలంగాణలో ఇళయరాజాగారుఏ మంచి మ్యూజిక్ యూనివర్సిటీని లీడ్ చేయాలని రిక్వెస్ట్ చేస్తున్నానని అన్నారు. ఆయన అంగీకరిస్తే అది మాకెంతో గర్వకారణమని అన్నారు.గౌరవంగా భావిస్తానని అన్నారు.. మే 12న రిలీజ్ అవు తున్న ఈచిత్రాన్నిచూసి పెద్ద సక్సెస్ చేస్తారని భావిస్తున్నానని అన్నారు. పాపా రావుగారు మరెన్నో మంచిసినిమాలు చేయాలని కోరుకుంటున్నానని అన్నారు. ఇళయరాజా మాట్లా డుతూ, కెటిఆర్‌గారే స్వయంగా కోరితే కాదంటానా అన్నారు.. కచ్చితంగా చేస్తామనే చెబుతా మని అన్నారు. మ్యూజిక్ నేర్చుకుంటే వయొలిన్స్ ఉండదు అన్నారు. మోసం ఉండదన్నారు.ప్రజల మధ్య స్నేహం పెరుగు తుందన్నారు. ఫ్యామిలీతో మంచి అనుబంధం ఏర్పడుతుందన్నారు. మంత్రి కెటిఆర్ గారు చెప్పినట్టు ఇక్కడ మ్యూజిక్ యూనివర్సిటీ వస్తే. నేను ఒకటి రెండు కాదు.. 200 మంది ఇళయరాజాలను మీనుంచి తయారుచేస్తానని అన్నారు. మనదేశం నుంచి విదేశాలకు వెళ్లిగొప్పగా సంగీతాన్ని ప్రదర్శిం చాలని, నేనుచేసి చూపిస్తానని అన్నారు. మన దేశంలో ఎంతో శక్తివంతమైన ప్రజలున్నారని తెలిపారు. నేను దాని రుజువుచేస్తానని అన్నారు. కెటిఆర్‌గారి రిక్వెస్ట్‌నునేడు యాక్సెప్ట్ చేస్తున్నానని అన్నారు. చిత్ర దర్శకుడు పాపారావు బియ్యాలమాట్లాడుతూ, ఈచిత్రాన్ని తెలుగు రాష్ట్రాల్లో దిల్‌రాజు రిలీజ్ చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో షాన్, శ్రియాశరణ్, నిర్మాత దిల్‌రాజు, సునీల్ నారంగ్, అభిషేక్ నామా, ఆదిత్య గుప్తా, జయేష్ రంజన్ పాల్గొన్నారు.

# యూనిక్ కాన్సెప్ట్‌తో 'ఊరు పేరు భైరవకోన'

ప్రామిసింగ్ యంగ్ హీరో సందీప్ కిషన్, టాలెంటెడ్ దర్శకుడు విఐ ఆనంద్ ఫాంటసీ అండ్ అడ్వెంచరస్ యాక్షన్ మూవీ ఊరు పేరు భైరవకోన.. విడుదలకు సిద్ధమైంది..హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా నిర్మిస్తున్నారు. ఏకె ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై అనిల్ సుంకర సగర్వంగా సమర్పిస్తున్నారు. బాలాజీ గుత్తా ఈచిత్రానికి సహనిర్మాత . తాజా ఆదివారం టీజర్‌ను విడుదల చేశారు. శ్రీకృష్ణదేవరాయలు కాలంలో ఉన్న గరుడ పురాణంలోని నాలుగుపేజీలు కన్పించకుండా పోయాయని వివరించే పవర్‌ఫుల్ వాయిస్ ఓవర్‌తో ప్రారంభమవుతుంది.. భైరవకోన అని పిలవబడే



ఈ ఫాంటసీ ప్రపంచంలోకి రావటమే తప్పితే.. బయటికి పోవటం ఉండదు.. హీరో సమాధానలు వెతకటానికి అక్కడకు చేరుకుంటాడు.. కథ కొత్తగా, కథనం ఎంగేజింగ్‌గా ఉంది.. ఫాంటసీ సబ్జెక్టులను అందించటంలో దిట్టఅయిన విఐ ఆనంద్‌భైరవకోనని అద్భుతంగా తీర్చిదిద్దారు. సందీప్ కిషన్ యాక్షన్ అవతార్‌లో కన్పించారు. రాజ్‌తోట అందించిన సినిమాటోగ్రఫీ ఆకట్టుకుంది.. శేఖర్‌చంద్ర బ్యాగ్రౌండ్ స్కోర్ విజువల్స్‌ను ఎలివేట్ చేసింది.. టీజర్ సినిమాపై భారీ అంచనాలను నెలకొల్పింది.. వర్షా బొల్లమ్మ, కావ్య థాపర్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈసందర్భంగా సందీప్ కిషన్ మాట్లాడారు.. బర్త్‌డే రోజున టీజర్ విడుదల కావటం ఆనందంగా ఉందన్నారు.తొలిసారి చండీయాగం చేసి టీజర్ విడుదల చేయటం చాలా పాజిటివ్‌గా ఉందన్నారు. రాజేష్ దండాతో సినిమా చేయటం ఆనందంగా ఉందన్నారు. ఈసినిమాకు అన్నిటికన్నా బాగా కుదిరిన విషయం.. అనిల్‌గారని, నాకు ఎపుడూ తోడుండేది అనిల్ అన్నారు. ఆయన నుంచి చాలా విషయాలునేర్చుకున్నానని తెలిపారు. అనిల్‌గారు లేకుంటే ఈసినిమా ఇక్కడి దాకా వచ్చేది కాదన్నారు. టీజర్ అందరికీ నచ్చటం ఆనందంగా ఉందన్నా రు. విఐ ఆనంద్ మాట్లాడుతూ, టైగర్‌సినిమా తనకు మంచి గుర్తింపు నిచ్చిందన్నారు. సందీప్ నమ్మకం వలనే ఈసినిమా సాధ్యమైందన్నారు. సందీప్ పుట్టినరోజున ఈ చిత్రం టీజర్‌విడుదల కావ టం అనందంగా ఉందన్నారు. యూనిక్ కాన్సెప్ట్‌తో ఉంటుందని అదే సమయంలో ఫుల్ ఎంటం టైన్‌మెంట్ ఉంటుందన్నారు. సూపర్ నాచురల్ ఫాంటసీ ఎలిమెంట్స్ ఉంటాయన్నారు. నిర్మాత రాజేష్‌గారు ఎక్కడా రాజీపడకుండా పూర్తి సహకారంఅందించారని తెలిపారు. అనిల్ సుంకర, కావ్య థాపర్, నిర్మాత రాజేష్ దండా తదితరులుమాట్లాడారు.



# నెటిజన్లు ఫిదా!

రుహాని శర్మ.. 'చిలసౌ' మూవీతో తెలుగులోఎంట్రీ ఇచ్చింది.. ఈసినిమాలో ఆమె నటనకు ప్రేక్షకులు ఫిదా అయ్యారు. ఇందులోనటించినందుకు గానూ ఉత్తమ డెబ్యూ నటిగా సైమా అవార్డును సొంతం చేసుకుంది..ఆపై హిట్‌మూవీతో అలరించింది.. ఇదిలా ఉండగా సోషల్‌మీడియాలోఆమె అభిమానులతో నిత్యం టచ్‌లోనే ఉంటోంది.. తాజాగా ఆమె షేర్ చేసిన ఫొటోలకు నెటిజన్లు ఫిదా అవుతు న్నారు.. గ్లామరస్ పిక్స్‌తో కుర్రాళ్లను ఆకట్టుకుంటోంది.. బ్లాక్ డ్రెస్‌లో ఉన్నఫొటోలను షేర్ చేసింది.. ఈడ్రెస్‌లో ఈ భామ మరింత హాట్‌గాకన్పిస్తోందనేకామెంట్లు వస్తున్నాయి.. ఈ ఫొటోకు ఇప్పటిదాకా 70వేలకు పైగా లైకులు పచ్చిపడ్డాయి.. అంతేకాదు కామెంట్లు కూడ వచ్చిపడుతున్నాయి.. లుక్స్‌తో కిల్ చేస్తోంది.. అంటూ కామెంట్ల వర్షం కురుస్తోందిపుడు.. కాగా ఇన్‌స్టాగ్రామ్‌లో ఆమెకు 1.2 మిలియన్లమంది ఫాలోవర్స్ ఉన్నారు.

# సూపర్‌స్టార్ మూవీలో సీనియర్ భామ



టాలీవుడ్ సూపర్‌స్టార్ మహేష్‌బాబు తాజాగా త్రివిక్రమ్ దర్శకతంలో ఓ సినిమా చేస్తున్నా రు. ఈసినిమాకు సంబంధించి ఓ ఆసక్తికరమైన వార్త విన్పిస్తోంది.. ఈసినిమాలో బాలీవుడ్ సీనియర్ హీరోయిన్ కాజోల్ కీలకపాత్రలో నటిస్తోం దనే ప్రచారం వచ్చింది.. మరి ఆమె ఓ పాత్రలో కన్పిస్తుందో తెలియాలంటే కొద్ది రోజులు వెయిట్ చేయాల్సిందే మరి. కాగా త్రివిక్రమ్ తన ప్రతి సినిమాలో సీనియర్ హీరోయిన్స్‌ను అత్త, తల్లి పాత్రలు చేస్తుంటారు..మరి ఇందులోకాజోల్ కు ఏ పాత్ర ఇస్తారో అని అభిమానుల్లో చర్చ సాగు తోంది.. కాగా ఈచిత్రంలోని ఓయాక్షన్ సీన్ కోసం సారథి స్టూడియోస్‌లో ఓభారీ సెట్ వేస్తు న్నారు.. ఈచిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలు ఏర్పడ్డాయి.. ఈసినిమాను తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో కూడ ఒకేసారి రిలీజ్ చేసేందుకు యూనిట్ ప్లాన్‌చేస్తోంది.. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ భారీఎత్తు ఈసినిమాను నిర్మిస్తోంది.. ఈసినిమా మహేష్ కెరీర్‌లో28వ చిత్రంగా రాబోతోంది. ఈచిత్రంలో పూజాహెగ్డే, శ్రీలీల హీరోయిన్లుగా నటిస్తున్నారనే విషయం తెలిసిందే.

# బోయపాటి, రామ్ చిత్రం డబ్బింగ్ ప్రారంభం



బ్లాక్ బస్టర్‌మేకర్ బోయపాట శ్రీను,ఉస్తాద్ రామ్ పోతినేని కాంబినేషన్‌లో రూపొందుతున్న క్రేజీచిత్రం బోయపాటిరాపో.. శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది.. టాలీవుడ్ క్రేజీ ప్రాజెక్టుల్లో ఒకటిగా రూపొందుతున్న ఈచిత్రంలో అన్ని కమర్షియల్ ఎలిమెం ట్స్‌తోపాటు యాక్షన్, మాస్ ఎక్కువగా ఉండబో తున్నాయి... పవన్‌కుమార్ సమర్పణలో శ్రీనివాస సిల్వర్ స్క్రీన్ బ్యానర్‌పై శ్రీనివాస చిట్టూరి భారీ బడ్జెట్‌తో అత్యంత నిర్మాణ విలువలతో ఈచిత్రాన్ని ప్రతిష్టాత్మకగా నిర్మిస్తున్నారు. తాజాగా ఈచిత్రానికి సంబంధించిన డబ్బింగ్ పనులు ప్రారంభ మయ్యాయి.. ఈ మేరకు డబి ్బంగ్ స్టూడియో నుంచి దర్శకుడు బోయపాటి ఫొటోని మేకర్స్ రిలీజ్ చేశారు.. ఇటీవల విడుదల చేసిన ఈచిత్రం ఫస్టులుక్‌కు మంచి స ్పందన వచ్చింది. మోస్ట్ హ్యాపెనింగ్ హీరోయిన్ శ్రీలీల మాస్ యాక్షన్ ఎంటర్ టైనర్‌లో రామ్‌కు జోడీగా నటిస్తోంది. ఇందులో ప్రముఖ పాత్రల్లో కొంతమంది ప్రముఖ నటులు నటిస్తున్నారు. థమన్ సంగీతం అందిస్తున్నారు.

# ఎమోషనల్‌గా కనెక్ట్ అయ్యా: నందిని రెడ్డి



సంతోష్ శోభన్ తదుపరి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'అన్నీ మంచి శకునములే' లో కన్పించనున్నారు. నందిని రెడ్డి దర్శకత్వం వహిస్తు న్నారు. ఈ ఫ్యామిలీ డ్రామాలో మాళవిక నాయర్ హీరోయిన్‌గా నటించింది.. కాగా యూనిట్ కొన్ని వీడియోలను రిలీజ్ చేసింది.. ఇపుడు దర్శకుడరాలి వంతు వచ్చింది..అందమైన ఇంటిలో ఆహ్లాదకరమైన జీవితాన్ని గడపటం కోసం నగరానికి దూరంగా ఉంటున్నట్టు నందిని రెడ్డి పేర్కొన్నారు. సినిమా అనేది తన జీవితంలో ఒక భాగం మాత్రమేనని తెలిపారు.. నందిని రెడ్డి ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి నపుడు కేవలం కొద్దిమంది లేడీ టెక్నీషియన్లు మాత్రమే ఉండేవారని పేర్కొంది.. తాను ఒంటరి తల్లి వద్ద పెరిగానని ఆమె పేర్కొంది.. దివంగత తండ్రి తన మొదటి సినిమా చూడలేకపోయినందుకు చాలా నిరాశకు లోనైనట్టు తెలిపింది.. సక్సెస్ అంటే నాకు నచ్చినకథలు, మా మార్గంలో చెప్పుకునే స్వేచ్ఛ అని పేర్కొన్నారామె..అన్నీ మంచి శకునములే చిత్రం తనకు ఎంతో ప్రత్యేకమని,ఎందుకంటే తన ఎమోషన్స్ ఎక్కువ భాగం ఉన్నాయని పేర్కొన్నారు. ఈచిత్రం ఎమోషనల్‌గా కనెక్ట్ అయ్యానని పేర్కొంది. ఈచిత్రం ఈనెల 18న విడుదలకానుంది.

# 'అఖండ-2' తాజా సమాచారం



యాక్షన్ చిత్రాల సంచలన దర్శకుడు బోయపాటి శ్రీను నటసింహ నందమూరి బాలకృష్ణతో 'అఖండ' సినిమా చేసి హిట్ అందుకున్నారు. అఖండలో శివుడ్ని, శివభక్తితోపాటు బాలయ్య తన నటవిశ్వరూపాన్ని మరోసారి అఖండ సినిమాతో నిరూపించారు. ఈసినిమా సీక్వెల్ కోసం ఫ్యాన్స్ ఎంతగానో ఎదురుచూస్తున్నారు.. ఇప్పటికే కొన్ని నెలల క్రితం అఖండ2 కచ్చితంగా ఉంటుందని బాలయ్య ప్రకటించారు కూడ. ఈనేపథ్యంలో ఈసినిమా షూటింగ్ పై ఓ రూమర్ నడుస్తోంది.. అక్టోబర్ నుంచి ఈసినిమాపూజా కార్యక్రమాలు జరుపుకుని షూటింగ్‌కు వెళ్తుందనే టాక్ విన్పిస్తోంది. కాగా జూన్10న బాలయ్య పుట్టినరోజు సందర్భంగా అఖండ 2 అధికారికంగా ప్రకటించ నున్నారని టాక్ విన్పిస్తోంది.. ఈచిత్రంలో బాలయ్య ద్విపాత్రా భినయం చేయనున్నారని అంటున్నారు. బాలయ్య బాడీ లాంగ్వేజ్‌కి తగ్గట్టుగా ఈచిత్రానికి సరికొత్త స్టోరీని బోయపాటి ప్లాన్ చేశారని తెలిసింది..

# శ్రీమతిపై ఆసక్తికర ఫన్నీపోస్ట్



కన్నడ రాకింగ్ స్టార్ యష్ హీరోగా నటించిన కేజీఎఫ్ చిత్రాలతో పాన్‌ఇండియా వైడ్‌గా ఆయన ఎలాంటి క్రేజ్‌ను సొంతం చేసుకున్నారో తెలిసిందే.. మరి ఇప్పటికీ అదే గెటప్‌లో ఉన్న యష్ తన తదుపరి చిత్రం చేయటానికి రెడీ అవుతున్నారు. ఇక ఈ అవైటెడ్ ప్రాజెక్టు స్టార్ట్ కావటానికి టైం తీసుకోనుండగా, ఈ గ్యాప్‌ను తన ఫ్యామిలీతో హ్యాపీగా గడుపుతున్నా రాయన.. తాజాగా తన భార్యపై ఓ ఆసక్తి కరమైన ఫన్నీ పోస్టును షేర్ చేశారు. దీంతో ఫాలోవర్స్‌కు హ్యాపీ మూమెంట్ అందించారు. మరో ఓ రోడ్‌పై నడుస్తూ నా భార్య నాతో నడిచేటపుడు అనుకునేది ఒకటి..కానీ అయ్యేది ఒకటి అంటూ రెండు ఫొటోలు పెట్టారు.. కానీ రియాలిటీ ఏంటంటే ఇద్దరం కలిసి తమ పిల్లలు ఒకొకరిని మోస్తూ నడుస్తామని ఇంకో పిక్‌తో షేర్ చేసి ఈ ఫన్నీ మూమెంట్‌ని తాను షేర్ చేశారు.. దీంతో ఈఫొటోలు అభిమానుల్లో వైరల్‌గా మారాయి.

# డిజిటల్ ప్రీమియర్‌కు రెడీ


స్టార్ భామ సమంత రూత్‌ప్రభు ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం శాకుంతలం.. ఈచిత్రానికి గుణశేఖర్ దర్శకత్వం వహించిన సంగతి విదితమే. .ఈచిత్రం థియేటర్లలో విడులైంది.. తాజా సమాచారం ప్రకారం శాకుంతలం అమెజాన్ ప్రైమ్ వీడియోలో మే 12నుంచి ప్రసారం కానుం



దని తెలిసింది.. ప్రైమ్ వీడియో నుంచి అధికారిక ప్రకటన ఇంకా విడుదల కాలేదు. శాకుంతలం చిత్రంలో అల్లు అర్జున్‌కుమార్తె అల్లు అర్హాఅర్జున్ తొలిసారిగా వెండితెరపై ఎంట్రీ ఇచ్చింది. . ఈచిత్రం లో మోహన్‌బాబు, ప్రకాష్‌రాజ్, ఆదితి బాలన్, గౌతమి, అనన్య నాగళ్ల, అల్లు అర్హా, కబీర్ దుహన్ సింగ్ ముఖ్యపాత్రల్లో నటించారు..మణిశర్మ సంగీతం అందించారు.

# లియో సెట్స్‌లో మలయాళ నటి జాయిన్

కోలీవుడ్ స్టార్ హీరో విజయ్, సక్సెస్‌ఫుల్ దర్శకుడు లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న యాక్షన్‌ప్యాక్డ్ చిత్రం లియో.. ఈ బిగ్గీలో త్రిష కృష్ణన్ హీరోయిన్‌గా నటిస్తోంది. ప్రస్తుతం ఈచిత్రం కొత్త షెడ్యూల్ చెన్నైలోజరుగుతోంది.. మలయాళ నటి శాంతి మాయాదేవి ఆదివారం



చెన్నైలో లియో సెట్స్‌లో జాయిన్ అయినట్టు సమాచారం.. లోకేష్ కనగరాజ్‌తో దిగిన సెల్ఫీని కూడ ఆమె షేర్ చేసింది.. ప్రియా ఆనంద్ , సంజయ్ దత్, గౌతమ్ వాసుదేవ్ మీనన్, మిస్కిన్, అర్జున్, మాథ్యూ థామస్, మన్సూర్ ఆఖీ ఖాన్, తదితరులు నటిస్తున్నారు.. సెవెన్ స్క్రీన్ స్టూడియోస పతాకంపై నిర్మిస్తున్న ఈచిత్రానికి అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నారు. లియో చిత్రం ఈ ఏడాది అక్టోబర్ 19న ప్రేక్షకుల ముందుకు రావటానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

## బాధిత కుటుంబానికి భరోసానిచ్చిన అగ్నికులక్షత్రియులు

కవిటి,మే7ప్రభాతవార్త



బాదిత కుటుంబానికి భరోసానిచ్చారు జిల్లా అగ్నికులక్షత్రియులతోపాటు రాష్ట్ర అగ్నికులక్షత్రియయూత్ ఫోర్స్, మరియు మండల,గ్రామ సంఘాలవారు.కవిటిమండలం సీమూరు గ్రామానికి చెందిన శివంగి గురుమూర్తి ఇటీవల కాలంలో తాటిచెట్టు ఎక్కి ప్రమాదవశాత్తు కిందపడి మృతిచెందాడు.ఈయనకు భార్య లక్ష్మితోపాటు ఇద్దరు చిన్నారులు ఉన్నారు.ఈకుటుంబం కడుపేదవారు కావడంతో రాష్ట్ర,జిల్లా,మండల,గ్రామ అగ్నికుల క్షత్రియ ప్రతినిధులు స్పందించారు.ఈమేరకు సోమవారంనాడు సీమూరు గ్రామానికి చెందిన దాతలు 50వేలరూపాయిల ఆర్థిక సహాకారం చేయగా రాష్ట్ర,జిల్లా,మండలసంఘాలవారు సంయుక్తంగా 20వేల రూపాయిల ఆర్థిక సహాకారాన్ని గురుమూర్తి భార్యకు అందించారు.ఈ సందర్భముగా పలువురు ప్రతినిధులు మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా ఈ కుటుంబానికి వెన్నుదన్నుగా నిలుస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమములో జిల్లా అగ్నికులక్షత్రియ ప్రధానకార్యదర్శి పులకల శ్రీరాములు,మండల అధ్యక్షులు పొల్లాయి లక్ష్మణమూర్తి,గ్రూప్ అధ్యక్షులు యిరోతు వెంకటస్వామి,ఉపకార్యదర్శి కీలు శేఖర్,మండల ప్రదానకార్యదర్శి పాతిన వెంకటరావు,గ్రామపెద్దలు శివంగి బాలరాజు,శివంగి బీమారావు,మాజీ సర్పంచ్ శివంగి ఆదినారాయణ,పెద్దలు లక్ష్మినారాయణ,రామారావు,శివంగి వల్లభరావు,శివంగి పాపయ్యలతోపాటు పలువురు గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## పదో తరగతి ఫలితాల్లో శాంతినికేతన్ విద్యార్థుల ప్రతిభ

ఇచ్ఛాపురం, మే 7 ప్రభాతవార్త



పదో తరగతి పబ్లిక్‌పరీక్ష ఫలితాల్లో శాంతినికేతన్ విద్యార్థులు ప్రతిభ కనబర్చినట్లు స్కూల్ చైర్మన్ దక్కత కృష్ణమూర్తిరెడ్డి చెప్పారు. టి.శ్రేయ 572, అన్వేష త్రిపాఠి 565 మార్కులు, టి.దయానంద్ 558, టి.నవ్య 543,ఎం.నవ్య 525, బి.జయప్రకాష్ 519 మార్కులు సాధించారు. 500కు పైబడి ఆరుగురు మార్కులు సాధించగా మొత్తం 35మందికి గాను శతశాతం ఫలితాలు సాధించినట్లు గణితంలో నూటికి నూరుశాతం ఫలితాలు సాధించామని చెప్పారు. మున్సిపల్ బాలికోన్నత పాఠశాలలో పదో తరగతి ఫలితాల్లో 74 శాతం ఉత్తీర్ణత సాధించడంతో పాటు 500కు పైగా 14 మంది మార్కులు సాధించారు. ములి పూజ మొదటి స్థానం కైవసం చేసుకున్నారు. వీరిని కమిషనర్ ఎన్.రమేష్, 9వవార్డు కౌన్సిలర్ బచ్చు జగన్‌రెడ్డి, హెచ్ఎం గగనకుమారి, తదితరులు అభినందించారు. కొళిగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల టాపర్‌గా శిఖా మహాపాత్రో 546 మార్కులు సాధించడంతో పాఠశాల యాజమాన్యం అభినందనలు తెలియజేసింది.

## బిసి సాధికార సమితి సభ్యునిగా బాలురెడ్డి

ఇచ్ఛాపురం, మే 7 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ రాష్ట్ర రెడ్డిక బిసి సాధికారసమితి సోషల్ మీడియా సభ్యునిగా తిప్పన బాలురెడ్డిని నియమించారు. జిల్లా సభ్యులుగా జీరు ధర్మారావు,చిన్నబాబురెడ్డి, కొనతాల కమలారెడ్డి, బచ్చు శంకర్‌రెడ్డిలను నియమించారు. వీరిని రాష్ట్ర కన్వీనర్ కొండ శంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బెందాళం అశోక్ అభినందించి సన్మానించారు. 2024లో తెలుగుదేశం పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు.

## నేటి నుంచి గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం

సంతబొమ్మాళి, మే 7 ప్రభాతవార్త



మండలంలోని సంతబొమ్మాళి, నౌపడశాఖ గ్రంథాలయాల్లో సోమవారం విద్యార్థులకు వేసవి విజ్ఞాన శిబిరాలు నిర్వహిస్తున్నామని లైబ్రేరియన్‌లు రామకృష్ణ, రూపవతిలు తెలిపారు. మే 8 నుంచి జూన్ 11 వరకు నిర్వహిస్తున్న ఈ విజ్ఞాన శిబిరంలో విద్యార్థులకు సృజనాత్మకత పెంపొందించే విధంగా పుస్తక పఠనం, కథలు వినుట, పుస్తక సమీక్ష, పేపర్, థియేటర్ ఆర్ట్, చిత్రలేఖనం వంటి సృజనాత్మక అంశాలు చెప్పబడతాయన్నారు. ఉదయం 8 గంటల నుంచి 12 గంటల వరకు నిర్వహిస్తున్న ఈ వేసవి శిబిరాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## ప్రతి ఇంటికి మంచినీటి కొళాయిలు ఏర్పాటు

మందస, మే 7 ప్రభాతవార్త



ప్రతిఇంటి గుమ్మం దగ్గర సుమారు 2250 కొళాయిలు ద్వారా శుద్ధమైన మంచినీటిని అందించి మరోసారి శభాష్ రాజన్న అనిపించుకున్న మంత్రి డాక్టర్ సీదిరి. మందస అంటే అభివృద్ధిలో మందగించడం కాదు.మందస అంటేనే అభివృద్ధి అనే రీతిలో నభూతో నభవిష్యత్ అన్న విధంగా నేడు మందస అభివృద్ధిని అద్దం పట్టేలా చరిత్ర సృష్టించిన ఘనత డాక్టర్ సీదిరి అప్పలరాజుదే. నిజంగా అభివృద్ధి జరిగింది కనుకనే నేడు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మందస వచ్చిన మంత్రి డాక్టర్ సీదిరికి ఘన స్వాగతం సత్కారాలతో ఆహ్వానం పలికిన ప్రజానీకం.

## శ్రీరౌతు పోలమ్మ అమ్మవారి నూతన ఆలయ ప్రతిష్ఠ

మందస, మే 7 ప్రభాతవార్త



మందస మండలం మూలిపాడు పంచాయతీ గోపాలపురం గ్రామంలో శ్రీరౌతుపోలమ్మ అమ్మవారి నూతన ఆలయం ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్న మాజీమంత్రి, పలాస మాజీ శాసనసభ్యులు గౌతు శ్యామసుందర శివాజీ. ఈ కార్యక్రమంలో భాగంగా వేద పండితులు శివాజీని వేద మంత్రాలతో ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మందస మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆ గ్రామ ప్రజలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులు వేసవి శిక్షణా శిబిరాలను సద్వినియోగపర్చుకోవాలి

కొత్తూరు, మే 7 ప్రభాతవార్త



ఆరవ తరగతి నుంచి పదో తరగతి విద్యార్థులు కొత్తూరు శాఖా గ్రంథాలయం నిర్వహిస్తున్న ప్రత్యేక వేసవి శిక్షణా శిబిరాలను సద్వినియోగపర్చుకోవాలని ఆదివారం కొత్తూరు శాఖా గ్రంథాలయ అధికారిణి తెంబూరు ఇందిర స్థానిక విలేకర్లకు ప్రకటన ద్వారా తెలియజేశారు. మే 8 నుంచి జూన్ 11 వరకు జగరబోవు ప్రత్యేక శిక్షణా శిబిరాలను ప్రతి ఒక్క విద్యార్థి కాలాన్ని వృధా చేయకుండా ఉపయోగించుకుని తద్వారా విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ఈ సందర్భంగా ఆమె విద్యార్థులకు సూచించారు. ఇదే విషయమై ఇదివరకు శాఖా గ్రంథాలయ అధికారిణి తెంబూరు ఇందిర కొత్తూరు ప్రాథమిక పాఠశాలలకు మరియు కొత్తూరు ప్రభుత్వ హైస్కూళ్లకు వెళ్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు వివరించగా వారంతా విద్యార్థులకు ప్రత్యేక శిక్షణా శిబిరాల ప్రాధాన్యతలను వివరిస్తూ ప్రతి విద్యార్థి వేసవి సెలవులను దుబారా చేయకుండా ప్రత్యేక శిక్షణా శిబిరాలకు హాజరై మీయొక్క జ్ఞానాన్ని పెంచుకోవడానికి వినియోగించుకోవాలని కోరుతూ శిబిరాల ద్వారా నచ్చిన కథలు, పుస్తకాలు నృత్యాలను, చిత్రలేఖనాలను నేర్చుకోవచ్చని విద్యార్థులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేయడం విశేషం.

## డీజీపురం హైస్కూల్‌లో విద్యార్థులకు అభినందన సభ


సంతబొమ్మాళి, మే 7 ప్రభాతవార్త



మండలం డీజీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ ఏడాది 10వ తరగతి పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ఆదివారం అభినందన సభ నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు పి.జానకిరామయ్య ఉపాధ్యాయులు విద్యార్థులకు అభినందిస్తూ మిఠాయిలు తినిపించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ ఈ సంవత్సరం 76 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 67 మంది 88 శాతం ఉత్తీర్ణత సాధించారని అన్నారు. పదోతరగతి పరీక్షల్లో కానూరు సాదనప్రియ 574, కింజరాపు కావ్యశ్రీ 573, కొన్న చాందిని 562 మార్కులు సాధించారని తెలిపారు. 500 మార్కులకు పైగా 9 మంది, 400మార్కులకు పైగా 37 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని ఆయన వివరించారు. సంతబొమ్మాళి మండలానికి సంబంధించి ప్రథమ, ద్వితీయ స్థానాలలో మన పాఠశాల విద్యార్థులు నిలవడం గర్వంగా ఉందని, ఇందుకు కృషి చేసిన ఉపాధ్యాయులను, విద్యార్థులను వారి తల్లిదండ్రులను అభినందించారు. ఇదేస్ఫూర్తితో రాబోయే విద్యాసంవత్సరంలో కృషి చేసి మరింత మెరుగైన ఫలితాలు సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాస్కరరావు, వీరభద్రరావు, లక్ష్మీకాంతం, ఆదికేశవరెడ్డి, చంద్రశేఖర్, లక్ష్మి, భవానీ, సూర్యకాంతం, సునీత, పార్వతి, అరుణశ్రీ, ఉమ, చిన్నారావు, రాము, అప్పలరాజు, మార్కండేయులు, కృష్ణవేణి, సిఆర్‌పి గిరి, రోజా, దయాసాగర్, శివ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వపు విద్యార్థుల కలయిక

గార, మే 7 ప్రభాతవార్త



మండలంలోని కొర్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2003 పదవ తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం జరిగింది. సర్పంచ్ పీస గోవిందరాజులు (గోపి) అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అప్పటి ఉపాధ్యాయులను సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు, విద్యాకమిటీ చైర్మన్లుతో పాటు చమళ్ల రమేష్, ఎ.ఉమాశంకర్, వజ్జ రమేష్ పూర్వపు విద్యార్థుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## 10వ తరగతి పరీక్షల్లో శ్రీచైతన్య విద్యార్థులు ప్రభంజనం

పలాస, మే 7 ప్రభాతవార్త



పదవ తరగతి ఫలితాల్లో పలాస శ్రీచైతన్య స్కూల్ విద్యార్థిని, విద్యార్థులు సత్తా చాటారు. ఇక్కడ చదివిన విద్యార్థులు అత్యధిక మార్కులు దక్కించుకుని ప్రభంజనం సృష్టించారు. శనివారం విడుదలైన పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో శ్రీచైతన్య విద్యార్థులు ప్రతిభను కనబర్చారు. వైశ్యరాజు హార్షిత్‌రాజు 594, అర్ధం విక్రమ్ 593, రోణంకి మనోజ్ 593, నల్లమిల్లి మౌనిక 592, పాండవ సోమశేఖర్ 591 మార్కులు సాధించి శ్రీచైతన్య టాపర్స్‌గా నిలిచిన విద్యార్థిని విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీచైతన్య స్కూల్ ఉత్తరాంధ్ర జిల్లాల ఎజిఎం ఎ.వి.సురేష్‌బాబు, రీజనల్ ఇన్‌చార్జ్ ఎస్.రామ్‌నాయుడు, కోఆర్డినేటర్ ఎ.బాలరాజు, వైస్‌ప్రిన్సిపాల్ రాము, అకడమిక్ డీన్ కోటి, సి బ్యాచ్ ఇన్‌చార్జ్ జోగారావు, అసిస్టెంట్ డీన్ షన్ముఖరావు, ఎఓ జైబాబు, ప్రైమరీ ఇన్‌చార్జ్ నీలవేణి మరియు ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రామకృష్ణ మాట్లాడుతూగత 12 సంవత్సరాల నుంచి శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులు ఉత్తమమైన ఉత్తీర్ణతతో పాటు అత్యధిక మార్కులు సాధిస్తున్నారని అన్నారు. భవిష్యత్తులో కూడా ఇక్కడ చదువుకున్న విద్యార్థులు ఉన్నతస్థానంలో ఉండాలని కోరుకుంటానని తెలిపారు.

## భారీ వాహనాలను నిరోధించాలి

ఆమదాలవలస, మే 7 ప్రభాతవార్త



శ్రీకాకుళం రోడ్డు నుంచి పాలకొండ మీదుగా భారీ వాహనాలు అత్యధిక లోడ్‌తో రావడం వల్ల ప్రయాణీకులతో పాటు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అసలే రోడ్లు పరమ అధ్వాన్నంగా ఉండడంతో ఇప్పటికే ప్రజలు పలు ఇబ్బందులు పడుతున్నారు. వాటికి తోడు మద్రాస్ నుంచి ఒరిస్సాకు ఈ భారీ వాహనాలు బత్తిలి మీదుగా ఒరిస్సా రాష్ట్రం వెళ్తున్నాయి. ఈ భారీ వాహనాలు ఎన్‌హెచ్5 గుండా వెళ్లకుండా ఇలాంటి ఇరుకు రోడ్లపై వెళ్లడం వల్ల పలు మండలాల్లో ప్రధాన కూడళ్ల దగ్గర ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలుగుతుంది. పలు మండలాల ప్రజలు తీవ్ర ఆగ్రహం చేస్తున్నారు. ఈ భారీ వాహనాలు సుమారు 100 టన్నుల కెపాసిటీతో రోడ్డు గుండా వెళ్లడంవల్ల ప్రయాణీకులు పలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ వాహనాలు పగలు, రాత్రి రోడ్డు మీద వెళ్లడం వల్ల పలు ప్రమాదాలు జరుగుతున్నాయి. రోడ్డుకి ఇరువైపులా ఉన్న ఎలక్ట్రికల్ వైర్లు,స్తంభాలకు ఢీకొట్టి వెళ్లిపోతునా్నయని పరిసర ప్రాంత ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ భారీ వాహనాలు వల్ల రోడ్డు సర్వనాశనం అవుతుందని అంటున్నారు. ఈ భారీ వాహనాలు మండల కేంద్రాల్లోకి రాకుండా పోలీసులు నిషేదించాలని పలువురు కోరుతున్నారు. ఎన్‌హెచ్5 మీద ఇలాంటి వాహనాలు వెళ్లాలే కాని ఇలాంటి ఇరుకు రోడ్లపై వెళ్లడం ఎంత వరకు సమంజసమని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు ఈ భారీ వాహనాలను మండల కేంద్రాల్లో నిషేదించి రాకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.

## రాయఘడ మజ్జి గౌరీ అమ్మవారిని దర్శించుకున్న స్పీకర్

ఆమదాలవలస, మే 7 ప్రభాతవార్త



కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి రాయఘడ మజ్జి గౌరమ్మను దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం కుటుంబ సభ్యులు. ఒరిస్సా రాష్ట్రం రాయఘడ పట్టణంలో వెలసియున్న అతిపురాతన దేవాలయం నమ్మిన భక్తుల కోరికలు నెరవేర్చే కల్పివల్లి మజ్జి గౌరమ్మ తల్లిని స్పీకర్ తమ్మినేని సీతారాం కుటుంబ సమేతంగా ఆదివారం దర్శించుకున్నారు. ముందుగా ఆలయ కమిటీ సభ్యులు స్వాగతం పలికారు. అనంతరం స్పీకర్ తమ్మినేని సీతారాం కుటుంబ సభ్యులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి దర్శనం చేసుకున్న అనంతరం స్పీకర్ తమ్మినేని సీతారాం దంపతులకు వేద ఆశీర్వచనం అందజేశారు. అనంతరం ఆలయ కమిటీ తీర్థప్రసాదాలు, అమ్మవారి చిత్రపటాన్ని అందజేశారు.

## పది ఫలితాల్లో బిసి హాస్టల్ విద్యార్థుల సత్తా

కంచిలి, మే 7 ప్రభాతవార్త

నిన్న విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ఎంఎస్‌పల్లి బిసి హాస్టల్‌విద్యార్థులు సత్తా చాటారు. బిసి వసతి గృహంలో 33 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 30 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. 91శాతం వచ్చినట్లు హాస్టల్ అధికారి ఉపేంద్ర పేర్కొన్నారు. మండలంలో ఉన్న వసతి గృహాలన్నింటికన్నా ఎంఎస్‌పల్లి వసతి గృహంలో చదువుతున్న విద్యార్థి మహమ్మద్ ఇజాజ్ మొదటి స్థానంలో నిలిచారు. విద్యార్థులకు ఉపేంద్రతో పాటు ఎంఈఓ శివరాంప్రసాద్ అభినందనలు తెలిపారు.

## విద్యాశాఖ వికృత పోకడలు

-పరీక్షా ఫలితాలా... ఎన్నికల ఫలితాలా...

-ప్రచార ఆర్భాటాలకు తెరలేపిన విద్యాశాఖాధికారి తిరుమల చైతన్య

ఆమదాలవలస, మే 7 ప్రభాతవార్త



ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో శ్రీకాకుళం జిల్లా రాష్ట్రంలోనే రెండవ స్థానంలో నిలవడం జిల్లాకే గర్వకారణం. ఇందుకు కారణమైన జిల్లా విద్యాశాఖ, ఉపాధ్యాయవర్గం అభినందనీయులు. అయితే మూల్యాంకన సమయంలో జిల్లా విద్యాశాఖాధికారి మారడం ఒక సంచలనమన్న విషయం విధితమే. ఎన్నో ఆరోపణలు, అభియోగాలు ఎదుర్కొంటూ వక్రమార్గంలో పూర్వపు డీఈఓను తప్పించి ఆ పోస్టు కైవసం చేసుకున్న శ్రీకాకుళం జిల్లా డీఈఓ డాక్టర్ తిరుమల చైతన్య తనదైన శైలీలో ప్రచార ఆర్భాటానికి తెరలేపారు. అందులో భాగంగానే ఆదివారం ఆమదాలవలస లక్ష్మీనగర్ మున్సిపల్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో 10వ తరగతి ఫలితాల విజయోత్సవ ర్యాలీ సభను భారీగా ఏర్పాటు చేయాలని, పెద్దఎత్తున విద్యార్థులు, తల్లిదండ్రులు, మున్సిపల్ ఉపాధ్యాయులను హాజరయ్యే విధంగా చూడాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణకు హుకుం జారీ చేసినట్లు తెలిసింది. ఏడాదిన్నర డిప్యూటేషన్ తర్వాత మే 1న ప్రధానోపాధ్యాయ బాధ్యతలు తిరిగి చేపట్టిన రామకృష్ణ చేయగలిగిందేమీ లేక డీఈఓ చెప్పినట్లే300మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, మున్సిపల్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అందరినీ ఆదివారం ఉదయం ఏడున్నర గంటలకే హాజరు పర్చడం జరిగింది. అయితే ఈ కార్యక్రమానికి ఎలాంటి కంటింజెంట్ నిధులు లేకపోవడం, హాజరు కాబోతున్న విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయ వర్గానికి కనీసం మంచినీళ్ల సౌకర్యం కూడా లేకపోవడం, పలువురు విద్యార్థులు సొమ్మసిల్లి పడిపోవడం అక్కడ వంతయ్యింది. అయితే ఈ కార్యక్రమం ఏర్పాట్లు అధికారికమా అనధికారికమా ఎవరికీ తెలియదు. మెరుగైన ఫలితాలు సాధించిన పాఠశాలలను గుర్తించడం, ప్రభుత్వ విద్యారంగ బలోపేతానికి కృషిచేసే క్రమంలో ఆయా పాఠశాలల విద్యార్థులు తల్లిదండ్రులు, తల్లిదండ్రుల కమిటీ హాజరయ్యే విధంగా ప్రణాళికబద్ధంగా కార్యచరణ రూపొందించుకుని చేయాల్సింది పోయి ప్రచార ఆర్భాటాలకు తెరలేపిన డీఈఓ కార్యక్రమం నిర్వహణకు ఆర్థిక సహకారాన్ని విద్యార్థుల నుంచే సమీక్షరించాలని ఆదేశించడం జరిగింది. అదేతడువుగా పాఠశాలలో వడ్డాది గోపికృష్ణ అనే ఉపాధ్యాయుడు పదవ తరగతి విద్యార్థుల దగ్గ 500 చొప్పున సుమారు లక్ష రూపాయల నిధులు సమకూర్చుకుని డీఈఓను ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారు. ఎన్నికల నామినేషన్లు లేదా ఎన్నికల ఫలితాలకు రాజకీయ పార్టీలు బాణాసంచాతో ఎలాంటి ఏర్పాట్లు చేస్తారో అలాంటి ఏర్పాట్లు సిద్ధం చేశారు. ఇది విద్యారంగ పరిరక్షణకు విద్యాశాఖ పనితీరుకు, సంస్కృతికి ఆక్షేపణీయం కాదా అని పలువురు ఉపాధ్యాయులు వాపోతున్నారు. ఈ ఒరవడి డీఈఓ చైతన్యకు కొత్తేమీ కాదని ఆయన ఎక్కడ ఉన్నా ఇలాంటి వింత వికృత పోకడలు అలవాటే అని పలువురు ఉపాధ్యాయ సంఘం నాయకులు కూడా చెబుతున్నారు వాస్తవానికి 2022-23 విద్యాసంవత్సరం మొత్తం కాలం డీఈఓగా పగడాలమ్మ ఉన్నారని, పగడాలమ్మ వృత్తి నిబద్ధత, మృదు స్వభావం, మితభాషి కావడం వల్లే జిల్లాలో ఉన్నత పాఠశాలల్లో ప్రశాంత వాతావరణంలో ఉపాధ్యాయులు పనిచేయగలిగారని, అందుకే ఈ రోజు ఇంత మంచి ఫలితాలు సాధ్యమయ్యాయని, మూల్యాంకన సమయంలో విధుల్లో చేరిన చైతన్య ఫలితాలకు తానే విధాతనని చెప్పుకుంటూ విజయోత్సవ సభలు జరపడం హాస్యాస్పదంగా ఉందని అంటున్నారు. వాస్తవానికి 10వ తరగతి వంద రోజుల కార్యక్రమం 60 రోజుల డైలీ ఆన్‌లైన్ పరీక్షల కార్యాచరణ పగడాలమ్మ నేతృత్వంలోనే జరిగింది. ఎటువంటి ఆటంకాలు లేకుండా విజయవంతంగా 10వ తరగతి పరీక్షలు నిర్వహించడంలో ఆమెదే బాధ్యత. అటువంటప్పుడు ఫలితాలకు బాధ్యులు ఆమె కాదా! ఏదో సామెత చెప్పినట్టు ఆ బిడ్డను ఈయన ఎత్తుకేని మురిసిపోవడం ఏమిటా అని జిల్లాలో మెజార్టీ ఉపాధ్యాయవర్గం గుసగుసలాడుతున్నారు.

### డామిట్... కథ అడ్డం తిరిగింది:

పదో తరగతి ఫలితాలు ప్రకటించిన తర్వాత మొదటిసారిగా విజయోత్సవం వేడుకలు ఆమదాలవలస పట్టణంలో లక్ష్మీనగర్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తూ స్థానిక నాయకత్వానికి గాని, పేరెంట్స్ మేనేజ్‌మెంట్ కమిటీగాని కనీస సమాచారం ఇవ్వకుండా కార్యక్రమానికి సిద్ధం కావడం ఒక దుస్సాహసమే అవుతుంది. కారణాలు ఏమైనా మధ్యాహ్నం రెండున్నర గంటల వరకు హాజరైన విద్యార్థులకు తల్లిదండ్రులకు కనీసంమంచినీరు కూడా సరఫరా చేయకుండా కార్యక్రమాన్ని వాయిదా వేస్తున్నట్లు స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామకృష్ణచే ప్రకటించి, తిరిగి సోమవారం ఉదయం 7.30 గంటలకు మహార్యాలీగా కార్యక్రమాన్ని ప్రారంభించాలని కార్యక్రమం పొడువునా బాణాసంచా పేలుళ్లతో మారుమ్రోగిపోవాలని చెప్పడం విస్మయం కలిగిస్తుంది. ఇది పాఠశాల విద్యారంగానికి మంచి ఆరోగ్యకరమైన వాతావరణం కాదని విద్యారంగ సంస్కృతి ఇది కాదని అలాంటి ఆర్భాటాలు మానుకోవాలని, అవాంఛనీయ సంఘటనలు ఎదురైతే దానికి డీఈఓ, ఎంఈఓ స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాధ్యత వహించాల్సి ఉంటుందని తల్లిదండ్రులు హితవు పలుకుతూ నిరాశగా నైరాస్యంగా వారి ఇళ్లకు వెనుతిరిగారు.

శ్రీకాకుళం వార్త

## కూన అక్రమాలపై విచారణకు ఆదేశాలు

-చింతాడ రవికుమార్ వెల్లడి

ఆమదాలవలస, మే 7 ప్రభాతవార్త



భూకబ్జాలకు, ఇతర అక్రమాలకు పాల్పడుతున్న జిల్లా తెలుగుదేశం అధ్యక్షుడు, మాజీ ప్రభుత్వ విప్ కూన రవికుమార్ పాపం పండిందని వైకాపా ప్రచార విభాగం జోనల్ ఇన్‌చార్జ్ చింతాడ రవికుమార్ వ్యాఖ్యానించారు. కూన అక్రమాలపై విచారణకు ముఖ్యమంత్రి కార్యాలయం ఆదేశించిందని శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఆదేశాలు కాపీలు తనకు అందాయన్నారు. విశాఖ సిటీ పరిధిలోని మురళీనగర్ సమీపంలో కప్పరాడ కొండ సర్వే నెంబరు 9/5లో సుమారు 2.5 ఎకరాల ప్రభుత్వభూమిని విప్‌గా ఉన్న సమయంలో కూన రవికుమార్ ఆక్రమించారని దాని విలువ సుమారు రూ.100 కోట్లు ఉంటుందని గతంలో తాను ఫిర్యాదు చేసినట్లు రవికుమార్ తెలిపారు. దీనికి స్పందించిన ముఖ్యమంత్రి కార్యదర్శి ధనుంజయరెడ్డి కూన భూకబ్జాపై విచారణ జరపాలని గత నెల 21న రెవెన్యూ శాఖ ప్రత్యేకముఖ్య కార్యదర్శిని ఆదేశించారన్నారు. ఆ మేరకు విచారణ జరిపి నివేదిక పంపించాలని రెవెన్యూశాఖ ప్రత్యేక ముఖ్యకార్యదర్శి ఈ నెల 3వ తేదీన విశాఖ జిల్లా కలెక్టర్‌ను ఆదేశించినట్లు చెప్పారు. ఈ ఉత్తర్వుల కాపీలు ముఖ్యమంత్రి కార్యాలయం తనకు పంపిందని, దాంతోపాటు జిల్లాలో కూన రవికుమార్ అక్రమ మైనింగ్ వ్యవహారాలపై కూడా త్వరలో విచారణ జరుగుతుందని చెప్పారు. దీన్ని కూడా తాను ముఖ్యమంత్రి దృష్టికితీసుకెళ్లానని, త్వరలోనే కూన రవికుమార్ జైలుకు వెళ్లడం ఖాయమన్నారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు కొప్పల ఈశ్వరరావు, ముద్దాడ ఈశ్వరరావు, దానేటి రామ్మోహన్, చింతాడ రాఘవేంద్రరావు, బొడ్డేపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ రోగికి రూ.10వేలు ఆర్థిక సహాయం

కోటబొమ్మాళి, మే 7 ప్రభాతవార్త



మండలం పొడుగుపాడు గ్రామానికి చెందిన బబ్బురు ఎర్రయ్య నోటి క్యాన్సర్‌తో బాధపడుతూ చికిత్స పొందుతున్నాడు. తన కుటుంబ ఆర్థిక పరిస్థితి ఇబ్బందికరంగా ఉందని కొంత మంది పెద్దలు కొత్తపేట గ్రామానికిచెందిన హెల్పింగ్‌హ్యాండ్స్ ఆర్గనైజేషన్ సంస్థ సభ్యులకు తెలియజేయగా పరిస్థితి తెలుసుకున్న సంస్థసభ్యులు ఆదివారం రోగి గృహానికివెళ్లి తమ సంస్థ ద్వారా పది వేల రూపాయలు అందజేశారు. మండలంలోని దాతలు ఎవరైనా ముందుకు వచ్చి ఆర్థికసహాయం చేసి రోగిని ఆదుకోవాలని సంస్థ సభ్యులు కోరుతున్నారు. ఆర్థికసహాయం అందించిన వారిలో సంస్థ అధ్యక్షులు కంబాల అప్పలరాజు, చిన్నారావు, ముకుందరావు, రామకృష్ణ, సిమ్మన్న, రాజు, సంతోష్, ఢిల్లీలు పాల్గొన్నవారిలో ఉన్నారు.

## తాగునీటి సమస్యకు పరిష్కారం

కోటబొమ్మాళి, మే 7 ప్రభాతవార్త



మేజర్ పంచాయతీ కోటబొమ్మాళిలో నెలకొన్న తాగునీటి సమస్యను ఆ పంచాయతీ సర్పంచ్ కాళ్ల సంజీవరావు పరిష్కరించారు. ఎఎంసి వద్ద నున్న మోటారు మరమ్మతులకు గురి కావడంతో తాగునీటి సమస్య తలెత్తింది. స్పందించిన సర్పంచ్ మోటారును మరమ్మతులు చేయడంతో తాగునీరు సరఫరా జరిగింది. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ పంచాయతీ ఈఓ కె.కృష్ణారావు, తదితరులు ఉన్నారు.

## వైభవంగా ప్రారంభమైన గ్రామదేవతల ఉత్సవాలు

సారవకోట, మే 7 ప్రభాతవార్త



సారవకోట మండలం ధర్మలక్ష్మీపురం గ్రామంలో ఆదివారం నుంచి 16వ తేదీ వరకు నిర్వహించే గ్రామదేవతల ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. తొలిరోజు ఉజ్జిడి బండిని ఊరేగించారు. గ్రామస్తులంతా సంయుక్తంగా ఈ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. శ్రీనీలమణి దుర్గా అమ్మవారు అలాగే గ్రామదేవత అమ్మవారు ఈ గ్రామంలో కొలువై ఉన్నాయి. ఈ గ్రామదేవతల ఉత్సవాలను గ్రామస్తులంతా కలిసికట్టుగా నిర్వహిస్తున్నారు.

## డీఈఓగా ఎం.ప్రేమ్‌కుమార్

వీరఘట్టం, మే 7 ప్రభాతవార్త



పార్వతీపురం మన్యం జిల్లా డీఈఓగా ఎం.ప్రేమ్‌కుమార్ బాధ్యతలు స్వీకరించిన అనంతరం పాలకొండలో శాసన మండలి సభ్యులు పాలవలస విక్రాంత్‌ను వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

జలుమూరు, మే 7 ప్రభాతవార్త



మండలంలోని గొటివాడ పంచాయతీ అక్కివలస నివాసి అయిన ఫిర్యాది కొల్లేటి రత్నాలు భర్త అయిన కొల్లేటి వెంకటరమణ (42) శనివారం సాయంత్రం 6గంటల సమయంలో ధర్మసాగరం చెరువు గట్టుపై పురుగుల మందు తాగాడు. వెంటనే రిమ్స్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం చనిపోయాడు. ఈ వ్యక్తి ప్రతిరోజూ కూలీ పనులు చేసుకుంటు వచ్చిన డబ్బులతో మద్యం సేవించే అలవాటు ఉందని ఫిర్యాదులో తెలిపారు. ఫిర్యాదు కుమార్తె పెండ్లి గురించి వాడిన అప్పులు ఎలా తీర్చగలుగుతామని భార్య మందలించినా వినేవాడు కాదు. తాను అప్పు తీర్చలేకపోతున్నానని తీవ్ర మనస్థాపం చెంది పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పారినాయుడు తెలిపారు.

## నైజీరియాలో చిక్కుకున్న శ్రీకాకుళం వాసులను తక్షణమే ఆదుకోవాలి

-కేంద్రానికి లేఖ రాసిన ఎంపీ రామ్మోహన్‌నాయుడు

శ్రీకాకుళం, మే 7 ప్రభాతవార్త:



నైజీరియాలో చిక్కుకున్న ఆంధ్రులను తక్షణమే ఆదుకోవాలని శ్రీకాకుళం ఎంపి రామ్మోహన్‌నాయుడు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. పని కోసం విదేశాలకు వెళ్లి మోసపోవడం ఎక్కువగా జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నైజీరియాలో శ్రీకాకుళానికి చెందిన వారు 23 మంది వున్నారని, వారు పని చేసే కంపెనీ 9 నెలలు నుంచి జీతాలు ఇవ్వకపోవడంతో కనీసం తినడానికి కూడా లేక అవస్థలు పడుతున్నారని, ఇదే విషయాన్ని వీడియోలో వారు వెల్లబుచ్చుకున్నారని అన్నారు. ఆ వీడియోను సోషల్ మీడియాలో చూసితక్షణమే స్పందించి కేంద్ర మంత్రిత్వశాఖకు అప్రమత్తమయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగిందని అన్నారు. బాధితులతో వీడియో కాల్ ద్వారా మాట్లాడి భరోసా కల్పించానని తెలిపారు. తమ స్వదేశాలకు కూడా పంపడానికి వెళ్లనివ్వకపోవడం వారి కుటుంబ సభ్యులను సైతం కలవరపెడుతుందని అన్నారు. నైజీరియా ప్రభుత్వంతో సంప్రదించి వారికి తక్షణమే సాయం అందేలా చూడాలని కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాసారు. ఆంధ్రులు, నా శ్రీకాకుళం ప్రజలు ఇబ్బందుల్లో వుంటే ఎలాంటి పరిస్థితుల్లోనైనా సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. బాధితులకు న్యాయం జరిగే వరకూ తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని ఆయన అన్నారు. బాధితులను వారి స్వదేశాలకు తరలించేలా చర్యలు తీసుకోవాలని రామ్మోహన్‌నాయుడు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

## కొత్తూరు ప్రధాన కూడలిలో 'ప్రాపర్టీ అఫెన్స్'పై పోలీసుల విస్తృత ప్రచారం

కొత్తూరు, మే 7 ప్రభాతవార్త



ఇటీవల కాలంలో ఎక్కడ చూసినా ఆస్తులు దొంగతనాలు, మహిళలపై అఘాయిత్యాలతో పాటు అభరణాలు అపహరించడం వంటి ఘటనలు జరుగుతూనే ఉన్నాయని చెప్పడంలో అతిశయోక్తి లేదనే చెప్పవచ్చు. ఈ మేరకు కొత్తూరు పోలీసులు ఆదివారం మండల కేంద్రమైన కొత్తూరులో ప్రాపర్టీ అఫెన్స్‌పై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలంటూ విస్తృతంగా ఆటో ప్రచారం చేపట్టారు. ప్రధానంగా రాత్రిపూట వాహనాలు ఆరుబయట ఉంచరాదని, చైన్ స్నాచర్లు రోజురోజుకు పెరుగుతున్నారని కావున మహిళలు పండగలు, పెళ్లిళ్ల సమయాల్లో అధికంగా ఆభరణాలు ధరించి బయట తిరగరాదని హెచ్చరికలు జారీచేశారు. అలాగే ద్విచక్ర వాహనాలపై ఇద్దరుకంటే ఎక్కువ మంది ప్రయాణం చేయరాదని సూచించారు. అదే మాదిరిగా సెల్‌ఫోన్ డ్రైవింగ్ చట్టరీత్యా నేరమని పేర్కొన్నారు. ఎవరైనా దూర ప్రయాణాలు చేస్తే ఇంటికి తాళాలు వేసి స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ముందస్తు సమాచారం ఇవ్వాలని కోరారు. ప్రజలు ప్రధాన రహదారుల్లో నడిచేటప్పుడు విధిగా ఎడమ వైపునుంచి మాత్రమే నడవాలన్నారు. ఉద్యోగం ఇప్పిస్తామంటూ ఎవరైనా వస్తే తక్షణమే పోలీసులకు తెలపాలని అన్నారు. గ్రామాల్లో కొత్త వ్యక్తులు కనబడి అనుమానం వస్తే వెంటనే స్థానిక పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించాలని ప్రజలకు కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో బాల్య వివాహాలు జరగకుండా ప్రతిఒక్కరూ సామాజిక బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. ప్రచార కార్యక్రమంలో ఎఎస్సై ఎస్.సింహాద్రి వెంట సిబ్బంది ఉన్నారు.

8-5Pg10:Layout 1 5/8/23 12:12 AM Page 1



# మోడీ స్టేడియంలో గుజరాత్ టైటాన్స్ విజయభేరి

## 56 పరుగుల తేడాతో లక్నోసూపర్‌జెయింట్స్ ఓటమి




**అహ్మదాబాద్:** ఐపిఎల్ 2023 సీజన్‌లో గుజరాత్ టైటాన్స్ విజయ యాత్ర కొనసాగిస్తోంది. ప్రత్యర్థి ఎవరైనా సరే ధీటుగా ఎదుర్కొంటున్నది. అహ్మదాబాద్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో లక్నోసూపర్ జెయింట్స్‌ను హార్థిక్ పాండ్యాసేన చిత్తుగా ఓడించింది. 227 పరుగుల కొండంత లక్ష్యంతో బరిలోకి దిగిన లక్నో నిర్ణీత 20 ఓవర్లలో ఏడు వికెట్లనష్టానికి 171 పరుగులుమాత్రమేచేసింది. దీనితో 56 పరుగుల తేడాతో సూపర్‌విక్టరీకొట్టింది గుజరాత్‌జట్టు. లక్నో బ్యాటర్లలో ఓపెనర్లు డీకాక్ 41 బంతుల్లో 70 పరుగులు, ఏడుఫోర్లుమూడు సిక్సర్లతో చెలరేగాడు.కైల్‌మేయర్స్ 32 బంతుల్లో ఏడు ఫోర్లు రెండు సిక్స్‌లతో 48 పరుగులుచేసి ఇద్దరుమాత్రమే రాణించారు. ఇతర బ్యాటర్లు విఫలం అయ్యారు.

గుజరాత్ బౌలర్లలో నాలుగు వికెట్లతో మోహిత్‌శర్మ దుమ్మురేపాడు. షమీ, నూర్ అహ్మద్, రషీద్‌ఖాన్ తలో వికెట్ తీసారు. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన లక్నోసూపర్‌జెయింట్స్‌కు సూపర్‌బోణీ వచ్చింది. ఆజట్టు ఓపెనర్లు రెచ్చిపోయి ఆడారు. క్వింటన్ డీకాక్, కైల్‌మేయర్స్ ఇద్దరూ పోటీపడిమరీ బౌండరీలు బాదేశారు. ఈ ఇద్దరి ధాటికి గుజరాత్ బౌలర్లు డిఫెన్స్‌లో పడ్డారు. ఈ క్రమంలో మొదటి వికెట్‌కు 50 పరుగుల భాగస్వామ్యం తెచ్చారు. ప్రమాదకరంగా మారుతున్న ఈజోడికి బ్రేకులు వేసాడు మోహిత్‌శర్మ. 32 బంతుల్లో 48 పరుగులుచేసిన కైల్‌మేయర్స్ మోహిత్‌శర్మ బౌలింగ్‌లో పెవిలియన్ బాట పట్టాడు. కైల్‌మేయర్స్ మోహిత్‌శర్మ బౌలింగ్‌లో పెవిలియన్ బాటపట్టాడు. కైల్‌మేయర్స్ ఇచ్చిన క్యాచ్‌ని రషీద్‌ఖాన్ అద్భుతంగా పట్టాడు. దీనితో 88 పరుగుల తొలి వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. తర్వాతవచ్చిన దీపక్‌హుడా మళ్లీ నిరాశనే మిగిల్చాడు. 11 బంతుల్లో 11పరుగులుచేసి షమీ బౌలింగ్‌లోక్రీజును వీడాడు. ఓవైపు వికెట్లు పడుతున్నా డీకాక్ తన అర్థసెంచరీపూర్తిచేసాడు. అయితే ఆతనికి మరో ఎండ్‌లో సహకారంలేదు. మార్కస్ స్టొయినిస్ నాలుగు పరుగులు మాత్రమేచేసి మోహిత్ బౌలింగ్‌లోఔట్ అయ్యాడు. దీనితో 130 పరుగులవద్ద మూడో వికెట్ నష్టపోయింది. తర్వాత దూకుడు మీదున్న క్వింటన్ డీకాక్‌కూడా 70 పరుగులుచేసి రషీద్‌ఖాన్ బౌలింగ్‌లో ఔట్ అయ్యాడు.

తర్వాత నికొలస్ పూరన్ మూడు పరుగులుమాత్రమేచేసి నూర్ అహ్మద్ బౌలింగ్‌లో ఔట్ అయ్యాడు. తర్వాత ఆయుష్ బదోని కాసేపు మెరుపులు మెరిపించాడు. అయితే అప్పటికే ఆలశ్యమయింది. చివరిలో బదోని కృణాల్‌పాండ్యాలను మోహిత్‌శర్మ ఔట్‌చేయడంతో లక్నో కథముగిసింది. అంతకుముందు గుజరాత్ బ్యాటర్లు ఆకాశమే హద్దుగా చెలరేగారు. గుజరాత్‌జోరుకు లక్నో బౌలర్లు అల్లాడిపోయారు. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన గుజరాత్ నిర్ణీత 20 ఓవర్లలో రెండు వికెట్లనష్టానికి 227పరుగులుచేసింది.

గిల్ 51 బంతుల్లో 94 పరుగులుచేసి నాటౌట్‌గానిలతిచాడు. ఏడుసిక్స్‌లు, రెండుఫోర్లుకూడా లాగేసాడు. వృద్ధిమాన్‌సాహా 43 బంతుల్లో 81 పరుగులుచేసాడు. పది ఫోర్లు, నాలుగు సిక్సర్లతో రాణించాడు. ఇద్దరిధాటికి ఓదశలో గుజరాత్ ఇన్నింగ్స్ 250 పరుగుల దిశగాసాగింది. అఈయితే మిడిల్‌ఓవర్లలో గుజరాత్ బ్యాటర్లు కాస్త స్లో అవడంతో రెండుపరుగుల టార్గెట్‌కుమాత్రమే పరిమితం అయింది. హార్ధిక్ పాండ్యా 15 బంతుల్లో 25పరుగులు, డేవిడ్‌మిల్లర్ 12 బంతుల్లో 21పరుగులునాటౌట్‌గా నిలిచాడు. లక్నోబౌలర్లలో మోహిసిన్‌ఖాన్,అవేశ్‌ఖాన్‌లు చెరోవికెట్‌తీయగలిగారు.



## ఆర్సీబీ బౌలర్ సిరాజ్ తీరుపై నెటిజన్ల ఫైర్!

**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 16వ సీజన్ ఆటతోనే కాకుండా తరచూ ఆటగాళ్లమధ్యజరిగే ఘర్షణలతోనూ వార్తల్లో నిలుస్తోంది లక్నో సూపర్‌జెయింట్స్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మ్యాచ్‌లో విరాట్‌కోహ్లీగంభీర్‌మధ్యజరిగిన గొడవ మర్చిపోకముందే మరోవివాదం తలెత్తింది. ఢిల్లీతోజరిగిన మ్యాచ్‌లో ఆర్సీబీ బౌలర్ మహ్మద్‌సిరాజ్ ఢిల్లీ ఓపెనర్ ఫిల్ సాల్ట్‌తో వాగ్వాదానికి దిగాడు. మధ్యలోకలగచేసుకున్న డేవిడ్ వర్నార్‌తోసైతం గొడవపడ్డాడు. ఢిల్లీకేపిటల్స్ ఓపెనర్లు ఫిల్‌సాల్ట్, డేవిడ్ వార్నర్లు మ్యాచ్‌లో ఎడాపెడా ఫోర్లు, సిక్సర్లు కొడుతూ స్కోరుబోర్డును పరుగులుపెట్టించారు. ఆర్సీబీ బౌలర్ మహ్మద్‌సిరాజ్ బౌలింగ్‌లోనూ దంచికొట్టాడు. బౌండరీతో సిరాజ్‌కు వర్నార్ వెల్కమ్ పలికితే సాల్ట్‌సైతం భారీ షాట్లతో విరుచుకుపడ్డాడు. ఐదో ఓవర్‌లో సిరాజ్ మళ్లీ బౌలింగ్‌కు వచ్చాడు. ఆ ఓవర్‌లో తొలిరెండు బంతులను స్టాండ్స్‌లోకి పంపిన సాల్ట్‌మూడో బంతికి నాలుగుపరుగులుచేసాడు. నాలుగోబంతి ఎత్తులోనుండి వెళ్లడంతో అంపైర్ వైడ్‌గా ప్రకటించకపోవడంతో సాల్ట్ లెగ్ ఎంపైర్‌వైపు చూసాడు. లెగ్ అంపైర్ బంతిని చెక్‌చేసి వైడ్‌అని ప్రకటించాడు. అపుడు సిరాజ్‌నుచూసి సాల్ట్ ఏదో అన్నాడు. దీనితో సిరాజ్ ఆగ్రహంగా సాల్ట్‌పైకి దూసుకెళ్లాడు. మధ్యలోకి వచ్చిన వర్నార్‌కు సిరాజ్‌వేలు చూపిస్తూ వార్నింగ్ ఇచ్చాడు. తర్వాత సాల్ట్‌వైపుచూస్తూ తన నోటిపై వేలుపెట్టి నోరుమూసుకో అనేవిధంగ ఆసైగచేసాడు. అక్కడే ఉన్న ఆర్సీబీ కెప్టెన్ డుప్లెసిస్ సిరాజ్‌ను అక్కడినుంచి తీసుకెళ్లాడు. దీనితో ఇపుడు సిరాజ్‌పై పలువురు నెటిజన్లు మండిపడుతున్నారు.

## పిన్నవయసులోనే జైస్వాల్ రికార్డు



**జైపూర్:** రాజస్థాన్ రాయల్స్ ఓపెనర్ యశస్విజైస్వాల్ ఐపిఎల్ 16వ సీజన్‌లో తన ఫామ్ కొనసాగిస్తున్నాడు. ఆదివారం ఎస్సార్‌హెచ్‌తో జరిగిన మ్యాచ్‌లో జైస్వాల్ కొత్తరికార్డు సాధించాడు. 27 పరుగుల వ్యక్తిగత స్కోరువద్ద ఐపిఎల్‌లో వెయ్యిపరుగులు పూర్తిచేసిన పిన్నవయసు బ్యాటర్‌గా రికార్డు సాధించాడు. రెండో పిన్నవయస్కుడని జైశ్వాల్‌ను క్రికెటర్లుప్రశ ంసించారు. 21 ఏళ్ల 130 రోజుల్లో 34 ఇన్నింగ్స్‌లో జైశ్వాల్ ఈఫీట్‌సాధించాడు. జైస్వాల్‌కంటేముందు రిషబ్‌పంత్ 20ఏళ్ల 218 రోజులు 35 ఇన్నింగ్స్‌లో వెయ్యిపరుగులుమార్క్ అందుకుని తొలిస్థానంలోనిలిచాడు.

## దాదాతో కోహ్లీ షేక్‌హ్యాండ్ నెట్టింట వైరల్!



**న్యూఢిల్లీ:** బిసిసిఐ మాజీ అధ్యక్షుడు టీమిండియా మాజీ సారథి సౌరబ్ గంగూలీ స్టార్‌క్రికెటర్ విరాట్‌కోహ్లీ మధ్య నెలకొన్న వివాదానికి తెరపడింది. ఐపిఎల్ 2023 సీజన్‌లో గతనెల 15న ఢిల్లీకేపిటల్స్ రాయల్‌ఛాలెంజర్స్‌జట్లమధ్య జరిగిన తొలిమ్యాచ్ సందర్భంగా గంగూలీకి కరచాలనం ఇచ్చేందుకు విరాట్ విముఖత చూపించాడు. సోషల్‌మీడియాలో ఆసంఘటన వైరల్ అయింది. తాజాగా శనివారం మరోసారి రెండుజట్లమధ్యపోరుజరిగింది. ఇందులో బెంగళూరుపై ఢిల్లీ అద్భుత విజయం సాధించింది. ఈ క్రమంలోనూ ఆర్సీబీ బౌలర్ సిరాజ్ ఢిల్లీ బ్యాటర్‌సాల్ట్‌లమధ్య స్వల్ప వాగ్వాదంచోటుచేసుకుంది. అయితే అంపైర్లు ఆటగాళ్లకు సర్దిచెప్పడంతో ఆది అంతటితో ఆగిపోయింది. మ్యాచ్‌ముగిసిన తర్వాత మాత్రం ఆసక్తికరసంఘటన జరిగింది. గతమ్యాచ్‌లో సౌరభ్ గంగూలీ కోహ్లీ ఒకరినొకరు ఆగ్రహంగా చూసుకోడం కరచాలనంచేసుకోడానికి విముఖత చూపించడంవంటివి జరిగితే ఈసారి మాత్రం గంగూలీ వద్దకువెళ్లిన విరాట్ ఆతడితో కరచాలనంచేసి కాసేపు ముచ్చటించాడు. దీనితో సోషల్‌మీడియాలో ఫ్యాన్స్ హర్షం వ్యక్తంచేసారు. ఈ విడియో ఇపుడు నెట్టింట వైరల్‌గా మారింది. ఈసారి లక్నోతో మ్యాచ్‌జరిగితే గౌతమ్ గంభీర్ కోహ్లీ ఇలాగే కలిసిపోవాలని ఫ్యాన్స్ ఆకాంక్షించారు.

## సన్స్‌ఆఫ్ సెహ్వాగ్‌తో కోహ్లీ సరదా!

**మొహాలి:** ఢిల్లీకేపిటల్స్, ఆర్సీబీ జట్లమధ్య జరిగినపోటీలో విరాట్‌కోహ్లీని చూసేందుకు ఢిల్లీనుంచి కూడా అభిమానులు తరలివచ్చారు. గతంలో ఢిల్లీలో కోహ్లీ నివసించడం పశ్చిమ్‌విహార్‌లోని అద్దె ఇంట్లో ఉండే ఆతడితో పరిచయస్తులు అందరూ ఈమ్యాచ్ వీక్షించేందుకువచ్చారు. తర్వాత గుర్‌గాంవ్‌లోని డిఎల్‌ఎఫ్ ఫేజ్‌వన్‌లో సొంత ఇంటికి మారారు. బాలి వుడ్ నటి అనుష్కశర్మతో పెళ్లి తర్వాత తన కాపురం మొత్తం ముంబయికి షిఫ్ట్‌చేసాడు కింగ్‌కోహ్లీ. ఆలిబాగ్ ఏరియాలోని బంగ్లాలో నివసిస్తున్నాను. ఒకరకంగా విరాట్‌కోహ్లీ లోకల్‌బాయ్‌కావడంతో ఆతడినిచూడటానికి పెద్ద ఎత్తున ఫ్యాన్స్ వచ్చారు. మాజీ క్రికెటర్లుకూడా స్టేడియంలోకనిపించారు. టీమిండియా మాజీ డాషింగ్ ఓపెనర్ వీరేందర్ సెహ్వాగ్‌కుమారులు స్టేడియానికి వచ్చాఉఉ. ఆర్యవీర్ సెహ్వాగ్, వేదాంత్ సెహ్వాగ్ విఐపి బాక్స్‌లోకూర్చుని మ్యాచ్ తిలకించారు. మ్యాచ్‌ముగిసిన తర్వాత ఇద్దరూ కోహ్లీని కలిసారు. వారితో సరదాగా ఫోటోలకు కోహ్లీ ఫోజులిచ్చాడు.

## జట్టులోంచి పోతాడనుకుంటే తల్లకిందులుచేస్తాడు!

### లక్నో జట్టుపై చెలరేగిన వృద్ధిమాన్‌సాహా



**అహ్మదాబాద్:** ఐపిఎల్ ఆరంభ సీజన్‌నుంచి ఆడుతున్న అతికొద్ది మంది క్రికెటర్లలో వృద్ధిమాన్‌సాహా ఒకడు. వికెట్‌కీపర్ అనే ట్యాగ్‌లైన్ ఉండటంతో సాహా ఇన్నేళ్లయినా ఐపిఎల్‌లోకొనసాగుతూ వస్తున్నాడు. ఈ 16 ఏళ్లలో ఎన్నోజట్లకు ఆడిన సాహా మంచి అనుభవం గడించాడు. గతేడాది సాహా గుజరాత్ టైటాన్స్‌లోకి వెళ్లడం అరంగేట్రం ఏడాదిలోనే ఆజట్టు ఛాంపియన్‌గా నిలవడంతో సాహా జట్టులో రెగ్యులర్‌ప్లేయర్‌గా మారిపోయాడు.

తాజాగా ఐపిఎల్ 16వ సీజన్‌లో సాహా అంతగా రాణించిందిలేదు. ఒకటో రెండోమ్యాచ్‌ల్లో తన ప్రభావంచూపించిన సాహా త్వరగానే ఔట్ అయ్యాడు. వచ్చీరావడంతో బౌండరీలు సిక్సర్లు కొట్టాలనేప్రయత్నంతో వికెట్ పారేసుకున్నాడు. కెఎస్‌భరత్ లాంటి నాణ్యమైన వికెట్‌కీపర్ ఉన్నా పాండ్యామాత్రం సాహాకే అవకాశం ఇచ్చాడు. సాహాలో ఉన్న ప్రత్యేకత ఇక ఆడటంలేదు. జట్టులోచోటు ఉండదన్న పరిస్థితుల్లో బ్యాటింగ్‌తోరాణిస్తాడు. లక్నోసూపర్‌జెయింట్స్‌తోజరిగిన మ్యాచ్‌లో అదేజరిగింది. ఈ సైఈజన్లఓ సాహా తొలిసారి తన బ్యాటింగ్‌పవర్‌చూపించాడు. 43 బంతుల్లోనే 81 పరుగులుచేసినసాహా ఇన్నింగ్స్‌లో పదిఫోర్లు నాలుగుసిక్సర్లు లాగేసాడు.

# క్రెడిట్ కార్డులతో బీమా చెల్లింపులకు నో!

**న్యూఢిల్లీ, మే 7:** నగదు రహిత లావాదేవీలు ఇటీవల విపరీతంగా పెరిగిపోయాయి. రానున్న మూడేళ్లలో రోజువారీ పేమెంట్స్‌లో సగం డిజిటల్ చెల్లింపులేనని నివేదికలు చెబుతున్నాయి.



క్రెడిట్ కార్డుల వినియోగం మధ్య విపరీతంగా పెరిగిపోతోంది. బీమా చెల్లింపుల నుంచి వివిధ రకాల వ్యాపార లావాదేవీల వరకు వినియోగదారులు వీటిని ఉపయోగిస్తున్నారు. అయితే దీనికి అతి త్వరలో బ్రేక్ పడనుంది. బీమా పాలసీపై తీసుకున్న లోన్లు తిరిగి చెల్లింపు విధానంపై ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఐఆర్‌డిఎఐ) సంచలన నిర్ణయం తీసుకుంది. ఈ తరహా లావాదేవీల్లో క్రెడిట్ కార్డు ద్వారా పేమెంట్ చేసే ఆప్షన్ నిలిపివేయాలని అన్ని జీవిత బీమా సంస్థలను ఉద్దేశించి సర్క్యులర్ విడుదల చేసింది. ఈ సూచనను వెంటనే అమల్లోకి తేవాలని ఆదేశించింది. ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ యాక్ట్, 1999లోని సెక్షన్ 14 కింద ఈ సర్క్యులర్‌ను ఐఆర్‌డిఎఐ జారీ చేసింది. పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ కూడా నేషనల్ పెన్షన్ సిస్టమ్ (ఎన్‌పిఎస్) టైర్-2 ఖాతాలలో సబ్‌స్క్రిప్షన్‌లు, కంట్రీబ్యూషన్‌ల కోసం క్రెడిట్ కార్డు చెల్లింపులు ఆమోదించడాన్ని నిలిపివేస్తున్నట్లు ఆగస్టు 2022లో ప్రకటించింది. అప్పు తీసుకోవడమే పరమావధి అన్నట్లు అంతగా అవసరంలేకున్నా బీమా పాలసీపై కస్టమర్లు రుణాలకు వెళ్తున్నట్లు ఐఆర్‌డిఎఐ గుర్తించిందని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. ఈ ప్రక్రియ పేపర్ లెస్‌గా ఉండడంతో చాలాసులభంగా ఈలోన్లు ఆమోదం పొందుతున్నట్లు నిపుణులుపేర్కొంటున్నారు. అత్యవసర ఆర్థిక పరిస్థితుల్లో మిక్కిలి ఉపయోగకరమైన ఎంపికను తక్షణ అవసరాల కోసం ఎక్కువగా యాక్సెస్ చేస్తున్నట్లు రెగ్యులేటరీ దృష్టికి వెళ్లనట్లు భావిస్తున్నారు.

## లాభాలను పంచుతున్న స్మాల్‌క్యాప్ షేర్లు

**ముంబై, మే 7:** వరుసగా స్మాల్ క్యాప్ షేర్లు తమ ప్రతాపాన్ని నిరూపించుకుంటున్నాయి. తమను నమ్మి ఇన్వెస్ట్ చేసిన పెట్టుబడి దారులకు దీర్ఘకాలంలో మంచి రాబడులను అందిస్తున్నాయి. స్టాక్ ఎంపికలోనే ఇదంతా ఉంటుందని నిపుణులు చెబుతుంటారు. మంచి ఫండమెంట్స్ చూసుకుని షేర్లలో పెట్టుబడులు పెట్టడం చాలా ముఖ్యం. కిల్బర్న్ ఇంజినీరింగ్ లిమిటెడ్ కంపెనీ షేర్లు గడచిన 20 యేళ్ల కాలంలో పెట్టుబడి దారులు డబ్బును ఈ స్మాల్ క్యాప్ కంపెనీ 85 రెట్లు పెంచేసింది. తనను నమ్ముకున్న ఇన్వెస్టర్లకు కనకవర్షం కురిపిస్తూ మల్టీబ్యాగర్ రాబడులను అందించింది. రూ.382.44 కోట్లు విలువైన స్మాల్‌క్యాప్ కంపెనీ గడచిన మూడు సంవత్సరాల్లో కూడా పెట్టుబడిదారులకు ఏకంగా 740 శాతం రాబడిని అందించింది. ఈ కంపెనీ పారిశ్రామిక ఉత్పత్తులను తయారు చేసే వ్యాపారంలో నిమగ్నమై ఉంది. మూడేళ్ల కిందట బిఎస్ఇలో షేర్ విలువ రూ.12.55 వద్ద ఉండగా, ప్రస్తుతంమార్కెట్లో స్టాక్ ధర రూ. 106.05 వద్ద ఉంది. ఎవరైనా ఇన్వెస్టర్ మూడేళ్ల కిందట కిల్బర్న్ ఇంజినీరింగ్ షేర్లలో రూ.లక్ష పెట్టుబడి పెట్టిన వారికి ప్రస్తుతం మార్కెట్ విలువ ప్రకారం రూ.8.45 లక్షలకు చేరుకుంది. అలాగే ఎవరైనా 20 యేళ్ల కిందట ఈ కంపెనీలో లక్ష రూపాయలు పెట్టుబడి పెట్టిన ఇన్వెస్టర్లు ప్రస్తుతం మార్కెట్ విలువ ప్రకారం దీర్ఘకాలం కొనసాగించి నట్లయితే రూ.85.5 లక్షలకు చేరుకుని ఉండేది.




## 10 నెలల గరిష్టానికి విదేశీ నిల్వలు!

**ముంబై, మే 7:** భారత విదేశీ మారక నిల్వలు 10 నెలల గరిష్టానికి చేరాయి. భారతీయ రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) తాజా గణాంకాల ప్రకారం ప్రస్తుత యేడాది ఏప్రిల్ 28తో ముగిసిన వారానికి విదేశీ మారక నిల్వలు అంతకుముందు వారంతో పోలిస్తే 4.5బిలియన్ డాలర్లు పెరిగి 588.78 బిలియన్ డాలర్లకు చేరాయి. రూపాయి మారకానికి మద్దతిస్తూ ఆర్‌బిఐ జోక్యం చేసుకోవడంతో నిల్వలు పెరిగాయి. విదేశీ మారక నిల్వల్లో సింహాభాగమైన కరెన్సీ ఆస్తుల విలువ 4.996 బిలియన్ డాలర్లు పెరిగి 519.485బిలియన్ డాలర్లకు చేరిందని ఆర్‌బిఐ తెలిపింది. అయితే బంగారం నిల్వలు 494 మిలియన్ డాలర్లు తగ్గి 45.657 బిలియన్ డాలర్లకు చేరాయి. దేశంలో 2021 అక్టోబర్‌లో ఎప్పుడూ లేనంతగా విదేశీ మారకపు నిల్వలు 645 బిలియన్ డాలర్ల గరిష్ట స్థాయికి చేరాయి. అయితే అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో రూపాయిపై ఒత్తిడి తలెత్తడంతో ఆర్‌బిఐ చర్యలు చేపట్టింది. దానికోసం పెద్ద ఎత్తున డాలర్లు ఖర్చు చేసింది. దాంతో ఇటీవల విదేశీమారకపు నిల్వలు కొంత మేర తగ్గాయి. ఈ క్రమంలో ఆర్థిక కార్యకలాపాలు పుంజుకోవడం, ద్రవ్యోల్బణం కట్టడి, మూలధన వ్యయంపై దృష్టి, కరెంట్ ఖాతా లోటు తగ్గడం వంటి అంశాలు విదేశీ మారక నిల్వలు పెరిగేందుకు దోహదపడ్డాయని ఆర్‌బిఐ పేర్కొంది.



## అదానీ, టాటా పవర్‌లకు లాభాల జోరు

**ముంబై, మే 7:** దేశంలో ప్రైవేట్ విద్యుత్ రంగ సంస్థ అదానీ పవర్ తాజాగా తన నాలుగో త్రైమాసిక ఫలితాలను విడుదల చేసింది. దీనికి ముందు టాటాల నేతృత్వంలో నడుస్తున్న టాటా పవర్ కూడా అద్భుతమైన ఫలితాలను నమోదు చేసింది. నాలుగో త్రైమాసికంలో అదానీ పవర్ కంపెనీ రూ.5,242 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. గత సంవత్సరం ఇదే కాలంలో కంపెనీ నికర లాభం కేవలం రూ.4,645.47 కోట్లుగా ఉంది. యేడాది ప్రాతిపదికన 13శాతం అధిక లాభాన్ని నమోదు చేసింది. 2023 మొత్తం ఆర్థిక సంవత్సరం నాలుగో త్రైమాసికాల్లో కలిగి కంపెనీ రూ.10,727 కోట్లను నికర లాభంగా నమోదు చేసింది. ఇక టాటా పవర్ కూడా లాభాల విషయంలో ఏ మాత్రం తగ్గనంటూ మంచి ఫలితాలను నమోదు చేసింది. నాలుగో త్రైమాసికంలో నికర లాభం రూ.939 కోట్లుగా నమోదు చేసింది. ఇది గత యేడాది ఇదే కాలంతో పోలిస్తే 48శాతం అధికమైంది. ఈ క్రమంలో కంపెనీ ఒక్కో షేరుపై రూ.2 డివిడెండ్ చెల్లించాలని నిర్ణయించింది. మొత్తం ఆర్థిక సంవత్సరానికి కంపెనీ లాభం 3,810 కోట్ల రూపాయలుగా నిలిచింది.




## వాణిజ్యం

**ముంబై, మే 7:** యుపిఐ చెల్లింపులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. చిన్న మొత్తాలకూ యుపిఐని వినియోగించడం ఇప్పుడు సర్వ సాధారణమైంది. ఏ చిన్న వస్తువు కొన్నా క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి బ్యాంకు ఖాతాలోని డబ్బులు

## ఫోన్‌పేలో యుపిఐ లైట్ ఫీచర్

చెల్లించొచ్చు. ఇందుకోసం యుపిఐ పిన్ ఎంటర్ చేయాల్సి ఉంటుంది. ఇప్పుడు పిన్ ఎంటర్ చేసే పని కూడా లేకుండా మరింత సులభంగా చెల్లింపుల కోసం నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ (ఎన్‌పిసిఐ) యుపిఐ లైట్ ఫీచర్‌ను తీసుకొచ్చింది. గతేడాది సెప్టెంబర్‌లోనే దీనిని ప్రవేశపెట్టింది. ఇప్పటికే పేటిఎం ఈ ఫీచర్‌ను ప్రారంభించింది. తాజాగా ఫోన్‌పే కూడా అదే జాబితాలో చేరింది. యుపిఐ లైట్ అంటే చిన్న మొత్తాల డిజిటల్ చెల్లింపుల కోసం తీసుకొచ్చిన ఫీచర్. సాధారణంగా పేమెంట్ చేయాలంటే యుపిఐ పిన్ తప్పనిసరి. ఈ ఫీచర్ యాక్టివేట్ చేసుకుంటే సింగిల్ క్లిక్‌తో పిన్ ఎంటర్‌చేసే పనిలేకుండా చెల్లింపులు చేయొచ్చు. ఇందుకోసం వ్యాలెట్‌లో కొంత మొత్తం యాడ్ చేయాల్సి ఉంటుంది. ఒకేసారి గరిష్ఠంగా రూ.2వేల వరకు అమౌంట్ యాడ్ చేసుకోవచ్చు. ఒకసారి రూ.200 వరకూ లావాదేవీని సింగిల్ క్లిక్‌తో పూర్తి చేయొచ్చు. ఒకవేళ బ్యాంకు సేవల్లో అంతరాయం ఉన్నా పేమెంట్ చేయడానికి ఎలాంటి ఇబ్బందీ ఉండదు. సత్వరమే లావాదేవీ పూర్తి చేయొచ్చు.




## చాట్‌జిపిటికి ఇన్ఫోసిస్ నారాయణ మూర్తి ఓకే..

**వాషింగ్టన్, మే 7:** ప్రపంచవ్యాప్తంగా టెక్ రంగంలో ప్రస్తుతం సంచలనాలు సృషిస్తోంది ఏఐ టూల్ చాట్‌జిపిటి. ఇది మానవ మేధస్సుకు ప్రత్యామ్నాయం కాబోతోందని, లక్షల ఉద్యోగాలు రానున్న కాలంలో పోనున్నాయని వార్తలు వెల్లువెత్తుతున్నాయి. అయితే దీనిపై ఇన్ఫోసిస్ ఫౌండర్ ఎన్ నారాయణ మూర్తి తన అభిప్రాయాన్ని స్పష్టంగా వెల్లడించారు. టెక్ రంగంలో సుదీర్ఘ అనుభవం కలిగిన 76 యేళ్ల నారాయణ మూర్తి పెరుగుతున్న ఆర్టిఫీషియల్ ఇంటెలి జెన్స్ ఉపయోగం గురించి మాట్లాడారు. జానాన్ని పెంచుకునేందుకు చాట్‌జిపిటి ఆధునిక కాలంలో మంచి సాధనమని మూర్తి వెల్లడించారు. మానవ మెదడు చాలా శక్తివంతమైనదని, ఇది చాట్‌జిపిటి లాంటి ఏఐ టూల్స్ కంటే అత్యుత్తమంగా అవసరానుగుణంగా మార్పులు చేసుకోగలదని అన్నారు. అందువల్ల వేగంగా చాట్‌జిపిటి విస్తరించడంతో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అభిప్రాయపడ్డారు. ఇలాగే 80ల దశకంలో కోడ్ జనరేటర్లు వచ్చినప్పుడు యువత ఉద్యోగ అవకాశాలను కోల్పోతుందని ఆందోళనలు వెల్లువెత్తాయని, అయితే మానవ మేధస్సు వాటి కంటే అత్యుత్తమ పనితీరుతో పెద్ద సమస్యలకు పరిష్కారాలను చూపారన్నారు.




## బ్లూస్టోన్‌లో టీమ్‌సెక్ 100 మిలియన్ డాలర్ల పెట్టుబడి!

**బెంగళూరు, మే 7:** రతన్ టాటా మద్దతుగల బెంగళూరుకు చెందిన ఆభరణాల కంపెనీ బ్లూస్టోన్‌లో 100 మిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టాలని సింగపూర్ స్టేట్ ఇన్వెస్టర్ టీమ్‌సెక్ ఆలోచిస్తున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఈ పెట్టుబడి ద్వారా బ్లూస్టోన్‌లో సుమారు 20శాతం వాటా ఆ కంపెనీకి సొంతం కానుంది. తర్వాత క్రమంగా ఈ పెట్టుబడి 500 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందని తెలిసింది. కరోనా మహమ్మారి తర్వాత క్రమంగా ఆభరణాలకు డిమాండ్‌పెరుగుతుంది. చైనా తర్వాత ఇండియా రెండవ అతిపెద్ద ఆభరణాలను వినియోగించే దేశంగా ఉంది. బ్లూస్టోన్ స్టోర్లను విస్తరించడానికి ఇదే సరైన సమయం. ఈ ఒప్పందం ద్వారా భారత్ మార్కెట్లో ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ వ్యాపారం పుంజుకుంటుందని బ్లూస్టోన్ వర్గాలు పేర్కొన్నాయి. అన్ని చర్చలు సఫలమైతే జులై-సెప్టెంబరు నాటికి డీల్ కుదుర్చుకోనున్నట్లు తెలుస్తోంది. బ్లూస్టోన్ 2024 నాటికి 300 స్టోర్లను ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకుంది. అయితే ఈ ఒప్పందం గురించి టీమ్‌సెక్ ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.